




# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక








ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 175 గురువారం 19 ఫిబ్రవరి 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు 25 :- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్


## విశాఖ తీరంలో నౌకాదళ విన్యాసాలు

**అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూను సమీక్షించిన రాష్ట్రపతి**

**వేడుకల్లో కదం తొక్కిన 71 యుద్ధ నౌకలు**

**ప్రత్యేక ఆకర్షణగా 19 విదేశీ నౌకలు**

**విశాఖపట్నం, ఫిబ్రవరి 18(మనసులో మాట):** భారత సాయుధ దళాల సర్వసైన్యాధ్యక్షురాలు, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం విశాఖపట్నం తీరంలో జరిగిన అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్) 2026ను సమీక్షించారు. అంతర్జాతీయ నౌకాదళ సహకారం పట్ల మన -మిగతా 2లో



## ప్రగతిపై మంత్రి వరుస సమీక్షలు

**బీసీ, ఎస్టీ సంక్షేమ హాస్టళ్ల పరిస్థితులపై ఆరా**

**నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై సీరియస్**

**నూజివీడు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి పరిస్థితులపై మంత్రి పార్థసారథి సుదీర్ఘ చర్చ**

**మందుల పంపిణీ, మౌలిక వసతులు, పారిశుద్ధ్యం అంశాలపై స్పెషల్ ఫోకస్**

**వైద్యం విషయంలో ఇబ్బంది వస్తే ఎవరినీ ఉపేక్షించేది లేదని ఆసుపత్రి సిబ్బందికి వార్నింగ్**

**మంత్రి ఆకస్మిక సమీక్షలతో ఉలిక్కిపడుతున్న ఇతర శాఖల అధికారులు**

నూజివీడు నియోజకవర్గ ప్రగతిపై రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్ని శాఖలపై దృష్టి పెట్టారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులకు సీరియస్ వార్నింగులే ఇస్తున్నారు. తీరు మార్చుకోకపోతే వేటు తప్పదన్నారు. ప్రభుత్వం ప్రజల సంతృప్తిని ప్రామాణికంగా తీసుకుంటూ పనిచేస్తోందని అధికారులు గ్రహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కుదరదన్నారు.



**నూజివీడు, ఫిబ్రవరి 18 (మనసులో మాట):** రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి నూజివీడు నియోజకవర్గ ప్రగతిపై ఫోకస్ పెంచారు. అన్ని శాఖలపై మంత్రి వరుస సమీక్షలతో బిజీబిజీగా గడుపుతున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులకు మంత్రి సారథి సీరియస్ వార్నింగులే ఇస్తున్నారు. తీరు మార్చుకోకపోతే వేటు తప్పదని నిర్మొహమాటంగా ముఖం మీదే చెప్పేస్తున్నారు. తాజాగా బుధవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో ఎస్టీ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ హాస్టల్, నూజివీడు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి, నియోజకవర్గంలోని పీహెచ్‌సీలపై మంత్రి ఆకస్మిక రివ్యూ నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వం ప్రజల సంతృప్తిని ప్రామాణికంగా తీసుకుంటూ పనిచేస్తోందని ఈ విషయాన్ని అధికారులు గ్రహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే -మిగతా 2లో

# 27 ప్రాజెక్టులు రూ.29,021 కోట్లు

**ఎస్ఐపీబీ సమావేశంలో పెట్టుబడులకు సీఎం ఆమోదం**



**పెట్టుబడుల సాకారంపై నిరంతరం దృష్టి**

**ఇకపై ప్రతీ నెలా ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష**

**ఈ ప్రాజెక్టులతో 22,407 మందికి ఉద్యోగావకాశాలు**

**స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానమే ప్రాతిపదిక కావాలి**

**విశాఖలో దేశంలోనే అత్యుత్తమంగా 'భారత్ మండపం' నిర్మాణం**

**అమరావతి, ఫిబ్రవరి 18 (మనసులో మాట):** స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానమే పారిశ్రామిక ప్రాజెక్టులకు సంబంధించిన అన్ని అంశాల్లోనూ ప్రాతిపదిక కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు స్పష్టం చేశారు. ప్రభుత్వం ఆమోదించిన ప్రాజెక్టులు త్వరితగతిన కార్యరూపం దాల్చాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంతో ఇప్పటి వరకు ఒప్పందాలు కుదుర్చుకున్న సంస్థల యాజమాన్యాలతో అధికారులు నిరంతరం సంప్రదింపులు జరిపి ప్రాజెక్టుల పనులు సకాలంలో పూర్తి చేసేలా చూడాలన్నారు. బుధవారం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 15వ రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం వివిధ పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదం తెలియచేసింది. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, అనగాని సత్యప్రసాద్, టీజీ భరత్, పి.నారాయణ, కె.అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవి కుమార్, బీసీ జనార్ధన్‌రెడ్డి -మిగతా 2లో

## చిన్నారి హత్యకేసు నిందితుడు కులవర్ధన్ ఆత్మహత్య

**చెరువులో పడి మృతి చెందినట్లు పోలీసుల గుర్తింపు**

**ఆత్మహత్యే అని ఎస్పీ నిర్ధారణ**



అన్నమయ్య, ఫిబ్రవరి 18 : మదనపల్లిలో ఏడేళ్ల చిన్నారి దారుణ హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన కులవర్ధన్ మృతదేహం కురబలకోట మండలం కనసానిపల్లె చెరువులో -మిగతా 2లో



## ఏఐ, వాణిజ్య కారిడార్లపై యూఎస్ రాయబారి చర్చలు

**భారత్-అమెరికా బంధంలో కొత్త అధ్యాయం**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 :** భారత్–అమెరికా మధ్య ఆర్థి క, సాంకేతిక సంబంధాలను సరికొత్త శిఖరాలకు చేర్చే లక్ష్యంతో యూఎస్– ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్ షిప్ ఫోరం కీలక సమావేశాన్ని నిర్వ హించింది. ఈ సదస్సులో అమెరికా రాయబారి సెర్గియో గోర్ మిగతా–2లో

## అసెంబ్లీ ఆవరణలో చేనేత స్టాళ్లు

**నేటి నుంచి ఆప్కో ఆధ్వర్యంలో 12 చేనేత స్టాళ్లు ప్రారంభం**

**బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకూ స్టాళ్ల నిర్వహణ**

**స్టాళ్ల ద్వారా ప్రఖ్యాతిగాంచిన చేనేత వస్త్రాల విక్రయం**

**అమ్మకానికి పొందూరు షర్ట్‌లు పంచెలు, కండువాలు**

**మాధవవరం, వెంకటగిరి, ధర్మవరం, రాజమండ్రి, బందరు పట్టు చీరలు కూడా విక్రయం**

**చేనేత వస్త్రాల అమ్మకాలు పెంచడమే లక్ష్యం : మంత్రి సవిత**

2



## పర్యాటక రంగానికి విస్తృత ప్రచారం కల్పించండి

**సచివాలయంలో పర్యాటక శాఖ మార్కెటింగ్ కమిటీ భేటీలో మంత్రి**

**30 అంశాలతో కూడిన అజెండాపై సుదీర్ఘ చర్చ**

**రాబోయే ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించాలని నిర్ణయం**



**అమరావతి, ఫిబ్రవరి 18 (మనసులో మాట):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక రంగానికి వివిధ రూపాల్లో మరింత ప్రాచుర్యం కల్పించి, పర్యాటకులను పెద్ద ఎత్తున ఆకర్షించాలని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అధికారులను ఆదేశించారు. బుధవారం వెలగపూడి సచివాలయం రెండవ బ్లాక్‌లోని తన ఛాంబర్‌లో మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన 30 అంశాలతో కూడిన అజెండాపై మార్కెటింగ్ కమిటీ రెండో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పర్యాటక శాఖకు కల్పించాల్సిన ప్రచారం, మార్కెటింగ్, ఈవెంట్స్, ఉత్సవాలు, అడ్వర్టైజ్ మెంట్ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. పర్యాటక ఉత్సవాలపై విశ్లేషించారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ -మిగతా 2లో

## డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం



**ఉభయ గోదావరి జిల్లాల్లో డ్రైనేజ్ సమస్యలు, పంట నష్టాలపై అసెంబ్లీలో చర్చ**

**రాజోలు ఎమ్మెల్యే వరప్రసాద్ ప్రశ్నకు సమాధానమిచ్చిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**అమరావతి, ఫిబ్రవరి 18 (మనసులో మాట):** రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో రాజోలు ఎమ్మెల్యే దేవావర ప్రసాద్ రాజోలు నియోజకవర్గంలో తీవ్రంగా నెలకొన్న డ్రైనేజ్ సమస్యలపై ప్రశ్నించారు. డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల గత, ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సుమారు 6000 ఎకరాల్లో పంటలు మునిగి పోయి రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారని ఆయన వెల్లడించారు. ప్రభావిత రైతులకు తక్షణ నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. సముద్ర మట్టం పెరుగుదల, భూమి కుంగిపో వడం, డ్రైనేజ్ నీటిలో ఉప్పు శాతం పెరగడం వంటి కారణాల వల్ల సుమారు లక్ష ఎకరాలకు పైగా కొబ్బరి తోటలు దెబ్బతిన్నాయని, వేలాది కొబ్బరి చెట్లు ఎండిపోయి పాడైపోయాయని పేర్కొన్నారు. టెక్నికల్ కమిటీ నివేదికల ఆధారంగా ఈ సమస్యను ప్రకృతి విపత్తుగా గుర్తించి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. లైడార్ సర్వే కూడా జరుగుతోందని తెలిపారు. దీనికి సమాధానంగా వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమాధానమిస్తూ , ఉభయ గోదావరి జిల్లాల్లో డ్రైనేజ్ -మిగతా 2లో



## టీటీడీ కల్తీ నెయ్యిపై చర్చకు సిద్ధం

**గొడవలు చేయడం కాదు..**

**ఆధారాలతో రండి**

**వైసీపీ సభ్యులకు హోంమంత్రి అనిత సవాల్**

2

## పంచాయతీరాజ్ సవరణ బిల్లుకు ఆమోదం

**18 ఏళ్లు నిండిన యువతకు ఏడాదికి నాలుగు సార్లు ఓటు హక్కు నమోదుకు అవకాశం**

**కేంద్ర చట్టంతో అనుసంధానం చేస్తూ చారిత్రాత్మక నిర్ణయం**

**పవన్ కల్యాణ్ తరపున శాసనసభలో బిల్లును ప్రవేశపెట్టిన మంత్రి దుర్గేష్**

## ఏఐ సమ్మిట్‌లో చైనా రోబో

- మోదీ సర్కార్ భారత్ పరువు తీసింది: రాహుల్ గాంధీ




## 22ఎ జాబితా నుండి భూముల తొలగింపు మరింత సరళతరం

**ఇంఛార్జ్ మంత్రులు, జిల్లా కలెక్టర్లతో కలిసి ప్రత్యేక డ్రైవ్**

**పేదలకు లబ్ది చేకూరేలా నిషేధిత జాబితా భూములపై నిర్ణయం**

**అసెంబ్లీ సమావేశాల్లో రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్**

**అమరావతి, ఫిబ్రవరి 18 (మనసులో మాట):** 22ఎ నిషేధిత జాబితా నుండి భూములను తొలగించే ప్రక్రియను మరింత సరళతరం చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. బుధవారం శాసనసభలో టీడీపీ ఎమ్మెల్యే కొలికలపూడి శ్రీనివాసరావు, బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు భూ ఆక్రమణ, 22ఎ జాబితా నుండి తొలగింపు అంశాలపై అడిగిన ప్రశ్నలకు మంత్రి అనగాని సమాధానమిస్తూ 22ఎ నిషేధిత జాబితా నుండి ప్రవేట్ భూములను తొలగించేందుకు ఇప్పటికే మెమోను జారీ చేశామని, ఇందులో ఐదు రకాల భూములను నిషేధిత జాబితా నుండి తొలగించే అవకాశాన్ని కల్పించామని చెప్పారు. ఈ సందర్భంలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు కలుగజేసుకొని 22ఎ నిషేధిత భూముల సమస్య రాష్ట్ర మంతా ఉందని -మిగతా 2లో





2

## చిన్నారులపై లైంగిక వేధింపులను తక్కువ చేసి చూడలేం

**అలహాబాద్ హైకోర్టు వివాదాస్పద ఉత్తర్వులు కొట్టివేసిన సుప్రీంకోర్టు**

## ఐసీటీ రంగంలో నవశకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 : భారత దేశం, యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య సాంకేతిక, వృత్తిపరమైన సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా ఒక చరిత్రాత్మక అడుగుపడింది. సమాచార – మిగతా 2లో



మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# పంచాయతీరాజ్ సవరణ బిల్లుకు ఆమోదం

**అమరావతి, ఫిబ్రవరి 18 (మనసులో మాట):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ సవరణ బిల్లు – 2026 కు ఏకగ్రీవ ఆమోదం లభించింది. ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖామాత్యులు కొణిదల పవన్ కళ్యాణ్ తరపున పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సభ్యులందరూ బిల్లును స్వాగతించారు. బిల్లు లోని ముఖ్యాంశాలు పరిశీలిస్తే గతంలో పంచాయతీరాజ్ సంస్థల్లో ఓటు హక్కు పొందడానికి కేవలం జనవరి 1వ తేదీని మాత్రమే ప్రామాణికంగా తీసుకునేవారు. దీనివల్ల జనవరి 2న 18 ఏళ్లు నిండిన యువత మరో ఏడాది వేచి చూడాల్సి వచ్చేది. తాజా సవరణ ప్రకారం, ఏడాదికి నాలుగు సార్లు (జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1) ఓటు హక్కు నమోదుకు అవకాశం కల్పించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి కేంద్ర చట్టం ఇప్పటికే ఈ నాలుగు తేదీల విధానాన్ని అమలు చేస్తోంది. మున్సిపాలిటీల్లో కూడా ఇదే విధానం ఉంది. ఇప్పుడు పంచాయతీరాజ్ సంస్థలను కూడా వీటికి అనుసంధానించడం ద్వారా రాష్ట్రంలో ఒకే విధమైన ఓటర్ల జాబితా విధానం అమల్లోకి వస్తుంది. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం డిసెంబర్ 23, 2025న ఈ అంశంపై ఆర్డినెన్స్ జారీ చేసింది. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో దీనికి శాసనసభ చట్టబద్ధత కల్పించింది. ఈ బిల్లుపై జరిగిన చర్చలో ఎమ్మెల్యేలు లోకం నాగ మాధవి (నెల్లిమర్ల), ఎన్. ఈశ్వరరావు (ఎచ్చెర్ల), గోరంట్ల బుచ్చయ్య చౌదరి (రాజమహేంద్రవరం రూరల్) పాల్గొన్నారు. ఓటర్ల జాబితాలో అక్రమాలను తొలగించి, పారదర్శకమైన జాబితాను రూపొందించాలని వారు సూచించారు. సభ్యుల సూచనలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్తానని మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. సభ్యులందరి ఆమోదంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ సవరణ బిల్లు – 2026 ఆమోదం పొందినట్లు డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ప్రకటించారు.

# విశాఖ తీరంలో నౌకాదళ విన్యాసాలు

(మొదటి పేజీ తరువాయి)

దేశ నిబద్ధతను చాటిచెప్పేలా ఈ కార్యక్రమం సాగింది. రాష్ట్రపతి ఐఎన్ఎస్ సుమేధ అనే ప్రెసిడెన్షియల్ యాచ్‌పై ప్రయాణిస్తూ, సముద్ర తీరం వెంబడి లంగరు వేసి ఉన్న 71 భారతీయ, విదేశీ నౌకలను నిశితంగా పరిశీలించారు. ఈ భారీ ప్రదర్శనలో 45 భారతీయ నౌకాదళ నౌకలతో పాటు, 19 విదేశీ యుద్ధనౌకలు, కోస్ట్ గార్డ్, మర్చంట్ నేవీ, పరిశోధనా సంస్థలకు చెందిన వివిధ నౌకలు పాల్గొని సముద్ర రంగ వైవిధ్యాన్ని ప్రదర్శించాయి.

ఈ సమీక్షా కార్యక్రమంలో భాగంగా యుద్ధనౌకలు, సబ్ మెరైన్ల కవాతు, నౌకాదళ విమానాల విన్యాసాలు, సెయిలింగ్ వెసెల్ పరేడ్లు నిర్వహించారు. హెలికాప్టర్ల ద్వారా సాహసోపేతమైన శోధన, సహాయక చర్యల ప్రదర్శనలు, మెరైన్ కమాండోల హై–ఇంటెన్సిటీ యుద్ధ విన్యాసాలు నౌకాదళం కార్యాచరణ సిద్ధతను కళ్లకు కట్టాయి. ఈ సందర్భంగా సభికులను ఉద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి, స్థిరమైన సముద్ర వ్యవస్థను నిర్ధారించడానికి దేశాల మధ్య ఐక్యత, నమ్మకం, సామూహిక బాధ్యత అత్యంత కీలకమని నొక్కి చెప్పారు. వివిధ దేశాల జెండాలతో వచ్చిన నౌకలు, ప్రపంచవ్యాప్తంగా వచ్చిన నావికుల సమక్షం అంతర్జాతీయ సమైక్యతకు చిహ్నమని, సముద్రాల ద్వారా ఐక్యత అనే ఈ కార్యక్రమ ఇతివృత్తం ప్రపంచానికి బలమైన సహకార సందేశాన్ని ఇస్తుందని ఆమె కొనియాడారు. భారతదేశ సముద్ర రంగ ప్రయాణం వసుధైవ కుటుంబం అనే గొప్ప నాగరికత విలువలతో ముడిపడి ఉందని రాష్ట్రపతి గుర్తు చేశారు. శతాబ్దాలుగా సముద్రాలు కేవలం వాణిజ్యానికే కాకుండా సాంస్కృతిక మార్పిడికి వారధులుగా నిలిచాయని పేర్కొంటూ, విశాఖపట్నం గొప్ప నౌకాదళ వారసత్వాన్ని ఆమె ప్రశంసించారు. ప్రాంతీయ భద్రత, ఉమ్మడి శ్రేయస్సు కోసం భారత్ ప్రతిపాదించిన మహాసాగర్ విజన్ గురించి ఆమె వివరించారు. భారత నౌకాదళం దేశ ప్రయోజనాలను కాపాడటంతో పాటు, విపత్తుల సమయంలో తక్షణమే స్పందిస్తూ ప్రాంతీయ స్థిరత్వానికి, అంతర్జాతీయ నౌకాదళ భాగస్వామ్యాల బలోపేతానికి విశేష కృషి చేస్తున్నదని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి కె. రామ్ మోహన్ నాయుడుతో పాటు పలువురు ఉన్నతాధికారులున్నారు.

# చిన్నారి హత్యకేసు నిందితుడు కులవర్ధన్ ఆత్మహత్య

(మొదటి పేజీ తరువాయి)

లభ్యమైంది. అతను ఆత్మహత్య చేసుకున్నట్లుగా గుర్తించారు. చిన్నారి హత్య కేసుపై జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మీడియాతో మాట్లాడుతూ.. కురబలకోట మండలం కనసానిపల్లె చెరువులో బుధవారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైందని తెలిపారు. మృతదేహాన్ని కులవర్ధన్‌గా అతని బంధువులు గుర్తించారని ఎస్పీ చెప్పారు. మృతదేహాన్ని మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించినట్లు పేర్కొన్నారు. కులవర్ధన్ బంధువులు వచ్చిన తర్వాత పోస్టుమార్టం నిర్వహిస్తామని ఎస్పీ తెలిపారు. మంగళవారం కులవర్ధన్‌ను అతని ఇంటి వద్ద అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలిస్తుండగా.. పోలీసుల నుంచి తప్పించుకుని అతడు పారిపోయాడని తెలిపారు. అతని ఆచూకీ కోసం మూడు బృందాలు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టాయి. బుధవారం ఉదయం చెరువులో కులవర్ధన్ మృతదేహం తేలినట్లు తెలిసిందన్నారు. ప్రాథమిక విచారణలో అతడు ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోందని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి వెల్లడించారు.

# టీటీడీ కల్తీ నెయ్యిపై చర్చకు సిద్ధం

**అమరావతి, ఫిబ్రవరి 18 (మనసులో మాట):** టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంపై ఏపీ అసెంబ్లీలో తాము చర్చకు సిద్ధమని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. చర్చ కాకుండా రచ్చ చేయాలనుకుంటున్న వైసీపీ సభ్యుల తీరుపై మండిపడ్డారు. చేసిన పాపాలు బయటపడకుండా చేస్తున్న రాద్ధాంతంగా అభివర్ణించారు. ప్రజాహితం గురించి ఎలాంటి చర్చలకైనా తాము సిద్ధమని సవాల్ చేశారు. ఆధారాలతో రావాలని వైసీపీ సభ్యులకు ఛాలెంజ్ చేశారు. టీటీడీ కల్తీ నెయ్యి విషయంపై చర్చకు సిద్ధమని మంగళవారం సభలోనే మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటించారని అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద అనిత మాట్లాడారు. టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంపై సిట్ తమ ప్రభుత్వానికి ఇచ్చిన రిపోర్టులో అసలు అది నెయ్యి కాదని.. రసాయనాల మిశ్రమమని చెప్పిందని తెలిపారు. గతంలో కూడా పింక్ డైమండ్ గురించి వైసీపీ సభ్యులు సభ సమయాన్ని వృథా చేశారని విమర్శించారు. అధికారుల విచారణలో పింక్ డైమండ్ అనేది లేదని తేలిందన్నారు. హెరిటేజ్ సంస్థ 34 సంవత్సరాలుగా ఉందని.. ఆ సంస్థ నుంచి దేవాలయాలకు నెయ్యి పంపిణీ చేయకూడదనే నిబంధనను తమ ప్రభుత్వం పెట్టిందని స్పష్టం చేశారు. వైసీపీ సభ్యులు సంబంధం లేని విషయాలని సభకు తీసుకువచ్చి రాద్ధాంతం చేస్తే కుదరదని... ఆధారాలు ఉంటే రండి చర్చకు సిద్ధమని హోం మంత్రి అనిత సవాల్ విసిరారు. వైసీపీ నేతలకు దేవుడంటే లెక్క లేదని మండిపడ్డారు. టీటీడీ నెయ్యికి సంబంధించి సేకరణ లేని సంస్థకు జగన్ హయాంలో కాంట్రాక్ట్ ఇచ్చారని, ఆ నెయ్యిలో ఎలాంటి రసాయనాలు కలిపారో కూడా సభలో చర్చిద్దామని ఛాలెంజ్ చేశారు. ఎవరితోనైనా ఆడుకోండని.. కానీ వేంకటేశ్వరస్వామితో ఆటలాడొద్దని హెచ్చరించారు. వైసీపీ సభ్యులే కల్తీ లడ్డూ మీద వాయిదా తీర్మానం, ఇందాపూర్ డెయిరీ పైన వాయిదా తీర్మానం ఇచ్చారని ప్రస్తావించారు. మదనపల్లి చిన్నారి ఘటన విషయంలో నిందితుడు కులవర్ధన్ ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. అతను చేసింది తప్పని.. అందుకే ఆత్మహత్య చేసుకున్నాడని

# 27 ప్రాజెక్టులు.. రూ.29,021 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

దుర్గేష్, వాసంశెట్టి సుభాష్, సీఎస్ కె.విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఐటీ, విద్యుత్, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, మౌలిక సదుపాయాలు, పరిశ్రమల రంగాలకు చెందిన 27 ప్రాజెక్టుల ప్రతిపాదనలకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. రూ.29,021 కోట్ల విలువైన ప్రాజెక్టులకు 15 వ ఎస్ఐపిబి సమావేశం ఆమోదం తెలియచేసింది. వీటి ద్వారా 22,407 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. ప్రతిష్టాత్మక సంస్థలైన గూగుల్, ఆర్సెల్లార్ మిట్టల్, బీపీసీఎల్ వంటి మెగా ప్రాజెక్టులు వరుసగా ఏర్పాటు కావాల్సి ఉందని, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని సీఎం స్పష్టం చేశారు. భూ కేటాయింపులు జరిపినప్పటికీ నిర్ణీత కాల వ్యవధిలో పనులు ప్రారంభించని సంస్థలతో సంప్రదింపులు జరపాలని, నిర్మాణానికి ముందుకు రాకుంటే భూములు వెనక్కి తీసుకునేందుకు వెనకాడవద్దని చెప్పారు. దీనిపై మంత్రుల కమిటీ దృష్టి పెట్టి..అవసరమైతే అనుమతులు రద్దు చేయాలన్నారు. ప్రతీ ఒప్పందమూ వేగంగా సాకారం కావాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని వివరించారు. రాష్ట్రంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేలా ఎన్నారైలను ఆహ్వానించాలని అధికారులను సీఎం నిర్దేశించారు. రాష్ట్రంలో సెమీ కండక్టర్ ప్రాజెక్టులు మరిన్ని వచ్చేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అలాగే సొంత భూముల్లో ప్రాజెక్టులు ఏర్పాటు చేసుకునేవారికి అదనపు ప్రోత్సాహకాలు అందించే విషయాన్ని పరిశీలించాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

### ఐకానిక్‌గా విశాఖలో ‘భారత్ మండపం’

విశాఖ, అమరావతి, తిరుపతి రీజియన్లుగా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని చెప్పారు. సూర్యలంక, పోలవరం, పులికాట్, గండికోట, శ్రీశైలం, మదనపల్లి, హార్స్‌లీ హిల్స్ వంటి క్లస్టర్లు ఏర్పాటు చేసి అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఆయా క్లస్టర్లలో షాపింగ్ మాల్స్, హోటల్స్ వంటివి వస్తే పర్యాటకుల్ని మరింతగా ఆకట్టుకోవచ్చని చెప్పారు. విశాఖలో భారత్ మండపం వస్తోందని అది ఐకానిక్‌గా నిలిచేలా చూడాలన్నారు. దేశంలోనే అత్యుత్తమ కన్వెన్షన్ సెంటర్‌గా నిలవాలన్నారు. అలాగే ప్రతీ జిల్లాలో శిల్పారామాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కాకినాడ, ఏలూరు లాంటి ప్రాంతాలు సహా రాష్ట్రంలో మరిన్ని హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్లు రావాల్సి ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. 50 వేల రూములు లక్ష్యం కావాలన్నారు. రాష్ట్రంలో జాతీయ స్థాయి మెగా ఈవెంట్లు కూడా జరగాల్సి ఉందన్నారు. స్పోర్ట్స్ సిటీ, క్రియేటివ్ సిటీ ఎకో సిస్టం లాంటివి రాష్ట్రంలో నెలకొనాలన్నారు. హెల్త్ టూరిజం కూడా గణనీయంగా పెరిగేలా చూడాలన్నారు. తిరుపతిలో కలినరీ ఇనిస్టిట్యూట్ ఏర్పాటుపై ఏపీలోని ఆహార రంగాన్ని ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాలని, హాస్పటాలిటీలో డీమ్డ్ యూనివర్సిటీ వంటి వాటిని ప్రమోట్ చేయాలని సీఎం చెప్పారు.



ఫుడ్ ప్రాసెసింగ్‌లోనూ విప్లవాత్మకమైన మార్పులు అందిపుచ్చుకోవాలన్నారు. ఆక్వా కల్చర్‌లో వాల్యూ అడిషన్ జరిగినప్పుడే, అమెరికాకు ఎగుమతులు మళ్లీ పెరిగే అవకాశం ఉంటుందన్నారు. దీంతో డైరీ, పౌల్ట్రీ, లైవ్ స్టాక్, మీట్ ఎగుమతులూ పెరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. తిరుపతిని మ్యారేజ్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దాలన్ని సీఎం సూచించారు.

### ఉద్యోగాల వివరాలతో నైపుణ్యం పోర్టల్

ఇకపై ప్రతీ నెలా ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష చేస్తానని అధికారులతో ముఖ్యమంత్రి అన్నారు. ఎస్ఐపీబీ ఆమోదం తెలిపిన ప్రాజెక్టులతో పాటు సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఒప్పందం జరిగిన ప్రాజెక్టుల నిర్మాణంపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. కార్యకలాపాలు ప్రారంభించే తేదిని కూడా స్పష్టంగా పేర్కొనాలన్నారు. ఇప్పటివరకు యువతకు లభించిన ఉద్యోగాల వివరాలు నైపుణ్యం పోర్టల్‌తో అనుసంధానించాలని సూచించారు. ఇంకా ఎన్ని ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయో కూడా తెలిసేలా రియల్ టైమ్‌లో అప్డేట్ చేయాలన్నారు. త్వరలో వేర్ హౌసింగ్ పాలసీని కూడా తీసుకురావాలని అధికారులను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశించారు. విశాఖ, విజయవాడ తిరుపతి నగరాల్లో ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు పెద్దఎత్తున ఏర్పాటు చేసేలా కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ఇప్పటివరకు 15 సార్లు ఎస్ఐపీబీ సమావేశాలు జరగ్గా మొత్తం రూ.9,03,726 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. తద్వారా 8,58,082 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి.

# అసెంబ్లీ ఆవరణలో చేనేత స్టాళ్లు

**అమరావతి, ఫిబ్రవరి 18 (మనసులో మా ట):** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చేనేత రంగానికి అధిక ప్రాధాన్యమిస్తోంది. ముఖ్యంగా చేనేత వస్త్రాల అమ్మకాలు పెంచేలా ఎగ్జిబిషన్లు, బజార్లు, వివిధ సంస్థలతో ఒప్పందాలు చేసుకుంటోంది. పండగ సమయాల్లో భారీ డిస్కౌంట్లు అందజేస్తూ చేనేత వస్త్రాల వినియోగం పెంచడంతో పాటు నేతన్నలకు ఏడాది పాటు ఉపాధి కల్పించడమే కాకుండా ఆదాయం ఆర్జించేలా చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ ఆవరణలో చేనేత స్టాళ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో అసెంబ్లీకి, శాసనమండలికి వస్తున్నారు. చేనేత వస్త్రాల అమ్మకాలు పెంచే లక్ష్యంతో గురువారం నుంచి బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకూ ఆప్కో ఆధ్వర్యంలో 12 స్టాళ్లను చేనేత, జౌళి శాఖాధికారులు ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో తయారవుతున్న ప్రఖ్యాతగాంచిన చేనేత ఉత్పత్తులను ఈ స్టాళ్లలో విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నారు. పొందూరు షర్ట్ లు, పంచెలు, కండువాలు, మాధవవరం, వెంకటగిరి, ధర్మవరం, రాజమండ్రి, ఉప్పాడ, బందరు, మానపల్లి పట్టు, సాధారణ చీరలతో పాటు ఇంటిల్లిపాది వినియోగించుకునే రెడీమేడ్ దుస్తులను ఈ స్టాళ్లలో అమ్మకానికి అందుబాటులో ఉంచనున్నారు. లుంగీలు, టవళ్లు, దుప్పట్లు, ఇతర చేనేత వస్త్రాలను సైతం అమ్మకానికి పెట్టనున్నారు. గురువారం ఈ స్టాళ్లను ప్రారంభించి, అమ్మకాలు ప్రారంభించనున్నారు. అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాళ్లను రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత బుధవారం పరిశీలించారు. ఏయే వస్త్రాలు విక్రయిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఉత్పత్తయ్యే ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన చేనేత వస్త్రాలను, పట్టు చీరలను అమ్మకానికి పెట్టాలని చేనేత, జౌళి శాఖాధికారులకు మంత్రి సవిత ఆదేశించారు. చేనేత స్టాళ్లతో పాటు ఫొటో స్టాల్ కూడా ఏర్పాటు చేస్తున్నారు. చేనేత దుస్తుల వినియోగం పెంచేలా సీఎం చంద్రబాబునాయుడు దంపతులు, మంత్రి నారా లోకేశ్ దంపతులు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహా పలువురు ప్రముఖులు చేనేత ఎగ్జిబిషన్లు సందర్శన, వారు చేనేత వస్త్రాల కొనుగోలు చేసిన, ధరించిన దృశ్యాలను ఈ ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేశారు. నేతన్నలతో సీఎం చంద్రబాబు నాయుడు సంభాషిస్తున్న దృశ్యాలు కూడా ఎగ్జిబిషన్లో ప్రదర్శనకు పెట్టారు.



## చేనేత అమ్మకాలు పెంచడమే లక్ష్యం : మంత్రి సవిత

నేతన్నలకు 365 రోజుల పాటు ఉపాధి కల్పించడంతో పాటు ఆర్థికవృద్ధి కలిగించడమే సీఎం చంద్రబాబు నాయుడు ధ్యేయమని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి చేనేత వస్త్రాల అమ్మకం, వినియోగం పెంచేలా చేనేత ఎగ్జిబిషన్లు, బజార్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏ చిన్న వేడుకగాని, పండుగాని వచ్చినా ప్రత్యేక డిస్కౌంట్లతో చేనేత దుస్తుల అమ్మకాలు చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా ఏపీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ ఆవరణలో ఆప్కో ఆధ్వర్యంలో 12 చేనేత స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా గురువారం నుంచి వచ్చే నెల ఏడో తేదీ వరకూ ఈ స్టాళ్లు నిర్వహిస్తామన్నారు.

చేనేత దుస్తుల వినియోగం పెంచడమే లక్ష్యంగా ఈ స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. బడ్జెట్ సమావేశాలకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా కూటమి నాయకులు, కార్యకర్తలు వందల సంఖ్యలో వస్తుంటారన్నారు. వారంతా చేనేత వస్త్రాలు కొనుగోలు చేయడం ద్వారా, నేతన్నలకు ఆర్థిక భరోసా లభిస్తుందన్నారు. ప్రజలంతా వారంలో ఒకరోజు చేనేత దుస్తులు ధరించడం ద్వారా సంప్రదాయమైన చేనేత వృత్తికి వెన్ను దన్నుగా నిలిచే వారవుతారని మంత్రి సవిత తెలిపారు.

# ఐసీటీ రంగంలో నవశకం

(మొదటి పేజీ తరువాయి)

సమాచార సాంకేతిక (ఐసీటీ) రంగంలో ప్రతిభావంతులైన నిపుణుల రాకపోకలను సులభతరం చేసేందుకు యూరోపియన్ యూనియన్ తన మొట్టమొదటి లీగల్ గేట్‌వే కార్యాలయాన్ని భారత్‌లో ప్రారంభించింది. బుధవారం ఢిల్లీలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ఈ కేంద్రాన్ని అధికారికంగా ఆవిష్కరించారు. ఈ కార్యాలయం ప్రధానంగా భారతీయ ఐటీ నిపుణులు, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులు యూరప్ దేశాల్లో చట్టబద్ధంగా ఉపాధి పొందేందుకు అవసరమైన మార్గదర్శకాలను, వీసా ప్రక్రియలను, ఇతర చట్టపరమైన సాయాన్ని ఒకేచోట అందించనున్నది. ఈ కొత్త చొరవ వల్ల అక్రమ వలసలకు అడ్డుకట్ట పడటమే కాకుండా, నైపుణ్యం కలిగిన భారతీయులకు ఐరోపా మార్కెట్‌లో మరిన్ని అవకాశాలు లభిస్తాయని ఈయూ ప్రతినిధులు పేర్కొన్నారు. ముఖ్యంగా కృత్రిమ మేధ (ఏఐ), సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి రంగాల్లో భారత్ వద్ద ఉన్న అపారమైన మానవ వనరులను వినియోగించుకోవాలని యూరోపియన్ యూనియన్ భావిస్తున్నది. ఈ గేట్‌వే కేవలం ఉద్యోగ అవకాశాలకే పరిమితం కాకుండా, ఇరు ప్రాంతాల మధ్య సాంకేతిక పరిజ్ఞాన మార్పిడికి, స్టార్టప్ సంస్కృతిని ప్రోత్సహించడానికి కీలక వారధిగా పనిచేస్తుంది.

# చిన్నారులపై లైంగిక వేధింపులను తక్కువ చేసి చూడలేం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 (మనసులో మాట):** మైనర్ బాలికలపై జరిగే లైంగిక వేధింపుల కేసుల్లో అత్యాచార ప్రయత్నం అనే అంశంపై అలహాబాద్ హైకోర్టు గతంలో ఇచ్చిన ఒక వివాదాస్పద ఉత్తర్వును సుప్రీంకోర్టు బుధవారం రద్దు చేసింది. లైంగిక ఉద్దేశంతో చిన్నారులను తాకడం లేదా వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించడం వంటి చర్యలను తక్కువ చేసి చూడటం చట్టవిరుద్ధమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. న్యాయవ్యవస్థ ఇటువంటి సున్నితమైన కేసులను విచారించేటప్పుడు బాధితుల పక్షాన నిలబడాలని, నిందితులకు వెసులుబాటు కల్పించేలా చట్టాన్ని తప్పుగా వ్యాఖ్యానించకూడదని ధర్మాసనం హితవు పలికింది. న్యాయమూర్తులు తమ తీర్పుల్లో పరిశీలనల్లో మరింత న్యాయ సున్నితత్వం ప్రదర్శించాలని, ఇందుకోసం ప్రత్యేక మార్గదర్శకాలను పాటించా లని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ కేసు నేపథ్యాన్ని పరిశీలిస్తే.. అలహాబాద్ హైకోర్టు ఒక నిందితుడికి ఉపశమనం కలిగిస్తూ.. బాలిక శరీర భాగాలను తాకడం మాత్రమే అత్యాచార ప్రయత్నం కిందకు రాదనే అర్థం వచ్చేలా చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా చర్చకు దారితీశాయి. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ధర్మాసనం, పోక్సో చట్టం ప్రాథమిక ఉద్దేశ్యం చిన్నారులకు పూర్తిస్థాయి రక్షణ కల్పించడమేనని గుర్తు చేసింది. ఏదైనా చర్య లైంగిక స్వభావం కలిగి ఉన్నప్పుడు, అది భౌతిక దాడికి దారితీయకపోయినా నేరంగానే పరిగణించాల్సి ఉంటుందని పేర్కొంది.

# పర్యాటక రంగానికి విస్తృత ప్రచారం కల్పించండి

(మొదటి పేజీ తరువాయి)

టూరిజం డెవలప్ మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అమరావతి ఆవకాయ్ ఫెస్టివల్, విశాఖ ఉత్సవ్, అరకు, అనకాపల్లి, గండికోట, ఫ్లెమింగో ఫెస్టివల్, పిఠాపురం సంక్రాంతి సంబరాలు, కొండవీడు ఫెస్టివల్, ఎస్ యానాం బీచ్ ఫెస్టివల్, కంగుండి బౌల్డరింగ్ ఫెస్టివల్, పాకల బీచ్ ఫెస్టివల్ వంటి కార్యక్రమాల ద్వారా పర్యాటక శాఖకు వచ్చిన గుర్తింపుపై మంత్రి దుర్గేష్ సమీక్షించారు. ఉత్సవాల నిర్వహణలో ఈవెంట్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీల పనితీరును అడిగి తెలుసుకున్నారు. తక్కువ బడ్జెట్‌తో ఎక్కువ మందికి చేరేలా సోషల్ మీడియా ప్రచారాలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాల విశిష్టతను తెలిపే డిజిటల్ కంటెంట్, వీడియోలను వైరల్ చేయాలని ఆదేశించారు. పర్యాటకులకు లభించే వసతులపై స్పష్టమైన సమాచారం అందించాలన్నారు. సంబంధిత ఉత్సవాలకు కల్పించే ప్రచార ప్రణాళిక, టూరిజం బ్రోచర్స్, కాఫీ టేబుల్ బుక్స్, అందుకు అయ్యే ఖర్చులను అధికారులకు మంత్రి దుర్గేష్‌కు వివరించారు. 2026 మార్చిలో జర్మనీలో జరిగే ఐటీబీ బెర్లిన్ సదస్సులో ఆంధ్రప్రదేశ్ పర్యాటక ప్రాభవాన్ని చాటిచెప్పేలా పకడ్బందీగా సిద్ధం కావాలని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.

# ప్రగతిపై మంత్రి వరుస సమీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

కుదరదన్నారు.

### గిరిజన విద్యార్థులంటే అంత నిర్లక్ష్యమేంటి?

నూజివీడులోని ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించడం, బోధనకు సంబంధించిన అంశాలపై హాస్టల్ వార్డెన్ ను మంత్రి ఆరా తీశారు. కొన్ని ముఖ్యమైన విషయాలపై సంబంధిత వార్డెన్ మంత్రి ప్రశ్నించడంతో సదరు వార్డెన్ సమాధానాలు చెప్పలేక నీళ్ల నమలాల్సిన పరిస్థితి ఏర్పడింది. హాస్టల్ లో గిరిజన విద్యార్థుల సంఖ్య తగ్గడం ఏంటి? మీరు నిజంగా చిత్తశుద్ధితో పనిచేస్తే విద్యార్థుల సంఖ్య ఎందుకు పెరగదు? మీరు ఉద్యోగాలు చేస్తున్నారా, ఆడుకుంటున్నారా? మీరు సరిగ్గా పనిచేస్తే హాస్టల్ వైపు గిరిజన విద్యార్థులు తప్పకుండా వస్తారు....అంటూ వార్డెన్ నిర్లక్ష్యంపై మంత్రి నిప్పులు చెరిగారు. జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారికి ఫోన్ చేసి వార్డెన్ నిర్వాకాన్ని వివరిం చారు. తక్షణమే నూజివీడు నియోజకవర్గంలోని ట్రైబల్ వెల్ఫేర్ హాస్టళ్ల పరిస్థితులపై దృష్టి పెట్టాలని జిల్లా అధికా రిని ఆదేశించారు. గిరిజన విద్యార్థుల భవిష్యత్తు విషయం లో నిర్లక్ష్యం చేస్తే ఎవ్వరినీ వదిలిపెట్టే పరిస్థితి ఉండదని వార్నింగ్ ఇచ్చారు.

### బీసీ హాస్టళ్లపై అసంతృప్తి ఎందుకు పెరుగుతుంది?

నూజివీడు నియోజకవర్గంలోని బీసీ వెల్ఫేర్ హాస్టళ్ల నిర్వహణ, భోజనం, వసతులు, బోధనకు సంబంధించిన అంశాల్లో ప్రజల్లో సంతృప్తి శాతం ఎందుకు తగ్గుతుందో సమాధానం చెప్పాలని మంత్రి సంబంధిత హాస్టళ్లకు సంబంధించిన వార్డెన్లను నిలదీశారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వార్డెన్లు ఎవరినైనా సరే తక్షణమే సస్పెండ్ చేయాలని జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారిని మంత్రి ఆదేశించారు. బీసీ వెల్ఫేర్ హాస్టళ్లలో అసలు ఏం జరుగుతుందో కనుక్కొని, అక్కడి పరిస్థితులను పరిశీలించి, చక్క దిద్దాల్సిన అంశాలను తన దృష్టికి తీసుకురావాలని జిల్లా అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. బీసీ విద్యార్థులను భవిష్యత్తులో ముందుకు తీసుకెళ్లేలా వార్డెన్లు, అధికారులు వ్యవహరించాలే తప్ప.. ఇలా అసంతృప్తికి గురిచేస్తే సహించే పరిస్థితులు ఉండవని మంత్రి తీవ్రంగా హెచ్చరించారు. ఏవైనా అవసరాలుంటే స్థానిక ప్రజాప్రతినిధులను కలుపుకుంటూ వెళ్లాలని, వారి సహాయసహకారాలు కూడా తీసుకుని విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.

### నూజివీడు ఏరియా ఆసుపత్రిపై ప్రజల్లో సంతృప్తి పెరగాల్సిందే.. లేదంటే కఠిన చర్యలు

నూజివీడు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి విషయంలో ప్రజల్లో సంతృప్తి స్థాయి ఎట్టిపరిస్థితుల్లో పెరగాల్సిందేనని ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులకు మంత్రి పార్థసారథి హుకుం జారీ చేశారు. ఆసుపత్రి నిర్వహణ, పారిశుధ్యం, మౌలిక వసతులు, మందుల పంపిణీ, రోగుల పట్ల వైద్యుల ప్రవర్తన తీరు, వైద్యం చేసే విధానాల్లో మార్పు రాకపోతే సంబంధిత సిబ్బందిపై చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు. పేద ప్రజలు వైద్యం కోసం వస్తే వారికి అవసరమైన రీతిలో వైద్యం అందించడం, అవసరమైన మందులు ఇవ్వడం, మౌలిక సదుపాయాలు కల్పించడం, ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచడం వంటి చర్యలు తీసుకోవడంలో ఎందుకు అలసత్వం వహిస్తున్నారో చెప్పాలని సూపరింటెండెంట్ ను మంత్రి నిలదీశారు. ఆసుపత్రి నిర్వహణకు సంబంధించి ఏమైనా అవసరమైతే చెప్పాలని, సంబంధిత సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని మంత్రి పేర్కొన్నారు. నూజివీడు నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న ప్రాథమిక వైద్యశాలల్లో కూడా ప్రజలకు మంచి వైద్యం అందాలని, పేషెంట్లను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని సంబంధిత అధికారులను హెచ్చరించారు. ఆసుపత్రిలో ఏ ఇబ్బంది ఉన్నా ఉన్నతాధికారులకు ప్రజలు ఫిర్యాదు చేసేలా కంప్లయింట్ బాక్సులు, ఉన్నతాధికారుల అఫీషియల్ నంబర్లు డిస్ ప్లే చేయాలని మంత్రి ఆదేశించారు.



ఒకవైపు ఏపీ బడ్జెట్ సమావేశాలు, మరోవైపు సచివాలయంలోని తన కార్యాలయానికి వచ్చే ప్రజలు, వివిధ వర్గాల వారిని సమర్థించుకోవడం, మరోవైపు నియోజక వర్గ పురోగతి విషయాలను సమీక్షించుకుంటూ మంత్రి పార్థసారథి బిజీబిజీగా గడుపుతున్నారు. ప్రజాసేవలో మంత్రి పార్థసారథి గేర్ మార్చారంటూ కామెంట్లు కూడా వినిపిస్తున్నాయి.

# 22ఎ జాబితా నుండి భూముల తొలగింపు మరింత సరళతరం

(మొదటి పేజీ తరువాయి)

వీటి పరిష్కారానికి ప్రభుత్వం కూడా మంచి మార్గదర్శకాలు కూడా ఇచ్చిందని, ఇవి అమలయ్యేలా చూడాలని మంత్రి అనగానిని కోరారు. దీనిపై మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పందిస్తూ 22ఎ నిషేధిత జాబితా నుండి ప్రైవేట్ భూముల తొలగింపు ప్రక్రియను మరింత సులభతరం చేస్తామన్నారు. తమ రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, తాను, అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షలు చేసుకుంటూ ఒక టీమ్‌గా ఏర్పడి 22ఎ భూముల సమస్యకు పరిష్కారం చూపిస్తున్నామని చెప్పారు. పేదలకు లబ్ధి జరిగేలా, సామాన్యులు నష్టపోకుండా ఉండేలా 22ఎ నిషేధిత భూముల సమస్యను పరిష్కరించమని ముఖ్యమంత్రి తమకు మార్గనిర్దేశం చేశారని, తాము ఆ దిశగా పని చేస్తున్నామని చెప్పారు. జిల్లా స్థాయిలో 22ఎ భూముల తొలగింపునకు ఇచ్చిన ప్రభుత్వ మార్గదర్శకాలను అమలు చేసేందుకు ఇంఛార్జ్ మంత్రులు, జిల్లా కలెక్టర్లు ప్రత్యేక డ్రైవ్ చేపడతారని చెప్పారు. తిరువూరు మండలంలోని రామన్న పాలెం గ్రామంలోని సర్వే నెంబర్ 22 లో ఉన్న ప్రభుత్వ భూముల ఆక్రమణపై ప్రశ్న అడగగా ఆ భూములకు సంబంధించి కోర్టు కేసులు నడుస్తున్నాయని, కోర్టు తీర్పు వచ్చేంతవరకు ఎదురు చూడాల్సి ఉందన్నారు. అలాగే విశాఖలో మాజీ సైనికోద్యోగులకు అసైన్డ్ చేసిన భూముల అమ్మకాలకు సంబంధించి బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ మాజీ సైనికోద్యోగులకు కేటాయించిన భూములను పదేళ్ల తర్వాత వారు గానీ, వారి వారసులు గానీ అమ్ముకోవచ్చని, అయితే అలా కేటాయించిన భూముల్లో నీటి వనరులు ఉంటే కొన్ని సుప్రీంకోర్ట్, హైకోర్టు తీర్పుల రీత్యా, రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఇచ్చిన ఆదేశాల ప్రకారం వాటిని సంరక్షించాల్సిన అవసరం

# డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

సమస్య తీవ్రంగా ఉందని అంగీకరించారు. గత ప్రభుత్వంలో ఐదేళ్లు గా డ్రైనేజ్ అభివృద్ధికి ఒక్క పైసా కూడా నిధులు కేటాయించకపోవడం వల్ల పరిస్థితి మరింత విషమించిందని పేర్కొన్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ప్రాజెక్ట్ రూపంలో తీసుకుని సర్వే చేయడానికి రూ.17 కోట్లు విడుదల చేశామని, సర్వే పూర్తి చేసిన వెంటనే ముఖ్యమంత్రి చంద్ర బాబు దృష్టికి తీసుకెళ్లి బ్యాంకుల సహకారంతో సమగ్ర చర్యలు చేపడతా మని హామీ ఇచ్చారు. కొబ్బరి తోటల నష్టంపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్వయంగా ప్రభావిత ప్రాంతాలను సందర్శించి, నిపుణుల బృందంతో పరిశీలించినట్లు మంత్రి తెలిపారు. రైతులకు తగిన న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. మల్కిపురం, మామిడికుదురు మండలాల పరిధిలోని కేసనపల్లి, శంక రగుప్తం తదితర గ్రామాల్లో పెద్దఎత్తున కొబ్బరి చెట్లు ఎండిపోయినట్లు నివేదికలు అందాయని పేర్కొన్నారు. దాదాపు ఒక లక్ష కొబ్బరి చెట్లు పాడై పోయిన నేపథ్యంలో, ప్రతి చెట్టుకు రూ.1,000 చొప్పున మొత్తం రూ.10 కోట్లు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రతిపాదనలు ఆర్థిక శాఖ ఆమోదం కోసం పంపినట్లు వెల్లడించారు.



దీర్ఘకాలిక పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం “శంకరగుప్తం మేజర్ డ్రైన్ ఆధునీక రణ” పనులకు రూ.20.77 కోట్లు మంజూరు చేసిందని, ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించినట్లు తెలి పారు. అదనంగా, కోకోనట్ డెవలప్మెంట్ బోర్డు ద్వారా ఆర్ అండ్ ఆర్ పథకం కింద హెక్టారుకు రూ.32,500లు, అలాగే పాత మొక్కలు తొలగిం చడానికి కొత్త మొక్కలు వేయడానికి ప్రతిపాదన లు తయారుచేస్తున్నాము. విబి–జి–రామ్–జి (ఉపాధి హామీపథకం) పథకం ద్వారా, ఉద్యా నవన (కొబ్బరి) తోటలు పథకంలో భాగంగా పాతవి తొలగించి కొత్తవి నాటటం కోసం, ఎకరా కు గరిష్టంగా రూ.99,181 వరకు ఆర్థిక సాయం అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు మంత్రి తెలిపారు. రైతులకు ఏ పథకం ద్వారా అధిక ప్రయోజనం కలుగుతుందో దానిని

# ఏఐ, వాణిజ్య కారిడార్లపై యూఎస్ రాయబారి చర్చలు

(మొదటి పేజీ తరువాయి)




పాల్గొని, భారత పారిశ్రామిక రంగ ప్రముఖులతో ద్వైపాక్షిక అంశాలపై లోతైన చర్చలు జరిపారు. ముఖ్యంగా కృత్రిమ మేధ (ఏఐ), డిజిటల్ కారిడార్లు , వ్యూహాత్మక వాణిజ్య బంధంపై ఈ సమావేశం ప్రధానంగా దృష్టి సారించింది. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న సాంకేతిక పరిణామాల నేపథ్యంలో భారత్, అమెరికాలు కలిసి పనిచేయడం వల్ల ఉభయ దేశాలకు అపారమైన ప్రయోజ నాలు కలుగుతాయని, సురక్షితమైన నమ్మదగిన డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పనలో ఇరు దేశాల భాగస్వామ్యం కీలకమని సెర్గియో గోర్ అభిప్రాయపడ్డారు. ఈ భేటీలో ఏఐ రంగంలో పరిశోధనలు, పెట్టుబడులు, సరిహద్దుల మధ్య డిజిటల్ వాణిజ్యాన్ని సులభతరం చేసేందుకు ఏర్పాటు చేయాల్సిన కారిడార్ల గురించి విస్తృతంగా చర్చించారు. భారతీయ అగ్రగామి సంస్థల ప్రతినిధులు తమ అనుభవాలను పంచుకుంటూ, అమెరికా సాంకేతికత, భారతీయ నైపుణ్యం కలవడం వల్ల అంతర్జాతీయ మార్కెట్లో విప్లవాత్మక మార్పు లు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కేవలం వ్యాపార లావాదేవీలకే పరిమితం కాకుండా, రక్షణ, అధునాతన సాంకేతిక రంగాలలో



## ఇమ్రాన్ హత్యకు నఖ్వీ కుట్ర

### పాక్ మాజీ ప్రధాని సోదరీమణుల ఆరోపణ

**పాకిస్థాన్ :** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఆరోగ్యంపై తీవ్ర చర్చ జరుగుతోంది. ఆయనకు మెరుగైన వైద్యం అందించాలని పలువురు క్రికెట్ దిగ్గజాలు పాక్ ప్రభుత్వాన్ని కోరిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇమ్రాన్ తోబుట్టువులు సంచలన ఆరోపణలు చేశారు. పాకిస్థాన్ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్ ఆసిమ్ మునీర్, పీసీబీ చీఫ్ మోసిన్ నఖ్వీ తమ సోదరుడి హత్యకు కుట్ర పన్నుతున్నారంటూ ఆరోపించారు. ఈ కుట్ర గురించి ఇటీవల ఇమ్రాన్ తమకు చెప్పారని పేర్కొన్నారు. "వారు నన్ను చంపుతారు. నన్ను చంపడానికి పథకం వేశారు" అని తమ సోదరుడితో జరిగిన సంభాషణను ఉజ్మా ఖాన్, అలీమాఖాన్ మీడియాకు వెల్లడించారు. "మోసిన్ మమ్మల్ని బెదిరిస్తున్నాడు. మా సోదరుడికి కానీ, మాకు కానీ ఏమైనా జరిగితే.. ఎవరినీ వదిలిపెట్టం" అని హెచ్చరించారు. జైలు గదిలో సుదీర్ఘకాలంగా ఒంటరిగా ఉంచడంతో ఇమ్రాన్ కంటిచూపు కోల్పోతున్నారని, ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తోందని పాక్ సుప్రీంకోర్టు నియమించిన న్యాయవాది పరిశీలనలో వెల్లడైన సంగతి తెలిసిందే. ఆయన కుడికన్ను చూపు 85% కోల్పోయినట్లు వార్తలు వచ్చాయి. వెంటనే ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను కోర్టు ఆదేశించింది.



## జాతీయ భద్రతకు రాహుల్ గాంధీ ప్రమాదకరం: రిజిజు

**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తీవ్ర ఆరోపణలు చేశారు. రాహుల్‌కు భారత వ్యతిరేక శక్తులతో సంబంధాలు ఉన్నాయని అన్నారు. విదేశీ పర్యటనల సమయంలో ఆయన వేర్పాటువాదులు, మావోయిస్టులు, అమెరికాకు చెందిన ప్రముఖ పెట్టుబడిదారుడు జార్జిసోరస్ వంటి వ్యక్తులతో రాహుల్ సమావేశమవుతున్నారని ఆరోపించారు. దేశ వ్యతిరేక శక్తులతో చేతులు కలిపే ఆయన జాతీయ భద్రతకు చాలా ప్రమాదకరమన్నారు. ఏఎన్ఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో రిజిజు ఈ వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానానికి సిద్ధమవడంపై రిజిజు మాట్లాడుతూ.. ప్రతిపక్షాలపై ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ నేతలు, ముఖ్యంగా రాహుల్ గాంధీ వారి వ్యాఖ్యలతో చర్చలకు తరచూ అంతరాయం కలిగిస్తారన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడూ ఆయనలాంటి ప్రతిపక్ష నేతను చూడలేదన్నారు. పార్లమెంట్ సమావేశాలు జరగనీయకూడదనే ఉద్దేశంతో కాగితాలు విసిరేయడం, నినాదాలు చేస్తూ వాకౌట్ చేయడం వంటి చిన్న పిల్లల చర్యలు చేస్తుంటారని అసహనం వ్యక్తంచేశారు. రాహుల్ ఈ విధంగా ప్రతిసారీ సభకు అంతరాయం కలిగించడం వల్ల ప్రజల సమస్యల గురించి మాట్లాడాలనుకున్న ఇతర చిన్న పార్టీల నేతలకు అవకాశం ఉండట్లేదన్నారు. అమెరికా ప్రభుత్వానికి భారత్ తలొగ్గిందని.. జాతీయ ప్రయోజనాలతో రాజీ పడుతోందని ఇటీవల లోక్‌సభలో రాహుల్ ఆరోపించిన విషయం తెలిసిందే. అయితే రాహుల్ తన వ్యాఖ్యలతో దేశాన్ని తప్పుదారి పట్టిస్తున్నారని భాజపా పార్లమెంటు సభ్యుడు నిషికాంత్ దూబే ఆరోపిస్తూ.. ఫిబ్రవరి 12న లోక్‌సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఇందుకుగాను రాహుల్ పార్లమెంటరీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని.. ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరారు. ఈ నేపథ్యంలో రాహుల్‌పై కిరణ్ రిజిజు ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.



## చైనా రోబోను మనదిగా చూపించి అవమానించారు

### రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఏఐ ఇంపాక్ట్' సదస్సులో గ్రేటర్ నోయిడాకు చెందిన గల్గోటియాస్ విశ్వవిద్యాలయం చైనా రోబోడాగ్‌ను తాము అభివృద్ధి చేసినట్లుగా పేర్కొంటూ ఒక స్టాల్‌ను ఏర్పాటు చేసింది. ఈ వివాదం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సదస్సులో నుంచి గల్గోటియాస్ విశ్వవిద్యాలయానికి ఉద్వాసన పలికింది. ఈ వివాదంపై లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ఏఐ ఇంపాక్ట్ సదస్సును అధ్వానంగా నిర్వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్ ప్రతిభను ప్రపంచానికి చూపకుండా పీఆర్ స్టంట్ చేస్తున్నారని ఆరోపించారు. భారతీయుల డేటాను అమ్మకానికి పెట్టి చైనా ఉత్పత్తులతో షో చేస్తున్నారని విమర్శించారు. చైనా అభివృద్ధి చేసిన రోబోలను మనవిగా చూపించి అవమానాలకు గురి చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐ సమ్మిట్‌ను ఒక జోక్‌గా మార్చారని మండిపడ్డారు. భారతదేశం ప్రతిభను కనబర్చాల్సిన చోట ఈ తీరు దారుణమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఏఐ సదస్సు ద్వారా ప్రపంచవ్యాప్తంగా దేశాన్ని నవ్వులపాలు చేసిందని అన్నారు. చైనా రోబోలను మనవిగా ప్రదర్శించినందుకు ఆ దేశ మీడియా మనల్ని ఎగతాళి చేస్తోందని అన్నారు. ఇది దేశానికి నిజంగా ఇబ్బందికరమైన పరిణామమని అన్నారు.

## చర్చలు సాగిస్తూనే.. పశ్చిమాసియాకు అమెరికా యుద్ధ విమానాలు

**యూఎస్ :** అమెరికా– ఇరాన్‌ల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతు న్నాయి. అణుఒప్పందానికి సంబంధించి ఇరుదేశాల మధ్య చర్చలు జరుగుతున్న క్రమంలో ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. 24 గంటల్లో దాదాపు 50 అత్యాధునిక ఫైటర్ జెట్లను అమెరికా పశ్చిమాసియాలో మోహరించింది. దీంతో అగ్రరాజ్యం ఏ క్షణాన ఎలాంటి చర్యలకు దిగుతుం దోనని ఆందోళన వ్యక్తమవుతోంది. చర్చలు విఫలమైతే సైనిక చర్యకు దిగుతామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మొదటి నుంచి ఇరాన్‌ను హెచ్చరిస్తున్నారు. జెనీవా వేదికగా ఇరుదే శాల మధ్య జరిగిన రెండో రౌండ్ చర్చలు కూడా ముగిశాయి. ఈ క్రమంలో యూఎస్ తన ఫైటర్‌జెట్లను పశ్చిమాసియాకు పంపడం గమనార్హం. ఈ తాజా చర్యలను అమెరికా అధికారిణి ఒకరు ధ్రువీకరించినట్లు పలు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. యూఎస్‌కు చెందిన ఎఫ్–22, ఎఫ్–16, ఎఫ్–35 వంటి ఫైటర్ జెట్‌లతో పాటు గగనతలం లోనే ఫ్యూయల్ నింపుకునే యుద్ధ విమానాలు మధ్యప్రాచ్యం వైపునకు వెళ్తున్నట్లు కొన్ని ఫ్లైట్ ట్రాకింగ్‌లు కూడా నివేదించాయి. ఇదిలాఉండగా.. అమెరికా విమాన వాహక నౌక యూఎస్ఎస్ జెరాల్డ్ ఆర్ ఫోర్డ్ కరేబియన్ సముద్రం నుంచి పశ్చిమాసియా దిశగా వెళ్తుందని ఓ నేవీ అధికారి తెలిపారు. యుఎస్ఎస్ మహాన్, యూఎస్ఎస్ బెయిన్‌బ్రిడ్జ్, యూఎస్ఎస్ విన్స్టన్ చర్చిల్ వంటి మూడు గైడెడ్ క్షిపణి డిస్ట్రాయర్‌లతో ఇది ప్రయాణిస్తుందని ఆయన వెల్లడించారు. అగ్రరాజ్యానికి చెందిన యుద్ధ విమాన వాహక నౌక యూఎస్ఎస్ అబ్రహం లింకన్‌తో పాటు పలు యుద్ధ విమానాలను ఇప్పటికే ఈ ప్రాంతంలో మోహరించిన సంగతి తెలిసిందే.



### ఇరాన్ వాటిని ఇంకా అంగీకరించలేదు: రూబియో

జెనీవాలో చర్చలు చాలా సానుకూలంగా జరిగాయని అమెరికా, ఇరాన్‌లు పేర్కొన్నాయి. చర్చల్లో పురోగతి సాధించామని.. కొన్ని విషయాలపై ఇంకా స్పష్టత రావాల్సిఉందని యూఎస్ అధికారులు తెలిపారు. ఓ ఒప్పందం కుదుర్చుకునేందుకు మార్గం సుగమమైందని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ వెల్లడించారు. కాగా.. తాజా చర్చలు మిశ్రమ ఫలితాలు ఇచ్చాయని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ పేర్కొన్నారు. ఇరానియన్లు అర్థం కరించడానికి సిద్ధంగా లేని కొన్ని కఠినమైన షరతులను ట్రంప్ నిర్దేశించినట్లు తెలిపారు. యూఎస్ ఇంకా దౌత్యపరమైన పరిష్కారాలనే ఇష్టపడుతుందని అంటూనే.. తమ అధ్యక్షుడి వద్ద మరిన్ని ఎంపికలు ఉన్నాయంటూ హెచ్చరికలు చేశారు.

## భారత ఏఐ ప్రయాణంలో గూగుల్ భాగస్వామి కావాలనుకుంటోంది

### గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్

**న్యూఢిల్లీ :** భారత ఏఐ ప్రయాణంలో గూగుల్ భాగస్వామి కావాలనుకుంటోందని గూగుల్, ఆల్ఫాబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ పేర్కొన్నారు. ఏఐ వినియోగంతో మరికొన్నేళ్లలో భారత్ మరింత ముందుకువెళ్తుందని తాను నమ్ముతున్నానని.. అందువల్లే ఆ దేశంతో భాగస్వామిగా ఉండాలనే స్పష్టమైన ఆశయంతో ఉన్నామన్నారు. ఏఐ సమిట్‌పై కాలిఫోర్నియా నుంచి జాతీయ మీడియాతో వర్చువల్‌గా మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో ఈ మార్పు సాధ్యం కావడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, స్థిరమైన పెట్టుబడులు, డేటాసెంటర్‌ల ఏర్పాటు, స్థానిక భాగస్వాములతో కలిసి పరిశోధనలు నిర్వహించడం, దేశంలోని ప్రతిభావంతులైన యువతకు దేశ, విదేశాల్లో మెరుగైన ఉపాధి అవకాశాలు సృష్టించడం కోసం చర్యలు తీసుకుంటామన్నారు. భారత్‌లో క్లౌడ్ రీజియన్‌ను స్థాపించడానికి గూగుల్ రిలయన్స్ జియోతో కలిసి పనిచేస్తోందని పిచాయ్ పేర్కొన్నారు. ఇందులోభాగంగా రాజస్థాన్‌లో 150 మెగావాట్ల పునరుత్పాదక శక్తిని ఉత్పత్తి చేసే ప్రాజెక్ట్‌లను ఏర్పాటుచేస్తోం దన్నారు. భారత్‌లో గూగుల్ డేటా సెంటర్‌ను విస్తరించడానికి అదానీ, క్లీన్‌మాక్స్ వంటి సంస్థలతో భాగస్వామ్యం ఏర్పరుచుకున్నట్లు తెలిపారు. భారత వినియోగదారుల కోసం మౌలిక సదుపాయాలే కాకుండా ఆధారిత ఉత్పత్తులను అభివృద్ధి చేయడానికి గూగుల్ పనిచేస్తోందన్నారు.



**భారత్‌కు పిచాయ్..** ఢిల్లీలో జరుగుతోన్న అంతర్జాతీయ ఏఐ సదస్సులో పాల్గొనడానికి గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ నేడు భారత్‌కు చేరుకున్నారు. ఏఐ సదస్సు కోసం భారత్‌కు తిరిగిరావడం సంతోషంగా ఉందంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. శుక్రవారం ఆయన సమిట్‌లో పాల్గొని ప్రసంగించనున్నారు.

## అమెరికాతో ట్రేడ్ డీల్..

### రష్యా చమురు దిగుమతుల్లో భారీగా కోత..!

**న్యూఢిల్లీ :** రష్యా నుంచి మన దేశానికి దిగుమతయ్యే వస్తువులు గణనీయంగా తగ్గాయి. ఈ ఏడాది జనవరిలో 40 శాతానికి పడిపోయాయి. ఇందులో రష్యా ముడి చమురుకు భారీ కోత పడింది. భారత్‌లోని శుద్ధి కర్మాగారాలు రష్యా ముడి చమురు కొనుగోళ్లను భారీగా తగ్గించడంతో ఈ పరిణామాలు జరిగినట్లు తెలుస్తోంది. గతేడాది జనవరిలో 4.81 బిలియన్ డాలర్ల వస్తువులను భారత్ రష్యా నుంచి దిగుమతి చేసుకుంది. ఈ ఏడాది అది 2.86 బిలియన్ డాలర్లకే పరిమితమైంది. 2022 నుంచి భారీ తగ్గింపు ధరతో ముడిచమురు దిగుమతులను రష్యా ఆఫర్ చేసింది. అప్పటి నుంచి భారత్‌లో ఈ దిగుమతులు గణనీయంగా పెరిగాయి. అయితే, రష్యాపై పాశ్చాత్య దేశాలు ఆంక్షల ఒత్తిడి పెరగడం, యూఎస్‌తో వాణిజ్య చర్చలు కొనసాగుతున్న క్రమంలో ఇటీవలి కాలంలో ఈ కొనుగోళ్లు మందగించినట్లుగా తెలుస్తోంది. కాగా.. ఇటీవల భారత్– అమెరికా మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఇందులో రష్యా ముడి చమురు కొనుగోలుపై ప్రధానంగా చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. మాస్కో చమురు దిగుమతి చేసుకోమని భారత్ తమకు హామీ ఇచ్చిందని అగ్రరాజ్యం ప్రకటించింది. దీనిపై భారత్ స్పందిస్తూ.. దేశీయ ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేసింది.



## భారత్ సాయం మాకు అత్యంత కీలకం

### ఐరాస చీఫ్ గుటెరెస్ స్పష్టీకరణ

**ఐరాస:** అంతర్జాతీయ సమాజ అభ్యున్నతి కోసం శాశ్వత ప్రాతిపదికన భారత్ అందిస్తున్న సాయం తమకెంతో కీలకమని ఐక్యరాజ్య సమితి (ఐరాస) ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరెస్ స్పష్టం చేశారు. ప్రపంచంలో ఇప్పుడు భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు కీలక పాత్రను పోషించే అత్యంత సానుకూల ధోరణి నడుస్తోందని తెలిపారు. దక్షిణార్ధ గోళ దేశాల పరిధిలో తొలిసారిగా భారత్ నిర్వహిస్తున్న ఏఐ ఇంపాక్ట్ సమిట్–2026లో పాల్గొనేందుకు అమెరికాలోని న్యూయార్క్ నుంచి బయలుదేరే ముందు ఆయన పీటీఐకి ఇంటర్వ్యూ ఇచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాల్లో ఐరాస నిర్వహిస్తున్న పీస్ కీపింగ్ మిషన్లలో అత్యధికంగా 5వేల మంది భారత భద్రతా సిబ్బంది ఉన్నారని తెలిపారు. ఇందుకోసం భారత్‌కు ఐరాస సదా రుణపడి ఉంటుందని చెప్పారు. 2007లో లైబీరియాలో పీస్ కీపింగ్ మిషన్ కోసం పూర్తిగా మహిళలతో కూడిన తొలి పోలీస్ యూనిట్‌ను అందించిన ఘనత భారత్‌కే దక్కుతుందని తెలిపారు. జీ20 సదస్సును భారత్ నిర్వహించిన సమయంలోనే పలు విప్లవాత్మక నిర్ణయాలను తీసుకున్నారని గుర్తు చేశారు.





## దుస్తులను లాగడమూ అత్యాచార యత్నమే: సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ :** మహిళ దుస్తులను పట్టుకొని లాగటం, వక్షోజాలను తాకడం అత్యాచారం కిందకు రాదంటూ అలహాబాద్ హైకోర్టు జడ్జి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఆ వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ జరిపింది. నిందితులకు అనుకూలంగా హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను కొట్టేసింది. 2021 నవంబరులో ఉత్తర్‌ప్రదేశ్‌లోని కస్‌గంజ్ ప్రాంతానికి చెందిన ఓ మహిళ, తన 11 ఏళ్ల (ఘటన జరిగే నాటికి) కుమార్తెతో కలిసి బంధువుల ఇంటి నుంచి తిరిగి వస్తుండగా అదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు వారిని సమీపించి బాలికను ఇంటి దగ్గర దింపుతామని ద్విచక్ర వాహనంపై ఎక్కించుకున్నారు. మార్గమధ్యంలో అమ్మాయిని అసభ్యంగా తాకుతూ కల్వర్టు కిందకు తీసుకువెళ్లేందుకు ప్రయత్నించారు. బాలిక అరుపులు విని అటుగా వెళ్తున్నవారు రావడంతో నిందితులు అక్కడినుంచి పరారయ్యారు. ఈ కేసుపై విచారణ జరిపిన అలహాబాద్ హైకోర్టు జడ్జి మహిళ వక్షోజాలను తాకడం, దుస్తులు పట్టుకొని లాగినంత మాత్రాన అత్యాచారం కిందకు రాదంటూ కేసును కొట్టివేశారు. ఇలాంటి వ్యాఖ్యలతో సమాజంలోకి తప్పుడు సందేశం వెళ్లే అవకాశం ఉందని, సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవాలని అభ్యర్థనలు వచ్చాయి. ఆ కేసును సుప్రీంకోర్టు సుమోటోగా విచారణకు తీసుకుంది. హైకోర్టు న్యాయమూర్తి వ్యాఖ్యలు ఏమాత్రం సున్నితమైనవి కావని, అమానవీయంగా ఉన్నాయని గత విచారణ లో విచారం వ్యక్తం చేసింది. ఆ జడ్జి ఇచ్చిన తీర్పుపై స్టే విధించడమే గాకుం డా.. ఆ వివాదాస్పద వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలంటూ కేంద్రం, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు కూడా జారీచేసింది. ఈ నేపథ్యంలోనే తాజా తీర్పు వెలువడింది.



## పాకిస్థాన్‌కు జల గండం

### రావి నది నీటిని నిలిపివేయనున్న భారత్

**న్యూఢిల్లీ :** పాకిస్థాన్‌కు దశాబ్దాలుగా వెళ్తున్న రావి నది మిగులు జలాలను పూర్తిగా నిలిపివేసేందుకు భారత్ కీలక చర్యలు చేపట్టింది. పంజాబ్–జమ్మూ కశ్మీర్ సరిహద్దులో నిర్మిస్తున్న షాపుర్‌కండి బ్యారేజీ నిర్మాణం తుది దశకు చేరుకుందని, మార్చి 31 నాటికి ఇది పూర్తవుతుందని జమ్మూ కశ్మీర్ జలవనరుల శాఖ మంత్రి జావేద్ అహ్మద్ రాణా ప్రకటించారు. ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే రావి నది నుంచి పాకిస్థాన్‌కు వెళ్లే నీరు పూర్తిగా ఆగిపోనుంది. ఈ బ్యారేజీ ద్వారా నిల్వ చేసిన నీటిని జమ్మూ కశ్మీర్‌లోని కరవు పీడిత ప్రాంతాలైన కతువా, సాంబా జిల్లాల్లోని 32,173 హెక్టార్ల వ్యవసాయ భూములకు అందించనున్నారు. దీంతో పాటు పంజాబ్‌లోనూ 5,000 హెక్టార్లకు ప్రయోజనం చేకూరనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 206 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కూడా జరగనుంది. ఇప్పటివరకు భారత్ వినియోగించుకోని ఈ నీరు వృథాగా పాకిస్థాన్‌కు వెళ్తోందని, ఇకపై దానిని మన రైతుల ప్రయోజనాల కోసం వాడుకుంటామని మంత్రి రాణా స్పష్టం చేశారు. 1960 నాటి సింధు జలాల ఒప్పందం ప్రకారం రావి నదిపై భారత్‌కు పూర్తి హక్కులు ఉన్నాయి. వాస్తవానికి ఈ ప్రాజెక్టుకు 1982లోనే నాటి ప్రధాని ఇందిరా గాంధీ శంకుస్థాపన చేసినా.. పంజాబ్, జమ్మూ కశ్మీర్ మధ్య వివాదాల కారణంగా దశాబ్దాలుగా నిలిచిపోయింది. 2018లో కేంద్రం జోక్యంతో పనులు తిరిగి ప్రారంభమయ్యాయి. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ పట్ల కఠినంగా వ్యవహరించాలనే వ్యూహంలో భాగంగానే భారత్ ఈ ప్రాజెక్టును వేగవంతం చేసినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.



## ఇండియా ఏఐ సదస్సు మరో రోజు పొడిగింపు

**న్యూఢిల్లీ :** భారత్ ఆతిథ్యమిస్తున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు (ూ× ×ఎ–జుఖష్ాబఎఎత్ 2026)ను మరో రోజుకు పొడిగిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ సదస్సుకు భారీగా ప్రదర్శనకారులు, సందర్శకులు తరలివస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఢిల్లీలో జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 16 నుంచి 20 వరకు నిర్వహించనున్నట్లు మొదట కేంద్రం పేర్కొంది. కాగా దీనికి విపరీతమైన స్పందన వస్తుండడంతో 21వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు తెలిపింది. ప్రజల సౌలభ్యం కోసం ఎక్స్‌పో సమయాన్ని సాయంత్రం 6 గంటలకు బదులుగా రాత్రి 8 గంటల వరకు పొడిగించామంది. సమిట్‌లో భాగంగా గురువారం పలు అధికారిక కార్యక్రమాలు నిర్వహించనున్న నేపథ్యంలో భారత్ మండపంలోకి రేపు ప్రజలను అనుమతించరని నిర్వాహకులు తెలిపారు. 21 వరకు ఈ సమిట్ కొనసాగుతుంది. సదస్సు కోసం 3 లక్షల మందికి పైగా పేర్లు నమోదు చేసుకున్నారని కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. ఇప్పటివరకు దాదాపు 2.5 లక్షల మంది ఇందులో పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమానికి యువత అధికంగా హాజరవుతుండడం వారిలో ఏఐపై పెరుగుతున్న ఆసక్తిని తెలియజేస్తోందన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



సంపాదకీయం

# గ్రామ, పట్టణాల అభివృద్ధి లక్ష్యం కావాలి!

రాష్ట్రంలో మున్సిపల్, పంచాయతీ ఎన్నికల కోలాహలం ముగిసింది. ఇప్పుడు అసలైన సవాలు ప్రారంభమైంది. రాజకీయ పోరాటాలు పక్కన పెట్టి, గ్రామాలు మరియు పట్టణాల సర్వతోముఖాభివృద్ధిపై దృష్టి సారించాల్సిన గురుతర బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఉంది. ఎన్నికల్లో గెలుపు గుర్రాలుగా నిలిచిన సర్పంచ్‌లు, మున్సిపల్ చైర్మన్లకు పదవులు కేవలం అధికారం మాత్రమే కాదు, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన పరీక్షా సమయం.

గ్రామాలు, పట్టణాల ఎన్నికలు పూర్తిక ఆవడంతో ఇక అభివృద్ధిపై దృష్టి పెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి సాగించే బాధ్యత సిఎం రేవంత్‌పై ఉంది. ఎన్నికల్లో ఎన్ని రాజకీయాలు చేసినా, అభివృద్ధి విషయంలో సమన్వయంతో అందరినీ కలుపుకుని పోవాల్సి ఉంటుంది. రానున్నది వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాల్సి ఉంది. మంచినీరు, పారిశుద్యం లాంటి సమస్యలు రాజ్యమేలుతున్నాయి. గ్రామస్థాయిలో అవినీతి విపరీతంగా ఉంది. పంచాయితీ వ్యవహారాలను, మున్సిపల్ వ్యవహారాలను పారదర్శకంగా సాగించాలి. పూర్తిస్థాయి కంప్యూటీకరణతో పనులను వేగంగా జరిగేలా చూడాలి. ఎందుకంటే అవినీతిరహిత, పారదర్శక పాలన అన్నది గ్రామాల నుంచే ప్రారంభం కావాలి. మున్సిపాలిటీల్లో కూడా పారదర్శక విధానాలకు పెద్దపీట వేయాలి. మంచినీరు, పారిశుధ్య పనులకు ప్రాధాన్యం ఇవ్వాలి. నిధుల విడుదలలో కూడా రాజకీయాలు లేకుండా చూడాలి. గ్రామాభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర అత్యంత కీలకం. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు, మున్సిపల్ ఛైర్మన్లకు పాలనా పరమైన అవగాహన కల్పించాలి. ఇప్పటికే పంచాయతీల సర్పంచ్‌లకు విడతల వారీగా శిక్షణ అందిస్తున్నారు. మున్సిపల్ ఛైర్మన్లకు, వైఎస్ ఛైర్మన్లకు కూడా శిక్షణ అందించాలని సిఎం నిర్ణయించారు. అందువల్ల పాలనా పరంగా ప్రజలకు సేవ చేసేలా శిక్షణ ఇవ్వాలి. చేయిచాపే విధానాలకు స్వస్తిపలకాలి. ఈ విషయంలో వారికి కఠినమైన ఆదేశాలు ఇవ్వాలి. పంచాయతీరాజ్ చట్టం, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, ఆర్థిక నిర్వహణ, సామాజిక బాధ్యతలు, పారదర్శక పాలన అంశాలపై సవివరంగా మార్గనిర్దేశం చేస్తున్నారు. సర్పంచ్‌లు గ్రామంలో జరుగుతున్న ప్రతీ అభివృద్ధి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు. ఇకపోతే కొత్తగా కొలువుదీరిన మున్సిపల్ పాలకవర్గాలకు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. ఇచ్చిన హామీలను నెరవేర్చడం సవాల్‌గా మారనుంది. పట్టణాల్లో ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా మారింది. పట్టణాల్లో రోడ్లు, డ్రైనేజీలు కంపుకొడుతున్నాయి. అనేక వార్డుల్లో తాగునీటి సమస్యల నెలకొన్నది. విలీన గ్రామాలు, శివారు పల్లెల్లో కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయి. మున్సిపాలిటీల్లో పాలన గాడి తప్పింది. మౌలిక సదుపాయాలను కల్పించడంలో అధికార యంత్రాంగం ఘోరంగా విఫలమైంది. మరోపక్క పట్టణాలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. అనుమతులు లేకుండా నిర్మాణాలను చేపడుతున్నా, పట్టణ ప్రణాళికశాఖ అడ్డుకోలేకపోతున్నది. పట్టణంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరైనా, పనులు ప్రారంభంకాక పోవటంతో అభివృద్ధికి నోచుకోవడంలేదు. మరోపక్క పారిశుద్ధ్య నిర్వహణ పనులు సక్రమంగా చేపట్టడం లేదు. ఇన్ని సమస్యలు, సవాళ్ల మధ్య కొత్త పాలకవర్గం బోధన్ మున్సిపాలిటీలో పాలనా పగ్గాలు చేపట్టింది. వీధి కుక్కల బెడద గ్రామాలు మొదలు, పట్టణ్యాల వరకు ఉంది. కోతుల సమస్య అత్యంత దారుణంగా ఉంది. వీటి నివారణకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. లేకుంటే ఇదో పెద్ద సమస్యలగా పరిణమించడం ఖాయం. దోమలు విజృంభిస్తున్నాయి. దీనికితోడు అంటువ్యాధుల బెడద ఉంది. మిషన్ భగీరథ పేరుతో ఊదరగొట్టినా పాత మంచినీటి పథకాలకే కొత్తగా పేరు పెట్టారు. ఎక్కడా సక్రమంగా మంచినీటి వ్యవస్థ లేకుండా పోయింది. తాగునీటి సమస్య తీవ్రంగా ఉండడంతో పలు పట్టణాల్లో కొత్తగా వెలసిన శివారు కాలనీలకు తాగునీరు అందడంలేదు. తరచుగా తాగునీటి పైప్‌లైన్లు పగిలిపోతున్నాయి. తాగునీటి లీకేజీలను అరికట్టడం మున్సిపాలిటీలకి సమస్యగా మారింది. ఈ దశలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం 'అమృత్ 2.0' పథకం కింద పనులు చేపట్టి త్వరితగతిన పూర్తిచేయాల్సి ఉంటుంది. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో ఈ పనులు నత్తనడకన జరుగుతున్నాయి. వచ్చే వేసవినాటికి తాగునీటి పైప్‌లైన్ల ఏర్పాటు పూర్తిచేయాల్సిన బాధ్యత కొత్త పాలకవర్గంపై ఉంది. పెద్ద గ్రామాలను మున్సిపాలిటీలుగా మార్చారు. పలు శివారు గ్రామాలను కలిపేసారు. మున్సిపాలిటీలో పదేండ్ల క్రితం చుట్టుపక్కల ఉన్న గ్రామాలు విలీనమయ్యాయి. అక్కడి ప్రజలపై పన్నుల భారం పెరిగిందే తప్ప, అందుకు తగిన అభివృద్ధి పనులు చేపట్టడంలేదు. ముఖ్యంగా పట్టణ శివారుల్లోని కాలనీలు కనీసం రోడ్లు, డ్రైనేజీలకు నోచుకోవడం లేదు. శ్మశాన వాటికల సమస్య తీవ్రంగా ఉంది. పట్టణాల్లో కొన్నిచోట్ల దాతల సహకారంతో పునర్నిర్మించినా వందలవేల సంఖ్యలో శ్మశాన వాటికలు అధ్వాన్నంగా ఉన్నాయి. ఇకపోతే ఇంటింటికీ చెత్త సేకరణ రోజు విడిచి రోజు జరుగు తున్నప్పటికీ, ఈ సేకరణ సక్రమంగా జరగడంలేదు. పారిశుధ్య కార్మికుల కొరత, సరిపడా చెత్త వాహనాలు లేకపోవడం ఇందుకు కారణం. పెద్ద రోడ్లను శుభ్రపరిచే స్వీపింగ్ మెషిన్లను రంగంలోకి దింపాల్సి ఉంది. ఓపెన్ డ్రెయినేజీల కారణంగా అనేక పట్టణాల్లోని వార్డుల్లో దుర్గంధం వ్యాపిస్తున్నది. నీటి సరఫరా వ్యవస్థ సక్రమంగా లేదు. మిషన్ భగీరథ పైప్‌లైన్లు సరైన నిర్వహణలేక తరచూ లీకేజీలు అవుతున్నాయి. వార్డుల్లో పందులు, కుక్కలు స్వైర విహారం చేస్తున్నా పట్టించుకునే నాథుడేలేడు. దోమల బెడద తీవ్రంగా ఉంది. ఫాగింగ్ జాడనే లేదు. ఈ సమస్యలన్నీ ఇప్పటికిప్పుడు వచ్చినవి కావు. ఏళ్లుగా రాజ్యమేలుతున్నాయి. సరైన పద్ధతిలో పరిష్కారం చేయలేదు. వీటిని పరిశీలించి పరిష్కరించడం ద్వారా సిఎం రేవంత్ రెడ్డి మేలైన పాలనకు బాటలు వేయాలి.



కంచర్ల అచ్యుత రావు
ఎడిటర్, మనసులో మాట,
తెలుగు దినపత్రిక

# దేశ వ్యతిరేక శక్తులతో రాహుల్ మిలాఖత్

- తరచూ వారితో సమావేశం అవుతున్నారు
- విదేశీ పర్యటనల్లో ఇదే జరుగుతోంది
- కేంద్రమంత్రి కిరణ్ రిజిజు సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత , లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ పై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తీవ్ర ఆరోపణలు చేశారు. రాహుల్‌గాంధీకి భారత వ్యతిరేక శక్తులతో సంబంధాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. విదేశీ పర్యటనల సమయంలో విపక్షనేత వేర్పాటువాదులు, మావోయిస్టులు, అమెరికాకు చెందిన ప్రముఖ పెట్టుబడిదారుడు జార్జిసోరస్ లాంటి వ్యక్తులతో సమావేశమవు తున్నారని అన్నారు. దేశ వ్యతిరేక శక్తులతో చేతులు కలిపే ఆయన జాతీయ భద్రతకు చాలా ప్రమాదక రమని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రిజిజు ఈ వ్యాఖ్యలు చేశారు. అదేవిధంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానానికి ప్రతిపక్షాలు సిద్ధమవడంపై కూడా రిజిజు మాట్లాడారు. ప్రతిపక్షాలపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ నేతలు, ముఖ్యంగా రాహుల్‌గాంధీ వారి వ్యాఖ్యలతో చర్చలకు అంతరాయం కలిగిస్తారని అన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడూ ఆయనలాంటి ప్రతిపక్ష నేతను చూడలేదని రిజిజు విమర్శించారు. పార్లమెంట్ సమావేశాలు జరగనీయకూడదనే ఉద్దేశంతో కాగితాలు విసిరేయడం, నినాదాలు చేస్తూ వాకౌట్ చేయడం వంటి చిన్న పిల్లల చర్యలు చేస్తుంటారని అసహనం వ్యక్తంచేశారు. రాహుల్‌గాంధీ ఇలా సభకు అంతరాయం కలిగించడంవల్ల ప్రజల సమస్యల గురించి మాట్లాడాలనుకునే వారికి అవకాశం దక్కట్లేదని చెప్పారు. అమెరికా ప్రభుత్వానికి భారత్ తలొగ్గిందని, జాతీయ ప్రయోజనాలతో రాజీ పడుతోందని ఇటీవల లోక్‌సభలో రాహుల్ ఆరోపించారు. అయితే రాహుల్ తన వ్యాఖ్యలతో దేశాన్ని తప్పుదారి పట్టిస్తున్నారని బీజేపీ పార్లమెంట్ సభ్యుడు నిషికాంత్ దూబే విమర్శించారు. ఫిబ్రవరి 12న లోక్‌సభలో రాహుల్‌కు వ్యతిరేకంగా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రాహుల్ పార్లమెంటరీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరారు. ఈ నేపథ్యంలో రాహుల్‌పై కిరణ్ రిజిజు తాజా వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

# రాజ్యసభ ఎన్నికల నగారా

- మార్చి 16న పోలింగ్!
- 10 రాష్ట్రాల్లోని 37 స్థానాలకు షెడ్యూల్ విడుదల చేసిన ఈసీ
- తెలంగాణలో కేఆర్ సురేశ్ రెడ్డి, అభిషేక్ సింఘ్వీల స్థానాలకు ఎన్నిక






**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 :** దేశవ్యాప్తంగా ఖాళీ కానున్న 37 రాజ్యసభ స్థానాల భర్తీకి కేంద్ర ఎన్నికల సంఘం బుధవారం ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. తెలంగాణతో పాటు మరో 9 రాష్ట్రాల్లోని రాజ్యసభ సభ్యుల పదవీకాలం ఏప్రిల్‌లో ముగియనుండటంతో, ఆయా స్థానాలను భర్తీ చేసేందుకు మార్చి 16న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఈసీ ప్రకటించింది. తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేఆర్ సురేశ్ రెడ్డి (బీఆర్ఎస్), డాక్టర్ అభిషేక్ మను సింఘ్వీ (కాంగ్రెస్) ల పదవీకాలం ఏప్రిల్ 9వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని ఈ రెండు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. మహారాష్ట్ర నుంచి అత్యధికంగా ఏడుగురు సభ్యులు పదవీ విరమణ పొందుతుండగా.. తమిళనాడులో 6, బెంగాల్, బీహార్ రాష్ట్రాల్లో చెరో 5, ఒడిశాలో 4, అస్సాంలో 3, ఛత్తీస్‌గఢ్, హర్యానాల్లో రెండేసి చొప్పున, హిమాచల్ ప్రదేశ్‌లో ఒక స్థానానికి ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, ఫిబ్రవరి 26న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. మార్చి 5వ తేదీ వరకు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడానికి అవకాశం కల్పించారు. మార్చి 6న నామినేషన్ల పరిశీలన, మార్చి 9వ తేదీ వరకు ఉపసంహరణకు గడువు ఉంటుంది. మార్చి 16న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించి, అదే రోజు సాయంత్రం 6 గంటల తర్వాత ఓట్ల లెక్కింపు ప్రక్రియను పూర్తి చేసి ఫలితాలను వెల్లడిస్తారు. ప్రస్తుతం తెలంగాణ అసెంబ్లీలో ఉన్న సంఖ్యాబలం దృష్ట్యా, ఖాళీ కాబోతున్న రెండు స్థానాలు అధికార కాంగ్రెస్ పార్టీకి దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



# దుస్తులను లాగడమూ లైంగికదాకియత్నమే..

అలహాబాద్ హైకోర్టు తీర్పుపై సుప్రీం కోర్టు ఆగ్రహం

**ఢిల్లీ, ఫిబ్రవరి 18:** మహిళ వక్షోజాలను తాకడం, ఆమె పైజామా విప్పడానికి ప్రయత్నించడం లైంగికదాడియత్నం కిందకు రాదంటూ గతంలో అలహాబాద్ హైకోర్టు జడ్జి చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన వివాదాస్పద తీర్పును రద్దు చేయాలని సుప్రీంకోర్టు తాజాగా నిర్ణయించింది. అలహాబాద్ హైకోర్టు జడ్జి వ్యాఖ్యలను సుమోటోగా స్వీకరించి విచారణ జరిపిన సుప్రీం కోర్టు.. లైంగిక నేరాల కేసుల్లో తీర్పు ఇవ్వడానికి చట్టపరమైన తర్కంతో పాటు సానుభూతి కూడా అవసరమని పేర్కొంది. అలహాబాద్ హైకోర్టు జడ్జి చేసిన వ్యాఖ్యలతో ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్లే ప్రమాదముందని, వెంటనే జోక్యం చేసుకోవాలని వచ్చిన అభ్యర్థనల నేపథ్యంలో సుప్రీంకోర్టు విచారణ జరిపింది. హైకోర్టు న్యాయమూర్తి వ్యాఖ్యలు అమానవీయంగా ఉన్నాయని గత విచారణ సమయంలో విచారం వ్యక్తం చేసింది. ఆ జడ్జి ఇచ్చిన తీర్పుపై స్టే విధించింది. ఆ వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని కేంద్రం, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. తాజాగా తుది తీర్పు వెలువరించింది. మహిళ వక్షోజాలను తాకడం, ఆమె పైజామా విప్పడానికి ప్రయత్నించడం అత్యాచార యత్నం కిందకు రాదంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టేసింది.

## అసలేం జరిగింది..

ఉత్తరప్రదేశ్‌లోని కస్‌గంజ్ ప్రాంతానికి చెందిన ఓ మహిళ తన 11 ఏళ్ల (ఘటన జరిగిన సమయానికి) కూతురితో కలిసి 2021 నవంబర్‌లో బంధువుల ఇంటి నుంచి తిరిగి వస్తోంది. ఆ సమయంలో వారికి తెలిసిన ఇద్దరు యువకులు బైక్‌పై వచ్చి బాలికను ఇంటి దగ్గర దింపుతామని చెప్పి తీసుకెళ్లారు. మార్గమధ్యంలో ఆ బాలికను ఓ కల్వర్టు కిందకు తీసుకెళ్లి అసభ్యంగా తాకడం మొదలుపెట్టారు. ఆమె వేసుకున్న దుస్తులను విప్పేందుకు ప్రయత్నించారు. బాలిక గట్టిగా అరవడంతో అటుగా వెళ్తున్నవారు అక్కడకు వచ్చారు. దీంతో నిందితులు అక్కడి నుంచి పారిపోయారు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఈ కేసును విచారించిన అలహాబాద్ హైకోర్టు జడ్జి.. బాలిక వక్షోజాలను తాకడం, దుస్తులను విప్పడానికి ప్రయత్నించ డం అత్యాచారం కిందకు రాదని పేర్కొన్నారు. ఆ కేసును కొట్టేశారు. న్యాయమూర్తి వ్యాఖ్యలపై అప్పట్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. దీంతో సుప్రీంకోర్టు ఆ కేసును సుమోటోగా స్వీకరించి విచారణ ప్రారంభించింది.

# యూట్యూబ్ వీడియో ప్లాట్‌ఫామ్‌లో సాంకేతిక సమస్య

పలుదేశాల్లో వీడియో ప్లేకు అంతరాయం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ సేవల్లో అంతరాయం నెలకొంది. మంగళవారం రాత్రి నుంచి ప్రపంచవ్యాప్తంగా యూట్యూబ్ సేవలు నిలిచిపోయాయి. మొబైల్, కంప్యూటర్లలో యూట్యూబ్ ఓపెన్ చేస్తుంటే ఎర్రర్ అని చూపిస్తోంది. కొంతమందికి యూట్యూబ్ వీడియోలు లోడ్ కావడం లేదు. దీంతో ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది యూజర్లు ఫిర్యాదు చేస్తున్నారు. అమెరికాలోనే మూడు లక్షలకు పైగా యూజర్లు డౌన్ డిటెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అవుట్‌టేజ్ ట్రాకింగ్ సైట్ డౌన్‌డిటెక్టర్ ప్రకారం.. ఈ సమస్య మంగళవారం రాత్రి 8 గంటలకు అమెరికాలో మొదలైంది. తమ వెబ్‌సైట్‌కు అమెరికాలో 3,20,000 కంటే ఎక్కువ మంది ఫిర్యాదు చేశారు. ఇండియా నుంచి కూడా 18 వేలకు పైగా ఫిర్యాదులు వచ్చాయి. వీడియోలు ప్లే కావడం లేదని, సెర్చ్ రిజల్ట్ కనిపించడం లేదని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. యూట్యూబ్ సాంకేతిక సమస్యలపై ఆ సంస్థ యాజమాన్యం స్పందించింది. స్ట్రీమింగ్‌లో సమస్యలు ఎదురవుతున్నట్లు తమకు ఫిర్యాదులు అందాయని తెలిపింది. సమస్కయ పరిష్కారం కోసం పనిచేస్తున్నామని పేర్కొంది.

# ఎప్‌స్టీన్ బాధితుల్లో భారతీయ బాలిక!

ఎప్‌స్టీన్ ఈ-మెయిల్స్ సంభాషణలో వెల్లడి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** ఎప్‌స్టీన్ లైంగిక నేరాల బాధితుల్లో భారత్‌కు చెందిన ఓ బాలిక కూడా ఉందని తాజాగా వెల్లడైంది. 'ఎప్‌స్టీన్' ఫైల్స్‌లోని ఈ-మెయిల్స్ ద్వారా ఈ విషయం బయటకు వచ్చింది. బాధితుల ఫండ్ నుంచి ఆమెకు పరిహారం అందించేందుకు, సదరు బాధితురాలు ఎక్కడ ఉందనే విషయంపై అమెరికా అధికారుల ఓ ఈ-మెయిల్‌లో చర్చ జరిగింది. సదరు బాధిత బాలిక ఆచూకీ కోసం భారతీయ రాయబార కార్యాలయంతో సంప్రదింపులు చేయడంపై కూడా అధికారులు మాట్లాడుకున్నారు. 'భారత్‌లో ఉన్న వ్యక్తి అడ్రస్, సమాచారాన్ని మీరు ఇవ్వగలిగితే.. నేను అక్కడి రాయబార కార్యాలయంలోని మా సహోద్యుగులతో సమన్వయం చేసుకుంటాను. మీకు ఏవైనా అదనపు ప్రశ్నలు ఉంటే, దయచేసి నాకు కాల్ చేయండి' అని ఆ మెయిల్‌లో రాసి ఉంది. ఈ మెయిల్‌ను పంపిన, స్వీకరించిన వారి పేర్లను ఫైల్స్‌లో అస్పష్టంగా ఉంచారు. అయితే 'ఎప్‌స్టీన్ బాధితులు' అనే సబ్జెక్టు పేరుతో ఉన్న 2020 జనవరి 12న నాటి ఈ మెయిల్‌లో జరిగిన కమ్యూనికేషన్ విధానాన్ని పరిశీలిస్తే.. అది అమెరికా అధికారుల మధ్య జరిగినట్లు తెలుస్తోంది. కాగా, ఇప్పటికే కేంద్ర మంత్రి హర్దీప్ పురీ పేరు ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో దర్శనమివ్వగా.. కేంద్ర మాజీ మంత్రి హర్షవర్ధన్ పేరు కూడా కనిపించడం చర్చనీయాంశంగా మారింది. గతంలో కేంద్ర మంత్రిగా ఉన్న హర్షవర్ధన్‌తో భేటీ కావడంపై ఎప్‌స్టీన్, బిల్‌గేట్స్ మధ్య 2014లో సంభాషణ జరిగింది.

## ఎప్‌స్టీన్‌తో 14 సార్లు పురీ భేటీ: కాంగ్రెస్

'ఎప్‌స్టీన్ ఫైల్స్' అంశంపై హర్దీప్ పురీ అబద్దాలు చెబుతున్నారని కాంగ్రెస్ ఆరోపించింది. ఎప్‌స్టీన్‌కు, పురీ మధ్య 2014, 2017 మధ్యకాలంలో 62 ఈ-మెయిల్ సంభాషణలు జరిగాయని, 14సార్లు సమావేశమయ్యారని పేర్కొంది. వారు ఏం మాట్లాడుకున్నారనే దానిపై స్పష్టత ఇవ్వాలంది. కేంద్ర మంత్రి పదవికి పురీ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
గురువారం 19 ఫిబ్రవరి 2026



# అనకాపల్లి జిల్లా లో 351 మంది అక్రిడిటేష్లన్లు జారీ కి కమిటీ ఆమోదం

### - జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



**అనకాపల్లి, ఫిబ్రవరి 18 (మనసులో మాట):** అనకాపల్లి జిల్లా లోని ఎలక్ట్రానిక్ మీడియా, పత్రికా రంగంలో వివిధ హోదాల్లో పని చేస్తున్న అర్హులైన జర్నలిస్టులు 351 మందికి తొలి విడతలో అక్రిడిటేషన్లు మంజూరు చేస్తూ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ఆమోదం తెలిపింది. కమిటీ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం ఉదయం కమిటీ సమావేశం జరిగింది. కన్వీనర్ అండ్ డిఐపిఆర్ఓ తో పాటు కమిటీ సభ్యులైన మీడియా ప్రతినిధులు కె. చంద్రరావు, బి. కొండలరావు, వై. నాగేశ్వరరావు, వై. సన్యాశినాయుడు, బి.గోపీనాధ్ రావు, ఎం. వెంకటరావు పట్నాయక్, ఎ. వెంకట అప్పారావు, పి. నాగశ్రీనివాసరావు, ఎస్. ప్రసాద్ బాబు, బి. ఈశ్వరరావు, పి. గిరిబాబు, ఆర్టీసీ డిపిటిఒ వి.ప్రవీణ, డీఎం అండ్ హెచ్వో ఎం.హైమావతి, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ పి.సుజాత పాల్గొన్నారు. జీవో.ఎం.ఎస్. నెం. 84, అందులో పేర్కొన్న నిబంధనలు, జర్నలిస్టుల అర్హతలు తదితర అంశాలపై చర్చించారు. ముందుగా కన్వీనర్ అండ్ డిఐపిఆర్ఓ ఎస్.వి. రమణ అజెండా అంశాలను కమిటీకి వివరించారు. దరఖాస్తుల పరిశీలన, ఆమోద ప్రక్రియ, ఇతర అంశాలను తెలిపారు. తొలి విడతలో భాగంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నుంచి ఫిబ్రవరి 15 వ తేదీ వరకు 402 దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా అందాయని చెప్పారు. ఇదిలా ఉండగా గురువారం జరిగిన సమావేశం లో 389 ప్రతిపాదించగా 351 కి కమిటీ ఆమోదం లభించింది. ప్రింట్ మీడియా నుంచి 236, ఎలక్ట్రానిక్ మీడియా నుంచి 115 దరఖాస్తులు అర్హత పొందాయి. వివిధ కారణాల వల్ల 38 దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయి. ఈ సందర్భంగా జిల్లా కమిటీ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టు లందరికీ నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ఉద్యోగులు, లాయర్ లు,టీచర్లు గా పనిచేసే వారు ఉన్నట్లయితే వారి సమాచారం తెలిపితే వారి అక్రెడిటేషన్ నిలుపుదల చేస్తామన్నారు. పోలీసు కేసులు నమోదై ఉన్న జర్నలిస్టుల విషయంలో నిబంధనల ప్రకారం వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ కు కమిటీ సభ్యులు జ్ఞాపికను అందజేసి సత్కరించారు.

# చట్టసభల పనితీరును పరిశీలించిన విద్యార్థులు

### - త్వరలో పోలవరం సందర్శనకు అవకాశం..

### - విద్యార్థులు ఉద్యోగాలకే పరిమితం కాకుండా రాజకీయాల్లోకి రావాలి : స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం ,ఫిబ్రవరి 18 (మనసులో మాట)** అమరావతి: ఆంధ్రప్రదేశ్ శాసనసభ వేదికగా బుధవారం విద్యార్థుల కోలాహలం నెలకొంది. భావి భారత పౌరులైన విద్యార్థులకు చట్టసభల పనితీరు, ప్రజాస్వామ్య విలువలు, చట్టాల రూపకల్పన ప్రక్రియపై ప్రత్యక్ష అవగాహన కల్పించేందుకు చేపట్టిన ఈ పర్యటనలో సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గత ఆరు రోజులుగా కొనసాగుతున్న ఈ విజ్ఞాన యాత్రలో భాగంగా ఇప్పటివరకు దాదాపు 1400 మంది విద్యార్థులు అసెంబ్లీని సందర్శించడం విశేషం. సభలో ప్రజా సమస్యలపై జరిగే చర్చలను, సభా వ్యవహారాలను విద్యార్థులు ఎంతో ఆసక్తిగా తిలకించారు. సభా విరామ సమయంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్వయంగా విద్యార్థుల వద్దకు వెళ్లి వారితో ముచ్చటించారు. విద్యార్థులు అడిగిన పలు సందేహాలకు ఆయన ఓపికగా సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. అసెంబ్లీని వీక్షించిన విద్యార్థులకు త్వరలోనే పోలవరం ప్రాజెక్టును కూడా సందర్శించే అవకాశం కల్పిస్తామని ప్రకటించారు. విద్యార్థులు కేవలం ఉద్యోగాలకే పరిమితం కాకుండా రాజకీయాల్లోకి రావాలని ఆకాంక్షించారు. ఉద్యోగం చేస్తే కుటుంబానికే పరిమితం అవుతారని, రాజకీయాలలోకి వస్తే ప్రజలకు సేవ చేసే అవకాశం దక్కుతుందని వారికి ఉద్బోధించారు. నియోజకవర్గాలవారీగా వచ్చిన విద్యార్థులతో ఆయా నియోజకవర్గాల శాసనసభ్యులు ప్రత్యేకంగా కలిసి గ్రూప్ ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ చీఫ్ విప్ జి.వి.ఆంజనేయులు, శాసనసభ్యులు బోడె ప్రసాద్, అమ్మిశెట్టి సురేంద్రబాబు, వెనిగండ్ల రాము, సుందరపు విజయ్ కుమార్, బొమ్మిడి నాయకర్, బండారు శ్రావణి, యార్లగడ్డ వెంకట రావు తదితరులు పాల్గొని విద్యార్థులను ఆత్మీయంగా పలకరించారు. చట్టసభల వాతావరణాన్ని నేరుగా చూడటం తమకు ఎంతో జ్ఞానాన్ని, కొత్త స్ఫూర్తిని ఇచ్చిందని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.



## అనకాపల్లి ఎం.పీ సిఎం రమేష్ కీ అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ జన్మదిన శుభాకాంక్షలు

**అనకాపల్లి, ఫిబ్రవరి 18 (మనసు లో మాట):** అనకాపల్లి ఎం.పీ డాక్టర్ సి.ఎం రమేష్ ని స్వయంగా కలసి అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ అస్సాం రాష్ట్ర పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంతా బిశ్వ శర్మ తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఎంపీ సి.ఎం రమేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి హిమంత బిస్వ శర్మ స్వయంగా కలసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సమేతంగా గౌహతిలోని ప్రసిద్ధి చెందిన కామాఖ్య టెంపుల్ లో శ్రీ కామాఖ్యా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ముఖ్యమంత్రి తో భేటీ అయ్యారు. పుట్టినరోజు సందర్భంగా స్వయంగా శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి కి సి.ఎం. రమేష్ దుశ్శలువ తో సత్కరించి, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

### జిల్లాలలో 10వ తరగతి ఇంటర్మీడియట్, పది,ఇంటర్ ఓపెన్ స్కూల్ పరీక్షలను

# విజయవంతంగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



**పాడేరు రూరల్ ఫిబ్రవరి 18 మనుసులో మాట..** అల్లూరి సీతారామరాజు, పోలవరం జిల్లాలలో పదో తరగతి, ఇంటర్మీడియట్, ఓపెన్ స్కూల్, పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. బుధవారంఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెండు జిల్లాల అధికారులతో పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. రెండు జిల్లాలలో 72 కేంద్రాల్లో 10వ తరగతి పరీక్షలు జరుగుతాయన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో 47 కేంద్రాల్లో రెగ్యులర్ 7299 మంది, ప్రైవేట్ 505 మంది, ఓపెన్ స్కూల్లో 10వ తరగతి పరీక్షలకు 10 కేంద్రాల్లో 1003 మంది, పోలవరం జిల్లాలో 32 కేంద్రాల్లో రెగ్యులర్ 4158 మంది, ప్రైవేట్ 26 మంది ఓపెన్ స్కూల్లో 10వ తరగతి పరీక్షలకు 5 కేంద్రాల్లో 414 మంది విద్యార్థులు హాజరవుతారన్నారు. తెలిపారు. ఇంటర్మీడియట్ కు ఓపెన్ స్కూల్ సంబంధించి అల్లూరి సీతారామరాజు జిల్లాలో 3 కేంద్రాల్లో 582 మంది, పోలవరం జిల్లాకు సంబంధించి 3 కేంద్రాల్లో 603 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి పరీక్షల నిర్వహణను విజయవంతం చేయాలన్నారు. విద్యార్థులందరూ సకాలంలో కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టీసీ బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షలు జరుగుతున్న రోజులు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండకూడదు అన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష పత్రాలకు తనిఖీ బృందాలకు ఎస్కార్ట్ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. తపాలా సిబ్బందికి సహకరించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలో ఎక్కడ మాస్ కాపీయింగ్ జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటుతోపాటు,కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. సమస్యాత్మక కేంద్రాల్లో అదనపు భద్రతా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, పాడేరు డి.ఎస్.పి అభిషేక్, జిల్లా ఇంచార్జ్ రెవెన్యూ అధికారి అంబేద్కర్, జిల్లా విద్యాశాఖ అధికారి కె రామకృష్ణారావు, పలువురు జిల్లా అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### అనకాపల్లి లో జరిగిన

### ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరానికి

# విశేష స్పందన

### యువ నేత దాడి రత్నాకర్ చే శిబిరం ప్రారంభం

**అనకాపల్లి, ఫిబ్రవరి 18 (మనసు లో మాట):** అనకాపల్లి గవరపాలెం లోని వి.వి. రమణ రైతు భారతి సమావేశ మందిరం లో బుధవారం అనకాపల్లి వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరం ను టిడిపి రాష్ట్ర కార్యానిర్వహక కార్యదర్శి దాడి రత్నాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ పూర్వకాలం నుంచి భారతీయ సంపదగా వస్తున్న ఆయుర్వేద వైద్యం తో ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవన్నారు. దీనిపై ప్రజలకు సరైన అవగాహన కల్పించవలసి ఉందన్నారు. ఆయుర్వేద వైద్యం వల్ల అనేక దీర్ఘకాలిక రోగాలు నయమవుతాయన్నారు.ప్రధానంగా వయోవృద్ధులకు ఇటువంటి ఆయుర్వేద వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడ తాయన్నారు. ఇవియే కాకుండా యోగ, ప్రాణాయామం, నడక ద్వారా శారీరక శక్తి ని పొందవచ్చు అన్నారు. ఆయుష్ శాఖ ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న వైద్య సదుపాయాలు, ఉచిత మందులు ఉపయోగించు కోవాలన్నారు. అంతకుముందు వయోవృద్ధులచే యోగా, ధ్యానం నిర్వహించారు. ముందు గా అనకాపల్లి ఆయుష్ శాఖ వైద్యులు డాక్టర్ కె. లావణ్య, డాక్టర్ సిహెచ్.గణేష్, మారుతీరావు తదితరులు వృద్ధులను పరీక్షించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమం లో యోగా మాస్టర్స్ ఎం.చంద్రిక, బి.అప్పారావు, వయోవృద్ధులు సంఘం అధ్యక్షులు కాండ్రేగుల అప్పారావు (కెప్టెన్), సంఘ కార్యదర్శి కాండ్రేగుల దుర్గాప్రసాదరావు, ఎం.ఎన్.ఎస్ అప్పారావు, భీశెట్టి కృష్ణాప్పారావు, కొణతాల త్రినాధ్, విల్లూరి రాము, ఆడారి అప్పారావు, ఆడారి మోహన్ రావు, కాండ్రేగుల విశ్వేశ్వరావు, బుద్ధ తాతారావు, విల్లూరి సత్యనారాయణ, అధికసంఖ్యలో వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

### అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో 139 మంది అర్హులైన

# జర్నలిస్టులకు అక్రిడిటేషన్ల జారీకి ఆమోదం

### - జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్



**పాడేరు రూరల్, ఫిబ్రవరి 18 మనసులో మాట..** అల్లూరి సీతారామరాజు జిల్లా జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ మొదటి విడత సమావేశం బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో 2026-2027 ద్వైవార్షిక కాలానికి అక్రిడిటేషన్లు కోరుతూ, మీడియా సంస్థలు, వారి ప్రతినిధుల నుండి అందిన 169 ధరఖాస్తులను ఆంధ్రప్రదేశ్ మీడియా అక్రిడిటేషన్ నిబంధనలు ప్రకారం కమిటీ పరిశీలన చేసి అర్హులైన 139 మందికి అక్రిడిటేషన్ల జారీకి ఆమోదించింది. అక్రిడిటేషన్లు ఆమోదించిన జర్నలిస్టులు అందరికీ త్వరలోనే అక్రిడిటేషన్ కార్డులు పంపిణీ చేస్తామన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను జిల్లాలో అర్హులైన వారందరికీ సమగ్రంగా అందేలా చర్యలు గైకొంటున్నామని, సమాజాభివృద్ధి, జిల్లా ప్రగతి కొరకు జర్నలిస్టులు తమ వంతు భూమికను నిబద్ధతో చైతన్యవంతంగా నిర్విహించాలని కోరారు. ఈ సమావేశంలో కమిటీ మెంబర్ కన్వీనర్, డిఐపిఆర్ఓ కె బాల మాన్ సింగ్ వర్చువల్ లో, డివిజనల్ పి ఆర్ ఓ కే. వెంకట్రావు, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు, జిల్లా సమాచార శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

### రెవెన్యూ క్లినిక్ అర్జీల పై క్షేత్ర స్థాయిలో విచారణ చేసి

# సత్వరమే పరిష్కరించాలి

### - రెవెన్యూ పరిపాలనలో పారదర్శకత, సమయపాలనకే ప్రాధాన్యం - జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి, ఫిబ్రవరి 18 (మనసు లో మాట):** రెవెన్యూ క్లినిక్ లో వచ్చిన అర్జీలపై క్షేత్ర స్థాయిలో విచారణ చేసి సత్వరమే పరిష్కరించాలని మరియు రెవెన్యూ సేవలలో సమయపాలన, పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలనను కట్టుదిట్టం చేయాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ డి.ఆర్వో. ,ఆర్డీఓలు, తహసీల్దార్లను ఆదేశించారు. బుధవారం ఉదయం కలక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ రెవెన్యూ, సర్వే మరియు భూమి రికార్డులు, పౌర సరఫరాల శాఖల పై మండల, డివిజన్ ల వారిగా మరియు గ్రామ వార్డు సచివాలయల సర్వీస్ లు, రెవెన్యూ క్లినిక్, పి జి ఆర్ ఎస్ లపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత అధికారులు ప్రతి రోజు క్షేత స్థాయిలో మానిటరింగ్ చేసి, రెవెన్యూ సేవలలో ఆలస్యం లేకుండా ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాలన్నారు. జిల్లాలో వివాదరహిత భూ రికార్డులు, బాధ్యతాయుత రెవెన్యూ పరిపాలన కోసం అధికారులు మరింత చురుకుగా పనిచేయాలన్నారు. ఆన్లైన్ సేవలు, భూ వ్యాపింగ్, రికార్డులు అప్డేషన్, మ్యుటేషన్ దరఖాస్తులు వంటి సమస్యలపై కార్యాచరణ ప్రణాళిక తయారుచేసుకొని పరిష్కరించాల న్నారు. లోపాలు ఉన్న చోట వెంటనే సరిదిద్దాలని, నిర్ణీత సమయంలో నివేదికలు సమర్పించాలన్నారు. మండల స్థాయిలో తరుచూ క్షేత్ర స్థాయిలో పర్యటించి విచారణ చేయాలన్నారు. పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్ లలో ప్రజల నుండి వచ్చే ఫిర్యాదు లను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే విచారణ చేయాలన్నారు. నీటి తీరువ పన్ను వసూలు కోసం ప్రతి మండల, గ్రామ స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్, డి.అర్వో., వై.సత్యనారాయణరావు, ఎన్ ఎ ఓ బి, కె ఆర్ ఆర్ సి ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లు కె.మనోరమ, ఎస్. సుబ్బలక్ష్మి, అనకాపల్లి ఆర్డీఓ షేక్ అయిషా, ఎడి సర్వే, జిల్లా పౌర సరఫరాల అధికారి మరియు పౌర సరఫరాల డి.ఎం.,డి సి ఎస్ ఓ లు కె.ఎన్.మూర్తి, కె జయంతి, అన్ని మండలాల తహసీల్దార్లు, కలక్టరేట్ పరిపాలన అధికారి, మేజిస్ట్రియల్, కో ఆర్డినేషన్, భూ వ్యవహారాల పర్యవేక్షకులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### సమస్యలు పరిష్కారం కోరుతూ

### జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఎదుట

# పిఎసిఎస్ ఉద్యోగులు ఆందోళన




**అనకాపల్లి, ఫిబ్రవరి 18 (మనసులో మాట):** అనకాపల్లి లో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఎదుట బుధవారం ప్రాదమిక వ్యవసాయ సహకార సంఘాల (పిఎసి ఎస్) ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు అనకాపల్లి జిల్లా పిఎసిఎస్ ఉద్యోగులు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అనకాపల్లి బ్రాంచ్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం నెహ్రూ చౌక జంక్షన్ నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపం లోని సిఐటియు కార్యాలయం వరకు ర్యాలీ జరిపారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ ఉద్యోగులు యూనియన్ జిల్లా అధ్యక్షులు బి. లక్ష్మణరావు మాట్లాడుతూ 2019 తర్వాత జాయిన్ అయిన పిఎసిఎస్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు. పదవి విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచాలి. గ్రాడ్యుటి సొమ్ము ఐదు లక్షలకు పెంచాలి. డ్యూటీ పద్దులను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.కాగా పిఎసిఎస్ ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులు బి. లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి జి. రమణ, సిఐటియు రాష్ట్ర కమిటీ సంభ్యులు, సంఘం గౌరవ అద్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గంటా శ్రీరామ్ లు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమం లో సంఘం జిల్లా నాయకులు వై. లక్ష్మణరావు, లోవరాజు, జగన్, ఈశ్వరరావు, అనకాపల్లి జిల్లా పిఎసిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# 24, 25, 26 తేదీల్లో శాసనసభ్యులు క్రీడా పోటీలు.. ట్రోఫీలు, ఏర్పాట్లపై స్పీకర్ సమీక్ష



**నర్సీపట్నం ,ఫిబ్రవరి 18 (మనసులో మాట)** అమరావతి: శాసనసభ్యులు (ఎమ్మెల్యేలు), మండలి సభ్యులకు (ఎమ్మెల్సీలు) నిర్వహించనున్న ప్రత్యేక క్రీడా పోటీలను ఈ నెల 24, 25, 26 తేదీల్లో జరపాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించి అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు బుధవారం అసెంబ్లీ ప్రాంగణంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. నిరంతరం రాజకీయ ఒత్తిళ్లలో ఉండే ప్రజాప్రతినిధులకు మానసిక ఉల్లాసాన్ని పంచేలా ఈ క్రీడోత్సవం ఉండాలని, ఏర్పాట్లు పక్కాగా ఉండాలని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిలతో కలిసి ఆయన చర్చించారు. ఈ సమావేశంలో ప్రధానంగా క్రీడల ఎంపిక, విజేతలకు అందించే ట్రోఫీలు, మరియు వారికి అందించే ప్రత్యేక క్రీడా దుస్తుల (జెర్సీల)పై లోతుగా చర్చించారు. పరుగు పందెం, వాలీబాల్, కబడ్డీ, టేబుల్ టెన్నిస్, చెస్, క్రికెట్, టెన్నికాయిట్, త్రో బాల్, టగ్ ఆఫ్ వార్, షటిల్ బ్యాడ్మింటన్, షాట్ పుట్, క్యారమ్స్, మ్యూజికల్ చైర్స్, పికిల్ బాల్ వంటి క్రీడలను నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. వీటితో పాటు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణపైనా దృష్టి సారించారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ విప్ ఆంజనేయులు, ఎమ్మెల్యేలు గణబాబు, కాల్వ శ్రీనివాస్, ఆదిరెడ్డి శ్రీనివాస్, సుందరపు విజయ్ కుమార్, సాప్( ఎస్ ఏ పి) చైర్మన్ రవినాయుడు తదితరులు పాల్గొన్నారు. క్రీడల నిర్వహణ విజయవంతం చేయడానికి వారు పలు సూచనలు చేశారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




### రహదారి భద్రతలో భాగంగా పరిమితికి మించి అధిక లోడుతో ప్రయాణిస్తున్న

# వాహనదారులపై కఠిన చర్యలు

**- విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్**

ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి :(మనసులోమాట ):ఫిబ్రవరి 18::రహదారి భద్రత మరియు ప్రజల భద్రతలో భాగంగా పరిమితికి మించి గడ్డి, చెరుకు, ఊక, ఇసుక, గ్రావెల్, సిమెంట్ మరియు ఇతర సరకు రవాణా లోడుతో ప్రయాణిస్తున్న వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదుచేస్తామని హెచ్చరించిన జిల్లా హెచ్చరించారు.

డ్రైవర్లు కూడా తమ ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని ఓవర్ లోడుతో వాహనాలు నడపకూడదని, ఒకవేళ యజమాని ఒత్తిడి తెస్తే సమీప పోలీస్ స్టేషన్ లేదా ట్రాఫిక్ అధికారులకు సమాచారం ఇవ్వాలని లేని పక్షంలో డ్రైవర్ లైసెన్స్ సస్పెండ్ లేదా రద్దు జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

జిల్లాలో రోడ్డు భద్రత మరియు ప్రజల భద్రతను కాపాడుటలో భాగంగా ప్రజల ప్రాణాలకు ప్రమాదం కలిగించే విధంగా లారీలు, ట్రాక్టర్లు, ట్రక్కులు, ఆటోలు వంటి వాహనాలు, గడ్డి, చెరుకు, గ్రావెల్, సిమెంట్ మరియు ఇతర సరకు రవాణా లోడుతో ప్రయాణిస్తున్న వాహనాలపై కఠిన చర్యలు చేపడతామని, కేసులు నమోదుచేసి వాహనాలను సీజ్ చేస్తామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ హెచ్చరించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ ప్రజల భద్రత దృష్ట్యా రహదారి భద్రతా నియమాలను కఠినంగా అమలు చేస్తామని, ఇటీవల జిల్లాలో వాణిజ్య వాహనాలు, ముఖ్యంగా గడ్డి, చెరుకు, ఊక, ఇసుక, గ్రావెల్, సిమెంట్ మరియు ఇతర సరకు రవాణా వాహనాలు నిబంధనలకు మించి సరుకు మోసుకుంటూ (ఓవర్ లోడింగ్) రోడ్లపై ప్రయాణిస్తున్న ఘటనలు పెరుగుతున్నాయని అన్నారు. వీటి వలన ప్రజల ప్రాణాలకు, రహదారుల మౌలిక వసతులకు మరియు ట్రాఫిక్ క్రమశిక్షణకు తీవ్ర ప్రమాదాన్ని కలిగిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా పోలీసు శాఖ తరఫున, వాహనాల ఓవర్ లోడింగ్‌ను పూర్తిగా నియంత్రించేందుకు ప్రత్యేక డ్రైవ్ ప్రారంభిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. వాహనం పరిమితికి మించి లోడుతో ప్రయాణిస్తున్నప్పుడు వెనుక వచ్చే వాహనాలు కనపడవని, వాహనం యొక్క బ్రేకింగ్ సిస్టమ్, టైర్లు, యాక్సిల్ మరియు సస్పెన్షన్ వ్యవస్థలపై అధిక ఒత్తిడి వలన బ్రేకులు సరిగ్గా పనిచేయకపోవడం, టైర్లు పేలిపోవడం, వాహనం నియంత్రణ కోల్పోయి రోడ్డు ప్రమాదాలకు కారణం అయి ఇతర వాహనదారులు మరియు పాదచారుల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుంది జిల్లా ఎస్పీ తెలిపారు. అదేవిధంగా రహదారులు దెబ్బతిని గుంతలు ఏర్పడి మరిన్ని ప్రమాదాలకు కూడా కారనమవుతాయని తెలిపారు. ప్రత్యేకించి హైవేలపై అధిక వేగంతో ప్రయాణించే ఓవర్ లోడ్ వాహనాలు అత్యంత ప్రమాదకరంగా మారుతున్నాయని, చిన్న తప్పిదం కూడా పెద్ద ప్రమాదానికి దారి తీస్తుందని, ఇటీవల దేశవ్యాప్తంగా చోటుచేసుకున్న అనేక రోడ్డు ప్రమాదాల్లో ఓవర్ లోడింగ్ కూడా ఒక ప్రధాన కారణం అని తెలిపారు. వాణిజ్య వాహన యజమానులు లాభాపేక్షతో అధిక లోడ్ మోపించడం ద్వారా తాత్కాలికంగా లాభం పొందుతుతున్నారు గాని, ఏదైనా ప్రమాదం జరిగితే డ్రైవర్ల ప్రాణనష్టం, వాహనాల నష్టం, చట్టపరమైన ఇబ్బందులు, బీమా క్లెయిమ్ తిరస్కరణ వంటి వాటి గురించి ఒకసారి ఆలోచించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

ప్రజలు పోలీసు వారికి సహకరించాలని, ట్రాఫిక్ నియమాలను పాటించాలని, ఓవర్ లోడ్ వాహనాలు మీ ప్రాంతంలో సంచరిస్తున్నట్లయితే స్థానిక పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేసారు. జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రజల సేవలోనే ఉంటుందని, రోడ్డు ప్రమాదాలు లేని సురక్షిత సమాజ నిర్మాణం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,ఐపిఎస్ పిలుపునిచ్చారు.

## పెడగోగాడ పశు వైద్య శాల తనిఖీ



చీడికాడ, ఫిబ్రవరి 18, (మనసులో మాట) మండలంలోని పెడగోగాడ పశు వైద్యశాలను మాడుగుల ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా. వి. చిట్టి నాయుడు ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పశు వైద్య శాల పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రస్తుతం పాడి రైతులకు అందుతున్న లింగ నిర్ధారిత వీర్యం గురించి అడిగి తెలుసుకున్నారు అనంతరం పాడి రైతులకు అందించే వైద్య సేవలు విషయంలో పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద గోగాడ పశు వైద్యాధికారి మణి లక్ష్మణ్ లైవ్ స్టాక్ అసిస్టెంట్ సంతోష్ పాల్గొన్నారు.

### ప్రేమ, పెళ్ళి పేరుతో బాలికను తీసుకొనిపోయి మోసం చేసిన నిందితుడికి

# 20 సం.ల కఠిన కారాగార శిక్ష, జరిమాన

ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి (మనసులోమాట )ఫిబ్రవరి:18: బాలికను మోసం చేసిన నిందితుడికి 20 సం.లు కఠిన కారాగార శిక్ష, రూ.5వేలు జరిమానా విధించడంతోపాటు, బాధితురాలికి రూ.5 లక్షలు పరిహారం మంజూరు చేసారన్న జిల్లా ఎస్పీ బాలికలు మరియు మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మరోసారి తీవ్రంగా హెచ్చరించిన జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

విజయనగరం జిల్లా భోగాపురం పోలీసు స్టేషనులో 2024 సం. మే నెలలో నమోదైన పోక్సో కేసులో నిందితుడు భోగాపురం మండలం ముంజేరు గ్రామానికి చెందిన రాయపురెడ్డి సురేష్ (26 సం. లు) అనే వ్యక్తికి విజయనగరం పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి కే.నాగమణి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.5,000/-లు జరిమానా విధించడంతోపాటు, బాధితురాలికి పరిహారంగా రూ. 5 లక్షలను మంజూరు చేయాలని ఫిబ్రవరి 18న తీర్పు వెల్లడించినట్లుగా విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు.

వివరాల్లోకి వెళ్ళితే.. భోగాపురం మండలం, ముంజేరు గ్రామంలో నివాసం ఉంటున్న ఒక వ్యక్తి తన కుమార్తె (మైనరు బాలిక) కనపడటం లేదని తేది.మే 22...2024న భోగాపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, భోగాపురం ఎస్ఐ పి.సూర్యకుమారి గర్ల్ మిస్సింగ్ క్రింద కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా ఆ బాలికను కనిపెట్టి తన నుండి స్టేట్మెంట్ నమోదుచేసిన భోగాపురం పోలీసులు. భోగాపురం మండలం ముంజేరు గ్రామానికి చెందిన రాయపురెడ్డి సురేష్ (26 సం. లు) అనే వ్యక్తి తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించి విశాఖపట్నం మరియు హైదరాబాదు తిప్పి శారీరకంగా అనుభవించాడని తెలిపింది. ఆ బాలిక ఇచ్చిన స్టేట్మెంట్ ఆధారంగా .జూన్.. 25.2024న పోక్సో సెక్షన్స్ క్రింద కేసును ఆల్టర్ చేశారన్నారు. అనంతరం విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు కేసు దర్యాప్తు చేపట్టి, ముద్దాయిని అరెస్ట్ చేసి, రిమాండుకు తరలించి, నిందితుడిపై న్యాయ స్థానంలో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు.

నిందితుడు రాయపురెడ్డి సురేష్ (26 సం. లు) పై నేరారోపణలు రుజువు కావడంతో విజయనగరం స్పెషల్ జడ్జి ఫర్ పోక్సో కోర్టు కె.నాగమణి నిందితుడికి 20 సంవత్సరాలు కఠిన కారాగారం మరియు రూ.5,000/-ల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో బాధితురాలికి పరిహారంగా రూ.5 లక్షల మంజూరు చేస్తూ పోక్సో ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి తీర్పును వెల్లడించారన్నారు. ఈ కేసులో నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసుల తరుపున పోక్సో కోర్టు ఇన్చార్జ్ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటరు జి.సత్యం వాదనలు వినిపించారు. ఈ కేసులో క్రియాశీలకంగా పని చేసి, నిందితుడిని శిక్షించబడే విధంగా సమర్ధవంతంగా పని చేసిన విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు, భోగాపురం సిఐ దుర్గా ప్రసాద్, ఎస్ఐ పి.సూర్యకుమారి, సి.ఎం.ఎస్. హెచ్సి సిహెచ్.రామకృష్ణ, కోర్టు కానిస్టేబులు వి.సత్యనారాయణ, ఎపిపి జి.సత్యంలను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు.

గడిచిన 6నెలల కాలంలో 17 పోక్సో కేసులలో నిందితులకు కఠిన కారాగార శిక్ష పడిందని, జిల్లా ఎస్పీ తెలిపారు. మైనర్ బాలికలు మరియు మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మరోసారి తీవ్రంగా హెచ్చరించారు.

# రాజ్యసభ సభ్యుడు బాబూరావు కు సాదర స్వాగతం



**ఎస్. రాయవరం, ఫిబ్రవరి18, (మనసులో మాట):** రాజ్యసభసభ్యుడు, వైఎస్సార్సీపి సీనియర్ నాయుకుడు గొల్లబాబూరావు కు ఎస్. రాయవరం మండలం అడ్డురోడ్డు జంక్షన్ వద్ద బుధవారం స్థానిక వైఎస్సార్సీపి నాయుకులు సాదర స్వాగతం పలికారు. రాజ్యసభ సభ్యుడుగా ఎన్నికైన తరువాత గొల్లబాబూరావు తననివాసాన్ని విశాఖకు మార్పు చేసారు. పాయకరావుపేట శాసన సభ్యుడుగా మూడుసార్లు ఎన్నికైన గొల్లబాబూరావు కు గత ఎన్నికల్లో పాయకరావుపేట అసెంబ్లీ సీటుదక్కక పోవటంతో, రాజోలు మాజీశాసన సభ్యడు కంబాల జోగులును పాయకరావుపేట నియోజకవర్గంకు ఇన్ చార్జి గా నియమించటంతో స్థానికులుకు గొల్ల బాబూరావు దూరమయ్యారు. సుమారు ఏడాదిన్నర తరువాత తిరిగి ఆయన బుధవారం పాయకరావుపేట నియోజకవర్గం లో పర్యటించటంతో ఆయన అభిమానులు ఎస్. రాయవరం, నక్కపల్లి, కోట ఉరట్లమండలాల్లో ఘనంగా స్వాగతంపలికారు. నియోజకవర్గ పర్యటనలోభాగంగా ఆయన ఉప్మాక వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఇదిలాఉండగా ఇటీవల వైఎస్సార్సీపి అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని బాబూరావు తన కుమారుడుతో వెళ్ళి కలిసారు. పాయకరావుపేట నుండి పోటీచేసేందుకు బాబూరావు కుమారుడు కార్తికేయకు పార్టీ అధ్యక్షుడు నుండిగ్రీన్ సిగ్నిల్ రావటంతో గొల్లబాబూరావు నియోజకవర్గం లో కార్యకర్తలు తోతిరిగి మమైకంఅయ్యేందుకు సిద్ధమైనట్లు ఆయన అనుచరులు చెబుతున్నారు. కాగా ప్రస్తుతం నియోజకవర్గ ఇన్ చార్జిగా ఉన్న కంబాల జోగులు తన సొంత నియోజకవర్గన్నివదిలి పాయకరావుపేటలో తన స్థానాన్ని స్థిరపర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈనేపథ్యంలో పార్టీలోని ఒకవర్గం జోగులుకు వ్యతిరేకంగా పనిచేస్తున్నట్లు ప్రచారం సాగుతుంది.

# అరకులోయలో జిఎంఆర్ ఫర్నిచర్ షాప్ ను ప్రారంభించిన దొన్నుదొర



**అరకులోయ, ఫిబ్రవరి 18 (మనసులో మాట):** అరకులోయ మండల కేంద్రంలో గుజ్జెల మాణిక్యం, రత్నం దంపతులకు చెందిన జి.ఎం.ఆర్ ఫర్నిచర్ దుకాణాన్ని అరకులోయ తెదేపా నియోజకవర్గ ఇన్చార్జి, ఏ పీ ఎస్ ఆర్ టి సి విజయనగరంరీజియన్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర, పెదలబుడు మేజర్ పంచాయతీ పెట్టేలి దాసుబాబుతో కలిసి బుధవారం ప్రారంభించారు. ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొనిసియ్యారి.దొన్నుదొర,పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు మాట్లాడుతూ మాణిక్యం, రత్నం దంపతులు వ్యాపార రంగంలో దినదినాభివృద్ధిచెంది పదిమందికి ఉపాధి కల్పించేస్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. మంచి మనసున్న మాణిక్యం లాంటి మంచి స్వభావం గల వ్యాపార రంగంలో అభివృద్ధి చెందితే ఖచ్చితంగా తనకు అవకాశం ఉన్నంత మేరకు పేదవారికి నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన పేర్కొన్నారు.వ్యాపారంగంసంబంధించి ఫర్నిచర్ షాప్ ప్రారంభోత్సవంలో తనను ఆహ్వానించినందుకు ఆయనకు హృదయపూర్వక ధన్యవాదాలు మరియు వ్యాపార రంగంలో మంచి అభివృద్ధిని సాధించాలని వారుతెలిపారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకుడు పాడి చందు, టీడీపీ మండలంప్రధానకార్యదర్శి పాంగి.రాజు, పంచాయతీ అధ్యక్షులు బోయిదామోదర్, నియోజకవర్గం ఎస్టి సెల్ అధ్యక్షులు బురిడీ కొములు నాయుడు, మాజీ ఎంపీటీసీ కిల్లో కుమార్, మాజీ ఎంపీటీసీ వంతల వెంకట్ రావు, టీడీపీ నాయకులు కిల్లో శ్యామ్, క్లస్టర్ ఇంచార్జి కొర్ర నాగరాజు, సిరిగాం పంచాయతీ అధ్యక్షులు పూజారి మాణిక్యం, కిల్లో బాబురావు, క్లస్టర్ ఇంచార్జ్ కొర్ర శేఖర్టీడీపీనాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

# మునగపాక లో ఘనంగా అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ జన్మదిన వేడుకలు

### మండల జనసేన పార్టీ అధ్యక్షుడు మల్ల కాళేశ్వరరావు ఆధ్వర్యంలో



**మునగపాక, ఫిబ్రవరి 18, మనసులో మాట..** మునగపాక బిజెపి మండల అధ్యక్షులు మల్ల కాళీశ్వరరావు ఆధ్వర్యంలో మునగపాక మండలం మునగపాక గవర్నమెంట్ హాస్పిటల్ లో పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ జన్మదినోత్సవశీ సందర్భంగా రోగులకు కి బ్రేడ్స్ ఫ్రూట్స్ ఇవ్వడం జరిగినది.తనంతరం మునగపాక కోపరేటివ్ బ్యాంక్ దగ్గర భారీ కేక్ కట్ చేయడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపరెడ్డి పరమేశ్వర రావు , ప్రధాన కార్యదర్శి బొడ్డెడ నాగేశ్వరావు , ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి కర్రి రామకృష్ణ, టిడిపి మండల అధ్యక్షుడు పెంటకోట విజయ్, బిజెపి సీనియర్ నాయకులు బద్దం సూర్యనారాయణ , టిడిపి అనకాపల్లి పార్లమెంట్ మహిళా అధ్యక్షులు ఆడారి మంజు , జనసేన గ్రామ అధ్యక్షులు అప్పలనాయుడు, జనసేన ఆఫీస్ ఇంచార్జ్ శ్రీను, బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ భాస్కరరావు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లపు రాజేశ్వరరావు ,దొడ్డి సత్యనారాయణ, వేగి అప్పలనాయుడు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి భార్గవాచార్యులు, రంగబాబు, టిడిపి సీనియర్ నాయకులు టిడిపి ఐటిడిపి అధ్యక్షులు శ్రీరామ్ మూర్తి, బొడ్డెడ అప్పలనాయుడు(తెలుపు), జనసేన నాయకులు సూరిశెట్టి శివ,బిజెపి సీనియర్ నాయకులు సరగడం జగన్ మోహన్ రావు , మల్ల రామ్ జోగి నాయుడు, మల్ల సత్యనారాయణ, కాండ్రేగుల గణేష్ , మండల కార్యదర్శి కార్యదర్శిలు జ్యోతిష్ కుమార్, తాతారావు ,హరినాథ్ ,మొల్లేటి జగదీష్ , మద్దాల వెంకట్ పాల్గొన్నారు.

# అరకులోయలో ఫిబ్రవరి 24న హిందూ సమ్మేళనం

### - హిందువులు అధిక సంఖ్యలో పాల్గొనాలి




**అరకులోయ, ఫిబ్రవరి 18 (మనసులో మాట):** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండల కేంద్రంలో ఈనెల ఫిబ్రవరి 24న హిందూ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించ నున్నారు. భారతదేశానికి ఆత్మ ప్రాణం హిందూ ధర్మం హిందూ సంస్కృతి మరియు హిందూ సమాజాన్ని చైతన్యవంతం సమైక్యపరచి మన భారతదేశాన్ని విశ్వ గురువుగా నిర్మాణం చేయాలనే లక్ష్యంతో రాష్ట్రీయ స్వయంసేవక సంఘం 1925 వ సంవత్సరంలో ప్రారంభించబడింది. అందులో భాగంగా ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాల ప్రయాణంలో మన విజయ గాధలను గుర్తు చేసుకుంటూ అరకులోయ మండల కేంద్రంలో గల శ్రీ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం ప్రాంగణమునందు సమ్మేళనం నిర్వహించబడుతుంది. ఈ హిందూ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా శ్రీ చంద్రశేఖర్ (,ప్రాంత శారీరక్ ప్రముఖ) స్వామి శ్రీ శ్రీ శ్రీ రాధ మనోహర్ దాస్ పాల్గొననున్నారు. సమ్మేళన కార్యక్రమంలో హిందూ సాంస్కృతిక కార్యక్రమాలు కోలాటం, భజనలు, దింసా గుమ్మా లాట కనుల పండగగా జరగనున్నాయి. కావున హిందూ సమాజ కుటుంబ సమేతంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అరకులోయ హిందూ సమ్మేళన నిర్వహణ సమితి, ఉప మండల కమిటీలు కోరారు.



# అనకాపల్లి లో ఘనంగా ఎంపీ సిఎం రమేష్ పుట్టినరోజు వేడుకలు

### నూకాంబిక అమ్మవారి ఆలయంలో అనకాపల్లి జనసేన ఇంచార్జి భీమరశెట్టి రాంకీ ప్రత్యేక పూజలు

**అనకాపల్లి, ఫిబ్రవరి 18 (మనసు లో మాట):** ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ఆత్మీయ నేత, సమాజ సేవలో నూతన అధ్యాయాన్ని సృష్టిస్తూ ముందుకు సాగుతున్న అనకాపల్లి పార్లమెంటు సభ్యులు, పార్లమెంటరీ రైల్వే బోర్డ్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ సి ఎం రమేష్ పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఎమ్మెల్యే రామకృష్ణ ఆదేశాల మేరకు ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో ఎంపీ సిఎం రమేష్ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన పేరుమీద అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రాంకీ ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఎంపీ సిఎం రమేష్ పుట్టినరోజు పురష్కరించుకొని కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ నూకంబిక అమ్మవారి దేవస్థానం చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు), ఇతర దేవస్థానం చైర్మన్లు, పిఎసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, అధికసంఖ్యలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సత్య డాక్టర్ ఆధ్వర్యంలో నర్సీపట్నం లో బిజెపి శ్రేణుల సేవా కార్యక్రమాలు



**నర్సీపట్నం ,ఫిబ్రవరి 18 (మనసులో మాట)..** అనకాపల్లి పార్లమెంట్ సభ్యుడు సీఎం రమేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సీపట్నంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కేవీ సత్యనారాయణ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించాయి. ఉదయాన్నే పెదబొడ్డేపల్లి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో సుమారు 200 మంది రోగులకు పళ్ళు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి త్రినాథ్, నర్సీ పట్నం టౌన్ బీజేపీ అధ్యక్షుడు బోలెం దొర, నర్సీపట్నం మండల బిజెపి అధ్యక్షుడు నిద్దర శ్రీనివాస్, ఓబీసీ జిల్లా కార్యదర్శి బోలెం శివ, మాకవరపాలెం మండల బిజెపి అధ్యక్షుడు మర్రి నాయుడు, కార్యదర్శి రుత్తల రమేష్, ఓబీసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆంజనేయులు, రుత్తల జమీల్, తదితరులు పాల్గొన్నారు.

# పది విద్యార్థుల ప్రగతి పరిశీలన

### - మండల విద్యాశాఖాధికారి కే.నరేష్



**నక్కపల్లి మనసులో మాట :** జిల్లా విద్యాశాఖ అధికారి వారి ఆదేశాల మేరకు బుధవారం మండలంలో చిన్న దొడ్డి గళ్ళు, వేంపాడు హై స్కూల్స్ లో అమలవుతున్న పదవ తరగతి విద్యార్థుల 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలను స్థానిక మండల విద్యాశాఖ అధికారి కే నరేష్ పరిశీలించారు. ఉదయం స్టడీ అవర్ సమయంలో పాఠశాలలో విద్యార్థుల తో ఆయన మాట్లాడారు. హెచ్ఎం బాలాజీ మరియు హెచ్ఎం వరలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పదవ తరగతి వందరోజుల ప్రణాళికలు అమలు జరుగుతున్న తీరును ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్షలకు మరికొద్ది రోజులు సమయం మాత్రమే ఉన్న కారణంగా ఈ సమయం చాలా విలువైనదని ,ప్రతి ఒక్కరూ ఏమైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయుల ద్వారా అడిగి తెలుసుకుని మంచి ఫలితాలు సాధించాలని అన్నారు .పదవ తరగతి విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థుల ప్రగతిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మెరుగైన ఫలితాలు సాధనకు మండలంలో అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కృషి చేయడం అభినందనీయమన్నారు. అదేవిధంగా వేంపాడు ఉన్నత పాఠశాలను ఎంఈఓ2 నాగన్న దొర పరిశీలించారు. విద్యార్థుల సంసిద్ధత పరీక్షల సమాధాన పత్రాలను పరిశీలించారు

# గనుల లీజుకు త్వరగా అనుమతులు

### - జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్

ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి (మనసులోమాట ):ఫిబ్రవరి 18:: నిబంధనలను పరిశీలించిన అనంతరం, గనుల లీజుకు వీలైనంత త్వరగా అనుమతులు జారీ చేస్తామని జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్ చెప్పారు. భారీ, చిన్నతరహా గనుల బ్లాక్సకు సంబంధించి రాష్ట్రస్థాయి మొదటి సమన్వయ కమిటీ సమావేశం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆద్వర్యంలో అమరావతిలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్, గనులశాఖ డిడి సూర్యచంద్రరావు, వివిధ ప్రాజెక్టుల ఇంజనీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ, గరివిడి మండలం మందిరవలస, చీపురుపల్లి మండలం నిమ్మలవలస, నెల్లిమర్ల మండలం జగ్గిరాజుపేట తదితర గనుల బ్లాకుల పరిస్థితిని వివరించారు. వచ్చిన ధరఖాస్తులను పరిశీలించి వీలైనంత త్వరగా వాటికి ఎన్ఓసి మంజూరు చేస్తామని తెలిపారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## విలువలతో కూడిన రాజకీయాలు మాజీ ఎమ్మెల్యే గోవిందరావు కే సొంతం

**- అనకాపల్లి జోనల్ సిపిఐ నేత వై.ఎన్ భద్రం, కార్యదర్శి తాకాశి వెంకటేశ్వరరావు**

**అనకాపల్లి, ఫిబ్రవరి 18 (మనసులో మాట):** నీతి నిజాయితీ, విలువలు తో కూడిన రాజకీయాలు చేసిన మాజీ ఎమ్మెల్యే కె. గోవిందరావు జీవితాన్ని యువతరం ఆదర్శంగా తీసుకోవాలని అనకాపల్లి జోనల్ సిపిఐ నాయకులు వై.ఎన్ భద్రం, కార్యదర్శి తాకాశి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం అనకాపల్లి నాలుగు రోడ్డు ల కూడలి లో మాజీ ఎమ్మెల్యే కె. గోవిందరావు 13 వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ గోవిందరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వైఎన్ భద్రం, వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధునిగా, జైలు జీవితం గడిపి, రైతుల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టు పార్టీని ఉమ్మడి విశాఖ జిల్లాలో నెలకొల్పి అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించి ప్రజల్లో మమేకమైన గోవిందరావు ను అనకాపల్లి నియోజకవర్గ ప్రజలు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఒక్క పైసా ఖర్చు చేయకుండా ఎన్నుకున్నారన్నారని పేర్కొన్నారు. అంతేకాదు పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇప్పించి గృహ నిర్మాణం గావించారని, వేలాది ఎకరాల బంజరు భూమి లను వ్యవసాయ కూలీలకు పంపిణీ చేయించిన ఘనత ఆయనదే నన్నారు. ఈ ప్రాంత ప్రజల సమస్యల తో పాటు, రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం పనిచేశారన్నారు. అనాడు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సాధన కోసం తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన త్యాగమూర్తి అని కొనియాడారు. రైవాడ నీటి కోసం, నల్ల బెల్లం ఆంక్షలు ఎత్తివేయాలని, పోరాడరన్నారు. పోలవరం ప్రాజెక్టు సాధన కోసం తన తుది శ్వాస విడిచే వరకు పోరాటం కొనసాగించిన విషయం గుర్తు చేశారు. అవినీతి రహిత రాజకీయాలు చేసిన కామ్రేడ్ గోవిందరావు ఆశయాలు చిరస్మరణీయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీరామదాసు అబ్బులు, కోరుబిల్లి శంకర్రావు, కరణం మాణిక్యాలరావు, నాయుడు మల్లికార్జున్ రావు, కొమ్మనాపల్లి వెంకటరమణ, చిన్ని, మల్లి బాబు, రావాడ వెంకటరమణ, మత్తుర్తి సూరిబాబు, కే ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నుల వసూళ్లలో వెనుకబడిన మూడు గ్రామాలు



**కోటవురట్ల ( మనసులో మాట) ఫిబ్రవరి 18:** కోటవురట్ల మండలంలో ఇంటి పన్నుల వసూళ్లలో కే వెంకటాపురం, కైలాసపట్నం, కోటవురట్ల గ్రామాలు వెనుకబడి ఉన్నట్లు డిప్యూటీ ఎంపీడీవో కూర్మారావు మంగళవారం తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మాట్లాడుతూ ఇంటి పనుల చెల్లింపులో రామన్నపాలెం, నీలిగుంట గ్రామాలు ముందంజలో ఉన్నాయన్నారు. మండలంలో రూ.76 లక్షలు వసూళ్లు చేయాల్సి ఉండగా ఇప్పటివరకు రూ.41 లక్షలు వసూళ్లు చేసామన్నారు. ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. ఇంటింటికి వెళ్లి పంచాయతీ కార్యదర్శులు పన్నులు వసూలు చేస్తున్నట్లు తెలిపారు. ఫోన్ పే ద్వారా ప్రజలు పన్నులు చెల్లించే అవకాశం ఉందన్నారు. వెంటనే రసీదు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. పన్నులు చెల్లించకపోతే నోటీసులు జారీ చేస్తామన్నారు. అవసరమైతే విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామన్నారు. ప్రజలు చెల్లించే ఇంటి పనులే పంచాయతీకి ప్రధాన ఆర్థిక వనరులుగా పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఇంటి పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం వహించ వద్దన్నారు.

### కోడూరు సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు కుమార్తె

# పెళ్లికి జగన్ కి ఆహ్వానం



**వి.మాడుగుల ఫిబ్రవరి 18 (మనసులో మాట)..** మండలం, ఎం కోడూరు గ్రామం సర్పంచ్ అయినటువంటి శ్రీ గొల్లవిల్లి సంజీవరావు గారు మరియు మాజీ రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ & మండల మాజీ జడ్పిటిసి శ్రీమతి గొల్లవిల్లి ప్రభావతి దంపతుల గార్ల ఏకైక పుత్రిక చి“ల”సౌ“ డా. కల్పన కు తూర్పుగోదావరి జిల్లా, జగ్గంపేట మండలం, రాజంపూడి గ్రామ కాపురస్తులైనటువంటి శ్రీ కోరుకొండ వెంకట శ్రీనివాస్ భార్య శ్రీమతి వీర వెంకటలక్ష్మి గార్ల యొక్క ప్రథమ పుత్రుడు అయినటువంటి చి“ జగదీష్ బాబు లకు తేదీ 05-03-2026 న జరిగే వివాహం నకు వివాహ ఆహ్వాన పత్రికను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రివర్యులు అయినటువంటి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి కి తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మాత్యులు అయినా శ్రీ బూడి ముత్యాల నాయుడు గారు ఆశీస్సులతో వివాహ ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగినది. వివాహ ఆహ్వాన పత్రికను తీసుకున్న అనంతరం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అయినటువంటి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు నూతన వధూవరులు ను డా“ కల్పన & జగదీష్ బాబు లను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అలాగే ఈ యొక్క కార్యక్రమానికి శ్రీగొలవిల్లి సంజీవరావు (సర్పంచ్) గారు పెద వియ్యంకులు శ్రీ కోరుకొండ వెంకట సత్తిబాబు భార్య శ్రీమతి కుమారి దంపతులు, కోరుకొండ గణేష్ కుమార్, గొల్లవిల్లి మణిదీప్, పోతిన జగదీష్, వద్దాది గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల్లో ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలను నిషేధించాలి

**-ఎయులో ఎస్ఎఫ్ఎస్ఐ, ఎఐఎస్ఎఫ్ నాయకులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**



**పాడేరు రూరల్, ఫిబ్రవరి 18 మనసులో మాట..** విజ్ఞానం వికసించాల్సిన విశ్వవిద్యాలయాల్లో మతం పేరుతో విద్వేషాలను రెచ్చగొట్టే ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలను పూర్తిగా నిషేధించాలని ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ జిల్లా కమిటీలు డిమాండ్ చేశాయి. ఆంధ్ర యూనివర్శిటీలో ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ నాయకులపై దాడికి పాల్పడటం హేయమైన చర్య అని తీవ్రంగా ఖండించాయి.
గత కొంతకాలంగా ఆంధ్ర యూనివర్శిటీలో మతోన్మాద ఆర్ఎస్ఎస్ సంస్థ విద్యార్థులను మతం పేరుతో విభజించేందుకు కార్యకలాపాలు నిర్వహిస్తోందని వారు ఆరోపించారు. ఈ పరిణామాలపై రెండు రోజుల క్రితమే ఎస్ఎఫ్ఐ నాయకత్వం విశ్వవిద్యాలయ ఉపకులపతికి విన్నవించినా, ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని తెలిపారు. ఈ ఘటనలు వీసీ కనుసన్నల్లోనే జరుగుతున్నాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. మంగళవారం రాత్రి బయట వ్యక్తులు విశ్వవిద్యాలయంలోకి చొరబడి ఆర్ఎస్ఎస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సమయంలో, వాటిని నిలిపివేయాలని ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ నాయకత్వం డిమాండ్ చేయగా, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు విద్యార్థి నాయకులపై దాడికి పాల్పడటం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. విద్యార్థులు కాని వ్యక్తులు, ఏబీవీపీ ముసుగులో జెండాలు పట్టుకొని విశ్వవిద్యాలయాల్లోకి వచ్చి విద్యార్థుల మధ్య ఐక్యతను దెబ్బతీసేలా దాడులకు పాల్పడటం తీవ్రంగా ఖండనీయమని తెలిపారు. ఆర్ఎస్ఎస్ ఉన్మాదులకు యూనివర్శిటీలో ఎలాంటి పని ఉందని ప్రశ్నించారు. ఈ ఘటనలో విద్యార్థులు కాని వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యాసంస్థల్లో రాజకీయాలు ఉండకూడదని పదేపదే చెబుతున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, మతపరమైన కార్యక్రమాలు మరియు మతం పేరుతో విద్యార్థుల మధ్య జరుగుతున్న విద్వేషాలపై ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నించారు. మంత్రి తక్షణమే జోక్యం చేసుకొని విద్యాసంస్థల్లో ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలపై నిషేధం విధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి: కొర్ర కార్తీక్ జిల్లా ఉపాధ్యక్షులు: పాంగి సింహాద్రి, నాయకులు జీవన్ కుమార్ పాల్గొన్నారు.

## అనకాపల్లి ఏ.ఎం.ఏ.ఎల్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ మద్దెల శివ ప్రసాదరావు సంతాప సభ



**అనకాపల్లి, ఫిబ్రవరి 18 (మనసులో మాట):** అనకాపల్లి విజయ రెసియన్సీ ప్రాంగణం లో బుధవారం ఏ.ఎం.ఏ.ఎల్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ మద్దెల శివ ప్రసాదరావు సంతాప సభ జరిగింది. ముందుగా శివప్రసాదరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఏఎంఏఎల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గెల్లా జయబాబు తదితరులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ జయబాబు మాట్లాడుతూ శివప్రసాదరావు ఉపాధ్యాయుడిగా, అధ్యాపకులుగా, హిందీ విభాగాధిపతి గా, కళాశాల ప్రిన్సిపాల్ గా సమర్ధవంతంగా పనిచేశారన్నారు. చిత్తశుద్ధి, క్రమశిక్షణ, నీతి, నిజాయితీలతో పనిచేసి అందరి మననల్ని పొందారున్నారు. పదవీ విరమణ చెందిన తర్వాత కూడా సేవా భావంతో నడుస్తున్న వాసవి బాలవిహార్ పాఠశాలలో 10 ఏళ్ల పాటు ఉచితంగా విద్యా బోధన చేశారన్నారు. తన వద్ద చదువుకున్న విద్యార్థుల ఉన్నతికి పాటుపడుతూనే హిందీ భాష విస్తృతికి ఆయన కృషి చేశారన్నారు. కరోనా సమయంలో స్వంత నిధులతో అందరినీ ఆదుకున్నారన్నారు. అందరికీ ఆదర్శవంతంగా ఆయన జీవించారన్నారు. ఆయన కుమారులు ఎం శివ సూర్యనారాయణ, డాక్టర్ ఎం శ్రీధర్, ఎం సుధాకర్ ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కళాశాల పూర్వ విద్యార్థుల సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొడ్డేడ అప్పారావు, పెనుమత్స కృష్ణంరాజు, విశ్రాంత అధ్యాపకులు ఎం.బీ.వీ స్వామి, కే రామ్మోహన్రావు, పి రాజేశ్వరి ప్రసాద్, డాక్టర్ ఈ.చక్రపాణి, డాక్టర్ ఆర్.ఆర్. సత్యనారాయణ, సీనియర్ వైద్యులు డాక్టర్ బీ వీ ఎం ప్రసాద్, మాజీ కౌన్సిలర్ కేఎం నాయుడు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత బళ్లా నాగభూషణం, మద్దెల మహేశ్వరరావు, కే ఎన్ వి సత్యనారాయణ, విశ్రాంత ఎస్సై కరణం వెంకటరమణ, ప్రొఫెసర్ కామరాజు, వాసవి విద్యాసంస్థల ప్రతినిధులు మురళీకృష్ణ, శేషమ్మ, వై వి వి సత్యనారాయణ, జగ్గప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్నోవేర్ ల్యాబ్ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలి - సిఐటియు



**అచ్యుతాపురం ఫిబ్రవరి 18 మనసులో మాట..** ఇన్నోవేర్ ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో మంగళవారం రాత్రి అమ్మోనియా గ్యాస్ సిలిండర్ పేలిన ప్రమాదంలో మృతి చెందిన బోద్ద అజయ్ కుమార్ కెమిస్ట్రీ 21 సంవత్సరాలు కార్మిక కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని ,ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జే పోతురాజు షిఫ్ట్ ఇంచార్జ్ మెరుగైన వైద్య సేవలు అందించి ఆదుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శిలు ఆర్ రాము, జి దేముడు నాయుడు అచ్యుత పురం మండల కన్వీనర్ కే సోమినాయుడు డిమాండ్. నిత్యం ఫార్మా పరిశ్రమల్లో ప్రమాదాలు జరుగుతున్న ఫ్యాక్టరీ ఆఫ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు ,సేఫ్టీ ఆడిట్ వంటివి చేయకపోవడం వలన నిరంతరం ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే ప్రమాదాల నివారణకు పరిశ్రమంలో సేఫ్టీ ఆడిట్ నిర్వహించి భద్రత ప్రమాణాలు పాటించని పరిశ్రమలపై తగు చర్యలు తీసుకొని కార్మికుల ప్రాణాలకు భద్రత కల్పించాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది.

# అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి**

ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి (మనసులోమాట )ఫిబ్రవరి 18: ప్రతీ నియోజకవర్గంలో ప్రధాన అంశాలను గుర్తించి, వాటి అభివృద్ధికి ప్రణాళికలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నియోజకవర్గాల వారీగా అభివృద్ధి అంశాలు, విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్, రెవెన్యూ, రీసర్వే తదితర అంశాలపై తమ ఛాంబర్లో సంబంధిత అధికారులతో బుధవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చెనెల 4వ తేదీన జిల్లా అభివృద్ధిపై రాష్ట్ర ముఖ్యమంత్రి వద్ద సమీక్షా సమావేశం జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు. సమావేశంలో చర్చించేందుకు, ప్రతీ నియోజకవర్గంలో ముఖ్యమైన మూడు అంశాలను గుర్తించి, అభివృద్ధికి ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. ఆయా నియోజకవర్గాల ఎంఎల్ఏ సూచనల మేరకు, ఎక్కువమందికి ప్రయోజనం కల్గించే అంశాలను మాత్రమే ఎంపిక చేయాలని స్పష్టం చేశారు. ఆర్థిక, ఆర్థికేతర అంశాలైనా ఎంపిక చేయవచ్చునని, ప్రస్తుత వాటి స్థితిగతులను కూడా నివేదికలో తెలియజేయాలని సూచించారు. విశాఖ ఎకనామిక్ రీజయన్పై సమీక్షిస్తూ, రాజాం, చీపురుపల్లి ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుపై ప్రశ్నించారు. త్వరగా భూమిని గుర్తించి బదిలీ చేయాలని ఆదేశించారు. ఫుడ్ పార్కులు, ఇతర ప్రాజెక్టులపై ఆరా తీశారు. రెవెన్యూ వర్క్షాప్స్, రీసర్వే అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు. వెబ్ల్యాండ్ డేటా కరెక్షన్స్, మ్యుటేషన్, జాయింట్ ఎల్పిఎంలు, సబ్ డివిజన్, పట్టాదారు పాసుపుస్తకాల తయారీ తదితర అంశాలపై చర్చించి, ఆదేశాలను జారీ చేశారు. ఈ సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్, డిఆర్ఓ ఇ.మురళి, సిపిఓ పి.బాలాజీ, నియోజకవర్గ ప్రత్యేకాధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎంపీ సి.ఎం. రమేష్ జన్మదిన వేడుకలు

**- నాతవరం ప్రభుత్వ ఆసుపత్రిలో బీజేపీ శ్రేణుల సేవా కార్యక్రమాలు**

**నాతవరం, ఫిబ్రవరి 18, ( మనసులో మాట ) :** అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు శ్రీ సి.ఎం. రమేష్ జన్మదినం సందర్భంగా బుధవారం నాతవరం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మండల బీజేపీ అధ్యక్షులు సబ్బి కుమారస్వామి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సబ్బి కుమారస్వామి మాట్లాడుతూ, ఎంపీ సి.ఎం. రమేష్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ఆయన నాయకత్వంలో అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రజా సేవలోనే ఆయన పుట్టినరోజు జరుపుకోవడం తమకు ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. మండల ప్రధాన కార్యదర్శి గండేపల్లి మురళీ కృష్ణ, నాయకులు బుల్లి దొర, రాయపురెడ్డి వెంకటరమణ, శ్రీరామమూర్తి, పోతురాజు, పెద్ద ఎత్తున బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.ద

## ఇంటిపన్నులు వసూలుపై డివిజనల్ అభివృద్ధి అధికారి సమీక్ష



**ఎస్. రాయవరం, ఫిబ్రవరి 18,(మనసులో మాట):** ఎస్. రాయవరం మండలంలోని గ్రామపంచాయితీల పరిధిలో ఇంటిపన్నులు, ఇతర పన్నులు వసూలుపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో డివిజనల్ అభివృద్ధి అధికారీ ఇ. నాగలక్ష్మి బుధవారంసమీక్షా సమావేశం నిర్వహించారు. పంచాయితీ కార్యదర్శులు అంతా నిర్ణీత సమయంలో పన్నులును అన్లైన్లో వసూలుచేయాలని సూచించారు. పన్నులు చెల్లించనివారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైతేవిద్యుత్ సరఫరా నిలుపుచేసేందుకు నోటీసులు జారీచేయాలని ఆమె సూచించారు. ఈ సమావేశం లో ఎంపిడిఓ మీనాకుమారి, డిప్యూటీ ఎంపిడిఓలు సత్యనారాయణ, సతీష్, ఎఓ రమేష్ బాబు, నర్సింహామూర్తి, సుజాత, జయలక్ష్మీ, రాజు తదితరులుపాల్గొన్నారు.

## శ్రీ మరిడిమాంబ అమ్మవారి ఆలయ నిర్మాణానికి విరాళం



**మునగపాక, ఫిబ్రవరి 18, మనసులో మాట..** మండలంలో గల తోటాడ పంచాయతీ పరిధిలో శ్రీ మరిడిమాంబ అమ్మవారి ఆలయం నిర్మాణానికి గవర్ల అనకాపల్లి గ్రామానికి చెందిన దాడి అచ్చయ్య జ్ఞాపకార్థం స్వర్గీయ దాడి సత్యం పార్వతమ్మ కుమారులు దాడి సూరి సత్యనారాయణ మాజీ ఎంపీటీసీ, దాడి భాస్కరరావు, దాడి అచ్చియ్య నాయుడు ఆలయ నిర్మాణానికి 25 వేల రూపాయలు విరాళంగా అందజేశారు. వీరికి వీరి కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాడి వీర మహాలక్ష్మి నాయుడు, మాజీ ఎంపీటీసీ దాడి లతా శ్రీనివాసరావు, రాపేటి పరమేశ్వరరావు పలువురు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలపై వాల్ పోస్టర్లు ఆవిష్కరణ




**దుంబ్రిగుడ, ఫిబ్రవరి 18 (మనసులో మాట):** వాహనదారులు, ప్రయాణికులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించడానికి స్థానిక ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలో వాల్ పోస్టర్లు ఆవిష్కరించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జైపూర్ జంక్షన్, పర్యాటక కేంద్రం చాపరాయి జలపాతం, మన కేంద్రం మూడు రోడ్ల జంక్షన్ వద్ద, కిం చూమండ, అరకు వరకు సంత గ్రామంలో వాల్ పోస్టర్లను గోడల్లో అంటించి అవగాహన పరిచారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రభుత్వాన్నిబంధనాలకు అనుగుణంగా వాహనదారులు కచ్చితంగా భద్రత నియమాలను పాటించాలని లేనిపక్షంలో అటువంటి వారిపై శాఖ పరమైన చర్యలు తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నిరంతర సేవా కార్యక్రమం ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ కే సాధ్యం

- ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ స్థాపించి 30 సంవత్సరాలు
- ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరీకి అభినందనలు
- అభినందనలు తెలియజేస్తున్న మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్

**మునగపాక, ఫిబ్రవరి 18, మనసులో మాట..** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు తెలుగు ప్రజల ఆత్మ గౌరవం కోసం మహా నాయకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు ఆశయాలను సేవలను కొన సాగిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారధ్యంలో స్థాపించబడిన ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ సేవలు ప్రస్థానం నిరంతరం కొన సాగుతున్నాయి. ట్రస్ట్ స్థాపించి 29 సంత్సరాలు పూర్తి చేసుకొని 30 వ సంత్సరంలోకి అడుగు పెట్టిన శుభ సందర్బంగా మునగపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పెంటకోట విజయ దంపతులు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు .ప్రజా సేవకు నిజమైన అర్ధాన్నిచ్చి సమాజమే దేవాలయం, పేద ప్రజలే నా దేవుళ్ళు అనే నినాదంతో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ విద్య, వైద్యం, రక్తధానం, ప్రకృతి వైపరీత్యాలలో సహాయ సహకారాలు వంటి కార్యక్రమాలతో ట్రస్ట్ తిరుగులేని ముద్ర వేసుకుంది. తెలుగుదేశం పార్టీలో సుశిక్షుతులైన పార్టీ శ్రేణుల పిల్లలకు, నక్సలైట్ల చేతుల్లో తుపాకీక గుర్తై ప్రాణాలు విడిచిన తెలుగుదేశం పార్టీ నేతల పిల్లలకు, పార్టీకి విశేషంగా సేవలు అందిస్తూ ప్రత్యర్థుల చేతుల్లో చనిపోయిన టిడిపి వీరాభిమానుల పిల్లల కోసం ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ఉచితంగా విద్య అందించి వారిని సమాజానికి ఉపయోగపడే సేవకులుగా తీర్చిదిద్దిన ఘనత ఎన్టీఆర్ ట్రస్ట్ మెమోరియల్ కి దక్కుతుందని అన్నారు.తల సీమియా వ్యాధి గ్రస్థుల చిన్నారులకు నిరంతరం సేవలు అందించడం లో ట్రస్ట్ చేస్తున్న సేవలు అసాధారణం, అనిర్వాచనీయం. పకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా వేలాదిమంది ప్రజలకు సేవలు అందించిన ఘనత ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ కి దక్కుతుందని విజయ్ అన్నారు.ప్రజలకు మరియు కష్టాల్లో వున్నవారికి మరింత చేరువయ్యేలా ట్రస్ట్ సేవలను విస్తరిస్తూ అంత్యంత విలువైన, సేవలు అందించే సంస్థగా ట్రస్ట్ ను సమర్ధవంతంగా నడుపుతున్న ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజంగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి కి ఎన్టీఆర్ ట్రస్ట్ నిర్వాహకుల కు పెంటకోట విజయ్ దంపతులు హృదయ పూర్వక శుభాభినందనలు తెలిపారు.

## హుకుంపేట ఎస్‌బీఐ ఏటీఎంలో చిరిగిన నోట్లు కలకలం



**హుకుంపేట ఫిబ్రవరి 18 మనుసులో మాట..** మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ( ఎస్ బిఐ) ఏటీఎంలో చిరిగిన నోట్లు రావడంతో వినియోగదారుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఇటీవల ఏటీఎం ద్వారా నగదు ఉపసంహరణ చేసిన పలువురు ఖాతాదారులకు రూ.2000 వరకు విలువ చేసే చిరిగిన, పాత నోట్లు రావడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా ఒక వినియోగదారుడికి సుమారు 100 పాత, చిరిగిన నోట్లు రావడంతో విషయం వెలుగులోకి వచ్చింది. బాధితులు బ్యాంకు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ తగిన స్పందన లేదని ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై బాధితులు మీడియాను ఆశ్రయించడంతో విషయం బహిర్గతమైంది. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లోనే ఈ పరిస్థితి ఉంటే, ప్రైవేట్ బ్యాంకుల పరిస్థితి ఎలా ఉంటుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మండల ప్రధాన కేంద్రంలోనే ఈ విధమైన నిర్లక్ష్యం చోటుచేసుకుంటే, మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని ఏటీఎంల పరిస్థితి మరింత దయనీయంగా ఉండవచ్చని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు స్పందించి ఏటీఎంలలో నగదు నాణ్యతను పర్యవేక్షించడంతో పాటు, బాధితులకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## బాక్సైట్ వ్యతిరేక నినాదాలతో
# దద్దరిల్లిన కొంద్రుపల్లి



**గూడెం/ సీలేరు ఫిబ్రవరి 18( మనసు లో మాట)..** బాక్సైట్‌పై గనుల శాఖ నివేదికపై, కూటమి ప్రభుత్వం ఆదివాసులకు సమాధానం చెప్పాలని, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, బోనంగి చిన్నయ్య పడాల్ డిమాండ్ చేశారు, జర్రెల పంచాయితీ, రాళ్లగడ్డ గ్రామంలో చుట్టుపక్కల బాక్సైట్ ప్రభావిత ప్రాంతాల 12 గ్రామాల గిరిజనులు సమావేశం అయ్యారు, బాక్సైట్ ముఖద్వారం అయినా కొంద్రుపల్లి గ్రామస్తుడు, కోరాబు బోడయ్య పడాల్ అధ్యక్షతన సమావేశం జరిగింది, ముఖ్యఅతిథిగా పాల్గొన్న, చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ, అడవుల్లో గిరిజనులను బతకనీయరా అని నిలదీశారు, ఎంతటి పోరాటమైన గిరిజనులను కదిలించి ఉద్యమిస్తామని గ్రామ ప్రజల చేత సపదం చేయించారు,

దేశవ్యాప్తంగా 4,958 మిలియన్ టన్నుల బాక్సైట్ నిల్వలు ఉన్నాయి. ఒడిసాలో అత్యధికంగా 41 శాతం నిల్వలు.. అంటే 2,057 మిలియన్ టన్నులు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో.. ఉమ్మడి విశాఖ పరిధిలోని అరకు–చింతపల్లి అటవీ ప్రాంతం ....

మన్యంలోని ఆరు బ్లాకుల్లో 615 మిలియన్ టన్నుల నిల్వలు.

మైనింగ్‌కు ఏపీఎండీసీకి లీజులివ్వాలి

నామినేషన్ లేదా వేలంలో ఇప్పించాలి

ప్రభుత్వానికి గనుల శాఖ నివేదిక

దేశవ్యాప్తంగా 4,958 మిలియన్ టన్నుల బాక్సైట్ నిల్వలు ఉన్నాయి. ఒడిసాలో అత్యధికంగా 41 శాతం నిల్వలు.. అంటే 2,057 మిలియన్ టన్నులు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో.. ఉమ్మడి విశాఖ పరిధిలోని అరకు–చింతపల్లి అటవీ ప్రాంతం (షెడ్యూల్డ్ ఏరియా)లో ఆరు బ్లాకులు.. చింతపల్లి, సప్పర్ల, అనంతగిరి, గుర్తేడు, గూడెం, కాటంరాజ్ కొండల్లో సుమారుగా 615 మిలియన్ టన్నుల బాక్సైట్ నిల్వలు ఉన్నాయి. 1980లోనే బాక్సైట్ నిల్వల గురించి జియోలజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎసఐ) నివేదికలు ఇచ్చింది. బాక్సైట్ మైనింగ్ కోసం ఉమ్మడి ఏపీ నుంచి విభజిత ఆంధ్రప్రదేశ్ వరకు ప్రభుత్వాలు చేసిన ప్రయత్నాలేవీ ఫలించలేదు. ఇందుకు విధానపరమైన లోపాలు, ఒప్పందాల్లోని అక్రమాలు, ఆదివాసీల పోరాటాలే కారణం. ఉమ్మడి విశాఖ జిల్లాలోని దట్టమైన అరకు–చింతపల్లి అటవీ ప్రాంతంలో బాక్సైట్ నిల్వలున్నాయి. ఇది షెడ్యూల్డ్ ఏరియా. నిబంధనల ప్రకారం మైనింగ్ ప్రైవేటు ఏజెన్సీలు చేపట్టడానికి వీల్లేదు. ఆదివాసీలు లేదా ప్రభుత్వ రంగ సంస్థల పేరిటే మైనింగ్ లీజులు ఇవ్వాలి. ఈ లెక్కన రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఏపీఎండీసీకి మైనింగ్ లీజులు దక్కాయి. ఏపీఎండీసీ మైనింగ్ బాధ్యతలు నేరుగా నిర్వహించదు కాబట్టి ప్రైవేటు కంపెనీలతో జతకట్టింది. దీంట్లో భాగంగా అరకు, సప్పర్ల ఏరియాల్లో మైనింగ్‌తోపాటు అల్యూమినియం రిఫైనరీ ఏర్పాటుకు జిందాల్ సౌత్‌వెస్ట్ హోల్డింగ్స్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుంది. ఆ తర్వాత చింతపల్లి అటవీప్రాంతంలోని జెర్రెల బ్లాకులో అల్యూమినియం రిఫైరీ ఏర్పాటుకు 2007లో రస్‌అల్‌ఖైమాతో ఏపీఎండీసీ ఒప్పందం చేసుకుంది. ఆ తర్వాత రస్‌అల్‌ఖైమా పెన్నా కంపెనీతో కలిసి జాయింట్ వెంచర్ కంపెనీ ఆన్‌రాక్‌ను ఏర్పాటు చేసుకుంది. ఈ మేరకు ఏపీఎండీసీ ఆన్‌రాక్‌తో బాక్సైట్ సరఫరా ఒప్పందం కుదుర్చుకుంది. అనంతర కాలంలో కేంద్రం నుంచి అవసరమైన ఒప్పందాలు చేసుకుంది. అయితే ఈ ప్రాజెక్టు ఒప్పందాలు, అందులోని అంశాలపై 2013లో కాగ్ ఓ సంచలన నివేదిక ఇచ్చింది. అనేక లోపాలను ఎత్తిచూపింది. ఆసక్తి వ్యక్తీకరణ ఒప్పందం (ఈవోఐ) లేకుండా.. ఏపీఎండీసీకి తీవ్రస్థాయిలో నష్టం జరిగేలా ఒప్పందంలో క్లాజులున్నాయని.. రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థకు కేవలం 1.5 శాతం ఈక్విటీ ఇచ్చారని.. ఇలా పలు కీలక అంశాలను లేవనెత్తింది. ఇది నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రకంపనలు సృష్టించింది. మరోవైపు ఆన్‌రాక్ ప్లాంటు ఏర్పాటును వ్యతిరేకిస్తూ.. ఆదివాసీలు, ప్రజాసంఘాలు 2012 నుంచి, 15 వరకు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించిందని తెలియజేశారు, 2015లో కేంద్ర గనుల శాఖ ఒక శ్వేత పత్రం విడుదల చేసిందని, గుర్తు చేశారు, పెద్దఎత్తున పోరాటాలు చేశాయి. దీంతో ఆన్‌రాక్‌తో ఏపీఎండీసీ చేసుకున్న బాక్సైట్ ఒప్పందం ఆమోదానికి సంబంధించిన 222, 289 జీవోలను ప్రభుత్వం 2016లో రద్దుచేసింది. ఈ మేరకు జీవో 44 జారీ చేసింది. అలాగే.. ఏపీఎండీసీకి బాక్సైట్ బ్లాక్ లీజుల కేటాయింపును కూడా రద్దుచేస్తూ 2019లో ఉత్తర్వులిచ్చింది. కేంద్ర గనులు, ఖనిజాల నియంత్రణ, అభివృద్ధి చట్టం–2015లోని సవరించిన క్లాజుల ప్రకార ం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పరిణామాలపై ఆన్‌రాక్ హైకోర్టుల్లో, తర్వాత సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేసింది. ఎక్కడా ఊరట లభించకపోవడంతో లండన్‌లోని ఆర్బిట్రేషన్ కోర్టులో వాజ్యం దాఖలు చేసింది. ఒప్పందాల రద్దు వల్ల తనకు రూ.2,500 కోట్ల నష్టపరిహారం ఇప్పించాలని కోర్టును కోరింది. దీనిపై మార్చి 26న విచారణ జరుగనుంది.

సీఎంసీ పాలసీతో మళ్లీ కదలిక..

మరోవైపు.. కేంద్రం గనులు, ఖనిజాల రంగంలో సంచలన నిర్ణయం తీసుకుంది. క్రిటికల్ మినరల్స్ పాలసీ (సీఎంసీ)ని ప్రకటించింది అత్యంత అరుదైన ఖనిజాల మైనింగ్‌లో స్వయం సమృద్ధిని సాధించేలా ఈ విధానాన్ని తీసుకొచ్చింది. దీని ప్రకారం అరుదైన ఖనిజాల మైనింగ్ చేపట్టాలని నిర్ణయించింది. అంటే బీచ్‌శాండ్‌తోపాటు బాక్సైట్ కూడా ఇందులో భాగమే. ఈ నేపథ్యంలో గనుల శాఖ రాష్ట్రంలో సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న బాక్సైట్ మైనింగ్‌ను మళ్లీ తెరపైకి తెచ్చింది. సీఎంసీలో భాగంగా రాష్ట్రంలో బాక్సైట్ మైనింగ్ చేపడితే.. అల్యూమినియం రిఫైనరీల ఏర్పాటుతోపాటు విలువ ఆధారిత పరిశ్రమలు కూడా వస్తాయని.. ఫలితంగా ఏపీకి రూ.1.50 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని జనవరి చివరి వారంలో ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ప్రత్యక్షంగా, పరోక్షంగా 60 వేల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని డబ్బా కొట్టి ప్రచారం చేస్తున్నాయని ఇది 100% అబద్ధమని అన్నారు,

ఖనిజాభివృద్ధి సంస్థ పేరిటే లీజులు..

అరకు–చింతపల్లి అటవీ ప్రాంతంలోని 6 బ్లాకుల్లో మైనింగ్ లీజులు నేరుగా గిరిజన ఆదివాసీలు, ప్రభుత్వ రంగ సంస్థల పేరిటే ఇవ్వాలి. అందుచేత తన శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థ ఏపీఎండీసీ పేరిట మైనింగ్ లీజులు ఇప్పించాలని గనుల శాఖ కోరింది. నామినేషన్ పద్ధతిన లేదా వేలం విధానంలో అయినా లీజులు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపింది. ఏపీఎండీసీకి లీజులు ఇప్పిస్తే మైనింగ్, అల్యూమినియం రిఫైనరీల ఏర్పాటుకు అది డెవలపర్‌ను నియమించుకుంటుందని నివేదికలో పేర్కొంది. అంటే.. మైనింగ్ రంగంలో పేరున్న ప్రైవేటు కంపెనీతో ఒప్పందాలు చేసుకుని డెవలపర్‌గా ఎంపిక చేసుకుంటుంది. ప్రస్తుతం బీచ్‌శాండ్ కాంట్రాక్టులో భాగంగా అదానీ గ్రూపునకు చెందిన 'అల్లూవియల్ హెవీ మినరల్స్' కంపెనీని డెవలపర్‌గా నియమించుకుంది. బీచ్‌శాండ్ మైనింగ్‌లో ఆ కంపెనీకి 90శాతం వాటా ఉండగా.. ఏపీఎండీసీకి 10 శాతమే ఉంది. దీనిపై హైకోర్టులో కేసు నడుస్తోంది. బాక్సైట్ మైనింగ్‌లోనూ డెవలపర్‌ను ఎంపిక చేసుకునే వెసులుబాటు కల్పించాలని గనులశాఖ కోరుతోంది. అయితే లీజుల నిర్ణయాధికారం కేంద్రం పరిధిలో ఉంది. బాక్సైట్ లీజులను ఏపీఎండీసీకి ఇవ్వాలంటే తొలుత రాష్ట్రప్రభుత్వం ఓ విధాన నిర్ణయం తీసుకోవాలి. ఏపీఎండీసీకి లీజులివ్వాలని కోరుతూ కేంద్రానికి సిఫారసు చేయాలి. ఆ తర్వాత కేంద్రమే నిర్ణయం తీసుకుంటుంది. రాష్ట్రప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుని కేంద్రానికి సిఫారసు చేస్తే ఏపీఎండీసీ పేరిట లీజులు మంజూరవడం ఖాయమని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఆదివాసి ఆత్మరక్షణ పోరాటాలు చేయవలసిన తరుణం ఆసన్నమైందని మరో పోరాటానికి ఆదివాసి గిరిజనులను కదిలించిసన్నద్ధం అవుతామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరించారు, గాలికొండ ఎంపీటీసీ అంపురంగ బుజ్జిబాబు మాట్లాడుతూ మండల పరిషత్ లో బాక్సైట్ వ్యతిరేక తీర్మానం చేయిస్తానని అన్ని పార్టీలు సహకరించాలని కోరారు, 20 న సిపిఎంపార్టీ కేంద్ర లికమిటీ సభ్యులు,కె, లోకనాథం జెర్రిల పర్యటన విజయవంతం చేయాలని, బుజ్జి బాబు కోరారు,ఈ కార్యక్రమంలో అమ్మవారి దారకొండ వైస్ సర్పంచ్, ముర్ల చంటిబాబు, గడుతూరి సత్యనారాయణ, అసంపల్లి, గునుకురాయి, గిల్లగుంది, కొంద్రుపల్లి, రాళ్లగడ్డ చింతల వీధి, కొండపల్లి, దబ్బగుంది, రాసకోట, జేరాళ్ల గడ్డ, జెర్రీల గ్రామాల ప్రజలు, చిన్నయ్య, కొండయ్య, సిహెచ్ పరమేశ్వరయ్య, ఏ నూకరాజు, వి రంగారావు, వి రామారావు, ఎం రమేష్, రవి, తోపాటు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

## చొక్కాకుల వెంకటరావు ఆధ్వర్యంలో సబ్బవరం లో
# ఘనంగా సీఎం రమేష్ జన్మదిన వేడుకలు



**సబ్బవరం, ఫిబ్రవరి 18, మనసులో మాట:** అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు కేంద్ర రైల్వే స్టాండింగ్ సభ్యులు సీఎం రమేష్ జన్మదిన వేడుకలు సబ్బవరం బిజెపి కార్యాలయం వద్ద బిజెపి సీనియర్ నాయకులు తొక్కల వెంకటరావు ఆధ్వర్యంలో ఘనముగా నిర్వహించారు ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు పరమేశ్వరరావు అధికారి ప్రతినిధి శ్రీరామ్మూర్తి సీఎం రమేష్ తనయుడు విజయ్ నాయుడు , చోడవరం జనసేన ఇన్చార్జి పివీఎస్ రాజు పాల్గొని సీఎం రమేష్ జన్మదిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు , శబరి మండలం లో ఉన్న నిరుపేదలకు 300 మంది మహిళలకు, వృద్ధులకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం రమేష్ మనకు ఎంపీగా రావడం అనకాపల్లి జిల్లా ప్రజలుకు ఎంతో అదృష్టవంతులని ఇప్పటివరకు ఏ ఎంపీ చేయని కంపెనీలు తేవడం, అభివృద్ధి పనులు చేశారని తెలిపారు కేంద్రంలో నరేంద్ర మోడీ ఆశీస్సులతో రాష్ట్రంలో సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వారి సారథ్యంలో అనకాపల్లి జిల్లాని ఎంతో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని వారు తెలిపారు, ఇంత ఘనముగా సీఎం రమేష్ జన్మదిన వేడుకలు చేసిన చొక్కాకుల వెంకటరావు ను అభినందించారు, 20 నెలలో ఎంపీ రమేష్ ఎంతో అభివృద్ధి పనులు పూర్తి చేశారని జిల్లాలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు, ఈ కార్యక్రమంలో, కార్పొరేటర్ ముమ్మన దేముడు ,సర్గడం శంకరరావు, రెడ్డి నారాయణరావు, గొర్లి రామునాయుడు, చొక్కాకుల గోవింద్, మిడతాడా మహాలక్ష్మి నాయుడు, రొంగలి దేముడు కర్రి కనకరాజు, బైలపూడి దేముడు గొంప నర్సింగ్ రావు,రెడ్డి రామునాయుడు, సామ్రాట్, బంతికోళ్ల పద్మ,పోతల కనకరాజు,పల్ల రమణ, మండల చక్రధర్,తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా యువతకు ఉపాధి అవకాశాలు

- స్కిల్ డెవలప్మెంట్ సంస్థ ద్వారా

**గూడెం/ సీలేరు ఫిబ్రవరి 18(మనసు లో మాట)..** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం లో స్థానిక ఎంపీడీవో బి హెచ్ వి రమణ బాబు పత్రిక ప్రకటన విడుదల చేశారు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాలతో మండలంలో ఉన్న చదువుకున్న యువతీ యువకులకు స్కిల్ డెవలప్మెంట్ సంస్థ ద్వార చింతపల్లి వై టి సి సంస్థ నందు ఈనెల 28 తేదీన మెగా జాబ్ మేళా నిర్వహించబడుతుందని ఆయన వివరించారు విద్యను పొంది ఖాళీగా ఉన్న యువతీ యువకులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు



## వీఆర్ఏల డిమాండ్లు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం

**గూడెం/సీలేరు ఫిబ్రవరి 18( మనసు లో మాట)..** విఆర్ఏలకు వీఆర్వోలు,అటెండర్లు గా పదోన్నతులు,పేస్కెల్,నామిని వీఆర్ఏ లను రెగ్యులర్ వీఆర్ఏలుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో జిల్లా వీఆర్ఏలు ర్యాలీ నిర్వహించారు. జీ.కే.వీధి మండల వీఆర్ఏల అధ్యక్షుడు పసుపులేటి సూర్యనారాయణ ఈ ర్యాలీ పాల్గొన్నారు.పాడేరు అంబేద్కర్ కూడలి నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ జరిగింది.తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కరించాలని నినాదాలు చేశారు.అనంతరం కలెక్టర్ దినేష్ కుమార్ కు మెమొరాండం అందించారు.డిమాండ్ల పరిష్కారం పై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం,శంకర్,ప్రసాద్,శ్రీను పాల్గొన్నారు.

## బాల్యవివాహాలపై అవగాహన



**దుంబ్రిగుడ, ఫిబ్రవరి 18, (మనసులో మాట):** మండలంలోని కించుమండ పంచాయతీ శు క్ర పుట్టు గ్రామంలో స్థానిక ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బుధవారం బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ ఎస్తేరు రాణి మాట్లాడుతూ బాల్యవివాహాలు చేసుకోవడం వల్ల అనేక అనర్థాలు తలెత్తుతాయని, చెత్త విరుద్ధంగా బాల్యవివాహాలు చేస్తే అటువంటి వారిపై చర్యలు తప్పదని ఆమె హెచ్చరించారు. బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలపై గిరిజనులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ జన్మదిన వేడుకలు



**బుచ్చియ్యపేట, ఫిబ్రవరి 18 (మనసులో మాట);** మండలంలోని వివిధ గ్రామాలలో కూటమి నాయకులు బుధవారం అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు . పలు గ్రామాలలో కేకేలు కట్ చేసి ఎంపీ సీఎం రమేష్కు నాయకులూ , కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు . పిల్లలకు మిఠాయిలు పంచారు . ఆసుపత్రులలో రోగులకు పాలు , పండ్లు పంపిణి చేసారు . ఈ సందర్భంగా మండల కేంద్రం బూచియ్యపేటలోని శ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయంలో , జిల్లా బీజేపీ కిసంమోర్చా ఉపాధ్యక్షుడు వెంకట రమణ ఆధ్వర్యంలో కూటమి నాయకులూ , కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు

## వేమగిరి అక్షరాంధ్ర కేంద్రాన్ని పరిశీలించిన ఎంపిడిఓ




**ఎస్. రాయవరం, ఫిబ్రవరి 18,(మనసులో మాట):** ఎస్ రాయవరం మండలం వేమగిరి గ్రామంలో నిర్వహిస్తున్న అక్షరాంధ్ర కేంద్రాన్ని స్థానిక ఎంపిడిఓ మీనాకుమారి బుధవారం పరిశీలించారు. ప్రభుత్వం నూరుశాతం అక్షరాశ్యత సాధనలో భాగంగా అక్షరాంధ్ర కేంద్రాలును నిర్వహిస్తుందని మీనాకుమారితెలిపారు. ప్రతిరోజు క్రమంతప్పకుండా తమకువీలైన సమయంలో ఒక గంట పాటుళమహిళలు ఈకేంద్రంలో విద్యను అభ్యసించేందుకు హాజరుకావాలని ఆమె సూచించారు. ప్రతి పదిమందికి ఒక వాలంటీరును నియమించామని, వాలంటీర్లు సేవాదృక్పథంతో పనిచేయాలని ఎంపిడి ఓ కోరారు. ఈ సందర్భంగా విద్య అవశ్యకతను వివరించారు. కోర్సుపూర్తిచేసినతరువాత అబ్యాసకులుకు పరీక్ష నిర్వహించనున్నట్లు ఆమెతెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ రంగారావు, పంచాయితీ కార్యదర్శి గిరిబాబు,విఅర్పీ, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.



## హుకుంపేట ఎంపీడీవో కార్యాలయంపై ఆరోపణలకు డీఎల్‌పీఓ వివరణ

**హుకుంపేట ఫిబ్రవరి 18 మనసులు మాట.,.** హుకుంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సచివాలయ ఉద్యోగి అనధికారికంగా విధులు నిర్వహిస్తున్నాడన్న ఆరోపణలపై అధికారికంగా స్పష్టత వచ్చింది. ఈ అంశంపై డీఎల్‌పీఓ పి.ఎస్. కుమార్‌ను వివరణ కోరగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.ఎంపీడీవో కార్యాలయంలో పనిచేస్తున్న విజయ్ భాస్కర్‌కు ఎలాంటి సక్రమమైన డిప్యుటేషన్ లేదని, గ్రామ/వార్డు సచివాలయం నుంచి కూడా అధికారిక అనుమతి తీసుకోలేదని డీఎల్‌పీఓ స్పష్టం చేశారు. విజయ్ భాస్కర్‌పై వచ్చిన ఆరోపణలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అయితే సరైన డిప్యుటేషన్ లేకపోయినా ఇన్ని రోజులుగా ఎంపీడీవో కార్యాలయంలో కొనసాగుతూ, తాను అధికారికంగా డిప్యుటేషన్‌పై ఉన్నట్టుగా ప్రజలకు చూపించడం వెనుక ఎవరి అండదండలు ఉన్నాయన్న ప్రశ్నలు ఇప్పుడు తీవ్రంగా ఉత్పన్నమవుతున్నాయి.

మరోవైపు ఎంపీడీవో కార్యాలయంలో పూర్తి స్థాయి సిబ్బంది ఉన్నప్పటికీ, సచివాలయ పరిధికి చెందిన ఉద్యోగిని అక్కడ కొనసాగించడంలో ఎంపీడీవో పాత్ర ఏమిటి? ఈ వ్యవహారంపై ఎంపీడీవోపై కూడా చర్యలు తీసుకుంటారా? అన్న అంశాలు హుకుంపేటలో పెద్ద చర్చనీయాంశంగా మారాయి.

ఈ వ్యవహారంపై జిల్లా అధికారులు సమగ్ర విచారణ చేపట్టి నిజానిజాలు వెలికితీయాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రజాసంఘాలు గట్టిగా డిమాండ్ చేస్తున్నాయి.

## కూటమి ప్రభుత్వ హయాంలోనే గ్రామీణ రహదారులకు

# మహర్దశ

### సీసీ రోడ్లు పనులు ప్రారంభిస్తున్న జనసేన నేత కాండ్రేగుల గాంధీ



**మునగపాక, ఫిబ్రవరి 18, మనసులో మాట..** మునగపాక మండలం మూలపేట పంచాయతీలో కూటమిశాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ప్రోత్సాహంతో ఎన్ఆర్ఈజీఎస్ మ్యాచింగ్ గ్రాంట్ క్రింద 19,7000[వే] లక్షల రూపాయలు నిధులు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా గంగాదేవి పేట గ్రామానికి 5,2000[వే] లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. బుధవారంకూటమి నాయకులు మూలపేట పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షులు కాండ్రేగుల గాంధీ ఆధ్వర్యంలో సీసీ రోడ్డు ఏర్పాటుకుకొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హయాంలోనే గ్రామీణ రహదారులకు మహర్దశ పట్టిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు గాంధీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జేఈ గులాం , ఇంజనీర్ అసిస్టెంట్ శ్వేత మరియు కూటమి నాయకులు కాండ్రేగుల నరసింహనాయుడు, కాండ్రేగుల నాగేంద్ర కె వెంకట అప్పారావు, వార్డ్ నెంబరు నూకలమ్మ, గంగదేవిపేట కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన

### - ముఖ్యఅతిథిగా హాజరైన నర్సీపట్నం డి ఎస్ పి శ్రీనివాసరావు



**మాకవరపాలెం, ఫిబ్రవరి 18, ( మనసులో మాట) :** మండలంలోని అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సీపట్నం డి.ఎస్.పి పి శ్రీనివాసరావు హాజరయ్యారు. యువత మేలుకో, మత్తుకి బానిస కావద్దు, జీవితం నాశనం చేసుకోవద్దు, యువతి మేలుకో మోసం తెలుసుకో అంటూ విద్యార్థిని విద్యార్థుల నినాదాలతో ప్రాంగణం మారుమోగింది. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీనివాసరావు మాట్లాడుతూ, డ్రగ్స్ మరియు మాదక ద్రవ్యాలకు విద్యార్థులు బానిసలు కాకుండా ఉండడానికి, వారిలో చైతన్యం నింపడానికి ఈ సదస్సుని ఎస్ఎఫ్ఐ నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గంజాయి, డ్రగ్స్ అలవాటు వల్ల విద్యార్థులు చాలా మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, చెప్పారు. మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎక్కడైనా సరే రాష్ డ్రైవింగ్ , లైసెన్స్ లేకుండా , హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయడం చట్టాన్ని అతిక్రమించడమేనన్నారు. అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా ఈ మధ్యకాలంలో మహిళా విద్యార్థులపై జరుగుతున్న అత్యాచారాలపై తదితర అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినిలను ఇబ్బంది పెట్టినా, ఈవ్ టీజింగ్ చేసినా, మానసికంగా ఒత్తిడి చేసినా సరే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మోహనరావు, మాకవరపాలెం ఎస్సై దామోదర్ నాయుడు, ఎస్ఎఫ్ఐ నాయకులు గణపతి, చరణ్, సన్యాసిరావు, కళాశాల సిబ్బంది, సుమారు 700 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీ సీఎం రమేష్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్




**అనకాపల్లి టౌన్ ఫిబ్రవరి 18 మనసులో మాట..** పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ జన్మదిన వేడుకలు ఎంపీ కార్యాలయంలో జరుగుతున్న కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగ జగదీశ్వరరావు పాల్గొని కేక్ కటింగ్ చేయించారు. సీఎం రమేష్ సోదరుడు విజయ్ నాగ జగదీష్ కేక్ ను తినిపించారు. ఈ సందర్భంగా నాగ జగదీశ్వరరావు మాట్లాడుతూ అనకాపల్లి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన తర్వాత పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు అనకాపల్లి రైల్వే స్టేషన్ ఆధునీకరణ విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని అనకాపల్లికి వన్నె తెచ్చే విధంగా రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ గా అనకాపల్లి జిల్లాకి పారిశ్రామికంగా గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్ట్, నక్కపల్లి దగ్గర ఆర్సిలర్ నిప్పన్ ఉక్కు కర్మాగారం బల్క్ డ్రగ్ అచ్యుతాపురం సెజ్ లో అనేక పరిశ్రమలు రాబోతున్నాయని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు వచ్చే రెండు సంవత్సరాల్లో అనకాపల్లి జిల్లా మరింత అభివృద్ధి దిశగా ఉండేందుకు సీఎం రమేష్ పార్లమెంట్ సభ్యులు కృషి, ఉంటుందని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ద్వారపు రెడ్డి పరమేష్ పొన్నగంటి అప్పారావు దాడి రత్నాకర్ డాక్టర్ కే కే వి ఏ నారాయణరావు ఈర్ల శ్రీరామ్మూర్తి మల్ల సురేంద్ర గేదెల స్వరూప్ మల్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఆరోగ్య సబ్ కమిటీ సభ్యుల శిక్షణ కార్యక్రమం



**పాడేరు పాడేరు రూరల్ ఫిబ్రవరి 18 మనుసులో మాట..** మండలంలోని వెలుగు కార్యాలయంలో రెండు రోజుల పాటు జరిగిన ఆరోగ్య సబ్ కమిటీ సభ్యుల శిక్షణ కార్యక్రమం బుధవారం విజయవంతంగా ముగిసింది. పాడేరు, డుంబ్రిగూడ మండలాలకు చెందిన ఎంపిక చేసిన గ్రామాల ప్రతినిధులకు ఈ శిక్షణ ఇచ్చారు. డిఆర్డిఏ, ఆర్వైఎస్ఎస్ సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో న్యూట్రిగార్డెన్ల పెంపకం, ఫుడ్ బాస్కెట్ ప్రాముఖ్యత, న్యూట్రి ఎంటర్‌ప్రైజెస్ ఏర్పాటుపై సభ్యులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. గ్రామీణ స్థాయిలో కమిటీ సభ్యులు పోషకాహార లోపాన్ని నివారించడంలో పోషించాల్సిన పాత్రలు, బాధ్యతలపై శిక్షకులు దిశానిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమానికి ఆర్వైఎస్ఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ బాబురావు నాయుడు, డిఆర్డిఏ పీడీ మురళి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతాల్లో పోషకాహార భద్రత సాధించడమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. సభ్యులందరూ క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డిపిఎంలు భాస్కరరావు, మార్టిన్, ఆరోగ్యశాఖ ప్రతినిధి మధుబాబు, ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ విజయలక్ష్మి పాల్గొన్నారు. శిక్షకులుగా మౌనిషా, లక్ష్మణ్, రాజేశ్వరి వ్యవహరించగా, రెండు మండలాల ఏపీఎంలు, సీసీలు, వీవోఏలు, ఆరోగ్య సబ్ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కశింకోట లో ఎంపీ సీఎం రమేష్ జన్మదిన వేడుకలు



**కశింకోట , ఫిబ్రవరి 18 మనసులో మాట** గ్రామములో శ్రీ సాయి మందిరములో ఎంపీ సీఎం రమేష్, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ పుట్టినరోజు వేడుకలు కశింకోట మండలం బిజెపి ఆధ్వర్యంలో జరిగాయి. 150 మంది నిరుపేదలకి భోజనం (అన్నదానం) 150 మందికి వస్త్రధానము చేశారు. రమేష్ ఇంకా ఉన్నత పదవీ బాధ్యతలు స్వీకరించి ప్రజలకు సేవ చేసేంతటి అవకాశము ఆ భగవంతుడు ఇవ్వాలని సాయి మందిరంలో ప్రార్థనలు చేశారు. ముఖ్యఅతిథిగా ద్వారపురెడ్డి పరమేశ్వర రావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు గౌరవ అతిథులుగా శ బొడ్డెర నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి, కశింకోట స్థానిక నాయకులు నడిపల్లి సన్యాసిరావు, శిష్టి అప్పారావు, ప్రగడ నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# వాడ వాడల అంబరానంటిన ఎంపీ సీఎం రమేష్ జన్మదిన వేడుకలు

### బిజెపి, టిడిపి, జనసేన నాయకులు చేపట్టిన సేవా కార్యక్రమాలు
### ఎంపీ క్యాంప్ కార్యాలయంలో భారీ కేక్ కటింగ్



**అనకాపల్లి రూరల్, ఫిబ్రవరి 18 (మనసులో మాట):** రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, స్థానిక ఎంపీ సీఎం రమేష్ జన్మదిన వేడుకలు వాడవాడల పండుగ వాతావరణం లో జరిగాయి. బుధవారం జిల్లా వ్యాప్తంగా అనేక సేవ కార్యక్రమాలతో జన్మదిన వేడుకలను నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సొంత ఇంటిలో పండుగలా జరుపుకున్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ సీఎం రమేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యంగా అనకాపల్లి పట్టణంలో భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు ఆహ్లాదకర వాతావరణంలో పోటాపోటీగా, సమన్వయంతో భారీ ఎత్తున మునిపెన్నడు జరిగిన విధంగా స్వచ్ఛందంగా ఏర్పాటు చేయడం విశేషం.ఆసుపత్రిలలో పళ్ళు,పలహారాల పంపిణీ, మండల కేంద్రాలు, గ్రామాలలో భారీ కేక్ కటింగ్ కార్యక్రమాలు, ఉదయం నుంచే ఆలయాలలో ప్రత్యేక పూజలు, రక్తదాన శిబిరాలు, బట్టలు, నిత్యవసర సరుకులు పంపిణీ, అనాధాశ్రమాలలో విద్యార్థులకు పుస్తక సామాగ్రి, ఆహార వితరణ కార్యక్రమాలు,యువతకు ఉచిత బీమా పాలసీలు అందించే కార్యక్రమాలు స్వచ్ఛందంగా నిర్వహించారు. ముఖ్యంగా ఎంపీ క్యాంప్ కార్యాలయంను అత్యంత సుందరంగా తీర్చిదిద్ది 100 కేజీల భారీ కేక్ ను కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకోవడం అందరిని విశేషంగా ఆకర్షించింది. బిజెపి పార్టీ నాయకులు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. జిల్లా ఎన్టీఆర్ ఆసుపత్రి, క్యాంపు కార్యాలయము, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో పలుచోట్ల కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, బొడ్డేడ నాగేశ్వరరావు, పొన్నగంటి అప్పారావు,గేదెల స్వరూప్, పలక రవి, పీలా మురళి, నర్సింగ్ యాదవ్, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు. అలాగే టిడిపి నాయకులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, దాడి రత్నాకర్, మల్ల సురేంద్ర ఆధ్వర్యంలో ఎంపీ జన్మదిన వేడుకలు వేర్వేరుగా అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె నారాయణరావు, పోలారపు త్రినాథ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. స్థానిక రింగ్రోడ్లో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి రామ్ కి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు.



# విశాఖడైరీ పార్లర్ ప్రారంభం

**బుచ్చియ్యపేట, ఫిబ్రవరి 18 (మనసులో మాట);** విశాఖ డైరీ పాడి రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనందబాబు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన విశాఖ డైరీ పార్లర్ స్థానిక నాయకులతో కలిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైరీ ప్రారంభించినప్పటి నుండి రైతుల లను ఆదుకోవడానికి కృషి చేస్తుందన్నారు. అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ జన్మదిన సందర్భంగా పేదలకు చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో విశాఖ డైరీ డైరెక్టర్ గా గేదెల సత్యనారాయణ, మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు ఏం వివి సత్యనారాయణ, గోకవాడ కోటేశ్వరరావు, వి య్యపు అప్పారావు, దేవర అప్పారావు ద్వారపురెడ్డి అప్పలనాయుడు, ముమ్మిన సూర్యనారాయణ సేనాపతి మణికంఠ పలు గ్రామాల పాల సంఘం అధ్యక్ష కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.

## ఆవ సోమవారంలో ఐదు లక్షలతో సిసి రోడ్డు ప్రారంభం



**అచ్యుతాపురం ఫిబ్రవరి 18 మనసులో మాట..** యలమంచిలి నియోజకవర్గం శాసన సభ్యులు సుందరపు విజయ్ కుమార్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము రోడ్లు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, యలమంచిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆశీస్సులు తో అచ్చుతాపురం మండలం ఆవ సోమవరం గ్రామం లో ఆనాలా మోహన్ ఇంటి వద్ద నుండి దుర్గాలమ్మ గుడికి వెళ్ళు మార్గం లో సుమారు ఐదు లక్షలు రూపాయలు నిధులు తో సిమెంట్ రోడ్డు పని ప్రారంభించి వేయడం జరుగుతుంది ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కోలా మహేష్, ఎక్స్ ఎంపీటీసీ మరియు తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జ్ కోలా నాగేశ్వరరావు, సచివాలయం ఇంజనీర్ గౌస్ మహమ్మద్ పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాల లబ్ధిదారులతో గృహ నిర్మాణ సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సమావేశం..




**కశింకోట:** మండలంలోని జమాదులపాలెం లో బుధవారం గతంలో 2019 నుంచి 2024 ఇంటి స్థలాలు మంజూరైన లబ్ధిదారులకు గృహ నిర్మాణ సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు లబ్ధిదారులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019-2024 సంవత్సరం లో మంజూరై పునాదులు లెవెల్ వరకు కట్టి, ముందుకు కట్టని వాళ్లందరు ఇల్లులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వం బీసీ మరియు ఎస్సీ లబ్ధిదారులకు ప్రభుత్వం అదనముగా 50వేల రూపాయలు , ఎస్టి వాళ్లకి 75 వేల రూపాయలు పెంచడం జరిగిందని ఈ స్కీము త్వరలో ముగింపు అవుతుందని లబ్ధిదారులందరూ త్వరగా ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకొని ఈ స్కీంను అందరూ పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు, కూటమి నాయకులు ఒమ్మి శ్రీనివాసరావు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# అర్టీసీస్థలం స్వాధీనంకోసం చేసిన ఫిర్యాదు పై దర్యాప్తు



**ఎస్. రాయవరం, ఫిబ్రవరి 18,(మనసులో మాట):** మండలకేంద్రంలో అర్టీసీ కాంప్లెక్స్ కోసంకేటాయించిన స్థలాన్ని నిబంధనలుకువిరుద్ధంగా వినియోగిస్తున్నారని తిరిగిస్థలాన్ని పుచాయితీకి అప్పగించాలంటూ ఆగ్రామస్తులు పిజిఅర్ ఎస్ లో చేసిన ఫిర్యాదుపై అనకాపల్లి అర్టీసీడిపోమేనేజరు అనుమశ్రీ బుధవారం ప్రాథమిక విచారణ చేపట్టారు. జిల్లా ప్రజారవణాధికారి ఈఫిర్యాదుపై పూర్తి స్థాయి విచారణ నిర్వహించనున్నట్లు అనుమశ్రీ ఫిర్యాదుదారులుకు తెలిపారు. అర్టీసీ కాంప్లెక్స్ నిర్మాణంకోసం గతంలోగ్రామ పంచాయితీ 25 సెంట్లు ఇచ్చేందుకుతీర్మానించిదని, దీనిలో మూడుసెంట్లులో మాత్రమే అర్టీసీ అధికారులు ఎటువంటి'ట్రాన్సుర్ అఫ్ ప్రొపార్టీ'పొందకుండా మూడుసెంట్లులోనిర్మాణంచేపట్టారు. ఒడంబడిక పత్రం లో పేర్కొన్న అంశాలనుపక్కన పెట్టి ఒక్క బస్సుకూడ కాంప్లెక్స్ కురాకుండా, కాంప్లెక్స్ ను కలప సామాన్లుతయారీదార్లుకుఅద్దెకు ఇవ్వగా మిగిలిన ఖాళీసైథలాన్ని ఒకవ్యక్తికి నిబంధనలుకువిరుద్ధంగా కేటాయించటంతోపక్కనే ఉన్ననూకాంబికాఆలయ సమీపంలో బెల్ట్ షాపులునిర్వహిస్తూ ఆలయ పవిత్రతను పాడుచేస్తున్నారంటూ ఆఫిర్యాదులో పేర్కొన్నారు. మాగ్రామదేవత జాతర నిర్వహణ, గ్రామ అవసరాలుకోసు పంచాయితీ స్థలాన్ని తిరిగిఅప్పగించాలంటూ ఆఫిర్యాదులో కోరారు. గ్రామసర్పంచ్, ఎంపిటిసి, జెడ్పటిసీ సభ్యులుచేసిన ఫిర్యాదుపై అర్టీసీఅధికారులు విచారణచేపట్టారు. దీనిపై విచారణ అధికారి అనుమశ్రీ కిమండలపరిషత్ ఉపాధ్యక్షుడు బొలిశెట్టిగోవిందరావు, సోమిరెడ్డిరాజు లుద్రాతపూర్వక ఫిర్యాదుఅందచేసారు. ఈ కార్యక్రమం లో డిపోసిబ్బంది శంకరరావు, రమణ అప్పారావు తదితరులుపాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు




## కూటమి పాలనలో..
# అందరికీ శ్రేయోదాయకమైన నిర్ణయాలు

- రియల్ ఎస్టేట్ రంగానికి ఊరట
- వైసీపీ పాలనలో రంగం కుప్పకూలడం... ఖాళీ స్థల పన్ను భారం
- కూటమి ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం.. 50 శాతం రాయితీ
- సింగిల్ విండో విధానం.. హాజిల్ ఫ్రీ వాతావరణం
- రాజమండ్రి అభివృద్ధి సూచనలు..
- పుష్కరాలు, టీడీఆర్ బోర్డులు, మెటీరియల్ కాంపోనెంట్
- వీఎల్టీ అమెండ్మెంట్ బిల్లుకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మద్దతు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 18:** ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పురపాలక శాసనాల (రెండవ సవరణ) బిల్లు - 2026 రియల్ ఎస్టేట్ రంగానికి ఊరటనిస్తోందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే వాసు ఈ అంశంపై మాట్లాడారు. పుర పాలక శాఖ మంత్రి నారాయణ ప్రవేశపెట్టిన వీఎల్టీ (వాస్తు లేఅవుట్ టాక్స్) అమెండ్మెంట్ బిల్లుకు రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పూర్తి మద్దతు తెలిపారు. ఈ చారిత్రాత్మక సవరణ రియల్ ఎస్టేట్, కన్స్ట్రక్షన్ రంగాలకు మళ్లీ జీవం పోస్తుందని, 2019లో తెలుగుదేశం ప్రభుత్వం ఆలోచించిన నిబంధనని ప్రస్తావించారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వం ఈ అమెండ్మెంట్ను పక్కన పెట్టడంతో రాష్ట్రంలో రియల్ ఎస్టేట్, కన్స్ట్రక్షన్ రంగాలు కుప్పకూలాయని ఎమ్మెల్యే వాసు గుర్తు చేశారు. భవన నిర్మాణ కాలంలో ఖాళీ స్థలాలపై పూర్తి పన్ను విధించడం వల్ల బిల్డర్లు, డెవలపర్లపై తీవ్ర ఆర్థిక భారం పడిందని, పట్టణ భూముల అభివృద్ధి నిరుత్సాహపరచ బడిందని విమర్శించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ అనుమతి తేదీ నుంచి పనులు పూర్తయ్యే వరకు ఖాళీ స్థల పన్నులో 50 శాతం రాయితీ కల్పించడం అభినందనీయమన్నారు. ఇది డెవలపర్లకు గొప్ప ఊరటనిస్తుందని, వ్యాపారవేత్తలు, క్రెడాయ్, నెరెడ్కో వంటి సంస్థల ప్రతినిధులు కూటమి పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. నిర్మాణ రంగంలో హాజిల్ ఫ్రీ వాతావరణం కోసం తీసుకొచ్చిన సింగిల్ విండో విధానం వల్ల అప్రూవల్స్ ఒకే చోట దొరుకుతున్నాయని, పారదర్శకత పెరిగి వ్యాపారం సులభతరమవుతోందని ఎమ్మెల్యే తెలిపారు. అడిగిన సమస్యలకు సానుకూలంగా స్పందిస్తూ అడగకుండానే సహాయం చేస్తున్నారని ప్రశంసించారు. రాజమహేంద్రవరం విశాఖపట్నం, విజయవాడ మధ్యలో ర్యాపిడ్ అర్బనైజేషన్ జరుగుతున్న నియోజకవర్గంలో రియల్ ఎస్టేట్ కు మంచి భవిష్యత్తు ఉందని ఆయన అన్నారు. ట్రాఫిక్ కంజెషన్ పరిష్కారానికి ఈస్ట్ వైపు ఎక్స్టెన్షన్, బైపాస్ రోడ్ ఎంప్లోర్ చేయాలని, 15 కి.మీ. గోదావరి బండ్పై నిబంధనలు రిలాక్స్ చేసి టూరిజం అభివృద్ధికి అవకాశం కల్పించాలని మంత్రిని కోరారు. పుష్కరాలు, టీడీఆర్ బోర్డుల ద్వారా ఎక్స్టెన్షన్, మెటీరియల్ కాంపోనెంట్ అంశాలను దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. ఈ బిల్లు వల్ల అన్ని పట్టణ స్థానిక సంస్థలు ఏకరీతిగా ఉండి నిర్మాణ రంగం పుంజుకుంటుందని మనస్ఫూర్తిగా భావిస్తూ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పూర్తి మద్దతు తెలిపారు.



## కూటమి రాకతో విద్యా వ్యవస్థలో
# సమూల మార్పులు

- ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు రూ.1200 కోట్లు విడుదలే అందుకు నిదర్శనం
- టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సాయి దీపక్
- మంత్రి లోకేష్... ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చిత్ర పటాలకు నగరంలో పాలాభిషేకం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 19:** కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువస్తోందని తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ (టీఎన్ఎస్ఎఫ్) రాజమండ్రి పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు ఎస్ సాయిదీపక్ అన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు రూ.1200 కోట్లు విడుదల చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని అందుకు కృతజ్ఞతలుగా టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక పుష్కరాల రేవు వద్ద ఐటి విద్య శాఖ మంత్రి నారా లోకేష్, రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చిత్ర పటాలకు పాలాభిషేకం జరిగింది. అనంతరం జిల్లా అధ్యక్షుడు సాయి మాట్లాడుతూ పేద, మధ్య తరగతి విద్యార్థుల కష్టాలను అర్థం చేసుకుని వారికి అండగా నిలిచేందుకు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వానికి విద్య పట్ల ఉన్న నిబద్ధత అని అన్నారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలను నారా లోకేష్ ఒక్క ఒక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తున్నారన్నారు. విద్యను మధ్యలోనే నిలిపివేసిన అనేక మంది పేద విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదలతో వారి విద్యను కొనసాగించవచ్చన్నారు. పేద విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్, తెలుగు యువత నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధిక సంఖ్యలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## 21న వయో వృద్ధుల కోసం
# నైపుణ్యాభివృద్ధి వర్క్ షాపులు

- ధవళేశ్వరంలో మెడికల్ క్యాంపు నిర్వహణ
- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 19:** తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని సిటిజన్ల కోసం జాతీయ కార్యాచరణ ప్రణాళిక, రాష్ట్ర కార్యాచరణ ప్రణాళిక పథకాల అమలులో భాగంగా వయో వృద్ధుల ఉత్పాదక వృద్ధాప్యం కోసం వివిధ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, వర్క్షాపులు, మెడికల్ క్యాంపులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కలెక్టర్ కీర్తి చేకూరి బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాలు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ వారి ఆదేశాల మేరకు తూర్పు గోదావరి జిల్లాలో ఈ నెల 21న వయో వృద్ధుల కోసం ధవళేశ్వరం శ్రీ గేదెల నూక రాజు కల్యాణ మండపంలో నైపుణ్యాభి వృద్ధి వర్క్షాపులు, మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఈ నెల 21 వ తేదీ ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సంగీతం, క్రాఫ్ట్ తయారీ, పెయింటింగ్, డ్రాయింగ్, పాటలు పాడటం, చిన్న కథలు రచించడం, క్యారమ్స్, వాకింగ్ పోటీలు, కుండల తయారీ తదితర కార్యకలాపాలపై వర్క్ షాపులు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

**మెడికల్ క్యాంప్..**

అలాగే అదే రోజు ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు శ్రీ గేదెల నూక రాజు కల్యాణ మండపంలో డిమెన్షియా స్క్రీనింగ్, షుగర్ పరీక్షలు, బీపీ చెకింగ్ వంటి వైద్య పరీక్షలతో మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని అందరూ వయో వృద్ధులు ఈ కార్యక్రమాలకు హాజరై ప్రయోజనం పొందాలని కలెక్టర్ కీర్తి చేకూరి కోరారు. సహాయ సంచాలకులు వై శ్రీనివాస్ నమోదు వివరాలు తెలియ చేస్తూ, ఆసక్తి గల వారు తమ పేర్లను తేది 20-02-2026 సాయంత్రం 5 గంటలలోపు గుబ్బల రాంబాబు (ఫోన్: 9550160167) లేదా నరసింహరావు (ఫోన్: 9441174636) వద్ద తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమాలకు హాజరయ్యే వారు తప్పని సరిగా వయస్సు నిర్ధారణ గుర్తింపు కార్డు తీసుకురావాలని ఆయన తెలియజేశారు.

## ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యా ప్రమాణాలు
# మెరుగుపడేలా బోధన చేయాలి

- విద్యార్థులకు అందించే మెనూలో నాణ్యత లోపిస్తే వంట ఏజెన్సీ పై చర్యలు
- నూజివీడులోని జెడ్పి బాలికోన్నత పాఠశాల, డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకులం లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



**ఏలూరు/నూజివీడు, ఫిబ్రవరి, 18(మనసులో మాట)..** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల స్థాయి మెరుగుపడేలా ఉపాధ్యాయులు బోధన చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను, అన్నవరం రోడ్డులోని డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకులం ను బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా జెడ్పి ఉన్నత పాఠశాలలో తరగతి గదులకు వెళ్లి ఉపాధ్యాయుల బోధనా పటిమను పరిశీలించారు. తరగతి సిలబస్ కి సంబంధించిన ప్రశ్నలను విద్యార్థినులను అడిగారు. ఎటువంటి ఉన్నత విద్య అభ్యసిస్తారని అడిగి తెలుసుకున్నారు. ఉన్నతస్థాయి లక్ష్యాలు సాధించాలంటే ఇష్టంతో కష్టపడి చదవాలని హితబోధ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యా వ్యవస్థ పటిష్ఠతకు ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటున్నదన్నారు. ఇటీవల డీఎస్సీ లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిలాల్లో వెయ్యికి పైగా ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేసిందని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అభ్యసించేందుకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. 10వ తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు 100 రోజుల ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నామని, 10 ఫలితాలలో నూరుశాతం ఫలితాల సాధన దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. తరగతి గదిలోని ఏ విద్యార్థి, ఏ సబ్జెక్టు లో వెనుకబడి ఉన్నాడో తెలుసుకుని, ఆ సబ్జెక్టు లో పరిణితి సాధించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.

విద్యార్థులకు అందించే మెనూలో నాణ్యత లోపిస్తే వంట ఏజెన్సీ పై చర్యలు: జిల్లా కలెక్టర్

అనంతరం అన్నవరం రోడ్డులోని డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకులం ను ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలన్న ప్రభుత్వ ఆదేశాలకు తప్పనిసరిగా పాటించాలని, విరుద్ధంగా నాణ్యత లేని భోజనాన్ని అందిస్తే ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. విద్యాధికులు భోజన నాణ్యత మరియు గురుకులం లో సమస్యలను ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

## డ్రోన్ ఫ్లయింగ్ ఆధారంగా డిజిటల్ సరిహద్దులు విస్తీర్ణాలను గణించి
# నివేదిక సమర్పించాలి - కలెక్టర్



**అమలాపురం (మనసులోమాట) ఫిబ్రవరి 18:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సముద్ర తీరాన్ని ఆనుకుని ఉన్న సఖినేటిపల్లి మామిడికుదురు అల్లవరం ఉప్పలగుప్తం కాట్రే నికోన మండలాల్లో 6 గ్రామాల పరిధిలో 1,800 ఎకరాల విస్తీర్ణానికి సంబంధించి డ్రోన్ ఫ్లయింగ్ ఆధారంగా డిజిటల్ లభ్యత భౌగోళిక సరిహద్దులు విస్తీర్ణాలను గణించి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సంబంధిత అధికారులు ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సముద్ర తీరప్రాంత భౌగోళిక అంశాలు మడ అడవులు విస్తీర్ణం సముద్రపు ఆటు పోటు సమయంలో సముద్రపు జలాలు ఏ మేరకు విస్తరిస్తున్నాయి అనే గణాంకాలను రూపొందించాలన్నారు. కోస్టల్ రీజియన్ జోన్ పరిధిని గుర్తించి నివేదికలు గణించాలని సముద్రపు పోటు సమయంలో సముద్ర పు జలాలు సమీపం లోని ఎంత మేర విస్తీర్ణానికి పోటెత్తుతున్నాయి గణాంకాలు రూపొందించాలన్నారు. తీర ప్రాంతంలో ఇసుక త్రవ్వకాలు ఇసుక త్రవ్విన ప్రాంతంలో మట్టితో నింపడం వంటి పనులపై జిల్లా గనులు భూగర్భ శాకాధికారి బి అశోక్ కుమార్ నివేదిక అందించాలన్నారు. తీరం వెంబడి రక్షణ కవచంగా ఉన్న మడ అడవుల విస్తీర్ణాన్ని గణించి నివేదిక సమర్పించాలని జిల్లా అటవీశాఖ అధికారి ఎంవివి ప్రసాద్ రావును కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా రెవెన్యూ భూములలో పోటు సమయంలో ఎంత మేర సముద్రపు జలాలు విస్తరిస్తున్నది రెవెన్యూ శాఖ సర్వే చేసి నివేదిక అందించాలని డిఆర్ఓ కే మాధవినీ ఆదేశించారు. భూ ఉపరితలంపై భౌగోళిక డేటాను స్థానాలు చిత్రాలు తో రూపొందించాలన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు కే ప్రభాకర్, లీర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడలో 'స్మైల్' ప్రోగ్రాం అమలుపై
# సమన్వయ సమావేశం

- భిక్షాటన నిర్మూలనకు విభాగాల సమిష్టి కృషి అవసరం
- అదనపు కమిషనర్ కేటీ సుధాకర్



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 18..** కాకినాడ నగరంలో భిక్షాటన నిర్మూలన, నిరాశ్రయుల పునరావాసం లక్ష్యంగా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాల మేరకు అమలు చేస్తున్న 'స్మైల్' (స్మైల్ ) ప్రోగ్రాం పై సమన్వయ సమావేశం నగరపాలక సంస్థ కార్యాలయంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్ అధ్యక్షతన జరిగింది. వివిధ శాఖల అధికారులతో కలిసి కార్యక్రమం అమలు విధానం, విభాగాల మధ్య సమన్వయం, తదుపరి చర్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ కేటి సుధాకర్ మాట్లాడుతూ, నగరంలో భిక్షాటన చేసే వ్యక్తులను గుర్తించేందుకు రెండు రోజుల్లో ప్రత్యేక సర్వే నిర్వహించేందుకు ఒక స్వచ్ఛంద సంస్థకు బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. సర్వేలో గుర్తించిన వారి పూర్తి వివరాలను నమోదు చేసి, అవసరమైతే వైద్య పరీక్షలు నిర్వహించేందుకు హెల్త్ డిపార్ట్మెంట్ సహకారం తీసుకుంటామని పేర్కొన్నారు. ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి తక్షణ చికిత్స అందించి, అనంతరం పునరావాస కేంద్రాలకు తరలించే చర్యలు చేపడతామని చెప్పారు. భిక్షాటనను కేవలం నిరోధించడం కాకుండా, సంబంధిత వ్యక్తులకు నైపుణ్యాభివృద్ధి (స్కిల్ డెవలప్మెంట్) శిక్షణలు అందించి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడపడానికి దారి చూపించడం 'స్మైల్' ప్రోగ్రాం ప్రధాన లక్ష్యమని ఆయన వివరించారు. కొంతమంది తమ స్వగ్రామాలకు వెళ్లాలనుకుంటే, వారికి అవసరమైన రవాణా మరియు ఇతర సహాయాలను కూడా అందించే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. పోలీస్, మున్సిపల్, మెడికల్, సోషల్ వెల్ఫేర్, మెప్మా వంటి విభాగాల మధ్య సమన్వయం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. గుర్తించిన లబ్ధిదారుల వివరాలను సంబంధిత రిజిస్టర్లలో నమోదు చేసి, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రతి విభాగం తమ వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తేనే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని ఆయన పేర్కొన్నారు. కార్పొరేషన్ సెక్రటరీ లక్ష్మి, టి పి ఆర్ ఓ శైలజ, టూ టౌన్ సీఐ అప్పలనాయుడు, మెప్మా పీడీ కనకారావు, వీవో సునీత, మెప్మా జిల్లా కోఆర్డినేటర్ రవిశంకర్, సిటీ మిషన్ మేనేజర్ డి వెంకటరాజు, సతీష్ బాబు, సూరిబాబు, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యానాం ఎన్నికల బరిలో ఉదయలక్ష్మి..!

- ప్రత్యర్థులకు చెక్ పెట్టేందుకు మల్లాడి సరికొత్త వ్యూహం... - పెద్దల సభకు వెళ్లేందుకు మల్లాడి ప్రయత్నాలు...
- ఈ నేపథ్యంలోనే తెరపైకి మల్లాడి సతీమణి పేరు.. - యానాంలో సర్వత్రా చర్చ



**యానాం (మనసులో మాట) ఫిబ్రవరి 18:** త్వరలో జరుగనున్న పుదుచ్చేరి ఎన్నికలలో యానం నియోజకవర్గం నుంచి మాజీ మంత్రి, ప్రస్తుత పుదుచ్చేరి ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు సతీమణి ఉదయలక్ష్మి బరిలో దిగనున్నారనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. యానం రాజకీయాలలో తనదైన ముద్ర వేసుకున్న మల్లాడి కృష్ణారావు ఈసారి ఎలాగైనా యానం నియోజకవర్గం పై పట్టు నిలుపుకోవాలని ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే అనేకమంది ఆశావహులు పోటీకి సై అనడంతో మల్లాడి సరికొత్త వ్యూహానికి తెరతీసినట్లు చెబుతున్నారు. యానం నియోజకవర్గం నుంచి తన భార్య ఉదయలక్ష్మిని పోటీ చేయించాలని యోచిస్తున్నట్లు సమాచారం. గత 30 ఏళ్లుగా మల్లాడి కృష్ణారావు యానం అభివృద్ధికి అనేక సేవలు అందించడంతోపాటు, ఇప్పటికే హౌసింగ్ బోర్డ్ చైర్మన్ గా, పలుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా, పుదుచ్చేరి ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధిగా అనేక పదవులు నిర్వహించిన మల్లాడి, ఈసారి పెద్దల సభకు వెళ్లాలని భావిస్తున్నట్లు తెలిసింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి సహాయంతో ఎన్ ఆర్ కూటమి ద్వారా తన చిరకాల కోరికను నెరవేర్చుకోవాలని ముమ్మర ప్రయత్నాలు సాగిస్తున్నారు. పుదుచ్చేరి ముఖ్యమంత్రి రంగస్వామికి అత్యంత సన్నిహితుడైన మల్లాడి తన ప్రభావంతో పుదుచ్చేరి లో పలువురు ఎమ్మెల్యేలను గెలిపించి, దానికి నజరానాగా కేంద్ర ప్రభుత్వ అండతో రాజ్యసభ సీటు దక్కించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో పుదుచ్చేరిలో తన ప్రాబల్యం ఉన్న పలు నియోజకవర్గాల బాధ్యతను మల్లాడి తీసుకోనున్నారని సమాచారం. ఇలా ఉండగా రాష్ట్రంలో కొత్త పార్టీని ఏర్పాటు చేసి తన సత్తా చాటాలని మల్లాడి భావించినప్పటికీ, రోజు రోజుకు మారుతున్న రాజకీయ సమీకరణాల నేపథ్యంలో ప్రస్తుతానికి ఆ ఆలోచనలను విరమించుకున్నట్లు తెలియ వచ్చింది. రాష్ట్రస్థాయిలో ఎలా ఉన్నా ఈసారి మాత్రం యానంపై పట్టు నిలుపుకోవాలని మల్లాడి భావిస్తూ తన సతీమణిని ఎన్నికల బరిలో దించనున్నారనే ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. అయితే తన సతీమణిని కూటమి ద్వారా బరిలోకి దించుతారా, లేక స్వతంత్రంగా పోటీ చేయిస్తారా అన్నదానిపై చర్చ జరుగుతుంది.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## జెఈఈ మెయిన్స్ లో ప్రతిభ చాటిన యశోధర రాణి

**ముమ్మిడివరం (మనసులో మాట) ఫిబ్రవరి 18..** ముమ్మిడివరం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని లంకే యశోధర రాణి జాతీయ స్థాయి ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష(జె ఈఈ మెయిన్స్-2026) లో 84.36 పర్సంటైల్ సాధించి ప్రతిభ చాటిందని ప్రిన్సిపాల్ పి శకుంతల బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఠానేలంక బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతూ జనవరిలో జరిగిన జెఈఈ ప్రవేశ పరీక్ష మెయిన్స్ లో కార్పొరేట్ కళాశాలలకు దీటుగా అత్యధిక పర్సంటైల్ సాధించిన యశోధర రాణి ని బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ శకుంతల తో పాటు అధ్యాపక బృందం మొక్కను అందించి అభినందించారు.నిరుపేద కుటుంబానికి చెందిన యశోధర రాణి తండ్రి రమేష్,తల్లి శేషారత్నం పశ్చిమ గోదావరి జిల్లా కట్టుపాలెం గ్రామవాసులు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భవిష్యత్ లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.అలాగే మరో ముగ్గురు విద్యార్థినిలు మంచి పర్సంటైల్ సాధించారన్నారు. విద్యార్థులు, అధ్యాపకుల సమిష్టి కృషి తో ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల పేరెంట్స్ కమిటీ సభ్యులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## ముక్కామల బ్రాంచ్ వద్ద నిరసన వ్యక్తం చేసిన సహకార సంఘాల ఉద్యోగస్తులు



**అమలాపురం(మనసులో మాట) ఫిబ్రవరి 18..** సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ జేఏసీ పిలుపుమేరకు బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం ముక్కామల డిసిసి బ్యాంకు వద్ద నేదునూరు, ముక్కామల, ఇరుసుమండ పుల్లేటికుర్రు సొసైటీ సీఈఓ లు సిబ్బంది నిరసన వ్యక్తం చేసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చి సభ్యులకు రావలసిన రాయితీలను వెంటనే ప్రభుత్వం చెల్లించాలని నిరసన ఆందోళనలు చేశారు. ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62 సంవత్సరాల కి పెంచాలని, జీఓ నెంబరు36 వెంటనే అమలు చేయాలని, 2019 తరువాత నియమించిన సిబ్బందిను పర్మినెంట్ చేసి. 2019.2024 వేతన సవరణ అమలు చేయాలని, గ్రాట్యుటీ చట్టప్రకారం అమలు చేసి లాభనష్టాలతో సంబంధం లేకుండా జీతాలు చెల్లించి సభ్యులకు రావాల్సిన వడ్డీ రాయితీలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ నిరసనకార్యక్రమానికి ముక్కామల బ్రాంచ్ మేనేజర్, సూపర్వైజర్, రైతులు మరియు సహకార సంఘ ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు.

## అంబేద్కర్ భవనానికి కేటాయించిన స్థలంలో విగ్రహం ఏర్పాటు చేసి నిర్మాణ పనులు ప్రారంబిస్తాం

- పులి ప్రసాద్



**జగ్గంపేట (మనసులో మాట) ఫిబ్రవరి 18..** అంబేద్కర్ భవనానికి ఇచ్చిన స్థలములో సోమవారం అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసి అంబేద్కర్ భవన నిర్మాణ పనులు ఆయన విగ్రహంతో ప్రారంభిస్తామని భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడు పులి ప్రసాద్ అన్నారు జగ్గంపేటలో అంబేద్కర్ భవనం కావాలని గత ప్రభుత్వం నుండి కృషి చేయగా 2025 సంవత్సరం డిసెంబర్ 4వ తేదీన జిల్లా కలెక్టర్ అంబేద్కర్ భవనం కోసం సర్వే నెంబర్ 59 లో 30 సెంట్లు స్థలాన్ని భవనానికి ఇమ్మని ఆదేశాలు ఇచ్చినారు ఆదేశాలు ఇచ్చి రెండు నెలలు గడుస్తున్నా కాలయాపన అవుతున్నది అధికారులు అంబేద్కర్ భవనం అనేసరికి త్వరగా స్పందించడం లేదు కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల మేరకు సోమవారం 30 సెంట్లు స్థలములో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసి భవన నిర్మాణం కోసం కృషి చేస్తామని నియోజకవర్గంలో ఉన్న దళిత నాయకులు

# విద్యార్థినులకు రూ. 24 వేలు ప్రోత్సాహక నగదు బహుమతులు

### - బాలికల విద్యాభివృద్ధికి అండగా నీలిమ ఐస్ క్రీమ్స్ అధినేత పితాని

### - ప్రతిభకు ప్రోత్సాహం.. బాలికల చదువుతోనే సమాజ భవిష్యత్తు సత్యం వాసంశెట్టి



**రామచంద్రపురం(మనసులో మాట) ఫిబ్రవరి 18..** బాలికల విద్యతోనే ఈ దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని, విద్యాభివృద్ధికి సమాజం నుంచి మరింత ప్రోత్సాహం అవసరమని, చదువుతోనే జీవితంలో సమస్తం సాధ్యమని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్లో నిర్వహించిన విద్యార్థినుల ప్రోత్సాహక నగదు బహుమతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రామచంద్రపురం టౌన్‌లో గత ఏడాది పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన వత్తుమిల్లి దీప్తి ప్రణవికి రూ.20 వేలు ప్రోత్సాహక నగదు, అలాగే ఆర్.పూజిత, పి.రోషిని, ఎం.దుర్గా హర్షిత, పి.చరిష్మా కోమలి విద్యార్థినులకు ఒక్కొక్కరికి రూ.1,000/- చొప్పున నగదు బహుమతులు అందజేసిన నీలిమ ఐస్ క్రీమ్స్ అధినేత పితాని సుబ్రహ్మణ్యశ్రీ సేవలు అభినందనీయమని వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం మహిళా విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, మంత్రి వాసంశెట్టి సుభాష్ కూడా 127 మంది పేద విద్యార్థులను దత్తత తీసుకుని ఉద్యోగం వచ్చేవరకు చదివిస్తున్నారని గుర్తు చేశారు. మహిళా సాధికారత దిశగా రామచంద్రపురం నియోజవర్గాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా మంత్రి సుభాష్ కృషి చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా పితాని సుబ్రహ్మణ్యశ్రీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం విద్యార్థులకు ఉచిత బస్ పాస్‌లు అందజేస్తూ వస్తున్నామని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో బాలికల విద్యకు మరింత ఊతం లభిస్తోందన్నారు. విద్యార్థినులు చదువులో మెరుగైన ఫలితాలు సాధించేందుకు నగదు బహుమతులు అందజేసి ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. హై స్కూల్ హెచ్ఎం కేకేఎల్ కుమారి, ఇన్‌చార్జి హెచ్ఎం అప్పారావు, కూటమి పార్టీ నాయకులు టేకుమూడి సత్యనారాయణ, కంచుమర్తి బాబురావు, దంగేటి గౌరీశంకర్, కవల నానాజీ, వాసంశెట్టి బాల, కోటిపల్లి శివాజీ, నీలం శివశంకర్, గుబ్బల యేసురాజు, రెడ్డి సురేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. బాలికల విద్యను ప్రోత్సహిస్తూ ప్రతిభకు గుర్తింపు ఇవ్వడం సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు.

# సహకార సంఘాల ఉద్యోగుల నిరసన




**ముమ్మిడివరం (మనసులో మాట) ఫిబ్రవరి 18.** రాష్ట్ర సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ( జేఏసీ) పిలుపు మేరకు ఆందోళనా కార్యక్రమాలు భాగంగా ముమ్మిడివరం బ్రాంచ్ వద్ద జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి మట్టపర్తి జయరాం ఆధ్వర్యంలో బుధవారం నిరసన వ్యక్తం చేయడం జరిగింది. మన న్యాయమైన డిమాండ్స్ ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62 సంవత్సరాల కి పెంచాలి.
జి ఓ. నెంబర్.36 వెంటనే అమలు చేయాలి.
2019 తరువాత నియమించిన సిబ్బందిను పర్మినెంట్ చేయాలని, 2019-24 వేతన సవరణ అమలు చేయాలి, గ్రాట్యుటీ చట్టప్రకారం అమలు చేయాలి. లాభనష్టాలతో సంబంధం లేకుండా జీతాలు చెల్లించాలి. సభ్యులకు రావాల్సిన వడ్డీ రాయితీలు వెంటనే చెల్లించాలి.తదితర అంశాలపై దశల వారీగా ఆందోళనా కార్యక్రమాలు చేస్తున్నాం. అయినా ప్రభుత్వం నుండి కానీ, అప్కాబ్ వారినుండి కానీ స్పందన రానందున ఆందోళన ఉదృతం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఉద్యోగులు ఎం. కుమార్, వి. శివ ప్రసాద్, బి. వి. ఎస్. వర్మ , బి. మణికంత, ఎస్. రాజ్ కుమార్, ఎస్. ప్రసాద్ , బుల్లి రాజు, నూకరాజు, చంద్ర మౌళి,కే. సతీష్, బొంతు రాంబాబు, గుత్తుల సత్య రామ్, రాయపురెడ్డిప్రసాద్ , కట్ట లక్ష్మి సూర్య కళ, కొప్పిశెట్టి అప్పాజీ తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత పారదర్శకంగా జనాభా గణనను ఖచ్చి తత్వంతో నిర్వహించాలి



**అమలాపురం మబసులోమాట ఫిబ్రవరి 18:** భారతదేశ జనాభా గణన దేశంలోని మొత్తం జనాభా ను కవర్ చేసే ఒక ప్రత్యేక మైన సమగ్ర కార్యాచరణని అత్యంత పారదర్శకంగా జనాభా గణనను ఖచ్చి తత్వంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా వ్యాప్తంగా జనాభా గణన 2027 కు సంబం ధించి మొదటి దశలో గృహస్థాయి బ్లాకులు విభజన ఫీల్డ్ అండ్ మాస్టర్ అధికారుల శిక్షణ ప్రక్రియ లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా గణన-2027 లో మొదటి దశ హౌస్ లిస్టింగ్ హౌసింగ్ సెన్సస్ నిర్వహి స్తారన్నారు ఈ దశలో ప్రతి ఇంటి మరియు గృహ పరిస్థితు లపై సమాచారం సేకరించాలన్నారు.ఇళ్ల గుర్తింపు,ప్రతి గ్రామం పట్టణంలో ఉన్న అన్ని ఇళ్లను సమగ్రంగా గుర్తిం చాలన్నారు.ప్రతి ఇంటికి ప్రత్యేక సంఖ్య ఇవ్వాల న్నారు.శాశ్వత, తాత్కా లిక, వాణిజ్య భవనాల వివరాలు నమోదు చేయడం జరుగుతుందన్నారు.
గృహ పరిస్థితుల సర్వేలో ఇల్లు రకం,గదుల సంఖ్య త్రాగునీటి సౌకర్యం,విద్యు త్ సదుపాయం, మరుగు దొడ్డి సౌకర్యం,వంట ఇంధ నం రకం ఆస్తుల వివరాలు టీవీ, ఫ్రిజ్, వాహనం ఇంటర్నె ట్, మొబైల్ వినియోగం, వంటి వివరాలు సేకరిం చాలన్నారు.మూడు రోజులపాటు ఆన్లైన్ శిక్షణ పొందిన గణనాధి కారులు ఇంటింటికీ వెళ్లి వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు.
2027లో డిజిటల్ విధానం టాబ్లెట్/మొబైల్ యాప్ ద్వారా సమాచారం సేకరణ చేయాలన్నారు. ఆన్‌లైన్ స్వీయ నమోదు సదుపా యం కూడా అందుబాటులో ఉందన్నారు. దేశం లోని గృహ పరిస్థితుల అంచనా వేయడం ద్వా రా,ప్రభుత్వ పథకాల రూపకల్పనకు ఆధారంగా నిలిచి,మౌలిక సదుపాయా ల ప్రణాళికకు పూర్తిగా ఉప యోగపడుతుందన్నారు రెండవ దశ గణాంకాల సేకరణకు పునాదన్నారు. మూడు రోజులపాటు ఆన్లైన్ ట్రైనింగ్ 90 మంది క్షేత్రస్థాయి మరియు మాస్టర్ ట్రైనీలకు నిర్వహిం చడం జరుగుతుందన్నారు
జనాభా గణన-2027 మొదటి దశలో ప్రతి ఇంటి మరియు గృహ సదుపా యాలపై సమగ్ర సమాచా రం సేకరించడం జరుగు తుంది. దేశాభివృద్ధి ప్రణాళికలకు ముఖ్యమైన ఆధారంగా ఉంటుందన్నారు. మొదటిదశలో కేవలం ఇంటి యజమాని వివరాలే సేకరి స్తారన్నారు సమాచారాన్ని గోప్యంగా నిర్వహిం చడం జరుగుతుందన్నారు మన వివరాలు మనమే నమోదు చేసుకునే వేసులుబాటు ఈ జనాభా గణన ఉందన్నారు. ఇకపై ఏన్యూమరేటర్లు ఇంటికి రాకముందే కుటుంబ వివరాల ను ఎవరికి వారే ఆన్లైన్లో నమోదు చేసుకునే అవకాశం కల్పించారన్నా రు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసుకొనడం వల్ల సౌకర్య వంతమైన విధానమని ఉందని అదేవిధంగా సమయం ఆదా అవుతుందన్నారు. జనాభా గనన పూర్తిగా డిజిటల్ విధానమని పేపరు పెన్నుకు వీడ్కోలు పలుకుతూ పూర్తిగా టెక్నా లజీపై ఆధారపడి జనాభా లెక్కలు వేగంగా పారదర్శ కంగా గణించాల న్నారు. రెండో దశ పూర్తిగా జనాభా గణన ఇంటింటి ప్రక్రియ ఆరంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి జిల్లా రెవెన్యూ అధికారి కొత్త మాధవి, జిల్లా ఆర్థిక గణాంకాధికారి మురళీ కృష్ణ, అసిస్టెంట్ గణాంకా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవనానికి స్థల కేటాయింపులో పాలకుల నిర్లక్ష్యం

### - కాళ్ళు అరిగేలా తిరిగినా పట్టించు కోవట్లేదన్న దళిత సంఘ నాయకులు

### - కూటమి ప్రభుత్వంలోనైనా అంబేద్కర్ భవనానికి స్థలం సమకూరేనా

**జగ్గంపేట (మనసులో మాట) ఫిబ్రవరి 18..** అంబేద్కర్ భవనానికి స్థలం ఇవ్వాలని బహుజన సమాజ్ పార్టీ జగ్గంపేట ఇంచార్జ్ జుత్తుక నాగేశ్వరరావు డిమాండ్ చేశారు జగ్గంపేట నియోజకవర్గంలో సుమారుగా 10 వేల మంది దళితులు ఏవైనా ఫంక్షన్లు చేసుకోవాలంటే స్థలము లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని గత వైసిపి ప్రభుత్వం ఉన్నప్పుడు అప్పటి ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబుని కోరగా అంబేద్కర్ భవనం కోసం సర్వేనెంబర్ 59 లో 30 సెంట్లు స్థలాన్ని చూపించి సర్వే చేయించి కలెక్టర్ కు ప్రపోజల్ పంపినారు. సి.ఎస్ ఆర్.ఫండ్ నుండి కోటి రూపాయలు కావాలని ప్రపోజల్ చేసినారు ఫైల్ అంతా రెడీ అయ్యే సమయానికి ఎన్నికలు వచ్చి ప్రభుత్వం మారడంతో దగ్గర దగ్గరగా వచ్చిన ఫైలు ఆగిపోయినది తరువాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను అలాగే కలెక్టర్ ను కాపు కల్యాణమండపంలో మొట్టమొదటిగా ఏర్పాటు చేసిన మీటింగ్ కు అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ వారు దళిత నాయకులు అందరూ కలిసి జరిగిందంతా వివరించగా ఆ మీటింగ్ కి ముఖ్య



అతిథులుగా వచ్చిన సీనియర్ టిడిపి నాయకులు ఎమ్మెల్సీ యనమల రామకృష్ణుడుక నెహ్రూ దగ్గరుండి మెమోరాండం అందించినారు.ఇది జరిగి రెండు సంవత్సరములు అవుతున్న అంబేద్కర్ భవన స్థలానికి నిధులు రాలేదని ఎమ్మెల్యేను అడగగా అంబేద్కర్ మీకే కాదు మాకు అంబేద్కర్ అని చెప్పి ఇండస్ట్రియల్ పార్కు కి శంకుస్థాపన చేశారు నిధులు కేటాయించి వర్క్ స్టార్ట్ చేశారు అంత వేగంగా. కానీ అంబేద్కర్ భవనానికి స్థలం ఇంతవరకు స్థలం గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదు అయితే నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో పీజిఆర్ఎస్ లో ఫిర్యాదు చేయగా ఎక్కడ ఫైల్ అక్కడే ఆగిపోయినాయి అని లెటర్ పూర్వకంగా సమాచారం అందించినారు దీనిపై జిల్లా కలెక్టర్ ను కలవగా ఎక్కడైతే ఆగిందో ఆ రికార్డు అంత తెప్పించుకుని 4/12/2025వ తేదీన సర్వేనెంబర్ 59, 30 సెంట్లు స్థలం స్థానిక తహాశీల్దార్ కు ఆర్డర్స్ ఇచ్చినారు రెండు నెలలు గడుస్తున్నా తహాశీల్దారు కాలయాపన చేస్తున్నారు తప్పించి స్థలాన్ని అప్పగించడానికి ఇష్టపడడం లేదు .ఆయన వద్దకు రోజుకి రెండుసార్లు వెళు తున్నాము ఇదిగో అదిగో అంటున్నారు తప్పించి స్థలం అయితే ఇవ్వడం లేదు. రోజు కాలయాపన అవుతుంది అదే ఎమ్మెల్యే కి స్థలం కావాలి అంటే క్షణాల పైన వెళ్లి మరీ అప్పగిస్తున్నారు. అంబేద్కర్ భవనం అనేసరికి ఎటువంటి చలనం కనిపించడం లేదు. కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల ప్రకారం సర్వేనెంబర్ 59 లో 30 సెంట్లు స్థలాన్ని అంబేద్కర్ భవనానికి మేమే స్వాధీనం చేసుకుని అంబేద్కర్ భవనం నిర్మించుకుంటామని బహుజన్ సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా అడ్వైజర్ మరియు జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి జుత్తుక నాగేశ్వరావు అన్నారు



## పెద్దాపురంలో సహకార ఉద్యోగులు ఆందోళన

పెద్దాపురం (మనసులో మాట) ఫిబ్రవరి 18; ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల రాష్ట్ర సమాఖ్య పిలుపుమేరకు పెద్దాపురంలో బుధవారం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు వద్ద సహకార సొసైటీల ఉద్యోగులు ఆందోళన నిర్వహించారు. తమ న్యాయ సమతమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర సమాఖ్య పిలుపుమేరకు ఆందోళన చేపట్టినట్లు యూనియన్ నేతలు గుణం వీర వెంకట సత్యనారాయణ నల్లల వీర వెంకట సత్యనారాయణ విలేకరులకు తెలిపారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ డిసిసిబి బ్రాంచ్ మేనేజర్ కు వినతి పత్రం అందించారు. తమ సమస్యలను పరిష్కరించాలని లేకుంటే పూర్తిస్థాయిలో ఆందోళన నిర్వహిస్తామని నేతలు తెలిపారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సహకార సంఘాల ఉద్యోగులు సానీడు అర్జునుడు, సానిపిని నాగభూషణం, బొడ్డు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. సహకార ఉద్యోగుల ఆందోళనతో రైతులకు ఇబ్బందులు ఏర్పడే ప్రమాదం నెలకొని ఉంది. ప్రభుత్వం సహకార సమస్యలపై స్పందించాలని రైతును కూడా కోరుతున్నారు

## ముత్యాలమ్మ తల్లి ఆలయ హుండీ లెక్కింపు



సామర్లకోట, (మనసులో మాట) ఫిబ్రవరి 18; సామర్లకోట, కాకినాడ కెనాల్ రహదారి ముత్యాలమ్మ తల్లి ఆలయ హుండీ లెక్కింపును ఈవో బిక్కిన వెంకటరాయ చౌదరి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. అమ్మవారికి భారీగా లభిస్తున్న ఆదాయాన్ని కొందరు వ్యక్తులు స్వాహా చేస్తున్నట్లు ఒక భక్తుడు కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఇటీవల ఈ ఆలయాన్ని జిల్లా కలెక్టర్ ఎస్ ఎస్ మోహన్ ఆదేశాల మేరకు దేవాదాయ ధర్మాదాయ శాఖ స్వాధీనం పరుచుకుంది. అప్పటినుండి అక్కడ ప్రత్యేక భద్రత కల్పిస్తూ, హుండీ ఏర్పాటు చేశారు. 12 రోజులకు అమ్మవారి ఉండి లెక్కింపు నిర్వహించగా రికార్డ్స్ స్థాయిలో 1 ఒక లక్ష 41వేల713 రూపాయల ఆదాయం లభించినట్లు ఈవో వెంకటరాయ్ చౌదరి తెలిపారు. కాండ్రేగుల గ్రూప్ టెంపుల్స్ ఈవో వేణుగోపాల్, దేవాదాయ శాఖ ప్రతినిధులు బిక్కిన నాని, ఇందు, అనిల్, ఆలయ ఆసాది, భక్తులు స్థానికులు పాల్గొన్నారు. దేవాదాయ శాఖ అధికారులు ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక ఆలయాన్ని నిర్మించేలా చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

## కుండలేశ్వరుని హుండీలు లెక్కింపు



**ముమ్మిడివరం( మనసులో మాట) ఫిబ్రవరి 18..** కాట్రేనికోన మండలం కుండలేశ్వరం గ్రామంలో వేంచేసి వున్న శ్రీ కుండలేశ్వర స్వామి వారి దేవస్థానం నందు హుండీలను బుధవారం లెక్కించారు. ఈనెల 13 తారీకు నుండి 18 తారీకు వరకు భక్తులు సమర్పించిన కానుకలు తనిఖీదారు జంపా రామలింగేశ్వర రావు, కార్యనిర్వాహనధికారి కుమార్ శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానం అమలాపురం వార్ల పర్యవేక్షణలో, గ్రామ పెద్దలు సమక్షంలో లెక్కించారు. దేవాలయంలో మూడు హుండీల ద్వారా వచ్చిన ఆదాయం రూ.194189-/ ( ఒక లక్ష తొంబై నాలుగు వేల నూట ఎనభై తొమ్మిది)/-రూపాయలు వచ్చినట్లు ఈవో సూర్య కనకదుర్గ వివరించారు.

## ఇంటర్, పది పరీక్షల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి: సీఎంవో



**రాజోలు ఫిబ్రవరి 18 మనసులోమాట:** ఇంటర్ పదవ తరగతి ప్రత్యేక శ్రద్ధ వహించాలని సమగ్ర శిక్షా సిఎంఓ బొరుసు సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలంలోని కడలి, పొన్నమండ, కాట్రేనిపాడు గ్రామాలలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలను సీఎంఓ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కడలి పాఠశాలలో మధ్యాహ్న భోజనం అమలు జరిగే తీరును పరిశీలించారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అమలు చేయాలని, విద్యార్థులకు నాణ్యవంతమైన భోజనం అందించాలని అన్నారు. అనంతరం అక్కడ పనిచేస్తున్న టీచింగ్ సిబ్బంది తో సమీక్షా నిర్వహించారు. ఈ నెల మీ పాఠశాల నుండి ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధంచే విధంగా తగు ప్రణాళిక ఆచరించాలన్నారు. వారితో పాటు పది పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించి మంచి మార్కులతో విద్యార్థులు ఉత్తిర్ణత పొందే విధంగా వ్యూహ రచన చేయాలని తెలిపారు. అనంతరం పొన్నమండ, కాట్రేనిపాడు ఉన్నత పాఠశాలలో టీచింగ్ సిబ్బందితో సమీక్షా సమావేశంలో కూడా పది పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల గురించి పలు సూచనలు చేసారూ. అలాగే విద్యార్థులతో కూడా ముఖాముఖి చర్చ జరిపి పరీక్షలపై విద్యార్థులకు ఉండే అనేక సందేశాలను నివృత్తి చేసి వారిలో మనోధైర్యం పెంపొందించారు. ఆయనతో పాటు మండల విద్యాశాఖాధికారి నల్లి మనోహరం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# రంజాన్ కు స్వాగతం...

## మసీదులు ముస్తాబు...

### నేటి నుండి పవిత్ర రమజాన్ ఉపవాస దీక్షలు ఆరంభం...

మండపేట (మనసులో మాట )ఫిబ్రవరి 18
ముస్లిం లు అత్యంత పవిత్రం భావించే రంజాన్ మాసం ఈ నెల 19 నుండి ప్రారంభం కానుంది. ఈ నెల 18 బుధవారం సాయంత్రం చంద్రదర్శనం తో ఈ పవిత్ర నెల ఆరంభం అవుతుంది. బుధవారం రాత్రి ఈషా నమాజ్ తరవాత తరావి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. ఈ నెల 19 గురువారం తెల్లవారుజామున తొలి ఉపవాస దీక్ష ఆరంభిస్తారు. తెల్లవారు జామున నుండి సూర్య అస్తమయం వరకు దీక్ష చేస్తారు. ప్రతి రోజూ రాత్రి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. ఇలా నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు కొనసాగుతాయి. వచ్చే నెల చంద్రదర్శనం
తరవాతి రోజు రంజాన్ పండుగ ఈదుల్ ఫితర్ నిర్వహిస్తారు. ఈ నెల రోజుల ముస్లిం లు అత్యంత భక్తి శ్రద్ధ లతో ఉపవాసం ఆచరిస్తారు. దాన ధర్మాలు చేస్తారు. బీదలకు వస్త్రాలు, భోజనాలు ఏర్పాటు చేస్తారు. ధనవంతులు తమ సంపాదనలో రెండున్నర శాతం సొమ్ములు పేదలకు జకాత్
దానం చేస్తారు.

మసీదులు ముస్తాబు...

మండపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మసీదుల్లో రంజాన్ పండుగ సందర్భంగా ఆయా మసీదులను ముస్తాబు చేశారు. ప్రాచీన చరిత్ర గల మండపేట కలువ పువ్వు సెంటర్ లో ఉన్న హానఫీ అహలే సున్నత్ వల్ జామియా మస్జిద్ లో అన్ని ఏర్పాట్లు చేసినట్లు మస్జిద్ ప్రెసిడెంట్ ఎండి అతవుర్ రెహమాన్ తెలిపారు. మసీదు ను అందమైన విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. సైదల్లి పేట లోని హాజరత్ హంజా మస్జిద్, గాంధీనగర్ లోని అల్ అమీనా మస్జిద్, విజయలక్ష్మి నగర్ లోని అక్సా మస్జిద్ లలో రంజాన్
ఏర్పాట్లు చేశారు. మసీదుల్లో విద్యుదీకరణ,
పారిశుధ్య పనులు చేపట్టారు. ద్వారపూడి, కేశవరం, ఏడిద, అంగర, టేకి, రాయవరం మండలం లో మస్జిద్ లను ప్రత్యేకంగా అలకరించారు.

### చింతలూరు ఆయుర్వేద గోడౌన్ చోరీ కేసు నిందితుడికి

# ఏడాది శిక్ష

### - సీఐ విద్యాసాగర్,ఎస్ ఐ నరేష్



**కొత్తపేట (మనసులో మాట) ఫిబ్రవరి 18..** డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజక వర్గం ఆలమూరు మండలం చింతలూరు వెంకటేశ్వర ఆయుర్వేదం గోడౌన్‌లో జరిగిన భారీ చోరీ కేసులో నిందితుడికి కోర్టు శిక్ష ఖరారు చేసినట్లు సీఐ విద్యాసాగర్ తెలిపారు. 2022 జనవరి 12 అర్ధరాత్రి సమయంలో గోడౌన్‌లోకి చొరబడిన సంగడి శ్రీనివాస్ (58) విలువైన ఆయుర్వేద వస్తువులను అపహరించినట్లు నిర్ధారణ కావడంతో, ఆలమూరు జె.ఎఫ్.సి.ఎం (జీ.ఖీ.జ.వీ) కోర్టు న్యాయమూర్తి ఐ. ప్రవీణ్ కుమార్ నిందితుడికి ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధిస్తూ బుధవారం తీర్పు వెలువరించారు. ఈ కేసులో అప్పటి ఆలమూరు ఎస్.ఐ. ఎస్. శివప్రసాద్ కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేశారు. దర్యాప్తులో గోడౌన్ నుండి 10 కిలోల లవంగాలు, 15 కిలోల కొబ్బరి నూనె, 250 కిలోల పంచదార, 15 కిలోల నువ్వుల నూనె, 12 కిలోల జీలకర్ర దొంగిలించినట్లు పోలీసులు గుర్తించారు. ప్రభుత్వ తరపున ఏ.పి.పి శ్రీరాములు వాదనలు వినిపించగా, కోర్టు కానిస్టేబుల్ కె. దుర్గా ఈశ్వర్ కీలకంగా సహకరించారు. కేసును దర్యాప్తు చేసి నిందితుడికి శిక్ష పడేలా ఆలమూరు ఎస్.ఐ. జి. నరేష్ ను రావులపాలెం రూరల్ సి.ఐ. విద్యాసాగర్ అభినందించారు.

# పన్ను బకాయిల వసూళ్లపై కఠిన చర్యలు

### - కాకినాడ నగరపాలక సంస్థలో డిప్యూటీ కమిషనర్ కే. శ్రీనివాసు





**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 18..** కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఆస్తిపన్ను, నీటి చార్జీలు మరియు ఇతర పన్ను బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారిస్తూ డిప్యూటీ కమిషనర్ కే. శ్రీనివాసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ స్మార్ట్ సిటీ కార్యాలయంలోని సమావేశం హాల్లో జరిగిన సమావేశంలో స్పెషల్ ఆఫీసర్లు, రెవెన్యూ అధికారులు (ఆర్వోలు), సచివాలయ సెక్రటరీలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ, , పన్ను వసూళ్లలో ఒకే విధానాన్ని అనుసరించాలని సూచించారు. "ప్రతి వార్డులో బకాయిల జాబితాను స్పష్టంగా తయారు చేసి, వచ్చే పది రోజుల్లో ఎంత మొత్తం వసూలు చేయగలమో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి" అని ఆదేశించారు. ప్రత్యేకంగా కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వ ఆస్తులపై ఉన్న బకాయిలను వెంటనే గుర్తించి, సంబంధిత శాఖలకు డి.ఓ లెటర్లు పంపాలని సూచించారు. బిఎల్టిసి సహా అన్ని ప్రభుత్వ సంస్థలు కూడా పన్నులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇంటి పన్నులు, నీటి చార్జీలు చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తున్న వారిపై రెట్టింపు దృష్టి పెట్టాలని, అవసరమైతే చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవాలని సూచించారు. "కొంతమంది ఆస్తిపన్ను విషయంలో చిన్న మొత్తానికే స్పందిస్తారు, కానీ నీటి చార్జీలు మాత్రం వదిలేస్తున్నారు. ఇలాంటి ద్వంద్వ వైఖరిని అనుమతించం అని పేర్కొన్నారు. వార్డు వారీగా ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి, ప్రతి స్పెషల్ ఆఫీసర్ రోజువారీ ప్రగతి నివేదిక ఇవ్వాల సూచిని ఆదేశించారు. వచ్చే 10 రోజులు ప్రత్యేక వసూళ్ల దినాలుగా పాటించి, లక్ష్యాన్ని సాధించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి ఒకరు తన పరిధిలో ఎన్ని నోటీసులు జారీ చేశారో, ఎంత మొత్తం వసూలు చేశారో వివరాలతో సమర్పించాలని డిప్యూటీ కమిషనర్ సూచించారు. మొదటి సమావేశంలోనే స్పష్టమైన ప్రణాళిక రూపొందించి, సమన్వయంతో ముందుకు సాగాలని చెప్పారు.

కాకినాడ నగర అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదలకు పన్ను వసూళ్లు కీలకమని, ప్రజల సహకారంతో కాకినాడను ఆర్థికంగా బలోపేతం చేయాలని డిప్యూటీ కమిషనర్ కే. శ్రీనివాసు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డి ఈ లక్ష్మీనారాయణ, స్పెషల్ ఆఫీసర్లు, రెవెన్యూ అధికారులు (ఆర్వోలు), సచివాలయ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ వారాహి దీక్ష పీఠంలో అమ్మవారికి విశేష ద్రవ్యాలతో అభిషేకము



**కోటనందూరు (మనసులో మాట) ఫిబ్రవరి 18..** అన్నవరం సత్యదేవుని క్షేత్ర పరిధిలో హైవే రోడ్డును అనుకుని మొదటి ఆర్చ్ సమీపంలో శ్రీ దివ్య అభయవారాహి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ పవనానంద స్వామీజీ వారిచే శ్రీశ్రీ వారహీమాత దీక్ష పీఠంలో అమావాస్య తిథినీ పురస్కరించుకుని అమ్మవారికి ప్రదోష కాలార్చన, కుంకుమార్చన, శ్రీ చక్రార్చన, విశేష ద్రవ్యాలతో అభిషేకము మొదలగు శుభక్రతవులను లోక కళ్యాణార్థము నిర్వహించే కార్యక్రమాలు వేద పండితులు అర్చకులు మంగళ వాయిద్యాల నడుమ అత్యంత వైభవంగా శాస్త్రోక్తంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ వారాహి పవనానంద స్వామీజీ మాట్లాడుతూ విశ్వ శాంతి కొరకు, లోక కళ్యాణార్థం హిందూ భక్తుల మనోభావాలు కాపాడే విధంగా మేము తలపెట్టిన ఈ కార్యక్రమానికి హిందూ భక్తులందరూ సహకరించాలని ముఖ్యంగా గోవు యొక్క ప్రాముఖ్యతను హిందూ భక్తులకు తెలిసే విధంగా గోవు యొక్క విశిష్టతను తెలిపి గో సంరక్షణ ప్రతి హిందూ భక్తుడు చేసే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఫిబ్రవరి 22వ తేదీన అమ్మవారి ఆలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి ముహూర్తం నిర్ణయించమని ఆరోజు నుంచే వారాహి చైతన్య రథయాత్ర ప్రారంభిస్తామని ఈ రథయాత్ర ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో విశాఖ జిల్లా శ్రీకాకుళం విజయనగరం ఒరిస్సా రాష్ట్రాల మీదుగా పూరి జగన్నాథ స్వామి ఆలయం వరకు సాగే ఈ యాత్రకు హిందూ భక్తులు సహకరించాలని ఈ యాత్ర ముఖ్య ఉద్దేశం పల్లెల్లో పట్టణాల్లో ఉండే హిందూ భక్తులందరికీ గోవు యొక్క విశిష్టతను తెలియజేయడమే ముఖ్య ఉద్దేశం. అమ్మవారి ఆలయనిర్మానం పూర్తి అయ్యే వరకు ఈ సాగే ఈ ధర్మ ప్రచార చైతన్య రథయాత్రకు గ్రామాల్లో ఉండే భక్తులంతా అమ్మవారికి పసుపు నీళ్లతో స్వాగతం పలకాలని తెలిపారు. ఒకప్పుడు ప్రతి ఇంటికి గోవు ఉండేదని ఆ ఇల్లు పాడిపంటలతో కలకలాడుతూ ఎంతో ఆరోగ్యవంతంగా జీవించే వారిని మన విశ్వంలో 33 వేల కోట్ల దేవతలు గోవులో ఆవాసమై ఉన్నారని ,ప్రతిరోజు ముమ్మారు గోప్రదక్షిణ చేసిన వారు ఆరోగ్య వంతులుగా జీవిస్తారని అన్నారు. విశ్వశాంతి కొరకు కళ్యాణార్థము చేపట్టే శ్రీ శ్రీ వారహీమాత చైతన్య రథయాత్రలో పాల్గొనదలచిన హిందూ భక్తులంతా వారి యొక్క ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ ఫోటోతో సంప్రదిస్తే వారికి వారాహి చారిటబుల్ ట్రస్ట్ తరపున వారాహి ధర్మ ప్రచారకర్తగా గుర్తింపు కార్డు ఇస్తామని తెలిపారు. విశ్వ శాంతి కొరకు లోక కళ్యాణార్థం ఈ అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి క్షేత్ర సమీపములో ఉన్న శ్రీ శ్రీ వారహి దీక్షా పీఠంలో శ్రీరామ నామ సంకీర్తన, లక్ష హనుమ చాలీసా పారాయణ మహా యజ్ఞ కార్యక్రమం చేపట్టబోతున్నామని, అన్నవరం క్షేత్ర కమీపంలో గల చుట్టుపక్కల గ్రామాల హిందూ భక్తులంతా ఈ పారాయణ మహా యజ్ఞ కార్యక్రమంలో పాల్గొనాలనితెలియజేశారు.

# తలుపులమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

### ఆలయ ప్రాంగణంలో చేపడుతున్న అభివృద్ధి పనులు పరిశీలన



**తుని మనసులో మాట ఫిబ్రవరి 18..** కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ బుధవారం తుని మండలం, లోవలో వేంచేసియున్న శ్రీ తలుపులమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తుని నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలతో కలిసి అమ్మవారి ఆలయానికి చేరుకున్న ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కు ఈఓ విశ్వనాథరాజు స్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారిని దర్శించుకుని, పూజలు నిర్వహించారు. సందర్భంగా ఆలయ వేద పండితులు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కు ఆశీర్వచనం అందించారు. దర్శనం అనంతరం ఆయన ఆలయ ప్రాంగణంలో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతో ప్రసిద్ధి చెందిన తలుపులమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా, సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లోవ ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు దేవాదాయ శాఖ, స్థానిక ఎమ్మెల్యే నిధులు రూ. 11 కోట్ల వ్యయంతో రహదారుల నిర్మాణం రాజగోపురం,మెట్ల దారి ల నిర్మాణం తో పాటు వృద్ధుల సౌకర్యార్థం ఎస్కలేటర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు తెలిపారు. నిధుల కొరత లేనందున, పనుల్లో వేగం పెంచి త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్, జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు తుమ్మల బాబు, రాజమహేంద్రవరం, కొత్తపేట జనసేన ఇంచార్జ్ లు అనుశ్రీ సత్యనారాయణ, ఆకుల శ్రీనివాస్, జనసేన నాయకులు నల్లం వాసు, కత్తిపూడి బాబీ, దండెం రామకృష్ణ, దీనా, లోవరాజు, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు, డ్రైనేజీల ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకుంటాం

### - కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 18..** కాకినాడ నగరంలో రోడ్లు, డ్రైనేజీలను ఆక్రమించి ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ స్పష్టం చేశారు. బుధవారం నగరంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని రైతుబజారును ఆయన అధికారులతో కలిసి ఆకస్మికంగా పరిశీలించారు. పర్యటన సందర్భంగా కొంతమంది వ్యాపారులు తమకు కేటాయించిన స్థలాన్ని దాటి డ్రైనేజీపైగా రోడ్డుపైకి వచ్చి వ్యాపార సముదాయాలను ఏర్పాటు చేసుకున్నట్లు కమిషనర్ గుర్తించారు. దీనిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, వెంటనే ఆ ఆక్రమణలను తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రోడ్లపై, డ్రైనేజీలను దాటి ముందుకు వచ్చి ప్రజలకు ఇబ్బంది కలిగించే రీతిలో వ్యాపారాలు నిర్వహించడం అనుమతించబోమని కమిషనర్ సత్యనారాయణ స్పష్టం చేశారు. వ్యాపారులు వారికి కేటాయించిన ప్రదేశాల్లోనే వ్యాపారం చేసుకోవాలని, రహదారులపైకి విస్తరించి ట్రాఫిక్‌కు, పాదచారులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నియమ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేస్తామని తెలిపారు.

అలాగే ఆర్టీసీ కాంప్లెక్స్ వెలుపల ఉన్న పబ్లిక్ టాయిలెట్స్‌ను మరమ్మతులు చేసి తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నగర పరిశుభ్రత, ప్రజా సౌకర్యాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. నగరంలో వీధి కుక్కల సమస్యను నివారించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఈ బృందాలు కుక్కలను పట్టుకుని యాంటి బర్త్ కంట్రోల్ సెంటర్‌కు తరలిస్తున్నాయని, సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ పర్యటనలో ఎస్ ఈ పి. వెంకట్రావు, ఈఈ మచ్చారావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీచరణ్, డీఈలు రత్నమాల, లక్ష్మీనారాయణ, టిపిఎస్ రామ్మోహన్, శానిటేషన్ సూపర్వైజర్ నాయుడు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ సుదర్శన్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శిక్షణ పూర్తి చేసుకున్న డ్రైవర్లకు సర్టిఫికెట్లు ప్రధానం

**అమలాపురం(మనసులో మాట) ఫిబ్రవరి 18:** అమలాపురం ఆర్టసీ డిపో లో నిర్వహించుచున్న హెవీ డ్రైవింగ్ స్కూల్ నందు 12వ బ్యాచ్ లో 16 మంది అభ్యర్థులతో 32 రోజులు శిక్షణ పూర్తి చేసుకున్న ట్రైన్ డ్రైవర్లకు బుధవారం జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం శ్రీనివాస్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా రామచంద్రాపురం డిపో మేనేజర్ పి.భాస్కర్ రావు ఆర్టీసీ శిక్షణ కళాశాల నందు డ్రైవర్లకు ప్రాక్టికల్ శిక్షణతో పాటు మెయింటెనెన్స్ విషయమై అవగాహన కల్పించారు. అమలాపురం డిపో మేనేజర్ ఋచీ శర్మ మాట్లాడుతూ త్వరలో 13 వ బ్యాచ్ శిక్షణ తరగతి ప్రారంభమౌతుందని, ఆసక్తి గల అభ్యర్థులు వీఎ, రజాక్, డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్, 7382909588 ను సంప్రదించాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్(మెకానికల్), జి ఆర్ ఎల్ దేవి అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ ప్రతిమా కుమారి ఒ.పి.ఆర్.యస్ సూపర్వైజర్ వరహాల బాబు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మెమోరీజ్ రెస్టారెంట్‘ను ఆదరించండి

### - ఎంపీ హరీష్ బాలయోగి



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 18..**కాకినాడ మెయిన్ రోడ్లో నూతనంగా ప్రారంభమైన ‘ మెమోరీజ్ రెస్టారెంట్‘ను ఆదరించి ప్రోత్సహించాలని అమలాపురం పార్లమెంటు సభ్యుడు గంటి హరీష్ మాధుర్ బాలయోగి సూచించారు. మిత్రులందరు కలిసి నూతనంగా ఈ వ్యాపారాన్ని ప్రారంభించారని ఆ వ్యాపార అభివృద్ధికి సహకరించాలని కోరారు. బుధవారం మెయిన్ రోడ్ అపోలో ఆసుపత్రి సమీపంలో మెమోరీజ్ రెస్టారెంట్‘ను బాలయోగి ప్రారంభించి రుచులను ఆస్వాదించారు. హైదరాబాద్ తరహాలో ఇక్కడ ఈ రెస్టారెంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మొదటి అంతస్తులో మద్యం దుకాణం ఉన్నా ఫ్యామిలీలకు ఎటువంటి ఆటంకం లేకుండా రెస్టారెంట్ పలు జాగ్రత్తలతో నిర్వహించాలని సూచించారు. త్వరలోనే విజయవాడలో ఈ తరహా రెస్టారెంట్ ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మారుతి, పృథ్వీరాజ్, బెజవాడ బేబక్క, అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల పట్ల వివక్షత వద్దు

### వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఏ. వై. శ్రీనివాసరావు




**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 18..** కాకినాడ నగరం మున్సిపల్ గర్ల్స్ హై స్కూల్ సాలిపేట కాకినాడ 1 నందు మరియు ఆనంద భారతి మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ నందు కళాజాత ప్రదర్శన జరిగినది. విభిన్న ప్రతిభావంతులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఏవై శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వీర్నాలకృష్ణ కళాజాత బృందం ద్వారా వయోవృద్ధులు కు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 4 వేల పెన్షన్, చేతి కర్రలు, ఓల్డ్ ఏజ్ హోమ్ వసతి సౌకర్యాలు పట్ల అవగాహన కల్పించారు. ఉపసంచాలకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ వయోవృద్ధుల పట్ల వివక్షత చూపరాదని వారికి పిల్లలనుండి అసౌకర్యానికి గురైతే ట్రిబ్యునల్ ద్వారా ఆర్డిఓ నుండి ఊరట లభిస్తుందని తద్వారా నెలకి 10వేల రూపాయలు భరణం చెల్లించే విధంగా చట్టం ప్రభుత్వం రూపొందించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్ మాస్టర్ గారు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సిబ్బంది,కళాకారులు వీర్నాలకృష్ణ ఉమాశంకర్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ఉగాది ఉత్సవాలను విజయవంతం చెయ్యాలి



**కొత్తపేట మనసులో మాట ఫిబ్రవరి 18..** రావులపాలెం సి ఆర్ సి కాటన్ కళాపరిషత్ ఆధ్వర్యంలో లో నిర్వహించే ఉగాది ఉత్సవాలను విజయవంత చేయాలని అధ్యక్షుడు నాగ మోహన్ రెడ్డి అన్నారు. మార్చి 19, 20,21,తేదీ లో నిర్వహించే పోటీలో విజేతలకు బహుమతులు అందజేస్తారని, మొదటి బహుమతి లక్ష రెండో బహుమతి రూ, 75 వేలు, మూడవ బహుమతి రూ, 50 వేలు అందజేయనున్నట్లు తెలిపారు. వ్యవస్థాపక అధ్యక్షులు గొలుగూరు వెంకటరెడ్డి మాట్లాడుతూ అంతరించిపోతున్న నాటికలను చేయూతనిస్తూ ఇప్పటి తరం వారికి నాటికలు తెలియకపోయినా వాటి గురించి గుర్తుచేస్తున్నట్లు తెలిపారు. కళాకారులు ఎంతోమంది నాటికలపై ప్రదర్శన ఇస్తున్నారని వారికి చేతగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉగాది సంబరాలు సిల్వర్ జూబ్లీ ఉత్సవాలని తెలిపారు. ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# శాంతి భద్రతలు పరిరక్షణే లక్ష్యం...

## చోరీలు నివారణ కు చర్యలు... తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్....

**మండపేట (మనసులో మాట ) ఫిబ్రవరి 18..** మండపేట జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రత పరిరక్షణే లక్ష్యం గా తూర్పు గోదావరి జిల్లా పోలీస్ పనిచేస్తుందని జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ పేర్కొన్నారు. మండపేట నియోజకవర్గం తూర్పు గోదావరి జిల్లాలో విలీనం అయిన తర్వాత తొలి సారిగా ఎస్పీ నరసింహ కిషోర్ ఇక్కడికి విచ్చేశారు. తొలుత మండపేట మండలం లోని ఇప్పనపాడు పోలీస్ స్టేషన్ ను ఆయన సందర్శించారు. అక్కడి నుండి మండపేట టౌన్ పోలీస్ స్టేషన్ కు విచ్చేశారు. టౌన్, రూరల్ సి ఐ లు సురేష్, దొరరాజు లు ఆయనకు స్వాగతం పలికారు. ఎస్పీ నరసింహ కిషోర్ వెంట రాజమహేంద్రవరం ఈస్ట్ జోన్ డీఎస్పీ బి విద్య ఉన్నారు. ఈ సందర్భంగా మీడియా తో ఎస్పీ నరసింహ కిషోర్ మాట్లాడుతూ జిల్లా లో గతంలో నేరస్తులు వలస వచ్చి ఇక్కడ నేరాలకు, చోరీలకు పాల్పడేవారన్నారు. దీనిపై గట్టి నిఘా ఉంచామన్నారు. చోరీలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా స్నేహపూరిత పోలీసింగ్ వ్యవస్థ ను పరిచయం చేస్తున్నామన్నారు. ప్రజలు స్వేచ్ఛగా పోలీస్ లు వద్ద కు వచ్చి తమకు జరిగిన అన్యాయాన్ని చెప్పుకునేలా ఫ్రెండ్లీ పోలీస్ విధానం అమలు చేస్తున్నామని తెలిపారు. రాజమహేంద్రవరం డీఎస్పీ బి విద్య వారంలో మూడు రోజులు మండపేట సర్కిల్, మరో మూడు రోజులు అనపర్తి సర్కిల్ లో అందుబాటులో ఉంటారని చెప్పారు. పోలీస్ స్టేషన్ ను పరిశించారు. ఇక్కడ నుండి అంగర పోలీస్ స్టేషన్ కు వెళ్ళారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ ఐ రాము పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతియుతంగా రంజాన్ నిర్వహించాలి

## నాలుగు మసీదు బాధ్యులు తో సి ఐ సురేష్ సమావేశం



మండపేట (మనసులో మాట ) ఫిబ్రవరి 18 మండపేట లోని నాలుగు మసీదుల్లో రంజాన్ మాసం ఉపవాసాలు శాంతియుత వాతావరం లో నిర్వహించుకోవాలని టౌన్ సి ఐ సురేష్ పేర్కొన్నారు. గురువారం నుండి పవిత్ర రంజాన్ మాసం ఆరంభం కానున్న నేపథ్యంలో పట్టణం లోని నాలుగు మసీదు బాధ్యులు తో ఆయన బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఐ సురేష్ మాట్లాడుతూ రాత్రి సమయం లో ప్రార్థనలకు వచ్చే వారు మోటర్ సైకిళ్ల పై ముగ్గురు వెళ్లకూడదన్నారు. ఆయా మసీదు ల వద్ద వాహనాలను క్రమ పద్ధతిలో పార్కింగ్ చేసుకోవాలని సూచించారు. కలువ పువ్వు సెంటర్ జామియా మస్జిద్, విజయ లక్ష్మీ నగర్ అక్సా మస్జిద్ ల్లో సీసీ కెమెరాలు ఉన్నాయని మిగిలిన మసీదుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జామియా మస్జిద్ అధ్యక్షులు ఎండి అతవుర్ రెహమాన్ అల్తాఫ్ మాట్లాడుతూ మండపేట లో అన్ని మతాలు కలిసి అన్యోన్యంగా పండుగలు నిర్వహిస్తారని చెప్పారు. పోలీస్ శాఖ నియమాలను పాటిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సైదల్లి పేట లోని హజరత్ హంజా మస్జిద్ బాధ్యులు ఎస్ హుస్సేన్, గాంధీనగర్ అల్ అమీనా మస్జిద్ బాధ్యులు షేక్ గౌస్, విజయలక్ష్మి నగర్ లోని అక్సా మస్జిద్ బాధ్యులు షేక్ మౌలాలి, మండపేట టౌన్ టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ కరీం మెకానిక్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు ఛత్రపతి శివాజీ జయంతి బైక్ ర్యాలీ

**పిఠాపురం, ( మనసులో మాట) ఫిబ్రవరి 18:** ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ఈనెల 19న (గురువారం) పిఠాపురం పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు విశ్వ హైందవ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి మణికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.
రేపు సాయంత్రం 4 గంటలకు స్థానిక పాదగయ పుణ్యక్షేత్రం నుండి ఈ ర్యాలీ ప్రారంభం కానుంది. 'జై శివాజీ – జై భవానీ' నినాదాలతో సాగే ఈ కార్యక్రమంలో హిందూ బంధువులందరూ అధిక సంఖ్యలో పాల్గొని, శివాజీ మహారాజ్ ఆశయాలను చాటిచెప్పాలని వారు పిలుపునిచ్చారు. ఈ బైక్ ర్యాలీని విజయవంతం చేసి హిందూ ధర్మ రక్షకుడికి ఘన నివాళులు అర్పించాలని వారు కోరారు.

## ఆరోగ్యశ్రీ పేరుతో అదనపు వసూళ్లు చేస్తే

# సహించేది లేదు

### - మాజీ శాసన సభ్యులు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.వి.ఎస్.ఎన్ వర్మ



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 18..** ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచిత వైద్యం అందాల్సిన పేద ప్రజల నుండి కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు అదనపు వసూళ్లకు పాల్పడటంపై రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.వి.ఎస్.ఎన్ వర్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా కాకినాడలోని మెడికోవర్ వంటి ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ లబ్ధిదారుల నుండి నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఆసుపత్రులు అదనపు వసూళ్లకు అలవాటు పడ్డాయని, అదే ధోరణిని ఇప్పుడు కూడా కొనసాగించాలని చూడటం దురదృష్టకరమని విమర్శించారు. పేదవాడి రక్తాన్ని పిండే ఇలాంటి చర్యలను కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజల ఆరోగ్యం కోసం 4200 కోట్ల రూపాయల భారీ నిధులను కేటాయించి, ఆరోగ్యశ్రీ వ్యవస్థను బలోపేతం చేస్తున్నారని తెలిపారు. ఒకవైపు ప్రభుత్వం ఆసుపత్రులకు సకాలంలో నిధులు విడుదల చేస్తూ అండగా ఉంటుంటే, ఆసుపత్రులు మాత్రం పేదల దగ్గర వసూళ్లకు పాల్పడటం దారుణమన్నారు. పేదవాడి ఆరోగ్యమే పరమావధిగా ప్రభుత్వం పనిచేస్తుంటే, కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు కోట్ల రూపాయల అదనపు వసూళ్లకు పాల్పడుతూ ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. నిబంధనలు అతిక్రమించి పేదలను ఇబ్బంది పెట్టే ఆసుపత్రులపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని వర్మ స్పష్టం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు.
ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేస్తూనే, ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా పేదవాడికి నాణ్యమైన వైద్యం అందాలన్నదే చంద్రబాబు ఆశయమని, దానికి గండికొట్టే వారు ఎవరైనా సరే విడిచిపెట్టబోమని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

## అబుదాబి గేమ్స్ పోటీల లో టౌన్ హాల్ సభ్యులు

# రజత కాంస్య పతకాలు కైవసం

### వచ్చే సంవత్సరం పోటీలలో స్వర్ణ పథకాలను సాధిస్తాం - విజేతలకు ఘన సన్మానం



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 18..** అబుదాబి లో ఈ నెల 6 నుండి 15 వరకు జరిగిన ఓపెన్ మాస్టర్ గేమ్స్ లో పాల్గొనేందుకు భారతదేశం తరపున ఆంధ్ర నుండి బయలుదేరిన సభ్యుల బృందం రజత, కాంస్య పథకాలతో విజయం సాధించి బుధవారం నగరానికి చేరుకున్నారు. ఈ బృందంలో కాకినాడ లిటరరీ అసోసియేషన్ (టౌన్ హాల్ )చెందిన ముగ్గురు సభ్యులు ఉండడం గర్వకారణం. మీరు విజేతలుగా తిరిగి రావడం పట్ల క్రీడాకారులందరూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు .ఈ బృందానికి బుధవారం స్థానిక టౌన్ హాల్ టెన్నిస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో ఘనంగా స్వాగతం పలికారు . ఈ బృందంలో టౌన్ హాల్ కు చెందిన బసవా ప్రసాద్, విల్లా ప్రకాష్ లు రజిత పతకం కైవసం చేసుకొనగా వ్యక్తిగత విభాగంలో ఎం ఎస్ ప్రసాద్ కాంస్య పతకం కైవసం చేసుకున్నారు. టౌన్ హాల్ కమిటీ అధ్యక్షులు వి ఆనంద్ మరియు కార్యదర్శి సుబ్రహ్మణ్యేశ్వర రావు (మాస్టర్) ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. దఈ సందర్భంగా విజేతలైన బసవ ప్రసాద్ విల్లా ప్రకాష్ లు మాట్లాడుతూ కాకినాడ టౌన్ హాల్ కు చెందిన తాము అంతర్జాతీయ క్రీడల పోటీలకు భారతదేశం తరపున పాల్గొని విజేతలుగా తిరిగి రావడం ఎంతో ఆనందాన్ని కలిగించింది అన్నారు. వచ్చే సంవత్సరం జపాన్ లో జరగనున్న అంతర్జాతీయ పోటీలలో తప్పకుండా స్వర్ణ పతకాలు సాధిస్తామినీ ప్రకటించారు. ఈ పోటీలకు ప్రపంచ వ్యాప్తంగా 100 దేశాల నుండి క్రీడాకారులు పాల్గొన్నా రాని అందులో ఆంధ్ర నుండి తాము ఉండడం గర్వకారణంగా ఉందన్నారు. క్రీడాకారుల ను ప్రోత్సహించడంలో టౌన్ హాల్ కమిటీ ఎప్పుడు ముందు ఉంటుందని చెప్పారు. టౌన్ హాల్ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి వివిధ రకాల పోటీల నిర్వహణకు ఆతిథ్యం ఇచ్చిన విషయాన్ని వారు గుర్తు చేశారు. . తమను ఘనంగా సత్కరిస్తూ పోటీలలో తప్పక విజయం సాధించాలన్న ఆశయంతో కమిటీ సభ్యులు వీడ్కోలు పలకడం జరిగిందని వారందరి ఆశయాలకు అనుగుణంగా రజిత కాంస్య పథకాలతో తిరిగి వచ్చామని చెప్పారు . టౌన్ హాల్ కమిటీ అధ్యక్షులు వి. ఆనంద్, కార్యదర్శి సుబ్రహ్మణ్యేశ్వర రావు (మాస్టారు )టెన్నిస్ కమిటీ కార్యదర్శి లక్ష్మణ్, ఆధ్వర్యంలో బుధవారం ఉదయం ఘనంగా సత్కరించారు . కార్యక్రమంలో టౌన్ హాల్ కమిటీ ఉపాధ్యక్షులు డివిఎన్ రాజు ,సంయుక్త కార్యదర్శి వై వి ఎస్ నాయుడు, కోశాధికారి నెక్కంటి శ్రీనివాస్ ,సభ్యులు పసుపులేటి శ్రీనివాసరావు, బచ్చు శేఖర్, దంగేటి ప్రసాద్, వేపకాయల రామకృష్ణ, ముళ్ళపూడి రాంబాబు , తాళ్లరేవు వర్మ, మహేష్ నాయుడు డాక్టర్ గిరి, డాక్టర్ రవి ,అంబటి రెడ్డి ,స్వరూప్, బసవ అప్పాజీ ,డాక్టర్ ఆదిత్య , చం దాడ బుజ్జి ,సందీప్ ,లక్కరాజు సత్యనారాయణ (టిక్కు), బి ప్రసాద్, గవర జగన్నాధ రావు ,కొల్లి సత్యనారాయణ చౌదరి, పున్నయ్య తోపాటు పలువురు పాల్గొన్నారు.

## అధిక ఒత్తిడితో సచివాలయ ఉద్యోగుల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటమా

# కొవ్వొత్తుల ప్రదర్శన తో నిరసన ర్యాలీ...

### సచివాలయం ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 18..** మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పని చేస్తున్న సచివాలయ క్యాడర్ ఉద్యోగులు తీవ్రంగా పనిభారం భరించలేక శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలతో సతమత మవుతున్నామని దానికి నిరసన గా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్నట్లు సచివాలయం ఉద్యోగుల జె. ఏ.సీ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ మహబూబ్ భాషా పేర్కొన్నారు. స్థానిక శారదాంబ ఆలయం వద్ద ర్యాలీ ప్రారంభించి మున్సిపల్ అదనపు కమిషనర్ టి. సుధాకర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు అపూర్వమైన పనిభారంతో తీవ్ర మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని క్షేత్రస్థాయి నుంచి ఆందోళనకర సంకేతాలు వెలువడుతున్నాయి. ఉదయం కార్యాలయం ప్రారంభమయ్యేలోపే మొదలయ్యే అధికారిక ఫోన్ కాల్స్, రోజంతా వరుస సమీక్ష సమావేశాలు, మధ్య మధ్యలో వీడియో సమావేశాలు, సాయంత్రం నివేదికల పరిశీలన, రాత్రి వరకూ సూచనలు ఇలా పని గంటలకు ఎలాంటి హద్దుల్లేకుండా సాగుతున్న పర్యవేక్షణ ఉద్యోగుల వ్యక్తిగత జీవితాన్ని పూర్తిగా ప్రభావితం చేస్తోందని వారు వాపోతున్నారు. దీనికి తోడు 101 సచివాలయం పేరుతో నిరంతర ఫాలోఅప్స్, ఎస్ జి ఎస్ డబ్ల్యూ మూడు అంచెల వ్యవస్థ ద్వారా పునరావృత నివేదికలు, నోడల్ అధికారులు, ప్రత్యేక అధికారుల ద్వారా సమాంతర ఆదేశాలు రావడంతో ఒకే పనికి అనేక చోట్ల సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకే సమాచారం పదే పదే పంపించాల్సి రావడంతో అసలు ప్రజాసేవ కంటే నివేదికల తయారీకే ఎక్కువ సమయం వెచ్చించాల్సి వస్తోందని ఉద్యోగులు చెబుతున్నారు.
ఇదే సమయంలో రేషనలైజేషన్ ప్రక్రియ పేరుతో అనధికారిక డిప్యూటేషన్లు పెరిగాయని, ముందస్తు సమాచారం లేకుండా పోస్టింగ్‌లు మార్చడం, కుటుంబాలకు దూరంగా పంపించడం వల్ల తీవ్ర మానసిక ఒత్తిడి ఎదురవుతోందని ఆవేదన వ్యక్తమవుతోంది. తక్కువ వేతనాలు, అధిక పనిభారం, స్పష్టత లేని పదోన్నతులు, సెలవులు అందని పరిస్థితి ఇవన్నీ కలిసి ఉద్యోగుల మనోబలాన్ని క్షీణింపజేస్తున్నాయి. ఈ పరిస్థితి కొనసాగితే చివరికి ప్రజలకు అందాల్సిన సేవల నాణ్యతపైనా ప్రతికూల ప్రభావం పడుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్షేత్రస్థాయి వాస్తవాలను పరిగణనలోకి తీసుకుని పని గంటలకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని, అనవసర సమావేశాలు మరియు పునరావృత నివేదికలకు కత్తెర వేయాలని, రేషనలైజేషన్‌లో పారదర్శకత పాటించాలని, అనధికారిక డిప్యూటేషన్లకు అడ్డుకట్ట వేయాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. అలసిపోయిన ఉద్యోగితో సమర్థవంతమైన పాలన సాధ్యం కాదని, ఉద్యోగుల సంక్షేమమే ప్రజాసేవల మెరుగుదలకు పునాదని వారు స్పష్టం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తాతాజీ, పి. సతీష్ కుమార్, పెద్ద ఎత్తున ఉద్యోగులు పాల్గొన్నారు.

# సమీకృత కుటుంబ సర్వే వేగవంతం చెయ్యాలి - ఎంపిడిఓ బానూజీరావు..



**మండపేట (మనసులో మాట) ఫిబ్రవరి 18..** కపిలేశ్వరపురం మండలం గ్రామాలలో 72 శాతం సమీకృత కుటుంబ సర్వే పూర్తి అయిందని ఎంపిడిఓ బానూజీరావు తెలిపారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే నిమిత్తం కోరుమిల్లి గ్రామం విచ్చేసిన సందర్శించారు. ఈ సందర్భంగా అయన విలేకర్లతో మండలం లోని కోరుమిల్లి, టేకి, వాకతిప్ప,కపిలేశ్వరపురం, మాచర గ్రామాలలో సర్వే వెనుకబడి వుందని వివరించారు. ఈ సమీకృత కుటుంబ సర్వే వేగవంతం చేసి, ప్రభుత్వ నిర్దేశిత సమయంనకు పూర్తి చెయ్యాలని సచివాలయ సిబ్బందిని ఎంపిడిఓ ఆదేశించారు. ఈ సమీకృత కుటుంబ సర్వే ద్వారా ప్రభుత్వం పేదరిక నిర్మూలనకు ప్రణాళికలు రూపొందిస్తారని పేర్కొన్నారు. సంక్షేమ ఫలాలు అర్హులు అయిన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా అందేలా ఈ సర్వే దోహదు పడుతుందని వివరించారు. అలాగే తహసిల్దార్ జి. శ్రీనివాస్ వాకతిప్ప గ్రామంలోజరుగుతున్న సర్వే పరిశీలించారు. డిప్యూటీ ఎంపిడిఓ శ్రీ రామ మూర్తి, సర్పంచ్ ఆచంట సత్య నారాయణ,వి ఆర్ ఓ లు పిల్లంగోరు సత్తి బాబు, పి.సత్య నారాయణ, సచివాలయం సిబ్బంది వెంకటేశ్వర రావు, సత్య నారాయణ,కార్యదర్శి కామేశ్వరరావు , తదితరులు పాల్గొన్నారు.



# ఆస్తి పన్నుల వసూలు వేగవంతపు చేయండి

**ముసునూరు, ఫిబ్రవరి, 18(మనసులో మాట)..** ఆస్థి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంను బుధవారం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించి రికార్డులను పరిశీలించారు. ఆస్థి పన్ను, పారిశుద్ధ్యం, యూనిఫైడ్ ఫామిలీ సర్వే, తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ముసునూరు మండలంలో ఆస్తిపన్నుల వసూళ్లు అతి తక్కువగా ఉండటంతో అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్థి పన్ను బకాయిలు, ప్రస్తుత సంవత్సరం పన్నులను ఈ నెలాఖరులోగా పూర్తిగా వసూలు చేయాలని, నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. సచివాలయ సిబ్బంది పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. అదే సమయంలో యూనిఫైడ్ ఫామిలీ సర్వే పూర్తి చేయాలన్నారు. మండలంలో రోడ్లపై ఎక్కడా చెత్త కనిపించకూడదని, ప్రతీరోజు ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించి, అదేరోజు డంపింగ్ యార్డుకు తరలించాలన్నారు. మండలంలో పీ4 కార్యక్రమంలో గుర్తించిన బంగారు కుటుంబాలను మార్గదర్సులతో అనుసంధానం చేసి, బంగారు కుటుంబాలు విద్యా, సామజిక, ఆర్ధికపరంగా అభివృద్ధిపదంలో నిలిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల నుండి వారి సమస్యలపై అందిన విజ్ఞప్తులను నిర్ణీత సమయంలోగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.

# వాడపల్లి ఆలయాన్ని దర్శించిన ప్రముఖ సినీ డాన్స్ మాస్టర్ శేఖర్



**కొత్తపేట మనసులో మాట ఫిబ్రవరి 18..** కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని సినీ పరిశ్రమలో ప్రముఖ డాన్స్ మాస్టర్ (కోరియోగ్రాఫర్) శేఖర్ మాస్టర్ కుటుంబ సభ్యులు స్వామి ని దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలు . ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు స్వామి చిత్రపటాన్ని, అందజేశారు.

# దొంగతనాల నివారణకు కాకినాడ జిల్లా పోలీసులు నివారణ చర్యలు



**అన్నవరం (మనసులో మాట) ఫిబ్రవరి 18** కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఉత్తర్వుల మేరకు పెద్దాపురం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ డి.శ్రీహరి రాజు ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. సూర్య అప్పారావు గారి ఆదేశాల మేరకు అన్నవరం పోలీసులు బస్టాండ్లలో మరియు బస్సులలో, ఆటోలలో ప్రయాణించే ప్రయాణికుల వద్ద నుండి జరుగు దొంగతనాలకు నివారణ చర్యలలో భాగంగా దొంగతనాలు జరగకుండా తీసుకునే జాగ్రత్తలను వాయిస్ ద్వారా మైక్ సిస్టం పెట్టి నిరంతరం అన్నవరం కత్తిపూడి బస్టాండ్ ల లో ఆ వాయిస్ ప్రయాణికులు చేరేలా చేశారు. ఈ నివారణ చర్యలు చేపట్టినందుకు ప్రయాణికులు అన్నవరం పోలీసులు పట్ల హర్షం వ్యక్తం చేశారు

# ఆత్మ రక్షణ కు 'జూడో' దోహదం...

### - కపిలేశ్వరపురం జడ్పీ హైస్కూల్ లో శిక్షణ



**మండపేట (మనసులో మాట )ఫిబ్రవరి 18..** తూర్పుగోదావరి జిల్లా కపిలేశ్వరపురం శ్రీ సర్వారాయ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు జూడో శిక్షణను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తమ పాఠశాలలో జూడో శిక్షణను ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జూడో క్రీడ లో శిక్షణిస్తున్న పాఠశాల వ్యాయామోపాధ్యాయుడు, జూడో జాతీయ క్రీడాకారుడు సుమంత్ ను అభినందించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాకినాడ జిల్లా స్పోర్ట్స్ ఆథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ జూడో కోచ్ పి.వి.తేజ మాట్లాడుతూ జూడో క్రీడ వలన శారీరక వ్యాయామంతో పాటు, అమ్మాయిలకు ఆత్మ రక్షణ తో పాటు, విద్యా, ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో పిఈటీ రవి కుమార్, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# శ్రీ శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీమహరాజ్ జయహో...!

రాజాధిరాజఛత్రపతి శివదుర్గాధిపతి
కోటిగజ అశ్వపతి సువర్ణరత్నంశ్రీపతి
రాజనీతిదురంధర ప్రౌఢప్రతపు పురంధర
ధైర్యానికి దేశభక్తికిధీరత్వానికి
మారుపేరు ఛత్రపతి.
స్వయంగాకవి అమితమైన
కళాసంస్కృతికి పోషకుడు
మరాఠా సాహిత్య అభివృద్ధికి
పాటుబడ్డాడుహిందూసమాజ
స్వరాజ్యభానుడు ఛత్రపతిశివాజీ.
అణచివేయబడినహిందూ
సంప్రదాయాలు ఆచారాల
పునరుజ్జీవానాన్ని ప్రోత్సహించి హిందూదేవాలయాలను
పునరుద్ధరించారు
ప్రజలసంక్షేమాన్ని కాంక్షించి
మహిళలను గౌరవించి హిందూధర్మానికి
వన్నెతెచ్చినవీరుడు మరాఠాయోధుడు.
అణువణువున హిందూత్వం
అడుగడుగున ధర్మధ్వజం
తనువంతా స్వాభిమానం
పరాయిపాలకు సిం హస్వప్నమై
సర్వమానవాళికి దిక్సూచి
స్ఫూర్తి ప్రదాత అయిన
శ్రీ శ్రీ శ్రీ ఛత్రపతిశివాజీ
మహరాజ్ జయహో...



**తాడినాడ భాస్కర రావు**
సాహితీ సామ్రాజ్యన్ అధ్యక్షులు
తణుకు. 9441831544

## విద్యార్థులు మహిళల కోసం తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించండి..

### తిరుమలి గ్రామ సర్పంచ్ సూది వీర కృష్ణ ప్రసాద్



**ఏలేశ్వరం (మనసులో మాట) ఫిబ్రవరి 18..** ఏలేశ్వరం మండలం తిరుమలి గ్రామానికి రవాణా సౌకర్యం లేక గ్రామంలో ఉన్న విద్యార్థులు, మహిళల అనేక అవస్థలకు గురి అవుతున్నారని గ్రామ సర్పంచ్ సూతి వీర కృష్ణ ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఆర్టీసీ డిపో నుండి కాకినాడ వైపు గాని రాజమండ్రి వైపు కానీ వెళ్లే అదనపు బస్సు సౌకర్యం ఉదయం ఒకటి ట్రిప్పు సాయంత్రం మరో ట్రిప్పు కల్పించాలని గ్రామ సర్పంచ్ సూతి వీర కృష్ణ ప్రసాద్ కోరారు.గ్రామం నుండి నిత్యం అనేక మంది విద్యార్థులు, ఉద్యోగులు ఇతర ప్రాంతాలకు వెళ్తుంటారు. తిరుమలి గ్రామానికి చెందిన సుమారు 20 మంది విద్యార్థులు అటు ఇంటర్ చదువుతున్న వారు, ఇటు ఇంజనీరింగ్ చదువుతున్న వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని మండల అధ్యక్షుల గొల్లపల్లి నరసింహమూర్తి దృష్టికి, అలాగే ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ దృష్టికి తీసుకెళ్లి, తగిన పరిష్కారం చూపాలని కోరుతున్నాను.ఆర్టీసీ బస్సు సౌకర్యం సరిగ్గా లేకపోవడం వల్ల మహిళలు, విద్యార్థులు పడుతున్న ఈ కష్టాలను దృష్టిలో ఉంచుకుని, వెంటనే అదనపు బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని సర్పంచ్ సూతి వీర కృష్ణ ప్రసాద్ కోరారు.

# వీఆర్ఓ ల సమస్యలను పరిష్కరించాలి...

### - కపిలేశ్వరపురం తహాశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన ..



**కపిలేశ్వరపురం (మనసులో మాట )ఫిబ్రవరి 18..** వి ఆర్ ఓ ల సమస్యలను తక్షణం పరిష్కరించాలనీ వి.ఆర్.ఓ ల సంఘం మండల అధ్యక్షుడు వి. రాముడు డిమాండ్ చేశారు. స్థానిక తహాశీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం మండల స్థాయి వీఆర్వోలు మధ్యాహ్నం భోజనం విరామం లో నిరసన,దీక్ష నిర్వహించారు. బయోమెట్రిక్ హాజరు, ఫ్యామిలీ సర్వేలనుండి వి.ఆర్.ఓ లను మినహాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
పని ఒత్తిడి అధికారులు వేధింపులు వి ఆర్ ఓ ల అకస్మిక మరణాలపై నిరసన వ్యక్తం చేశారు. నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియచేసారు. బయోమెట్రిక్ హాజరు నుండి, సచివాలయాల క్లస్టర్ సర్వేల నుండి వి ఆర్ ఓ లను మినహాయించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించి గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని, సచివాలయం,రెవిన్యూ శాఖల మధ్య నలిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం చర్చలకు పిలిచి సమస్యల పరిష్కరించాలని, రెవెన్యూ,జి ఎస్ డబ్ల్యు ఎస్ రెండు శాఖల మధ్య నలిగి పోతున్నామని చెప్పారు. బయోమెట్రిక్ హాజరు క్లస్టర్ లలో ఫ్యామిలీ సర్వేల నుండి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రం ఇచ్చినట్లు రాముడు తెలిపారు. ఈ కార్యక్రమలో ఉపాధ్యక్షుడు టి.వెంకటేశ్వరావు, కార్యదర్శి వై.రాజారత్నం, కోశాధికారి పి.నాగమణి మండల స్థాయి వి అర్ ఓ లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు

### గండేపల్లి మండల కూటమి నాయకులు

### మతిభ్రమించి మాట్లాడుతున్న సూర్యచంద్ర నోరు అదుపులో పెట్టుకో ఖబర్దార్



**గండేపల్లి. మనసులో మాట నవంబర్ 18..** గండేపల్లి మండలం తాళ్లూరు శ్రీ సాయి రైస్ ఇండస్ట్రీస్ ఆవరణలో గండేపల్లి మండలం తెలుగుదేశం, జనసేన నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు .జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కందుల చిట్టిబాబు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి కోర్పు సాయి తేజ, పుష్కర ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ అడబాల భాస్కరరావు, నాయకంపల్లి, మల్లేపల్లి, గండేపల్లి సొసైటీ చైర్మన్ లు పాలకుర్తి ఆదినారాయణ, దిడ్డి చిన్న శ్రీను, ఉప్పలపాడు సర్పంచ్ అడబాల ఆంజనేయులు మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గం 318 కోట్ల రూపాయలతో మా నాయకుడు జ్యోతుల నెహ్రూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తుంటే చూసి వార్వలేక ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి పాఠంశెట్టి సూర్యచంద్ర అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండలంలోని ప్రతి గ్రామంలోని జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను టిడిపి నాయకులు గ్రాంట్లుతో సహా వివరించారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా పాఠశాలకు మౌలిక వసతులు, పేద ఆడబిడ్డలకు పెళ్ళికానుక రెండు కోట్ల రూపాయలు, 500 మందికి 80 లక్షల ఖర్చుపెట్టి మెగా డీఎస్సీ ఉచిత కోచింగ్ ఇప్పించి దాదాపు 30 మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు రావడానికి కృషి చేశారని జగ్గంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు ప్రజల్లో విపరీతమైన ప్రజా అభిమానం రావడంతో మొన్న జిల్లా టిడిపి అధ్యక్షుడిగా జ్యోతుల నవీన్ ప్రమాణ స్వీకార మహోత్సవం 20,000 మంది బైకులతో ర్యాలీగా రావడం, ఫిబ్రవరి 7, 8 ,9 తేదీల్లో ఇర్రిపాకలో జరిగిన శ్రీనివాస కళ్యాణం, సత్యదేవ కళ్యాణం, శివపార్వతుల కళ్యాణం లకు వేలాదిగా వచ్చి విజయవంతం చేయడం ఇవన్నీ చూసిన సూర్యచంద్ర ప్రజలను మభ్య పెట్టేందుకు డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నాడని ఆరోపించారు. నీవు జనసేనలో ఉండగా దేశ విదేశాల్లో జన సైనికులు నుండి కోట్లాది రూపాయలు డొనేషన్ స్వీకరించి ఇండిపెండెంట్ అభ్యర్థిగా కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టావని ఇప్పుడు కూటమి పార్టీలను విమర్శిస్తున్నావని ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకుని ఉంటే మంచిదని లేదంటే కూటమి కార్యకర్తలు నీకు తగిన బుద్ధి చెబుతారని వారు తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కంటిపూడి సత్యనారాయణ, మురారి గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్, తాళ్లూరు సర్పంచ్ వీరబాబు, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సింగలూరి రామ్దీప్, గండేపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు బొల్లం రెడ్డి రామకృష్ణ, కురుకూరి చౌదరి, కంటిపూడి రామారావు, పాలచర్ల సత్యనారాయణ, పైన్నీ వెంకటేశ్వరరావు, బొండా శీను బాబు, ఎంపీటీసీ శివ గోవిందు, నక్క వెంకటేష్, కట్టు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# దేవాదాయ-ధర్మాదయ శాఖ దౌర్జన్యాన్ని అరికట్టాలి

### - రాష్ట్ర రైతు కూలీ సంఘం ప్రధాన కార్యదర్శి కర్నాకుల డిమాండ్




**కిర్లంపూడి (మనసులో మాట) ఫిబ్రవరి 18..** సుమారు 85 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములకు నోటీసులు ఇచ్చి రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ దౌర్జన్యాన్ని తక్షణమే అరికట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు డిమాండ్ చేశారు.బుధవారం బూరుగుపూడి గ్రామ పొలాల్లో రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి మీడియాతో మాట్లాడారు.85 ఏళ్లుగా నిద్రపోయిన దేవాదాయ అధికారులు ఇప్పుడు అకస్మాత్తుగా లేచి ఈ భూములు తాళ్లూరు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంకు చెందినవని చెప్పి ఖాళీ చేయాలని బెదిరించడం అంగీకారయోగ్యం కాదన్నారు. సుమారు 72 ఎకరాల ఈ భూములపై 100 కుటుంబాల చిన్న, సన్నకారు,పేద రైతులు ఆధారపడి జీవిస్తున్నారని, వారికి సొంతంగా ఒక్క ఎకరం భూమి కూడా లేదన్నారు. తాతముత్తాతల కాలం నుంచి సాగు చేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారని స్పష్టం చేశారు.ఈ భూములను రైతులు సొంత ఆస్తిగా భావించి తమ పిల్లలకు పసుపు కుంకుమలుగా ఇవ్వడం,రిజిస్ట్రేషన్లు ద్వారా అమ్మకాలు, కొనుగోళ్లు జరపడం, రెవెన్యూ వారు ఇచ్చిన పట్టాదారు పాసుబుక్కులపై బ్యాంకు రుణాలు కూడా తీసుకోవడం జరిగిందన్నారు.2015లో కోర్టుకు వెళ్లిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇవన్నీ తెలిసినా దేవాదాయ శాఖ వారు ఇప్పుడొచ్చి దౌర్జన్యంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండించారు.దౌర్జన్యంగా తమ భూములను లాక్కుంటే దీనిపై ఆధారపడి జీవిస్తున్న రైతుల బతుకులు రోడ్డున పడతాయన్నారు.కొత్త చట్టాల పేరుతో రైతులను తొక్కే ప్రయత్నాలు చేస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామని స్పష్టం చేశారు.ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తోట వెంకన్న,పాలకుల సుబ్బారావు,చక్ర మంత్ బాబ్జి,కర్రి అగ్గిరాముడు, నాగమల్లి అన్నారం,అడపా అప్పారావు తదితర రైతులు పాల్గొన్నారు.

# పంచరామ క్షేత్రంలో వైభవంగా తెప్పోత్సవం



**సామర్లకోట (మనసులో మాట) ఫిబ్రవరి 19;** కాకినాడ జిల్లా సామర్లకోట పంచరామ క్షేత్రంలో భీమేశ్వర స్వామి తెప్పోత్సవం బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. ఈవో బల్ల నీలకంఠం, చైర్మన్ కంటే జగదీష్ మోహన్ ఆధ్వర్యంలో బాల త్రిపుర సుందరి సమేత భీమేశ్వర స్వామి స్థానిక పుష్కరిణిలో ఏర్పాటు చేసిన హంస వాహన తెప్పపై విహరించారు. ముందుగా అర్చకులు రాంబాబు శర్మ వెంకన్న శర్మ సత్యనారాయణమూర్తి, వినయ్ శర్మ, దత్తతేశ్వర్ శర్మ సాయి శర్మ ఫణి శర్మ తదితర పండితులు బాలా త్రిపుర సుందరి సమేత భీమేశ్వర స్వామికి విశేష పూజలు చేశారు. మేళ తాళాలు, మంగళ వాయిద్యాలు వేదమంత్రాలు, బాణాసంచా కాల్పులతో స్వామివారి తేపోత్సవం అత్యంత వైభవంగా సాగింది. బాణాసంచా కాల్పులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. లోక కళ్యాణార్థం బాలత్రిపుర సుందర ఈ సమేతభీమేశ్వర స్వామి తెప్పోత్సవాన్ని నిర్వహించినట్లు చైర్మన్ కంటే జగదీష్ మోహన్, ఈవో నీలకంఠం తెలిపారు. సామర్లకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ భగవాన్, క్రైమ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అంకబాబు బందోబస్తు నిర్వహించారు. భీమేశ్వర స్వామి తెప్పోత్సవ వేడుకల్లో పాలకవర్గ సభ్యులు చీమల కొండ ప్రసాదరావు, అరుణ వంశీ, కంచర్ల సుష్మా మోహిని, గోల్టి సత్యనారాయణ, బుల్లెమ్మ, నేతలు ఆడవాల కుమార్ స్వామి, వల్లూరీ దొరబాబు, బడుగు శ్రీకాంత్, యార్లగడ్డ రవిచంద్ర, వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు



# డిసిసిబి బ్రాంచ్ వద్ద నిరసన వ్యక్తం చేసిన సహకార సంఘాల ఉద్యోగస్తులు

**ప్రత్తిపాడు . (మనసులో మాట) ఫిబ్రవరి 18..** సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ జేఏసీ పిలుపుమేరకు బుధవారం కాకినాడ జిల్లా ప్రత్తిపాడుడిసిసి బ్యాంకు వద్ద. ప్రతిపాడు డిసిసిబి బ్రాంచ్ పరిధిలోని బొమ్మంగి లంపకలోవ ధర్మవరం కిర్లంపూడి దొంతమూరు సొసైటీల సీఈఓ లు సిబ్బంది నిరసన వ్యక్తం చేసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చి సభ్యులకు రావలసిన రాయితీలను వెంటనే ప్రభుత్వం చెల్లించాలని నిరసన ఆందోళనలు చేశారు.ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62 సంవత్సరాల కి పెంచాలని, జీఓ నెంబరు36 వెంటనే అమలు చేయాలని, 2019 తరువాత నియమించిన సిబ్బందిను పర్మినెంట్ చేసి. 2019.2024 వేతన సవరణ అమలు చేయాలని, గ్రాట్యుటీ చట్టప్రకారం అమలు చేసి లాభనష్టాలతో సంబంధం లేకుండా జీతాలు చెల్లించి సభ్యులకు రావాల్సిన వడ్డీ రాయితీలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ నిరసనకార్యక్రమానికి రైతులు మరియు సహకార సంఘ ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు.

# నేడు రేషన్ డీలర్ల సమావేశం

**కాజులూరు మనసులో మాట ఫిబ్రవరి 18..** రేషన్ డీలర్ల సమావేశానికి డీలర్లు అందరు తప్పనిసరిగా హాజరుకావాలని ఎమ్మెస్ఓ భద్ర రావు తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన కాజులూరు లో ఎమ్మెస్ భద్ర రావు మాట్లాడుతూ గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు తాహాసిల్దార్ కార్యాలయంలో మండలంలోని రేషన్ డీలర్ అందరికీ సమావేశం ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు ఈ సమావేశం నకు తాహసిల్దార్ హాజరవుతారని రేషన్ డీలర్లు తమ పరిధిలోగల రేషన్ కార్డులు వివరాలు మరణించిన వారి వివరాలు అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించి వాటి వివరాలు తప్పనిసరిగా తీసుకురావాలని ఆయన కోరారు.

# పర్వత సీతారత్నం కు ముద్రగడ గిరిబాబు ఘన నివాళులు



**ప్రత్తిపాడు. (మనసులోమాట) ఫిబ్రవరి 18..** శంఖవరం మండల కేంద్రంలోని శంకవరం మండల అధ్యక్షుడు పర్వత రాజబాబు మాతృమూర్తి పర్వత సీతారత్నం బుధవారం కన్నుమూశారు. ఈ విషయం తెలిసిన వెంటనే ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు స్పందించి, పర్వతనివాసానికి చేరుకుని సీతారత్నం భౌతిక కాయాన్ని సందర్శించి ముద్రగడ గిరిబాబు , పూలమాల వేసి నివాళులర్పించారు. రాజబాబు వారి కుటుంబ సభ్యులను గిరిబాబు శంకవరం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పరామర్శించి మాతృవియోగంతో బాధపడుతున్న ఆ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# కాజులూరు మండలంలో సహకార సంఘాల ఉద్యోగుల నిరసన



**కాజులూరు (మనసులో మాట) ఫిబ్రవరి 18..** కాకినాడ జిల్లాలోని కాజులూరు మండలంలో సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ జేఏసీ పిలుపు మేరకు బుధవారం పలు సొసైటీ సీఈఓలు, సిబ్బంది నిరసన కార్యక్రమం చేపట్టారు. పల్లిపాలెం, కోలంక, దుగ్గుదూరు, కాజులూరు, మంజేరు, తనుకువాడ, గొల్లపాలెం, ఆర్యవటం, జగన్నాథగిరి, పెనుమళ్ళ ప్రాంతాల సహకార సంఘాల కార్యాలయాల వద్ద ఆందోళనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగుల పదవీ విరమణ వయసును 62 సంవత్సరాలకు పెంచాలని జీఓ నెం. 36ను తక్షణమే అమలు చేయాలని 2019 తరువాత నియమితులైన సిబ్బందిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని 2019 2024 వేతన సవరణ అమలు చేయాలని గ్రాట్యుటీని చట్టప్రకారం అమలు చేయాలని లాభనష్టాలతో సంబంధం లేకుండా జీతాలు చెల్లించాలని సభ్యులకు రావాల్సిన వడ్డీ రాయితీలు వెంటనే చెల్లించాలని ఈ నిరసన కార్యక్రమానికి సీఈఓలు, సిబ్బందికి రైతులు కూడా మద్దతు తెలుపుతూ సంఘీభావం ప్రకటించారు.

# మున్సిపాల్టీ వినూత్న ప్రయత్నం

### మొబైల్ ఆస్తి పన్ను వసూళ్లు....

### ఇంటి వద్ద కే జీప్.... - బకాయిలు చెల్లిస్తే చాలు...



**మండపేట (మనసులో మాట ) ఫిబ్రవరి 18..** ఈ ఆర్థిక సంవత్సరం లో వంద శాతం ఆస్తి పన్నులు వసూలు చేసి రికార్డు సృష్టించేందుకు మండపేట పురపాలక సంఘం కమిషనర్ టీవీ రంగారావు వినూత్న ప్రచారం చేపట్టారు.ప్రచార వాహనం ద్వారా పన్నులు చెల్లింపు కోసం మొబైల్ కౌంటర్ ఏర్పాటు చేశారు.మండపేట పురపాలక సంఘ కమీషనరు టి.వి.రంగారావు పట్టణ పరిధిలోని అన్ని వార్డులలో ప్రతిరోజు ఇళ్ళ వద్దనే (ఇంటి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు, కుళాయి పన్నులు, ట్రేడ్ లైసెన్స్) లకు సంబంధించి పన్నులు చెల్లించేందుకు మొబైల్ కౌంటర్ ఏర్పాటు చేశారు. మునిసిపల్ ఆర్ ఓ మాచిరాజు రవి, ఆర్ ఐ కొత్తపల్లి సత్తిబాబు ల నేతృత్వంలో ఈ ప్రచారం జిప్ లో వార్డుల్లో ఇంటింటికి తిరిగి పన్నులు వసూలు చేస్తున్నారు. ఈ సందర్భంగా కమీషనర్ టీవీ రంగారావు మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్థి పన్నులు వారి ఇంటి వద్దనే చెల్లించేందుకు వీలుగా ప్రచార వాహనం లో ప్రత్యేక మొబైల్ కౌంటర్ అందుబాటు లో ఉంటుందని పేర్కొన్నారు. మొబైల్ కౌంటర్ లో ఆస్తి పన్నులు చెల్లింపు అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# స్టేడియంల నిర్మాణం చేపట్టాలి

## నియోజకవర్గాన్ని తూర్పులో విలీనం చేయడం పట్ల కృతజ్ఞతలు... అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే వేగుళ్ళ...

**మండపేట (మనసులో మాట ) ఫిబ్రవరి 18..** మండపేట నియోజకవర్గంలోని మండపేట రాయవరం కపిలేశ్వరపురంలో ఇండోర్ ఔట్ డోర్ స్టేడియంలను ఏర్పాటు చేసి క్రీడాభివృద్ధి చేయాలని మండపేట నియోజకవర్గ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. శాసనసభ సమావేశాల్లో ఆయన బుధవారం మాట్లాడారు.తన గళాన్ని వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మూడు లక్షల జనాభా తరుపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేసినందుకు నియోజవర్గం తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మహిళ సోదరీమణులు ఈ తరమే కాకుండా తరతరాలుగా దూరం వెళ్లకుండా అతి దగ్గరలో రాజమహేంద్రవరం కేంద్రంలోని తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేయడంతో ముఖ్యమంత్రికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని ఇదే విషయాన్ని ప్రస్తావించాలని మహిళలు కోరారని పేర్కొన్నారు. మండపేట నియోజవర్గంలో మూడు లక్షల జనాభా ఉన్నప్పటికీ విద్యార్థులు యువత, విద్యార్థులు, క్రీడాకారులు చిన్నారులు ఆడుకోవడానికి ఎటువంటి క్రీడా మైదానాలు లేవని పేర్కొన్నారు. స్టేడియం ఒకటి కూడా లేదని పేర్కొన్నారు. గతంలో టిడిపి అధికారంలో ఉండగా మండపేట పట్టణంలో ఏడిద రోడ్ లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో స్టేడియం నిర్మాణానికి రెండు కోట్లు మంజూరు చేశారన్నారు. టెండర్లు పిలిచి పనులు కూడా ఆరంభించారన్నారు.

2019లో అధికారం లోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం దీన్ని తుంగలో తొక్కిందని విమర్శించారు. ఇప్పుడు తిరిగి కూటమి ప్రభుత్వం రూ 30 లక్షలతో టెండర్ పిలిచినట్లు తెలిసిందన్నారు. కాగా ఈ రూ 30 లక్షలు సరిపోవన్నారు. సుమారు మూడు నాలుగు కోట్లు ఖర్చు అవుతుందని పేర్కొన్నారు. దీంతో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ప్రభుత్వానికి తమరు రుణం ఇవ్వండి అంటూ చలోక్తి విసిరారు. దీంతో సభలో నవ్వులు విరిసాయి. మండపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో పది ఎకరాల విస్తరణ ఉంటుందని అక్కడ ఇండోర్ ఔట్ డోర్ స్టేడియంలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. మండపేట మున్సిపాలిటీకి విశేష చరిత్ర ఉందని మున్సిపాలిటీగా 1959 లోనే ఏర్పాటు అయిందని వెల్లడించారు. రాయవరం మండలం కేంద్రంలో ఆరు ఎకరాల 98 సెంట్లు హైస్కూల్ ఉందని అక్కడ కూడా ఇన్ డోర్, ఔట్ డోర్ స్టేడియం లు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే కపిలేశ్వరపురం హైస్కూల్ లో కూడా ఇండోర్, ఔట్ డోర్ క్రీడా స్టేడియం లు నిర్మించాలని కోరారు. మండపేట పట్టణంలోని మునిసిపల్ కార్యాలయం ఎదురుగా పట్టణానికి నడిబొడ్డులో ఒక స్థలం ఉందని అక్కడ ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరారు. ముఖ్యంగా ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్య ఇస్తున్న క్రమంలో మండపేట నియోజవర్గంలో స్టేడియంలో నిర్మించాలని ఆయన కోరారు.

# మొరాయించిన టూరిజం బోటు...

## సురక్షితంగా ఒడ్డుకు చేరిన పర్యాటకులు




**తాళ్లరేవు (మనసులో మాట) ఫిబ్రవరి 18:** ప్రముఖ పర్యాటక ప్రదేశమైన కోరింగా అభయారణ్యంలో టూరిజం బోటు మొరాయించింది. దీంతో బోటులో ప్రయాణిస్తున్న 15 మంది పర్యాటకులు ఆందోళనకు గురయ్యారు. అభయారణ్యం నుంచి బోటు షికారు చేసేందుకు వెళ్లిన బోటుకు మత్స్యకారుల వలలు తగలడంతో మొరాయించి మొండికేసింది. ఈ నేపథ్యంలో బోటులో ప్రయాణిస్తున్న పర్యాటకులు ఆందోళనకు గురయ్యారు. సిబ్బంది హుటాహుటిన ఫారెస్ట్ రేంజర్ ఎస్-ఎస్ఆర్ వరప్రసాద్కు సమాచారం అందించారు. ఆయన ఆదేశాలతో సిబ్బంది స్పీడ్ బోట్లలో వెళ్లి పర్యాటకులను సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. కాగా గోదావరిలో బోటు నిలిచిపోవడంతో ఒకింత భయబ్రాంతులకు గురైనట్లు పర్యాటకులు వాపోయారు. ఎట్టకేలకు సిబ్బంది ఎటువంటి ప్రమాదం జరక్కుండా ఒడ్డుకు చేర్చడంతో ఊపిరిపీల్చుకున్నారు. ఇటువంటి ఘటనలు సాధారణంగా జరుగుతాయని, భయపడాల్సింది ఏమీ లేదని ఫారెస్ట్ రేంజర్ వరప్రసాద్ విలేకర్లకు తెలిపారు. అన్ని భద్రతా చర్యలు చేపట్టిన తరువాతే బోటు షికారుకు తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు.

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సజావుగా జరిగేలా

# అధికారులు తగిన చర్యలు తీసుకోండి

## - జిల్లా రెవెన్యూ అధికారి టీ. తిప్పే నాయక్





**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 18..** మార్చి 16నుంచి ఏప్రిల్ 01 వరకు జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జిల్లాలో సజావుగా జరిగేలా అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి టీ.తిప్పేనాయక్ అధికారులను ఆదేశించారు.

బుధవారం కలెక్టరేట్‌లో రెగ్యులర్ పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలతో పాటు ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం పదోవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై డీఆర్వో తిప్పేనాయక్..రెవెన్యూ, పాఠశాల విద్య, ఓపెన్ స్కూల్ సొసైటీ, పోస్టల్, జిల్లా పరిషత్, పోలీస్, రవాణా, విద్యుత్, వైద్య ఆరోగ్యం, ఆర్టీసీ, పంచాయతీ, మునిసిపల్ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. పరీక్ష కేంద్రాలు, పరీక్ష పత్రాల స్టోరేజ్ పాయింట్లు, పోలీస్ బందోబస్తు, వైద్య శిబిరాలు, ఆర్టీసీ బస్సుల ఏర్పాటు, వివిధ శాఖల మధ్య సమన్వయం తదితర అంశాలపై ఈ సందర్భంగా ఆయన అధికారులతో చర్చించారు.

ఈ సందర్భంగా డీఆర్వో తిప్పే నాయక్ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలకు సంబంధించి 2026 మార్చి నెల 16నుంచి ఏప్రిల్ 01వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయన్నారు. ఈ పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు జరిగుతాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 145 పరీక్ష కేంద్రాల్లో 28,921మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. ప్రశ్నాపత్రాలు స్టోరేజ్ నిమిత్తం 25 పాయింట్లు ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా మార్చి 16 నుంచి 28 వరకు ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో మార్చి 02 నుంచి 13 వరకు ఓపెన్ ఇంటర్మీడియట్, మార్చి 16 నుంచి, 28 వరకు ఓపెన్ టెన్త్ పరీక్షలు జరగనున్నాయని డీఆర్వో తెలిపారు. జిల్లాలో ఈ పరీక్షలు అన్ని సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. రెగ్యులర్ పదో తరగతి పరీక్షలతో పాటు ఓపెన్ ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం పూట నిర్వహించడం జరుగుతుందన్నారు. ఓపెన్ ఎస్ఎస్ఏసీ పరీక్షలకు 2,189 విద్యార్థులకు 17 పరీక్ష కేంద్రాలు, ఇంటర్మీడియట్ పరీక్షలకు 6,422 మంది విద్యార్థులకు 22 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసేమన్నారు. స్టోరేజ్ కేంద్రాల నుంచి పరీక్ష పత్రాలను సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేర్చడం దగ్గర నుంచి జవాబు పత్రాలను తిరిగి పోస్ట్ ఆఫీస్ కు పంపేవరకు ప్రతి విషయంలోనూ వివిధ శాఖల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాసేందుకు వీలుగా ఫర్నిచర్, తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకొని, పరీక్ష అనంతరం తిరిగి ఇళ్లకు చేరుకునేలా ఏపీఎస్ఆర్టీసీ బస్సు సర్వీసులు నడపాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు, పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని వైద్య ఆరోగ్యం, పంచాయితీ శాఖల అధికారులను ఆదేశించారు. బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 163, బందోబస్తు ఏర్పాటు, భద్రతా చర్యల విషయంలో పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి పీ.రమేష్, డీటీసీ కె.శ్రీధర్, డిప్యూటీ డీఎంహెచ్ఓ.డా.ఎస్.చలమయ్య, ఎస్బీ డీఎస్పీ సత్యనారాయణ, జెడ్పీ ఏవో ఎం.బుజ్జిబాబు; పోస్టల్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ పీవీ.రమణ మూర్తి, పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ ఎస్.రమామణి, డీసీఈబీ సెక్రటరీ ఎం.వెంకటరావు, కాకినాడ డీవైఈవో కెవీవీ.సత్యనారాయణ ఓపెన్ స్కూల్ సొసైటీ అధికారులు, ఇతర అధికారులు తదితరులు హాజరయ్యారు.

# ఘనంగా మహా సౌరయాగ పూర్ణాహుతి



**అమలాపురం (మనసులోమాట) ఫిబ్రవరి 18:** ఉప్పలగుప్తం మండలం విలసవిల్లి గ్రామంలో శ్రీరామ మందిరం నందు మాఘమాసం సందర్భంగా నిర్వహిస్తున్న నక్షత్ర నవగ్రహపూర్వక మహాసౌరయాగం బుధవారం పూర్ణాహుతి యాగంతో ఘనంగా ముగిసింది. బ్రహ్మశ్రీ మున్నంగి రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఋత్విక బృందం చే పూర్ణాహుతి ఘనంగా వైభవంగా నిర్వహించినారు. అనంతరం సూర్య నారాయణ మూర్తి కల్యాణం అత్యంత రమణీయంగా నిర్వహించినారు. కల్యాణం అనంతరం జ్యోతీశ్వరరెడ్డి, గిరిజ దంపతుల ఆర్థిక సహాయం తో అఖండ అన్నసమారాధన నిర్వహించినారు. నేటి పూర్ణాహుతి కి ప్రత్యేక అతిథిగా తోట పృద్వీరాజ్ ర్యాలి పెరుమాళ్ళ స్వామి తదితరులు హాజరుకాగా విశిష్ట అతిథిగా శతాదిక వయో వృద్ద శతావదాని గరిమెళ్ళ విశ్వనాథం హాజరై , ఆయన పర్యవేక్షణలో బ్రహ్మశ్రీ మంగిపూడి చైతన్య, పుల్లాపంతుల పవన్ కుమార్, మణికంఠ శర్మ, భవానీ శంకర్ తదితరుల బ్రహ్మత్వంలో పూర్ణాహుతి, శ్రీ సూర్య కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. యాగకర్త దంపతులను శతావదానులు గరిమెళ్ళ విశ్వనాథం ఆశీర్వదించి యాగకర్త బ్రహ్మ శ్రీ మున్నంగి రామకృష్ణ శర్మ కృషిని, మహా సౌరయాగ విదానాన్ని ప్రశంసించారు. భక్తులు అత్యదికంగా హాజరై స్వామివారి తీర్థ ప్రసాదాలు అన్న ప్రసాదాలు స్వీకరించారు.

# జనసేన సభ్యత్వ అవగాహన కార్యక్రమం




**పిఠాపురం, (మనసులో మాట) ఫిబ్రవరి 18:** జనసేన పార్టీ సభ్యత్వ నమోదుపై పార్టీ శ్రేణుల్లో అవగాహన కల్పించేందుకు పిఠాపురం మండలం కుమారపురం గ్రామంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షుడు వెన్న జగదీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెన్న జగదీష్ మాట్లాడుతూ.. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సభ్యత్వ అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించడం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జనసైనికుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందన్నారు. ప్రతి కార్యకర్త బాధ్యతగా సభ్యత్వ నమోదును ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ సభ్యత్వం ఇన్సూరెన్స్ భరోసాతో కార్యకర్తల కుటుంబానికి పూర్తి ఆర్థిక భద్రత కల్పిస్తుంది అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వీర మహిళ డాక్టర్ బుర్ర దివ్యరాజ్ మాట్లాడుతూ.. జనసైనికుల ఆశయాలకు అనుగుణంగా పార్టీ సభ్యత్వంలో మూడు విభాగాలను (ఉద్యమి, సాధకుడు, ప్రదాత) ప్రవేశపెట్టడం హర్షణీయమన్నారు. పార్టీ సిద్ధాంతాలను అర్థం చేసుకుని క్షేత్రస్థాయిలో పని చేసేవారు ఉద్యమిగా, కార్యకర్తలను సమన్వయం చేస్తూ పార్టీని ముందుకు నడిపేవారు సాధకుడిగా , పార్టీ ఆశయాల సాధనకు చేతనైన సహాయాన్ని అందించేవారు ప్రదాతగా , జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన ఈ నూతన విధానం పార్టీ బలోపేతానికి ఎంతో దోహదపడుతుందని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు నిమ్మన దుర్గ బాబు, బీసీ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకె జగదీష్, జనసేన నాయకులు కారపురెడ్డి వెంకటేష్, తోలేటి శిరీష, గంజి గోవిందరాజు, వాకపల్లి సూర్య ప్రకాష్, రామిశెట్టి సూరిబాబు,నాలం నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

# నల్ల బ్యాడ్జీలతో వినూత్న నిరసన



**పిఠాపురం (మనసులో మాట )ఫిబ్రవరి 18..** రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం పిలుపు మేరకు పిఠాపురం పట్టణంలో వీఆర్వోలు, వీఆర్ఏలు సర్వేయర్లు తమ నిరసన గళాన్ని వినిపించారు. ఈ నెల 16 నుంచి 19వ తేదీ వరకు దశలవారీగా చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా, బుధవారం పిఠాపురం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉద్యోగులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రచార కార్యదర్శి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గౌరవ అధ్యక్షులు బాపూజీ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో వీఆర్వోలు, వీఆర్ఏలు, సర్వేయర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మితిమీరిన పని ఒత్తిడి వల్ల ఉద్యోగులు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు తమ పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు.

జాయింట్ సెక్రెటరీ మల్లేష్, కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ మాట్లాడుతూ.. రెవెన్యూ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న తమ పట్ల ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించడం తగదన్నారు. పిఠాపురం గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షులు బి. సూర్యప్రకాశరావు, గౌరవ అధ్యక్షులు సత్తిబాబు, కామేశ్వరరావు, యారిష్ కుమార్, మండల సర్వేయర్ల అధ్యక్షులు జె.వి. ప్రసాద్, గ్రామ రెవెన్యూ సహాయకులు అప్పలస్వామి తదితరుల ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.

ఈ కార్యక్రమంలో పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని పలువురు రెవెన్యూ ఉద్యోగులు పాల్గొని తమ సమస్యలపై నినాదాలు చేశారు. ప్రభుత్వ స్పందనను బట్టి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని నాయకులు తెలిపారు.



# వరికి శస్యరక్షణ ఇండోఫిల్ పురుగుమందులు

**అయినవిల్లి ( మనసులో మాట) ఫిబ్రవరి 18 :** ప్రస్తుతం వరి నాట్లు దుబ్బు దశలో ఉన్నందున వాటికి శిలీంద్ర కీటకాలతో వరిదుబ్బు ఎదుగుదల తగ్గి పసుపు రంగులో మారుతుందని దీని నివారణకు ఇండో ఫీల్ కంపెనీకి చెందిన స్ప్రింట్, ఓ78 మందు వాడాలని కంపెనీ అధికారులు రైతులకు సూచించారు. బుధవారం అయినవిల్లి మండలం అయినవిల్లి లో కొత్త కృష్ణ పొలం వద్ద రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వ్యాధులు నివారణ అధికారి సింధు మాట్లాడుతూ రైతులకు నాణ్య మైన పురుగుమందులు తక్కువ ధరకు ఇండో ఫీల్ కంపెనీ వారు అందిస్తున్నారన్నారు. ప్రస్తుతం వరికి ఆశిస్తున్న తెగులకు స్ప్రింట్ జెడ్ 7 మందులు ద్వారా శిలీంద్ర కీటకాలు నశించి వరికి శశ్య రక్షణ కలుగుతుందన్నారు. కంపెనీ సిబ్బంది సతీష్ మణికుమార్ లక్ష్మణ్ తో పాటు రైతులు పాల్గొన్నారు.

# జిల్లాలో జరుగుతున్న రీ సర్వే వేగవంతంగా పారదర్శకంగా చేయండి

## - అధికారులను ఆదేశించిన జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 18..** జిల్లాలో జరుగుతున్న రీ సర్వే పనులు వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. బుధవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలో జరుగుతున్న 4వ దశ రీ సర్వే పనుల పురోగతిపై ఆయన రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్లు, మండల సర్వేయర్లు, గ్రామ సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న రీసర్వే నాలుగో దశ రీసర్వే పెద్దాపురం డివిజన్లోని 11 మండలాల్లో 24 గ్రామాల్లో జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు 10 గ్రామాల్లో గ్రౌండ్ ట్రూతింగ్ పనులు పూర్తి చేయడం జరుగు తుందన్నారు. ఈ రీసర్వే ప్రక్రియను గ్రామాల్లోఎటువంటి అవకతవకలుకు ఆస్కారం లేకుండా అత్యంత పారదర్శకంగా నిర్వహించాలన్నారు. సోమవారం నిర్వహిస్తున్న రెవిన్యూ క్లినిక్ కార్యక్రమంలో సర్వే నంబర్లకు సంబంధించిన అర్జీలు నమోదు కాకుండా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జాయింట్ ల్యాండ్ పార్సిల్ నెంబర్ల భూములు త్వరితగతిన సర్వే చేసి వ్యక్తిగత ల్యాండ్ పార్సిల్ భూములు చేయాలని ఆయన ఆదేశించారు. మండల స్థాయిలోని డిప్యూటీ తహసీల్దార్మలు, గ్రామ రెవెన్యూ అధికారులు జాయింట్ ల్యాండ్ పార్సిల్ నెంబర్లు భూముల రైతులు సర్వేకు హాజరయ్యేటట్లు శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సర్వే భూ రికార్డుల అధికారి కే శ్రీనివాసు, ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే అధికారులు, డిప్యూటీ ఇన్స్పెక్టర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఉద్యోగుల నిరసన..



**పిఠాపురం (మనసులో మాట) ఫిబ్రవరి 18:** సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ జేఏసీ పిలుపుమేరకు బుధవారం కాకినాడ జిల్లా పిఠాపురం డిసిసి బ్యాంకు వద్ద డిసిసిబి బ్రాంచ్ పరిధిలోని రాయవరం, పిఠాపురం, కొడవలి సహా మొత్తం 8 సొసైటీల సీఈఓ లు సిబ్బంది నిరసన వ్యక్తం చేసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చి సభ్యులకు రావలసిన రాయితీలను వెంటనే ప్రభుత్వం చెల్లించాలని నిరసన ఆందోళనలు చేశారు. ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62 సంవత్సరాల కి పెంచాలని, జీఓ నెంబరు36 వెంటనే అమలు కె సి హెచ్ ఆర్ పాలసీ ప్రకారం జీతాలు పెంచాలని, 2019 తరువాత నియమించిన సిబ్బందిను పర్మినెంట్ చేసి. 2019.2024 వేతన సవరణ అమలు చేయాలని, గ్రాట్యుటీ చట్టప్రకారం అమలు చేసి లాభనష్టాలతో సంబంధం లేకుండా జీతాలు చెల్లించి సభ్యులకు రావాల్సిన వడ్డీ రాయితీలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ నిరసనకార్యక్రమానికి రైతులు, సహకార సంఘ ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి



**పిఠాపురం, (మనసులో మాట) ఫిబ్రవరి 18 :** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సిహెచ్. లక్ష్మి ఆదేశాల మేరకు, పిఠాపురం ఐసిడిఎస్ సిడిపిఓ దుర్గాదేవి ఆధ్వర్యంలో 'బాల్య వివాహ ముక్త భారత్' 100 రోజుల ప్రత్యేక క్యాంపెయిన్ బుధవారం గొల్లప్రోలు మండలం తాటిపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ దుర్గారాణి విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ.. చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ముఖ్యంగా పోక్సో చట్టం, బాలికల అక్రమ రవాణా నిరోధక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం. దేవకుమారి మాట్లాడుతూ బాల్య వివాహాల నివారణలో సమాజం పాత్ర కీలకమని పేర్కొన్నారు. అనంతరం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా విద్యార్థులు, పాఠశాల సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

# తెలంగాణ

హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ | నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం

గురువారం 19 ఫిబ్రవరి 2026



# కోరుట్లలో 'బుర్ఖా' రీల్స్ పిచ్చి



**కోరుట్ల, ఫిబ్రవరి 18:** సోషల్ మీడియా 'రీల్స్' పిచ్చి యువతను ఏ స్థాయికి తీసుకెళ్తుందో చెప్పడానికి కోరుట్లలో జరిగిన తాజా సంఘటనే నిదర్శనం. బుర్ఖా ధరించి, మహిళా ప్రయాణికుల మధ్య కూర్చుని గందరగోళం సృష్టించిన ఓ యువకుడు.. చివరకు పోలీసులకు చిక్కి 'న్యూసెన్స్' కేసులో బుక్కయ్యాడు. వివరాల్లోకి వెళితే.. జగిత్యాల జిల్లా కోరుట్ల కొత్త బస్టాండ్‌లో బుధవారం ఒక వ్యక్తి బుర్ఖా ధరించి మహిళల మధ్య కూర్చున్నాడు. అయితే, అతడి నడక, ప్రవర్తనలో అసహజత్వాన్ని గమనించిన తోటి ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బందికి అనుమానం కలిగింది. వెంటనే అతడిని అడ్డుకుని నిలదీయగా, పొంతన లేని సమాధానాలు చెప్పడంతో ఉద్రిక్తత నెలకొంది. చివరికి అతడు బుర్ఖా తొలగించగా, యువకుడని తేలడంతో అందరూ విస్తుపోయారు. ఎందుకు ఇలా చేశావని ప్రశ్నించగా.. "ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ కోసమే ఈ వేషం వేశాను" అని చెప్పడం గమనార్హం.

### నిందితుడు 'నుమన్'.. పోలీసుల సీరియస్ వార్నింగ్

సమాచారం అందుకున్న కోరుట్ల పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతడు కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామానికి చెందిన 'నుమన్' అని తేలింది. సోషల్ మీడియాలో లైకులు, షేర్ల కోసం ఇలాంటి పిచ్చి చేష్టలకు అలవాటు పడ్డాడని పోలీసులు గుర్తించారు. ప్రజల మధ్య భయాందోళనలు కలిగించినందుకు గానూ నుమన్‌పై 'న్యూసెన్స్' కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చిరంజీవి వెల్లడించారు. ఈ ఉదంతం కోరుట్లలో చర్చనీయాంశంగా మారింది.



# ధరణి దోపిడీపై ఉక్కుపాదం

- తీగలాగితే డొంక కదిలినట్లుగా ధరణి వ్యవహారం
- అక్రమాలపై కఠిన చర్యలు తప్పవు
- కోడ్ ఆడిట్‌కు ఆదేశాలు
- శాఖ మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, ఫిబ్రవరి 18:** తీగ లాగితే డొంక కదిలినట్లుగా ధరణి పోర్టల్ వ్యవహారం ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజల ఆస్తుల రక్షణకు నిర్మించవలసిన వ్యవస్థనే ఆనాటి ప్రభుత్వంలోని కొంతమంది ప్రముఖులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకున్నారని మండిపడ్డారు. ధరణి పోర్టల్ లోని లొసుగులను ఆసరాగా చేసుకొని స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలను కొల్లగొట్టిన సంఘటనపై ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరిపించ గా దిగ్భ్రాంతికరమైన అనేక కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. ఇది సాధారణ సాంకేతిక లోపం కా దని వ్యవస్థాగతంగా సృష్టించిన లోపాల ఫలితమని స్ప ష్టం చేశారు. సచివాలయంలోని తన కార్యాలయంలో ఉన్నతస్థాయి కమిటీతో బుధవారం మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆనాడు ధరణి పోర్టల్ సెక్యూరిటీ ఆడిట్ చేసిన సమయంలో గుర్తించిన లోపాలను సరిదిద్దకుండానే అంతా సవ్యంగానే ఉన్నట్లుగా నివేదిక ఇచ్చారని అలాగే మానవ ప్రమేయంతో తప్పులు చేసే విధంగా పోర్టల్ ను రూపొందించారని , భూముల లావాదేవీలకు సంబంధించి అనుమానాస్పదంగా ఉన్న భూముల సమాచారం లభించకుండా లాగిన్‌లు డిలిట్ చేశారని, అత్యంత రహస్యంగా ఉండవలసిన లాగిన్ వివరాలు లేకుండా పోయాయని ఉన్నత స్థాయి కమిటీ విచారణలో ప్రాథమికంగా గుర్తించడం జరిగిందని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన భూలావాదేవీల సమాచారం లభించకుండా చేశారని ,ఫోరెన్సిక్ ఆడిట్‌లో కోడ్ ఆడిట్ నిర్వహించలేదన్న విషయం బహిర్గతమైందని, ఈ నేపథ్యంలో తక్షణమే ధరణి పోర్టల్ పై కోడ్ ఆడిట్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ధరణి పోర్టల్ నిర్వహణా బాధ్యతను టెర్రాసిస్ అనే విదేశీ సంస్థకు అప్పగించడం వల్లే సమస్యలు ఎదురవుతున్నాయని గుర్తించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి సూచనల మేరకు ధరణి లోపాలను అడ్డుపెట్టుకొని ప్రభుత్వానికి రావలసిన స్టాంప్‌డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలను కొల్లగొట్టిన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తా మని, తప్పుచేసినవారు ఎవరినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ప్రభుత్వానికి రావలసిన ప్రతిపైసాను వసూలు చేస్తామన్నారు. దీనిపై ఉన్నత స్థాయి కమిటీ ఇచ్చిన నివేదికను పరిగణనలోకి తీసుకొని భవిష్యత్తులో అలాంటి పొరపాట్లు జరగకుండా ఏ చిన్న లోపానికి తావులేకుండా అధికారుల ప్రమేయానికి ఆస్కారం లేకుండా ప్రజలకు ఫ్రెండ్లీగా ఉండేలా భూభారతి పోర్టల్ ను నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజల భూముల విషయంలో ఎటువంటి రాజీ పడబోమని, ధరణి పేరుతో జరిగిన ప్రతి అక్రమాన్ని వెలికితీస్తామని, సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల్లో నిర్వహించిన విధంగానే మిగిలిన జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# గ్రీన్ ఎనర్జీతోనే విప్లవం




## నెట్ జీరో స్టేట్‌గా తెలంగాణ

- అందుకే క్యూర్, ప్యూర్, రేర్ విభజన
- పట్టణాభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శం
- ముంబయి క్లైమెట్ వీక్ కాన్ఫరెన్స్‌లో సీఎం

**గ్రీన్ ఎనర్జీ ప్రపంచ పరిరక్షణకు లాభదాయకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణలో గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో గ్రీన్ ఎనర్జీకి తాము ప్రోత్సాహిస్తున్నట్టు వెల్లడించారు. తెలంగాణ 30 లక్షలకు పైగా పంప్‌సెట్‌లు, దాదాపు 50 లక్షల గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. ఈ శక్తిని బొగ్గు, సాంప్రదాయ ఇంధన వనరుల నుంచి సోలార్, గ్రీన్ ఎనర్జీ వైపు మార్చడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు.**

**ముంబై, ఫిబ్రవరి18:** కాలుష్య నియంత్రణ, రీసైక్లింగ్, స్థిర శక్తి ఉత్పత్తి పద్ధతులపై నిరంతరం పరిశోధనలు కొనసాగిస్తున్నామన్నారు. హైదరాబాద్‌ను 2034 నాటికి నెట్ జీరో నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. పట్టణాభివృద్ధిలో భాగంగా తాము కార్బన్ ఫుట్‌ప్రింట్ ఆడిట్ చేపట్టనున్న తొలి భారత నగరంగా హైదరాబాద్ నిలవబోతుందని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్)లో దాదాపు పరిశ్రమలు ఉండవని స్పష్టం చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'క్లైమేట్ వీక్' సద స్సులో రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. బాంద్రా కు ర్లా జియో కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం ఉదయం జ రిగిన ఈ సమావేశంలో దేశంలోని పట్టణాలు, నగరాభివృద్ధి, వాతావరణ మార్పులకు అనుగుణ మైన విధానాలపై ముఖ్యమంత్రి తెలంగాణ దృక్పథాన్ని వివరించారు. దేశ పట్టణాభివృద్ధికి సంబంధించిన సదస్సులో మాట్లాడడం తనకు సంతోషంగా ఉందన్నారు. 2047 లక్ష్యాన్ని అర్థం చేసుకోవాలంటే 1947 నుంచి భారత అభివృద్ధి ప్రయాణాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం తొలి నాలుగు దశాబ్దాల్లో దేశంలో ప్రధాన ప్రాధాన్యతలు విద్యా వ్యవస్థ, నీటిపారుదల రంగాలేనని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాథమిక పాఠశాలల నుంచి ఐఐటి, ఐఐఎం,ఐఐఎస్‌సి వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. విద్యుత్, సాగునీటికి భారీ ఆనకట్టలను నిర్మించి రైతుల పొలాలను నీటితో అనుసంధానించామని తెలిపారు. 1990 నాటికి భారత్ ఆహార కొరత నుంచి ఆహార భద్రత సాధించిందని చెప్పారు. దీంతో ప్రజల జీవిత కాలం పెరిగిందన్నారు. దేశంలోని ఇంజినీర్లు, వైద్యులు, శాస్త్రవేత్తలు ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమంగా గుర్తింపు పొందే విధంగా అభివృద్ధి సాధించిందని వివరించారు. 1991 నుంచి 2020 వరకు లిబరలైజేషన్, ప్రయివేటైజేషన్, గ్లోబలైజేషన్ సంస్కరణలతో భారత్ సేవా రంగంలో శక్తివంతమైన దేశంగా ఎదిగిందని సీఎం వివరించారు. టెలికాం , సాఫ్ట్ వేర్ విప్లవంతో పట్టణ మౌలిక సదుపాయాల విస్తరణ సాధ్యమైందని అన్నారు. భారత నిపుణులు సిలికాన్ వ్యాలీ వంటి ప్రపంచ కేంద్రాల్లో విజయాలు సాధించారని తెలిపారు. 1991 తర్వాత గ్లోబల్ సాఫ్ట్ వేర్, టెక్ సంస్థలు తమ బ్యాక్ ఆఫీస్ కార్యకలాపాలకు భారత్‌ను ఎంచుకున్నాయని అన్నారు. అందుకే ప్రపంచంలో అత్యధిక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు మన దేశంలో ఉన్నాయన్నారు. అయితే, ఈ టెక్ పురోగతిలో తయారీ రంగం ఎక్కువగా అవకాశాలు కోల్పోయినట్లు అభిప్రాయపడ్డారు. కోవిడ్ అనంతరం ప్రభుత్వాల దృష్టికోణం మారిందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం అభివృద్ధి వ్యూహంలో తయారీ రంగం, పర్యావరణ పరిరక్షణ, సుస్థిరత్వం కీలకంగా మారాయని అన్నారు. ఏ ఆర్థిక వ్యవస్థకైనా విద్యుత్ ఉత్పాదక వనరులే అసలైన కరెన్సీ అన్నారు. విద్యుత్ ఉత్పత్తి, వినియోగం అభివృద్ధికి కొలమానంగా నిలుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలను ప్రస్తావిస్తూ, రాష్ట్ర జీడీపీని 200 బిలియన్ డాలర్ల స్థాయి నుంచి 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడం లక్ష్యమని తెలిపారు. భవిష్యత్ అభివృద్ధికి ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, విద్య, నైపుణ్యాలు, వనరులు, ఉపాధి ప్రధాన స్తంభాలుగా నిలుస్తాయని అన్నారు. రాష్ట్ర వ్యూహాత్మక అభివృద్ధికి తెలంగాణను క్యూర్,ప్యూర్, రేర్ జోన్‌లుగా విభజించినట్లు ముఖ్యమంత్రి వివరించారు. హైదరాబాద్‌ను 160 కి.మీ. పొడవైన ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీగా ప్రకటించగా, 360 కి.మీ.ల రీజినల్ రింగ్ రోడ్ మధ్య ప్రాంతాన్ని ప్యూర్ జోన్‌గా రూపొందించి తయారీ రంగానికి నిర్దేశించినట్లు చెప్పారు. ఈ ప్రాంతాన్ని దేశంలోనే అతిపెద్ద తయారీ కేంద్రంగా అభివృద్ధి చేసి చైనా ప్లస్1కు ప్రత్యామ్నాయంగా తెలంగా ణను నిలబెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ తయారీ వృద్ధి గ్రీన్ ఎనర్జీ ఆధారంగా సాగుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ విద్యుత్ వినియోగంపై ముఖ్యమంత్రి గణాంకాలను వెల్లడించారు. రాష్ట్రం రోజుకు సగటున 16,610 మెగావాట్ల విద్యుత్ వినియోగిస్తోందని తెలిపారు. గత ఏడాది గరిష్ట డిమాండ్ 17,162 మెగావాట్లు నమోదైందని, ఈ ఏడాది అది 19,000 మెగావాట్లను దాటుతుందని అంచనాలున్నాయని వివరించారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంతో గరిష్ట డిమాండ్ 34,000 మెగావాట్లకు చేరుతుందని అంచనా వేశారు. రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తిలో సుమారు 24.8? లేదా దాదాపు 25? గ్రీన్ సోర్సుల నుంచే వస్తోందని తెలిపారు. దేవిధంగా, 360 కిలోమీటర్ల పొడవు గల రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం కొనసాగుతోందని, రీజినల్ రింగ్ రైల్వే ప్రణాళికలు అమలులో ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు.. ఓఆర్‌ఆర్, ట్రిప్ ఆర్ మధ్య ప్రాంతాన్ని ప్రధాన తయారీ జోన్‌గా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులు, ముఖ్యంగా డేటా సెంటర్లు, పరిశ్రమలు గ్రీన్ ఎనర్జీని కోరుకుంటున్నాయని తెలిపారు. తెలంగాణ ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న క్రమంలో వనరుల పెరుగుదలలో ప్రధాన భాగం గ్రీన్‌గా ఉండాలని తన సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ఃాతావరణ మార్పులు, కోవిడ్ ప్రభావాలను ప్రస్తావిస్తూ, ప్రస్తుత పరిస్థితిని క్లైమేట్ ఎమర్జెన్సీగా ముఖ్యమంత్రి అభివర్ణించారు. అభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి సృష్టి, ఉత్పత్తి , వినియోగం పెంపు కొనసాగుతూనే పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ మూడు జోన్‌లలో గ్రీన్ స్ట్రాటజీని అవలంబించిందని తెలిపారు. హైదరాబాద్ క్యూర్ ప్రాంతంలో ఎలక్ట్రిక్ వాహనాలపై పన్నులు తొలగించడంతో దేశంలో అత్యధికంగా ఇవిల స్వీకరణ పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణలోనే ఇవి తయారీ కోసం సంస్థలతో చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజా రవాణా వ్యవస్థను పర్యావరణహితంగా మార్చే దిశగా 2 లక్షలకుపైగా ఆటోరిక్షాలను రీట్రోఫిట్ చేస్తుండగా, 3,500 కంటే ఎక్కువ ఆర్టీసీ బస్సులను ఎలక్ట్రిక్ బస్సులుగా మారుస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ మెట్రోను ప్రస్తుత 71 కి.మీ. నుంచి 200 కి.మీ. పైగా విస్తరించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. పరిశ్రమలను కోర్ అర్బన్ ప్రాంతం నుంచి పెరి అర్బన్ జోన్‌లకు తరలిస్తున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో భాగంగా మూసీ నది పునరుద్ధరణ, సరస్సులు, చెరువుల సంరక్షణ, వాటర్ గ్రిడ్, వనరుల నిర్వహణ ప్రణాళికలను ముఖ్యమంత్రి వివరించారు. హైడ్రా రూపంలో పర్యావరణ రక్షణకు ప్రత్యేక పోలీసు దళాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హైదరాబాద్‌లో వాతావరణ ప్రమాదాలను తగ్గించి నగరాన్ని సురక్షితమైన, వేగంగా అభివృద్ధి చెందే నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. తెలంగాణను మొత్తం దేశానికి ఆదర్శంగా నిలబెట్టడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

# విద్య, ఆరోగ్యానికి బడ్జెట్‌లో పెద్దపీట

**హైదరాబాద్, ఫిబ్రవరి 18:** రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఆరోగ్య రంగాలకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని, ఈ రంగాల అభివృద్ధికి ఎన్ని నిధులైనా ఖర్చు చేసేందుకు వెనుకాడబోమని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అజారుద్దీన్‌లతో కలిసి మైనార్టీ, బీసీ సంక్షేమ, రహదారులు, నీటిపారుదల తదితర శాఖల ప్రీ-బడ్జెట్ ప్రతిపాదనలపై ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు. సమావేశంలో భాగంగా సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల నిర్వహణపై డిప్యూటీ సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. వసతి గృహాల భవనాల మరమ్మతులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, నిధుల విషయంలో ఎటువంటి జాప్యం ఉండదని హామీ ఇచ్చారు. విద్యార్థులు, బోధనా సిబ్బందికి బయోమెట్రిక్ విధానాన్ని విధిగా అమలు చేయాలని, దీనిని కంట్రోల్ రూమ్‌కు అనుసంధానించాలని సూచించారు. విద్యుత్ భారం తగ్గించుకోవడానికి హాస్టల్ భవనాలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని, తద్వారా



అదనపు ఆదాయం పొందే మార్గాలను అన్వేషించాలని అధికారులను ఆదేశించారు. అలాగే, జిల్లా స్థాయి అధికారులు క్రమం తప్పకుండా వసతి గృహాలను సందర్శించి, వీలైతే రాత్రిపూట అక్కడే బస చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా సుమారు లక్ష కోట్ల రూపాయలతో భారీ ఎత్తున రహదారుల నిర్మాణం చేపడుతున్నట్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ముఖ్యంగా రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి హడ్కో నుంచి రుణం తీసుకునే ప్రతిపాదనలకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. గ్రామీణ విద్యార్థులు పోటీ పరీక్షల కోసం హైదరాబాద్ వచ్చి ఇబ్బంది పడకుండా, ప్రతి నియోజకవర్గ కేంద్రంలో 'అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు' ఏర్పాటు చేస్తామన్నారు. ఇక్కడ అత్యుత్తమ ఉపాధ్యాయుల ద్వారా ఆన్‌లైన్ బోధన అందిస్తామని, ఇది దేశానికే మోడల్‌గా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీసీ, ఎస్సీ, మైనార్టీ సంక్షేమ శాఖలకు బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇస్తామని, డైట్, కాస్మెటిక్ ఛార్జీలను పెంచడంతో పాటు గ్రీన్ ఛానల్ ద్వారా నిధులను విడుదల చేస్తామని మంత్రులు తెలిపారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్న 'మహాలక్ష్మి' పథకాన్ని మరింత పటిష్టం చేస్తూ, త్వరలోనే లబ్ధిదారులకు ప్రత్యేక కార్డులు అందజేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. పంట మార్పిడిపై దృష్టి సారించి వరి స్థానంలో ఆయిల్ పామ్, పప్పు ధాన్యాల సాగును ప్రోత్సహించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. రాష్ట్రంలో సంవత్సరం పొడవునా సాంస్కృతిక కార్యక్రమాలు జరిగేలా చూడాలని సినిమాటోగ్రఫీ శాఖను డిప్యూటీ సీఎం ఆదేశించారు.

# కోర్టులకు బాంబు బెదిరింపుల కలకలం

### ఈమెయిల్ వెనుక విస్తుపోయే కారణాలు!

**రాబాద్, ఫిబ్రవరి 18:** తెలుగు రాష్ట్రాల్లోని నాంపల్లి, కరీంనగర్, రాజమహేంద్రవరం, అనంతపురం కోర్టులకు బుధవారం వచ్చిన బాంబు బెదిరింపు ఈమెయిల్స్ న్యాయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపాయి. మధ్యాహ్నం 12:05 గంటలకు కోర్టు ప్రాంగణాల్లో అమర్చిన ఆర్డీఎక్స్ ఐఈడీలు పేలుతాయన్న హెచ్చరికలతో పోలీసులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అయితే, ఈ బెదిరింపుల వెనుక తమిళనాడు పోలీసు విభాగంలో జరుగుతున్నట్లుగా ఆరోపిస్తున్న 'బానిస చాకిరి' అంశాలు ఉండటం ఇప్పుడు సంచలనంగా మారింది."కోర్టు ప్రాంగణాల్లో ఇప్పటికే మూడు ఐఈడీలను అమర్చాం.. క్యూబ్రాంచ్ సభ్యులు రిమోట్ కంట్రోల్ ట్రిగ్గర్లతో లోపలికి రాగానే అవి పేలిపోతాయి. ఒకవేళ అవి పేలకపోతే, శ్రీలంక ఈస్టర్ దాడుల తరహాలో ఆత్మాహుతి దాడులకు పాల్పడతాం" అంటూ అరుణ్ కుమార్, సున్నియా దాస్ ప్రసాద్ అనే మాజీ ఇన్‌స్పెక్టర్ల పేర్లతో ఈమెయిల్ వచ్చింది. వెంటనే రంగంలోకి దిగిన బాంబు స్క్వాడ్ కోర్టుల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి, ఎక్కడా పేలుడు పదార్థాలు లేవని నిర్ధారించడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.



# రాజేంద్రనగర్ లక్ష్మిగూడలో గజం రూ.51 వేలు

**హౌసింగ్ బోర్డు ఓపెన్ ప్లాట్ల విక్రయానికి మంచి స్పందన**

**హాట్ కేకుల్లా అమ్ముడైన 14 ప్లాట్లు**

**హౌసింగ్ బోర్డుకు రూ.14.75 కోట్ల ఆదాయం**

**హైదరాబాద్, ఫిబ్రవరి 18:** రాజేంద్రనగర్ మండలంలోని లక్ష్మిగూడలోని హౌసింగ్ బోర్డు ఓపెన్ ప్లాట్ల విక్రయానికి మంచి స్పందన లభించింది. ఇక్కడి 14 ప్లాట్లను బహిరంగ వేలం ద్వారా విక్రయించడానికి హౌసింగ్ బోర్డు ఈ నెల 2 వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేశారు. కాగా బుధవారం నాడు నిర్వహించిన వేలం పాటలో 49 మంది కొనుగోలుదారులు పాల్గొనగా ప్లాట్లన్నీ హాట్ కేకుల్లా అమ్ముడు పోయాయి. ఈ భూముల చదరపు గజానికి రూ. 32 వేల ను కనీస ధరగా నిర్ధారించగా, వేలం పాటలో గరిష్టంగా చదరపు గజం రూ.51 వేలకు కొనుగోలు చేశారని హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ విపి గౌతం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 14 ప్లాట్ల విక్రయాల ద్వారా హౌసింగ్ బోర్డుకు రూ.14.75 కోట్ల మేర ఆదాయం వచ్చిందని ఆయన వివరించారు. హౌసింగ్ బోర్డు సౌత్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహించిన ఈ భూముల విక్రయాల్లో అతి తక్కువగా చదరపు గజానికి రూ.36 వేల ధర పలకగా, సగటున చదరపు గజం భూమి రూ. 44,285 ధర పలికింది.

# దళితనాయకుడు బాల్క అరెస్టు దుర్మార్గం

**కాంగ్రెస్ అక్రమాలను ఎదరించినందుకు అరెస్టా?**

**మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు**



**హైదరాబాద్, ఫిబ్రవరి 18:** క్యాతనపల్లిలో కాంగ్రెస్ అప్రజాస్వామిక, అహంకార చర్యలను అడ్డుకున్నందుకు మాజీ శాసనసభ్యులు, దళిత నాయకుడు బాల్క సుమన్‌ను అరెస్టు చేసి నిర్బంధించడాన్ని మాజీ మంత్రి హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. క్యాతన్ పల్లిలో బీఆర్ఎస్ పార్టీకి పూర్తి మెజారిటీ వచ్చినా కూడా కాంగ్రెస్ పార్టీ పట్టపగలు ప్రజాస్వా మ్యాన్ని పరిహసించిన తీరు చూసి యావత్ తెలంగాణ అసహ్యించుకుంటున్నదని అన్నారు. అధికార బలం, పోలీసు బలం, ధన బలంతో చట్టాలను తుంగలో తొక్కడం కాంగ్రెస్ అరాచక వైఖరికి పరాకాష్ట అని దుయ్యబట్టారు. రాష్ట్రమంతా కాంగ్రెస్ మార్కు గూండాగిరి రాజ్యమేలుతున్నది. మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెస్ మురుగు రాజకీయాల వాసన కమ్ముకున్నది. హంగ్ వచ్చిన చోటల్లా ప్రతిపక్ష నాయకులను సంత భేరం చేస్తూ, కిడ్నాపులకు తెగబడుతూ ప్రజా తీర్పును కాలరాస్తున్న తీరుకు నిదర్శనాలు ఎన్నోనని అన్నారు. జనగాంలో దళిత మహిళా కౌన్సిలర్ బీఆర్ఎస్‌కు మద్దతుగా చెయ్యి ఎత్తితే రిటర్నింగ్ ఆఫీసర్ సాక్షిగా కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిని సమాజం కళ్లారా చూసిందని వెల్లడించారు. తమ కళ్ళెదుట ఒక దళిత మహిళా నాయకురాలిపై కాంగ్రెస్ నాయకులు దాడికి తెగబడితే అధికారులు, పోలీసులు కళ్లప్పగించి చోద్యం చూశారే తప్ప అడ్డుకోలేదని అన్నారు. ఒక్క క్యాతనపల్లే కాదు తొర్రూరు, జనగాం, ఇబ్రహీంపట్నం, జహీరాబాద్ సహా హంగ్ వచ్చిన ప్రతి చోటా ప్రజా తీర్పును గౌరవించకుండా చైర్మన్ పీఠాలను అడ్డదారుల్లో దక్కించుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో భూములను కబ్జా చేసినట్లే, రాజకీయ పీఠాలను కూడా కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. బాల్క సుమన్ ను భేషరతుగా విడుదల చేయాలని, ప్రజాస్వామిక వాతావరణంలో క్యాతన్ పల్లి చైర్మన్ ఎన్నిక జరిగేలా బాధ్యత వహించాలని ఎన్నికల కమిషన్ ను డిమాండ్ చేశారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

**బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 18:** హైదరాబాద్ జిల్లాలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలోని తన ఛాంబర్ నందు రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక, రెండు పడకల గదుల ఇండ్లపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల ఇళ్ల మంజూరీలో పారదర్శకతగా వ్యవహరిస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి అందించటమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఎల్ వన్ కింద 4800 మంది అర్హులైన ఇళ్ల స్థలాలు ఉన్న పేదలకు రెండు పడకల గదుల ఇల్లు నిర్మించుటకై నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. అలాగే ఎల్ టు (ఒ2) కింద హైదరాబాద్ జిల్లాలో నాలుగు లక్షల ఇరవై రెండు వేలకు పైగా దరఖాస్తులు వివిధ నియోజకవర్గాల నుండి పేద ప్రజలు అందజేశారని మంత్రి వివరించారు. హైదరాబాద్ మహానగరంలో స్థలాలు సేకరించి జీ ప్లస్ 5-10 వరకు ఇందిరమ్మ ఇల్లు చేపట్టే ఆలోచనలో ప్రభుత్వం ఉందని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, పిడి హౌసింగ్ అశోక్ చక్రవర్తి, ఆర్డీవోలు రామకృష్ణ, సాయిరాం హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్పోర్ట్స్ మీట్ షురూ

- క్రీడా జ్యోతిని వెలిగించిన డీజీపీ శివధర్ రెడ్డి
- 33 జిల్లాల నుండి 2,532 మంది క్రీడాకారుల భాగస్వామ్యం
- నిత్యం విధుల్లో బిజీగా ఉండే పోలీసులకు క్రీడలు నూతనోత్సాహాన్నిస్తాయి: డీజీపీ



**హైదరాబాద్, ఫిబ్రవరి 18:** తెలంగాణ పోలీస్ విభాగం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న '4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2026' బుధవారం సైబరాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో అట్టహాసంగా ప్రారంభమైంది. రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ అందించిన క్రీడా జ్యోతిని డీజీపీ వెలిగించి, పోలీస్ లాంఛనాల మధ్య గాలిలోకి బెలూన్లు ఎగురవేసి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మైదానమంతా 'జయ జయహే తెలంగాణ' గీతంతో మారుమోగింది. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు నిత్యం ఒత్తిడితో కూడిన విధులు నిర్వర్తిస్తుంటారని, అటువంటి వారికి క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, నూతనోత్సాహాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన గ్లోబల్ సమ్మిట్, అంతర్జాతీయ ఫుట్‌బాల్ మ్యాచ్‌లు, సమ్మక్క-సారక్క జాతర మరియు స్థానిక సంస్థల ఎన్నికల బందోబస్తును అత్యంత నిబద్ధతతో పూర్తి చేసిన పోలీస్ యంత్రాంగాన్ని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. విధుల్లో ఎంత బిజీగా ఉన్నప్పటికీ, సిబ్బంది క్రీడల్లో పాల్గొనడం వారిలో ఐక్యతను పెంపొందిస్తుందన్నారు. క్రీడలు కేవలం శారీరక ధృఢత్వానికే కాకుండా నాయకత్వ లక్షణాలు, టీమ్ స్పిరిట్, ఐకమత్యాన్ని పెంపొందించడానికి తోడ్పడతాయని డీజీపీ అన్నారు. క్రీడల్లో పతకాలు సాధించడం కంటే కొత్త స్నేహితులను సంపాదించుకోవడం గొప్ప విషయమని, గెలుపోటముల కంటే క్రీడాస్ఫూర్తి ముఖ్యమని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా పోలీస్ విభాగంలో మహిళల ప్రాతినిధ్యం పెరగాలని, ప్రతిభతో పాటు నాయకత్వ బాధ్యతల్లో వారు ముందుండాలని ఆకాంక్షించారు. 33 జిల్లాల నుండి మొత్తం 2,532 మంది క్రీడాకారులు పాల్గొంటున్న ఈ సంబరాల్లో ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో కూడిన క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు.

# గ్లోబల్ లైఫ్ సైన్సెస్ పవర్‌హౌస్‌గా తెలంగాణ

- 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్యం దిశగా 'తెలంగాణ రైజింగ్ 2047' ప్రణాళిక
- రెండేళ్లలో రూ. 73,360 కోట్ల పెట్టుబడులు.. లక్ష కొత్త ఉద్యోగాల సృష్టి
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం




**హైదరాబాద్, ఫిబ్రవరి 18:** తెలంగాణను ప్రపంచ స్థాయి లైఫ్ సైన్సెస్ కేంద్రంగా మార్చడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. బుధవారం హైటెక్స్‌లో జరిగిన 'బయో ఏషియా 2026' సదస్సు ముగింపు వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌ను ప్రపంచ వేదికపై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 2047 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలనే లక్ష్య సాధనలో లైఫ్ సైన్సెస్ రంగం అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని వెల్లడించారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. గత రెండేళ్లలోనే ఈ రంగంలో రూ. 73,360 కోట్ల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, లక్ష మందికి పైగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించామని ఆయన గర్వంగా ప్రకటించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 2,000కు పైగా లైఫ్ సైన్సెస్ సంస్థలు ఉన్నాయని, దేశీయ ఫార్మా ఉత్పత్తుల్లో మూడో వంతు, ఎగుమతుల్లో ఐదో వంతు వాటా తెలంగాణ నుంచే ఉండటం మన ఘనతని మంత్రి పేర్కొన్నారు. ఈ ఏడాది సదస్సులో సనోఫీ, ఒపెల్లా, వ్యాక్సిండో యానిమల్ హెల్త్ వంటి గ్లోబల్ దిగ్గజాలు రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రావడం శుభపరిణామన్నారు. భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేందుకు వీలుగా.. జీనోమ్ వ్యాలీ విస్తరణ, ఫార్మా విలేజెస్ ఏర్పాటు, నెక్స్ట్-జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ వంటి విప్లవాత్మక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సదస్సులో భాగంగా 50కి పైగా దేశాల నుంచి వచ్చిన 4,394 మంది ప్రతినిధులు, ఫార్చ్యూన్ 500 కంపెనీల ప్రతినిధులతో నిర్వహించిన 4వేల బిజినెస్ (బీ2బీ) సమావేశాలు తెలంగాణ బ్రాండ్‌ను మరింత బలోపేతం చేశాయని శ్రీధర్ బాబు వివరించారు. లైఫ్ సైన్సెస్ రంగాన్ని కేవలం వ్యాపారంగా కాకుండా ఒక సామాజిక బాధ్యతగా తమ ప్రభుత్వం భావిస్తోందని, పెట్టుబడిదారులందరూ 'రైజింగ్ తెలంగాణ'లో భాగస్వాములు కావాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# ఇబ్రహీంపట్నం చైర్మన్ ఎన్నికకు లైన్ క్లియర్

- స్టే ఎత్తివేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ
- కిడ్నాపైన కౌన్సిలర్ యాదగిరి హాజరు
- స్టేట్‌మెంట్ రికార్డు చేసుకున్న కోర్టు



**హైదరాబాద్, ఫిబ్రవరి 18:** ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు లైన్ క్లియర్ అయ్యింది. మున్సిపల్ ఎన్నికపై గతంలో ఉన్న స్టేను తెలంగాణ హైకోర్టు ఎత్తివేసింది. ఈసీ, కలెక్టర్ తుది నిర్ణయం తీసుకోవాలని న్యాయస్థానం ఆదేశించింది. ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ ఎన్నికపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ ఎన్నికపై రెండు రోజుల క్రితమే హైకోర్టు స్టే విధించగా.. దాన్ని ఎత్తివేస్తూ న్యాయస్థానం నిర్ణయం తీసుకుంది. మరోవైపు ఇబ్రహీంపట్నం 19వ వార్డు కౌన్సిలర్ ఆకుల యాదగిరి మిస్సింగ్‌పై హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ జరుగగా.. యాదగిరిని కోర్టు ముందు హాజరుపర్చారు ఇబ్రహీపట్నం పోలీసులు. అతడి స్టేట్‌మెంట్‌ను న్యాయస్థానం రికార్డ్ చేసింది. బీఆర్ఎస్ నేతలు తనను బలవంతంగా చీరాలకు తీసుకెళ్లి రిసార్ట్‌లో బంధించారని, ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు దాదాపు 12 గంటల పాటు హైదరాబాద్ మొత్తం తిప్పి చీరాలకు తీసుకెళ్లారని యాదగిరి స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈ క్రమంలో ఇబ్రహీంపట్నం పంచాయితీ తెలంగాణ హైకోర్టుకు చేరింది. కోర్టు ఆదేశాలతో ఇబ్రహీంపట్నం 19వ వార్డు కౌన్సిలర్ ఆకుల యాదగిరిని హైకోర్టులో హాజరుపరిచారు పోలీసులు. ఆకుల యాదగిరి కనిపించడం లేదని కుటుంబసభ్యులు.. హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. యాదగిరిని హైకోర్టు ముందు హాజరుపరచాలని రెండు రోజులు క్రితం న్యాయస్థానం ఆదేశించింది. బుధవారం కౌన్సిలర్ యాదగిరిని కోర్టులో హాజరుపర్చారు పోలీసులు. దీంతో హైకోర్టు ముందు యాదగిరి స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఫలితాలు వెల్లడైన తర్వాత 12 గంటలపాటు హైదరాబాద్‌లో తిప్పారని.. బలవంతంగా తనను చీరాల తీసుకెళ్లారని చెప్పారు యాదగిరి. రెండు రోజులపాటు చీరాలలోని రిసార్ట్‌లో ఉంచారని తెలిపారు. హైకోర్టు ఉత్తర్వులతో నిన్న కౌన్సిల్ మీటింగ్‌కు హాజరైనట్లు ఆకుల యాదగిరి.. కోర్టుకు తెలియజేశారు. అతని స్టేట్‌మెంట్ పూర్తి అయిన తర్వాత హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఇబ్రహీంపట్నం చైర్మన్ ఎన్నికపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. రోవైపు క్యాంపు పేరుతో తన భర్తను కిడ్నాప్ చేశారని ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఆకుల యాదగిరి భార్య వసంత ఫిర్యాదు చేశారు. దీంతో యాదగిరి మిస్సింగ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఐపీసీ 363 కింద కిడ్నాప్ కేసు నమోదు చేసిన పోలీసులు.. విచారణ చేపట్టారు. ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, అతని తనయుడు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డిపై ఆకుల యాదగిరి భార్య అనుమానాలు వ్యక్తం చేశారు. స్టే ఎత్తివేయడంతో ఇక ఎన్నికకు లైన్ క్లియర్ అయ్యింది.



# రంజాన్ మత సామరస్యానికి ప్రతీక

**శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్,ఫిబ్రవరి18:** పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర మాసంలో ముస్లింలు ఆచరించే ఉపవాస దీక్షలు, ప్రార్థనలు ఆధ్యాత్మికతను పెంపొందించడంతో పాటు క్రమశిక్షణను పెంచుతాయన్నారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని సీఎం అన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ మాసం సంతోషంగా జరుపుకొని, అల్లా దీవెనలు పొందాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

# ఎంపీపై ఆరోపణలు నిరాధారం

- సిద్దిపేట జిల్లా బీజేపీ అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజు
- శిఖండి రాజకీయాలు మానుకోవాలని బీజేపీ డిమాండ్
- కోట మైసమ్మ సాక్షిగా ప్రమాణానికి సిద్ధమా?
- ఆధారాలు లేకపోతే బహిరంగ క్షమాపణ చెప్పాలని హెచ్చరిక



**గజ్వేల్, ఫిబ్రవరి 18 (మనసులో మాట):**

మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావుపై చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని సిద్దిపేట జిల్లా బీజేపీ అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజు, గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్ ఘాటుగా విమర్శించారు. గజ్వేల్ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. వంటేరు ప్రతాప్ రెడ్డి తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. ఎంపీ రఘునందన్ రావు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. తూప్రాన్ మున్సిపాలిటీలో గెలిచిన ముగ్గురు బీజేపీ కౌన్సిలర్లను ఒక్కొక్కరిని కోటి రూపాయలకు కొనుగోలు చేశారన్న ఆరోపణలు కేవలం కల్పితమని స్పష్టం చేశారు. తమ వర్గానికి చెందిన అభ్యర్థి మున్సిపల్ చైర్మన్ కాలేదనే అక్కసుతోనే ప్రతాప్ రెడ్డి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో తెలుగుదేశం పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరినప్పుడు జరిగిన వ్యవహారాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. గజ్వేల్‌లో కేసీఆర్ ఓటమి కోసం జరిగిన డబ్బు సంచుల రాజకీయాలపై ముందుగా చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు.

## ప్రమాణానికి సిద్ధమా?

హరీష్ రావు డబ్బులు ఇస్తానన్న వ్యాఖ్యలపై కోట మైసమ్మ ఆలయం వద్ద ప్రమాణం చేయడానికి సిద్ధమా అని వారు సవాల్ విసిరారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో ఫామ్‌హౌస్‌ల నుంచి డబ్బు సంచులు తెచ్చి అభ్యర్థులకు పంపిణీ చేశారన్న అంశంపై సమాధానం చెప్పాలన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో సాగుతున్న అమ్ముడుపోయే సంస్కృతిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.

## క్షమాపణ చెప్పాల్సిందే

ఆరోపణలకు సంబంధించి ఆధారాలు ఉంటే బయట పెట్టాలని, లేకపోతే ఎంపీకి బహిరంగ క్షమాపణ చెప్పాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. ప్రతాప్ రెడ్డి ఇప్పటికైనా శిఖండి రాజకీయాలు పక్కన పెట్టాలని హితవు పలికారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో గజ్వేల్ ప్రజలే తగిన తీర్పు ఇస్తారని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, 4వ వార్డు కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్, టీపీసీ సభ్యుడు కమ్మరి శ్రీనివాస్, అసెంబ్లీ కో కన్వీనర్ ఎల్కంటి సురేష్, ఎస్ సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నత్తి శివకుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు చెప్యాల వెంకట్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి నాయిని సందీప్, నాయకులు పబ్బ శ్రీనివాస్, శ్రీరామ్ కృష్ణ, పుల్ల రాజు, గడియారం రాజేశ్వరి చారి పాల్గొన్నారు.

# పేదింటి పెళ్లికి అండగా కౌన్సిలర్ దంపతులు



- కావ్య వివాహానికి పుస్తె మట్టెల అందజేత
- కొల్గురులో నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన గోలి మమత సంతోష్ కుమార్
- ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి చేతనైన సాయం చేస్తామన్న దంపతులు

**గజ్వేల్, ఫిబ్రవరి 18 (మనసులో మాట):**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కొల్గురు గ్రామానికి చెందిన ఓ నిరుపేద కుటుంబానికి బీఆర్ఎస్ కౌన్సిలర్ గోలి మమత సంతోష్ కుమార్ దంపతులు అండగా నిలిచారు. పురం నర్సింలు కుమార్తె కావ్య వివాహం సందర్భంగా ఆ కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను తెలుసుకుని, పెళ్లికి అత్యంత కీలకమైన పుస్తె మట్టెలను అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా గోలి మమత సంతోష్ కుమార్ దంపతులు మాట్లాడుతూ.. పేద కుటుంబాలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి తోడుగా నిలబడటం తమ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల సహకారంతోనే తాము ఈ స్థాయికి వచ్చామని, అందుకే ప్రజలకు అవసరమైన సమయంలో ప్రత్యక్షంగా సాయం చేయడం తమ విధిగా భావిస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులో కూడా గ్రామ ప్రజలకు ఏ అవసరం వచ్చినా తమ వంతు సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో సాధారణ కుటుంబాలకు వివాహం నిర్వహించడం ఎంతో భారమైన పని. అలాంటి సమయంలో అందిన ఈ సహాయం తమ కుటుంబానికి ఎంతో ఉపశమనాన్ని, ధైర్యాన్ని ఇచ్చిందని కావ్య కుటుంబ సభ్యులు తెలిపారు. కౌన్సిలర్ దంపతుల సేవా దృక్పథాన్ని గ్రామ పెద్దలు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కౌన్సిలర్ గోలి మమత సంతోష్ కుమార్ దంపతులకు పురం ఆంజనేయులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొడుగు జ్యోతి స్వామి, గజ్వేల్ మండల బీసీ సెల్ అధ్యక్షులు పురం ఆంజనేయులు, పురం గణేష్, బొండ్ల సాకేత్, మంద బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం

- బైకును వెనుక నుంచి ఢీకొట్టిన ట్రాక్టర్
- అక్కడికక్కడే మృతి చెందిన 50 ఏళ్ల శాంతి
- రంగంపేట వద్ద జరిగిన విషాద ఘటన



**కొల్చారం, ఫిబ్రవరి 19 (మనసులో మాట):**

మండల పరిధిలోని రంగంపేట వద్ద బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ ప్రాణాలు కోల్పోయింది. ఏఎస్ఐ వెంకటేశం తెలిపిన వివరాల ప్రకారం.. కౌడిపల్లి మండలం ఎర్రమట్టి తండాకు చెందిన నునావత్ దీప్లా, నునావత్ శాంతి (50) దంపతులు వ్యవసాయ పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై కొల్చారం మండలం రంగంపేటకు బయలుదేరారు.

## నిర్లక్ష్యంగా వచ్చి ఢీకొట్టి..

సంగారెడ్డి – మెదక్ ప్రధాన రహదారిపై చిట్కుల నుంచి రంగంపేటకు సిమెంటు కడీల లోడుతో వస్తున్న ట్రాక్టర్.. వీరు ప్రయాణిస్తున్న బైకును వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శాంతి రోడ్డుపై పడిపోగా.. ఆమె పైనుంచి ట్రాక్టర్ వెళ్లడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి భర్త దీప్లా ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.





# కారు ప్రమాదంలో బీసీవై పార్టీ జిల్లా అధ్యక్షుడు మృతి

- చెట్టును ఢీకొట్టిన కారు.. రోహిత్ గుప్తా అక్కడికక్కడే మరణం
- విజయవాడ సభకు వెళ్లి వస్తుండగా ప్రమాదం
- వీవీ సిల్క్స్ యజమాని మృతితో మెదక్ లో విషాదం

**కొల్చారం/మెదక్ టౌన్, ఫిబ్రవరి 18 (మనసులో మాట):**

మెదక్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, బీసీవై పార్టీ జిల్లా అధ్యక్షులు వనపర్తి రోహిత్ గుప్తా రోడ్డు ప్రమాదంలో కన్నుమూశారు. బుధవారం తెల్లవారుజామున కొల్చారం శివారులోని హైదరాబాద్ ప్రధాన రహదారిపై ఈ ఘటన జరిగింది. రోహిత్ నడుపుతున్న కారు అతివేగంగా వచ్చి రోడ్డు పక్కన ఉన్న చెట్టును బలంగా ఢీకొట్టింది.

## పార్టీ కార్యక్రమం నుంచి వస్తుండగా..

విజయవాడలో నిర్వహించిన బీసీవై పార్టీ 'బీసీ సింహగర్జన' సభకు రోహిత్ గుప్తా హాజరయ్యారు. తన స్నేహితుడు విజయ్ తో కలిసి తిరిగి మెదక్ వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. కారు వేగంగా చెట్టును ఢీకొనడంతో పాటు అక్కడ ఉన్న చెట్టు మొదళ్లపై నుంచి దూసుకెళ్లింది. ఈ ధాటికి రోహిత్ గుప్తా అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.

## స్నేహితుడికి తీవ్ర గాయాలు

ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విజయ్ ను 108 సాయంతో మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతుడు మెదక్ లోని వీవీ సిల్క్స్ యజమానిగా గుర్తింపు పొందారు. రోహిత్ మరణ వార్త తెలియగానే కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలు దిగ్భ్రాంతికి గురయ్యారు. బాధితుల ఫిర్యాదు మేరకు కొల్చారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# స్కూల్ ఆటోలపై రవాణా శాఖ నజర్

- నిబంధనలు అతిక్రమిస్తే సీజ్
- విద్యార్థుల భద్రతే లక్ష్యంగా విస్తృత తనిఖీలు
- మద్నూర్ లో నిబంధనలు తప్పిన వాహనాల స్వాధీనం
- తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని అధికారుల విజ్ఞప్తి



**మద్నూర్, ఫిబ్రవరి 18 (మనసులో మాట):**

కామారెడ్డి జిల్లా రవాణా అధికారి జే. శ్రీనివాస్ ఆదేశాలతో మద్నూర్ లో ఆటో రిక్షాలు, మినీ క్యాబ్ లపై అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టారు. విద్యార్థుల భద్రతను పక్కన పెట్టి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వాహనాలను సహాయక మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు ఉదయ్ కుమార్, మహమ్మద్ రఫీ సీజ్ చేశారు. పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించడం, సరైన పత్రాలు లేకపోవడం వంటి ఉల్లంఘనలపై అధికారులు కఠినంగా వ్యవహరించారు. తమ పిల్లల ప్రయాణ భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రహదారి నియమాలు పాటించేలా రవాణా శాఖకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# గ్రామాభివృద్ధే నా ధ్యేయం

**సర్పంచ్ సంగమేశ్వర్**

- రాంపూర్ గ్రామంలో దోమల నివారణకు స్ప్రే పంపు ప్రారంభం
- పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలపై ప్రత్యేక శ్రద్ధ
- ప్రజల ఆరోగ్యం కోసం నిరంతర కృషి



**కొల్చారం, ఫిబ్రవరి 18 (మనసులో మాట):**

కొల్చారం గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్ తెలిపారు. బుధవారం కొల్చారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో దోమల నివారణ కోసం నూతనంగా కొనుగోలు చేసిన స్ప్రే పంపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్యం మెరుగుపరిచి, దోమల వ్యాప్తిని అరికట్టడం ద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని చెప్పారు. గ్రామంలోని అన్ని వార్డుల్లో దోమల బెడద లేకుండా స్ప్రే చేయడం జరిగిందని సర్పంచ్ పేర్కొన్నారు. తాగునీరు, పారిశుధ్యం తో పాటు వీధి దీపాల నిర్వహణలో ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకున్నానని వివరించారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు జంగిడి పోచయ్య, మోహన్, రవి ముదిరాజ్, నెల్లి నరసింహులు, ఏసు, మధు, రామ్ దాస్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# పరిశుభ్రత ఆరోగ్యానికి రక్ష

**డాక్టర్ జి. విజయ్**

- గజ్వేల్ జిల్లా ఆసుపత్రిని సందర్శించిన కాయకల్ప బృందం
- ఎనిమిది అంశాలపై క్షుణ్ణంగా సమీక్ష
- ఆసుపత్రి వసతులపై అధికారుల ప్రశంసలు



**గజ్వేల్, ఫిబ్రవరి 19 (మనసులో మాట):**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ జిల్లా ఆసుపత్రిని కాయకల్ప పథకంలో భాగంగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి బృందం సందర్శించింది. డాక్టర్ జి. విజయ్ నేతృత్వంలోని ఈ బృందంలో డాక్టర్ నీరజ, క్వాలిటీ మేనేజర్ అనిల్, సురేష్ ఉన్నారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను వారు క్షుణ్ణంగా పరిశీలించి వసతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఆర్ఎంఓ డాక్టర్ జి. విజయ్ మాట్లాడుతూ.. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. గజ్వేల్ ఆసుపత్రి చాలా పరిశుభ్రంగా ఉందని, ఇక్కడి వసతులు చాలా బాగున్నాయని కొనియాడారు. కాయకల్ప పథకంలో భాగంగా క్లినికల్ సర్వీసెస్, పరిసరాల పరిశుభ్రత, ఆసుపత్రి అభివృద్ధి వంటి ఎనిమిది కీలక అంశాలపై దృష్టి సారించినట్లు తెలిపారు. ఇన్ఫెక్షన్ కంట్రోల్, వేస్ట్ మేనేజ్మెంట్, హైజిన్ ప్రమోషన్ విధానాలను పరిశీలించామన్నారు. రోగులకు అందుతున్న వైద్యం, వారితో సిబ్బంది వ్యవహరిస్తున్న స్నేహపూర్వక తీరును అడిగి తెలుసుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ, ఆర్ఎంఓ డాక్టర్ రాము పాల్గొన్నారు. వారితో పాటు డాక్టర్లు శ్రీధర్, ప్రణీత, నర్సింగ్ సూపరింటెండెంట్ స్వరూప రాణి, సువర్ణ, ఇన్ఫెక్షన్ కంట్రోల్ ఆఫీసర్ మేహారాజ్ భాను, రజిత హాజరయ్యారు. సానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మి, ఫార్మసీ అధికారులు విమల, ఎఫ్సిబా, మోహన్, పారామెడికల్ సిబ్బంది, శానిటరీ సిబ్బంది ఈ సమీక్షలో పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# సర్కారు బడిలో కౌన్సిలర్ సంపత్ ఆకస్మిక తనిఖీ

**విద్యా ప్రమాణాలు, మౌలిక వసతుల పరిశీలన**

**మధ్యాహ్న భోజన నాణ్యతపై ఆరా.. సమస్యల పరిష్కారానికి హామీ**



**పెద్దపల్లి, ఫిబ్రవరి 18 (మనసులో మాట):**

పెద్దపల్లి పట్టణంలోని 18వ వార్డు పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను స్థానిక కౌన్సిలర్ కొలిపాక సంపత్ ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలోని విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, విద్యార్థుల హాజరు తదితర అంశాలను ఆయన సమగ్రంగా పరిశీలించారు. తరగతి గదులను సందర్శించిన కౌన్సిలర్ అక్కడి విద్యార్థులతో మాట్లాడి వారి చదువుల పరిస్థితి గురించి ఆరా తీశారు. మధ్యాహ్న భోజన పథకం అమలు విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న ఆహార నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో తాగునీటి సదుపాయం, మరుగుదొడ్లు, విద్యుత్, పరిశుభ్రత పరిస్థితులపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సంపత్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి తన ప్రాధాన్య కర్తవ్యమని పేర్కొన్నారు. పాఠశాలకు అవసరమైన సదుపాయాల కల్పన కోసం సంబంధిత అధికారులతో చర్చించి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు ఆయన పర్యటనను స్వాగతించారు. సమస్యల పరిష్కారంపై ఆశాభావం వ్యక్తం చేశారు.

# ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్

**క్రమశిక్షణ, దానధర్మాలకు రంజాన్ ప్రతీక**

**సామరస్యం, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్ష**

**ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్**

**తూప్రాన్, ఫిబ్రవరి 18 (మనసులో మాట):**



పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మాసంలో నిర్వహించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పేర్కొన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదర సోదరీమణులంతా నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలతో నిష్టగా అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని అన్నారు. అల్లా రక్షణ, కరుణ పొందాలనే లక్ష్యంతో రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ ప్రతి ఒక్కరూ తమకు ఉన్నదానిలో ఎంతోకొంత దానధర్మాలు చేస్తారని తెలిపారు. సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉంటుందని వెల్లడించారు. ప్రస్తుత రోజుల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ఉపవాస దీక్షలు చేసేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# భావి పౌరులే పాలకులు

**తూప్రాన్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం**

**చిన్నారి అధికారులతో సందడిగా మారిన ఎంపీపీఎస్ పాఠశాల**

**అధికారులుగా, ఉపాధ్యాయులుగా మారి పాలన సాగించిన విద్యార్థులు**

**ప్రధానాచార్యులు పట్లూరి లక్ష్మణ్ ఆధ్వర్యంలో వేడుకలు**



**తూప్రాన్, ఫిబ్రవరి 18 (మనసులో మాట):**

మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్) బుధవారం సరికొత్తగా కనిపించింది. విద్యార్థులు ఒకరోజు పాలకుల అవతారమెత్తి తమ పరిపాలనా దక్షతను చాటుకున్నారు. ప్రధానాచార్యులు పట్లూరి లక్ష్మణ్ పర్యవేక్షణలో జరిగిన ఈ స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థుల్లో ఎంతో ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ ప్రభుత్వ హోదాల్లో మెరిశారు. ప్రధానోపాధ్యాయుడిగా హేమంత్ బాధ్యతలు చేపట్టగా.. జిల్లా విద్యాశాఖ అధికారిగా అద్విత విధులు నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా హారిక రమ్య, సహాయ మండల విద్యాశాఖ అధికారిగా సాయికుమార్, మండల విద్యాశాఖ అధికారిగా యోగేశ్వర్ బాధ్యతలు స్వీకరించి తమ పనితీరుతో అందరినీ ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులుగా గౌతమ్, నిఖిల్, అఖిల్, రితిక్ రెడ్డి, హర్షవర్ధన్, సిరూపణ, కృతిక, ప్రభావతి, అనుదీప్తి, స్నేహ మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి, బాధ్యతలను గుర్తించడానికి దోహదపడుతుందని ప్రధానాచార్యులు లక్ష్మణ్ పేర్కొన్నారు. ఈ సందడిలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలు

- విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలి
- మహిళా డిగ్రీ కాలేజీకి రూ. 15 కోట్లు, 4 ఎకరాల స్థలం
- సుల్తానాబాద్ జూనియర్ కాలేజీ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే విజయరమణా రావు




**పెద్దపల్లి, ఫిబ్రవరి 18 (మనసులో మాట):**

విద్యార్థులు కష్టపడి చదివితేనే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు అన్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ వార్షికోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటర్మీడియట్ ఎంతో కీలకమైన దశ అని పేర్కొన్నారు. స్టూడెంట్స్ తమ భవిష్యత్తుపై ఇక్కడే సరైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. యువత దురలవాట్లకు లోను కాకుండా క్రమశిక్షణతో మెలిగి మంచి పేరు తెచ్చుకోవాలని హితవు పలికారు. తద్వారా తమకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని సూచించారు. తాను ఇదే కాలేజీ పూర్వ విద్యార్థినని, ఇక్కడ చదువుకుని రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానని గుర్తు చేసుకున్నారు. తనను తీర్చిదిద్దిన కాలేజీ అభివృద్ధికి ఎల్లప్పుడూ పాటుపడతానని తెలిపారు. హై స్కూల్ కోసం పక్కా భవనం నిర్మిస్తున్నామని, త్వరలోనే ఆ పనులు పూర్తవుతాయని వివరించారు. సుల్తానాబాద్‌లోని మహాత్మ జ్యోతిబాపూలే మహిళా డిగ్రీ కాలేజీకి సొంత భవన నిర్మాణం కోసం నాలుగు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించనున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. భవన నిర్మాణం కోసం రూ. 15 కోట్ల నిధులను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లోనూ విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ కాలేజీల్లో నిష్ణాతులైన ఫ్యాకల్టీ ఉన్నారని, వారి బోధనను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని ప్రభుత్వ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కోరనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, ప్రిన్సిపాల్, డీఐఈఓ, కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి కల్యాణ వేడుకల్లో ఎమ్మెల్యే



- రావుల మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు
- వైభవంగా జరిగిన కల్యాణ మహోత్సవం
- భక్తిశ్రద్ధలతో పాల్గొన్న భక్తులు, నేతలు

**జూలపల్లి, ఫిబ్రవరి 18 (మనసులో మాట):**

జూలపల్లి మండల కేంద్రంలోని రావుల మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకను పురస్కరించుకుని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోక కల్యాణం కోసం నిర్వహించిన ఈ వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మల్లికార్జున స్వామి కృపతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కల్యాణ వేడుకను చూడటానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్మ పోచలు యాదవ్, పీఏసీసీఎస్ మాజీ చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు, బండి స్వామి, బోట్ల వెంకటేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లెత్తుల కొమురయ్య, యాదవ సంఘం సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# నూతన కౌన్సిలర్లకు ఏఐటీయూసీ ఘన సన్మానం



- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని సూచన
- వార్డుల అభివృద్ధికి కట్టుబడి ఉంటామన్న కౌన్సిలర్లు
- పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కారం

**గజ్వేల్, ఫిబ్రవరి 18 (మనసులో మాట):**

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లను ఏఐటీయూసీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఆర్ ఏండ్ ఆర్ కాలనీ పల్లెపహాడ్ అమాలి కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. 7వ వార్డు కౌన్సిలర్ మన్నె విష్ణువర్ధన్ రెడ్డి, 8వ వార్డు కౌన్సిలర్ గుగ్లోత్ రమేష్, 9వ వార్డు కౌన్సిలర్ శేమ్‌రపల్లె ఉపేందర్ రెడ్డి, 12వ వార్డు కౌన్సిలర్ యెల్దండి నరసింహారెడ్డిలను ఏఐటీయూసీ నాయకులు పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా నిరంతరం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా వారు సూచించారు. సన్మానం అందుకున్న అనంతరం కౌన్సిలర్లు మాట్లాడుతూ.. తమపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. వార్డుల అభివృద్ధికి, నిరుపేదల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు శివలింగ కృష్ణ, సంఘం నాయకులు చింతకింది స్వామి, కొండకింది పోచయ్య, కొండిరాజ్యం, అమాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ధర్మపురి నూతన మున్సిపల్ చైర్మన్‌కు శుభాకాంక్షలు

- వేముల నాగలక్ష్మి రాజును సన్మానించిన కాంగ్రెస్ నేత వేముల సుభాష్
- పట్టణ అభివృద్ధికి బాటలు వేయాలని ఆకాంక్ష
- బుగ్గారం మండల సర్పంచులు, మాజీ సర్పంచుల హాజరు



**గొల్లపల్లి, ఫిబ్రవరి 18 (మనసులో మాట):**

ధర్మపురి మున్సిపాలిటీకి నూతనంగా ఎన్నికైన చైర్మన్ వేముల నాగలక్ష్మి రాజును జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెకు శాలువా కప్పి సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ మాట్లాడుతూ.. ధర్మపురి పట్టణ అభివృద్ధికి నూతన చైర్మన్ సమర్థ నాయకత్వం అందించాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పట్టణాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుగ్గారం మండల సర్పంచులు పంచిత ధర్మరాజు, నీలం నందిని సంతోష్, గట్టు శారద గంగారాం పాల్గొన్నారు. అలాగే మాజీ సర్పంచులు తాండ్ర అశోక్ రావు, జక్కుల శ్రీనివాస్, బండారి మహేష్, రెంటం శ్రీధర్, మామిడాల శ్రీను, శ్రీకాంత్ తదితరులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ నాయకుడు పొన్న శంకర్ రెడ్డి సస్పెన్షన్

- పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు క్రమశిక్షణ చర్యలు
- అభ్యర్థుల ఓటమికి కారణమైనందుకే బహిష్కరణ
- సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు ఎం. జార్జ్ వెల్లడి



**సంగారెడ్డి, ఫిబ్రవరి 18 (మనసులో మాట):**

సంగారెడ్డి పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు పొన్న శంకర్ రెడ్డిపై పార్టీ క్రమశిక్షణ చర్యలు చేపట్టింది. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల ఓటమికి కారకుడైనందుకే ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు ఎం. జార్జ్ బుధవారం మీడియాకు వెల్లడించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో 12వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ కు వ్యతిరేకంగా పనిచేసిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా శంకర్ రెడ్డి పార్టీకి వ్యతిరేకంగా పనిచేశారని జార్జ్ తెలిపారు. ఆ సమయంలోనే ఆయనను సస్పెండ్ చేయగా, అధిష్టానాన్ని కలిసి క్షమాపణ కోరడంతో అప్పట్లో సస్పెన్షన్ ఎత్తివేసినట్లు పేర్కొన్నారు. అయితే ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 12వ వార్డులో బీఆర్ఎస్ తరపున పోటీ చేసిన తన అన్న కొడుకుకు మద్దతు ఇచ్చి, కాంగ్రెస్ కు వెన్నుపోటు పొడిచారని వివరించారు. పోతిరెడ్డిపల్లిలోని మూడు వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి శంకర్ రెడ్డి వ్యవహార శైలే ప్రధాన కారణమని పార్టీ నిర్ధారణకు వచ్చింది. కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగించేలా పనిచేశారనే ఉద్దేశంతోనే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు జార్జ్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంతకిషన్, సంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, నేతలు బొంగుల రవి, కూన సంతోష్, మహేష్ ముదిరాజ్, కౌన్సిలర్ శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.




# ప్రజా సమస్యల పరిష్కారమే పాలకవర్గ లక్ష్యం

- సదాశివపేట మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ బాధ్యతల స్వీకరణ
- పట్టణాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చిన నిర్మల జగ్గారెడ్డి
- పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు, పాఠశాల అభివృద్ధి పనులకు భూమి పూజ



**సంగారెడ్డి, ఫిబ్రవరి 18 (మనసులో మాట):**

సదాశివపేట మున్సిపల్ చైర్మన్ గా మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ గా రేణుక చిరు బాధ్యతలు స్వీకరించారు. బుధవారం జరిగిన ఈ వేడుకకు టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, నూతన కౌన్సిలర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారంలో మున్సిపల్ పాలకవర్గం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అభివృద్ధి నిధులను సక్రమంగా వినియోగించి పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. అనంతరం మద్దికుంట, ఏటిగడ్డ సంఘం, తంగెడుపల్లి గ్రామాల్లో నిర్మల జగ్గారెడ్డి పర్యటించారు. ఏటిగడ్డ సంఘం, మద్దికుంట గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. మద్దికుంట, తంగెడుపల్లి గ్రామాల్లో పాఠశాలల కాంపౌండ్ గోడ నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మునిపల్లి సత్యనారాయణ, చిరు, అరుణ్, శరత్, స్థానిక సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

# 525 ఎకరాల భూమిని పంచిన ఘనత కల్లూరి వెంకట్రావుది

- వెంకట్రావు భౌతికకాయానికి సారంపల్లి మల్లారెడ్డి నివాళి
- పేద ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేసిన నిస్వార్థ నాయకుడు
- నల్లబెల్లి భూపోరాట యోధుడికి సీపీఎం శ్రేణుల జోహార్లు



**హయత్ నగర్, ఫిబ్రవరి 18 (మనసులో మాట):**

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) హయత్ నగర్ సర్కిల్ సహారా శాఖ సభ్యులు కల్లూరి వెంకట్రావు మంగళవారం రాత్రి ఆకస్మికంగా మరణించారు. ఆయన పార్థివదేహానికి సీపీఎం రాష్ట్ర నాయకులు సారంపల్లి మల్లారెడ్డి ఎర్రజెండా కప్పి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకట్రావు చేసిన పోరాటాలను మల్లారెడ్డి గుర్తు చేసుకున్నారు.

## పేదల కోసం నిస్వార్థ పోరాటం

వెంకట్రావు తన జీవితకాలంలో పోలీసు నిర్బంధాలను ఎదుర్కొని అనేక ప్రజోపయోగ పోరాటాలు నిర్వహించారని మల్లారెడ్డి కొనియాడారు. ప్రధానంగా వరంగల్ జిల్లా నర్సంపేట పరిధిలోని నల్లబెల్లి గ్రామంలో 525 ఎకరాల భూమిని చెట్లు నరికి సాగు యోగ్యంగా మార్చి పేదలకు పంచిన చరిత్ర ఆయనదని వివరించారు. అంతటి పోరాటం చేసినా తన కోసం ఒక ఎకరం భూమి కూడా తీసుకోకుండా పేద ప్రజలందరికీ పంచిన నిస్వార్థపరుడని శ్లాఘించారు. నేటికీ ఆ గ్రామ ప్రజల హృదయాలలో ఆయన స్థానం సుస్థిరమని చెప్పారు. గత కొంతకాలంగా హైదరాబాద్ లో నివసిస్తున్నా పార్టీ కోసం ఆయన చేసిన సేవలు మరువరానివని పేర్కొన్నారు.

## ఘనంగా శ్రద్ధాంజలి

వెంకట్రావు ఆశయాలను సాధిస్తామని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ప్రతిజ్ఞ చేశాయి. "అమర్ హై కామ్రేడ్ వెంకట్రావు", "జోహార్ కామ్రేడ్ వెంకట్రావు" అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సర్కిల్ కార్యదర్శి కీసర నర్సిరెడ్డి, సర్కిల్ కమిటీ సభ్యులు భాస్కర్, కొత్త గణేష్ గౌడ్, చింతపల్లి కృష్ణయ్య పాల్గొన్నారు. అలాగే ముషం నరహరి, రాచూరి బిక్షపతి, వెంకన్న, ఆలేటి ఎల్లయ్య, గంధం మనోహర్, బిట్రా మూర్తి, నక్క అంజయ్య తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# మాల్కాపూర్‌లో కూరగాయల మార్కెట్ ప్రారంభం

**ప్రజల సౌకర్యార్థం ప్రతి బుధవారం సంత**

**మహిళా సంఘాల కోసం నాలుగు భవనాల నిర్మాణం**

**హామీలన్నీ నెరవేరుస్తామన్న నిర్మల జగ్గారెడ్డి**



**సంగారెడ్డి, ఫిబ్రవరి 18 (మనసులో మాట):**

కొండాపూర్ మండలం మాల్కాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన కూరగాయల మార్కెట్‌ను టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి బుధవారం ప్రారంభించారు. గ్రామంలో ప్రతి బుధవారం ప్రత్యేకంగా మార్కెట్ నిర్వహించేలా పంచాయతీ చేసిన ఏర్పాట్లను ఆమె అభినందించారు. ఈ సందర్భంగా మార్కెట్‌లో తిరుగుతూ కూరగాయలు అమ్మే మహిళలతో ఆమె ముచ్చటించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజల సౌకర్యం కోసం ప్రత్యేకంగా సంత ఏర్పాటు చేయడం మంచి పరిణామమని నిర్మల జగ్గారెడ్డి పేర్కొన్నారు. మహిళా సంఘాల బలోపేతం కోసం గ్రామంలో నాలుగు భవనాలు నిర్మిస్తున్నామని, ఇప్పటికే రెండు భవనాల పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. మిగిలిన రెండు భవనాలు కూడా త్వరలోనే సిద్ధం అవుతాయని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ త్వరలోనే అమలు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాల్కాపూర్ సర్పంచ్ అనిల్, ఉప సర్పంచ్ ప్రవీణ్, మార్కెట్ కమిటీ చైర్మన్ అలవేని నర్సింహా రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, కాంగ్రెస్ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

# పీసీసీ అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసిన పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి

**మున్సిపల్ ఎన్నికల విజయంపై మహేష్ కుమార్ గౌడ్ కు అభినందనలు**

**రాబోయే స్థానిక ఎన్నికల వ్యూహాలపై చర్చ**

**కాంగ్రెస్ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వెల్లడి**



**బెజ్జంకి, ఫిబ్రవరి 18 (మనసులో మాట):**

సిద్ధిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, బేగంపేట గ్రామానికి చెందిన పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి బుధవారం పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకున్న సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీలో రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల గురించి ప్రధానంగా చర్చించారు. జిల్లాలోని మండల పరిషత్, జిల్లా పరిషత్ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసేందుకు అనుసరించాల్సిన వ్యూహాలను వివరించారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను నెరవేరుస్తూ.. కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం క్షేత్రస్థాయిలో కష్టపడతామని రాజశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షుడికి భరోసా ఇచ్చారు.

# అంగరంగ వైభవంగా ముగిసిన వేలాల గట్టు మల్లన్న జాతర

**హుండీ ద్వారా భారీ ఆదాయం.. 20 లక్షల రూపాయలు దాటిన వసూళ్లు**



**జైపూర్, ఫిబ్రవరి 18 (మనసులో మాట):**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం వేలాల గ్రామంలో స్వయంభువుగా వెలిసిన శ్రీ గట్టు మల్లికార్జున స్వామి జాతర మహాశివరాత్రి పురస్కరించుకుని మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా సాగింది. జాతర ముగియడంతో మంగళవారం గ్రామ సర్పంచ్ డేగ స్వప్న నగేష్, దేవాలయ కార్యనిర్వహణాధికారి రమేష్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు చేపట్టారు. గ్రామ పంచాయతీ ప్రాథమిక పాఠశాలలో అధికారులు, పంచాయతీ సభ్యుల సమక్షంలో మొత్తం 16 హుండీలను లెక్కించారు. గట్టు మల్లన్న క్షేత్రంలో వివిధ సేవల ద్వారా వచ్చిన ఆదాయ వివరాలను అధికారులు వెల్లడించారు. హుండీ ద్వారా అక్షరాలా 12,34,249 రూపాయలు సమకూరగా.. ప్రత్యేక దర్శనం ద్వారా 4,74,900 రూపాయలు వచ్చాయి. లడ్డు, పులిహోర ప్రసాదం అమ్మకాల వల్ల 2,10,000 రూపాయలు, పట్నం ద్వారా 1,15,150 రూపాయలు లభించాయి. కొబ్బరి మొక్కల ద్వారా 18,000 రూపాయలు, కేశఖండనం ద్వారా 17,780 రూపాయలు వచ్చాయి. ఇవన్నీ కలిపి మొత్తం 20,70,079 రూపాయల నగదు వసూలైంది. నగదుతో పాటు 14 మిల్లీ గ్రాముల బంగారం, 490 గ్రాముల వెండిని భక్తులు కానుకలుగా సమర్పించారు. గుట్ట కింద ఉన్న మల్లన్న దేవాలయంలోనూ ఆదాయం ఆశించిన స్థాయిలో వచ్చింది. సులభ దర్శనం ద్వారా 6,65,200 రూపాయలు, ప్రత్యేక దర్శనం ద్వారా 3,46,600 రూపాయలు లభించాయి. పట్నం ద్వారా 3,98,100 రూపాయలు, లడ్డు ప్రసాదం ద్వారా 4,20,000 రూపాయలు సమకూరాయి. వీటితో పాటు కొబ్బరి మొక్కల ద్వారా 23,000 రూపాయలు, కేశఖండనం ద్వారా 5,780 రూపాయలు వచ్చినట్లు అధికారులు వివరించారు. కళ్యాణం పట్నాల ద్వారా కూడా గణనీయమైన ఆదాయం లభించింది.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# గురుకుల పాఠశాలకు కుర్చీల విరాళం

**తండ్రి ఉదారత.. సొంత ఖర్చు 15 వేల రూపాయలతో కుర్చీలు ఏర్పాటు**

**తల్లిదండ్రుల ఇబ్బందులు చూసి చలించిన శ్రీనివాస్ యాదవ్**

**దాతృత్వాన్ని అభినందించిన పాఠశాల సిబ్బంది**



**మనసులో మాట - సిద్దిపేట**

తొగుటలోని గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న సుస్మిత తండ్రి ముక్కెర శ్రీనివాస్ యాదవ్ తన ఉదారతను చాటుకున్నారు. నంగునూరు మండలం బద్దిపడ గ్రామానికి చెందిన ఆయన.. పాఠశాల అభివృద్ధికి తన వంతు సాయం అందించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. గతంలో పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశం (పేరెంట్స్ మీటింగ్) సందర్భంగా.. కూర్చోవడానికి సరైన వసతి లేక అందరూ ఇబ్బంది పడ్డారు. ఈ విషయాన్ని గమనించిన శ్రీనివాస్ యాదవ్, ఆ సమస్యను పరిష్కరించాలని నిర్ణయించుకున్నారు. తన సొంత నిధులు 15,000 రూపాయలు వెచ్చించి పాఠశాలకు అవసరమైన కుర్చీలను కొనుగోలు చేసి అందించారు. దీనివల్ల ఇకపై జరిగే సమావేశాల్లో తల్లిదండ్రులకు సౌకర్యంగా ఉంటుంది. ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్, తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ ప్రతినిధి సుంచు స్వామి తదితరులు శ్రీనివాస్ యాదవ్ సేవను కొనియాడారు. పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రులు కూడా భాగస్వామ్యం కావడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఇలాంటి సహాయాలు ఇతరులకు కూడా స్ఫూర్తినిస్తాయని వారు తెలిపారు.

# హయత్‌నగర్ అస్తిత్వాన్ని కాపాడుకుందాం

**400 ఏళ్ల చరిత్ర గల హయత్‌నగర్‌ను చిన్నచూపు చూడొద్దు**

**సర్కిల్ కార్యాలయం తరలింపుపై మురళీధర్ రెడ్డి ఆగ్రహం**

**స్థానికంగానే డివిజన్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని డిమాండ్**

**ఎల్బీనగర్, ఫిబ్రవరి 18 (మనసులో మాట):**



సుమారు 400 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన హయత్‌నగర్ అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని తెలంగాణ తెలుగు యువత అధికార ప్రతినిధి సింగిరెడ్డి మురళీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం హయత్‌నగర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో అతిపెద్ద మండలంగా పేరుగాంచిన హయత్‌నగర్.. నేడు కేవలం రెండు గ్రామాలకే పరిమితం కావడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## కార్యాలయాల తరలింపుపై నిలదీత

గతంలో వికారాబాద్, తాండూరు, చేవెళ్ల వంటి దూర ప్రాంతాలకు సేవలు అందించిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఇక్కడే ఉండేదని ఆయన గుర్తు చేశారు. జీహెచ్ఎంసీలో అతిపెద్ద డివిజన్ గా ఉన్న హయత్‌నగర్ ప్రాధాన్యతను విభజన తర్వాత క్రమంగా తగ్గిస్తున్నారని విమర్శించారు. హయత్‌నగర్ పేరుతో ఉన్న సర్కిల్ కార్యాలయాన్ని బీ.ఎన్.రెడ్డి నగర్‌లో ఏర్పాటు చేయడమేంటని ప్రశ్నించారు. మండల పరిషత్ కార్యాలయం, మండల విద్యాశాఖ కార్యాలయం ఇక్కడే ఉన్నప్పటికీ.. డివిజన్ కార్యాలయాన్ని మాత్రం స్థానికంగా ఏర్పాటు చేయకపోవడం దారుణమన్నారు.

## అవకాశాలను వినియోగించుకోవాలి

మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న విశాలమైన స్థలంలోనే హయత్‌నగర్, నాగోల్ డివిజన్ కార్యాలయాలను ఏర్పాటు చేసుకోవచ్చని ఆయన సూచించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్‌ను సైతం అక్కడే ఉండేలా చూడాలని కోరారు. ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని మార్చుకుని హయత్‌నగర్ ప్రాభవాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో పార్టీలకు అతీతంగా అందరూ ఏకమవ్వాలని మురళీధర్ రెడ్డి కోరారు.

# వీరశైవ సమాజం ఆధ్వర్యంలో కౌన్సిలర్లకు ఘన సన్మానం



**సంగారెడ్డి, ఫిబ్రవరి 19 (మనసులో మాట):**

సదాశివపేట పురపాలక సంఘం కౌన్సిలర్లుగా ఇటీవల ఎన్నికైన వీరశైవ సమాజ నాయకులకు ఘన సన్మానం జరిగింది. జిల్లా వీరశైవ సమాజానికి చెందిన అపర్ణ శివరాజ్ పాటిల్, ఉమారాణి నాగనాథ్‌లను ఎడ్ల బజార్ వీరశైవ సమాజం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీరశైవ సమాజ పెద్దలు మాట్లాడారు. ప్రజల ఆశీస్సులతో కౌన్సిలర్లుగా ఎన్నికైన వీరు.. తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. సమాజానికి గర్వకారణంగా నిలిచిన ఈ ఇద్దరు మహిళా నాయకులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో వీరశైవ సమాజ సభ్యులు, స్థానిక ప్రముఖులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కౌన్సిలర్లను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.





# బహిరంగంగా చెత్త వేస్తే భారీ జరిమానా

- **సిద్దిపేట పట్టణాభివృద్ధిపై కమిషనర్ అశ్రిత్ కుమార్ ప్రత్యేక దృష్టి**
- **86 వేల రూపాయల ఇంటి పన్ను వసూలు.. 20వ వార్డులో డ్రైనేజీ సమస్యల పరిశీలన**
- **నియమాలు ఉల్లంఘిస్తే ఉపేక్షించబోమన్న మున్సిపల్ అధికారులు**
- **రంజాన్ సందర్భంగా మసీదుల వద్ద పండ్ల వ్యర్థాల సేకరణకు ప్రత్యేక ఆటోలు**

**మనసులో మాట - సిద్దిపేట**

సిద్దిపేట పట్టణ కమిషనర్ అశ్రిత్ కుమార్ బుధవారం ఉదయాన్నే క్షేత్రస్థాయిలో పర్యటించి పట్టణ పరిపాలనపై ప్రత్యేక దృష్టి సారించారు. ముందుగా వార్డు అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్ల హాజరును పరిశీలించిన ఆయన.. అనంతరం సుభాష్ రోడ్డులోని ఒక ఇంటికి సంబంధించి 86,672 రూపాయల ఆస్తి పన్నును సిబ్బందితో వసూలు చేయించారు. 20వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలను పరిశీలించి వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

## రంజాన్ ఏర్పాట్లు.. ఆసుపత్రి తనిఖీ

రంజాన్ పండుగ దృష్ట్యా సాయంత్రం వేళల్లో మసీదుల వద్ద వెలువడే పండ్ల వ్యర్థాలను ఎప్పటికప్పుడు సేకరించేందుకు ప్రత్యేకంగా ఆటోలను ఏర్పాటు చేయాలని కమిషనర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఆయన.. తడి, పొడి, హానికర చెత్తను వేర్వేరుగా వేయాలని సిబ్బందికి స్పష్టం చేశారు. అలాగే ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం మరమ్మతులు పూర్తి చేసి తక్కువ ధరకే ప్రజల శుభకార్యాలకు అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు.

## భవన నిర్మాణదారులకు హెచ్చరిక

నాసర్పూర్‌లోని సుతారి సంఘం భవనంలో భవన నిర్మాణదారులతో కమిషనర్ సమావేశమయ్యారు. కొత్త ఇళ్ల నిర్మాణానికి మున్సిపల్ అనుమతులు తప్పనిసరని.. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిర్మాణ వ్యర్థాలను కేవలం నాగులబండ వద్దే వేయాలని.. బహిరంగ ప్రదేశాల్లో వేయరాదని సూచించారు. నిర్మాణ పనుల కోసం మంచినీటికి బదులుగా ఎస్‌టీపీ ద్వారా శుద్ధి చేసిన నీటిని ట్యాంకరుకు 300 రూపాయల చొప్పున వాడుకోవచ్చని తెలిపారు.

## నిబంధనల ఉల్లంఘనపై జరిమానాలు

పట్టణంలో నిబంధనలు పాటించని వారిపై కమిషనర్ కొరడా ఝుళిపించారు. 21వ వార్డులో బహిరంగంగా చెత్త వేసిన వి.కె.ఎస్ పండ్ల దుకాణానికి 5,000 రూపాయల జరిమానా విధించారు. అలాగే ప్రభుత్వ కళాశాల వద్ద ఫుట్‌పాత్ ఆక్రమించి వ్యాపారం చేస్తున్న వారికి 500 రూపాయలు, బహిరంగంగా చెత్త వేసిన మరొకరికి 1,000 రూపాయల జరిమానా విధించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రియాజుద్దీన్, మున్సిపల్ అధికారులు వందనం, ప్రవీణ్, భరద్వాజ్, చంద్రం పాల్గొన్నారు.

# బీసీల ఎదుగుదలకు దొరలే అడ్డు

**తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి (టీఎంపీఎస్) సిద్దిపేట జిల్లా అధ్యక్షులు చెంది శ్రీనివాస్ ముదిరాజ్**





- **బీఆర్ఎస్, బీజేపీల మధ్య చీకటి ఒప్పందం**
- **రఘునందన్ రావును సస్పెండ్ చేయాలని డిమాండ్**
- **సిద్దిపేట అంబేద్కర్ చౌరస్తా వద్ద రోడ్డుపై బైఠాయింపు**

**మనసులో మాట - సిద్దిపేట**

బీసీ నాయకులు రాజకీయంగా ఎదగకుండా బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుట్రలు చేస్తున్నాయని తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి (టీఎంపీఎస్) ఆరోపించింది. సిద్దిపేట జిల్లా అధ్యక్షులు చెంది శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బుధవారం పాత బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ చౌరస్తాలో నిరసన చేపట్టారు. రోడ్డుపై బైఠాయించిన నాయకులు, కార్యకర్తలు రెండు పార్టీల తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## చీకటి ఒప్పందంతోనే అన్యాయం

ఈ సందర్భంగా చెంది శ్రీనివాస్ మాట్లాడుతూ.. బీసీ నేతలు రాజకీయంగా ముందుకు వస్తే తమ మనుగడ సాగదని దొరలు భావిస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్, హరీష్ రావు, రఘునందన్ రావు కలిసి చేసుకున్న చీకటి ఒప్పందం వల్లే ఇస్నాపూర్ మున్సిపల్ పీఠం బీసీ నాయకురాలు నీలం కవితకు దక్కకుండా పోయిందని విమర్శించారు. ఎక్స్ అఫీషియో ఓటుతో రఘునందన్ రావు బీసీలకు వెన్నుపోటు పొడిచారని ధ్వజమెత్తారు.

## సస్పెండ్ చేయాలని డిమాండ్

బీసీలకు వ్యతిరేకంగా వ్యవహరించిన రఘునందన్ రావును వెంటనే బీజేపీ నుంచి సస్పెండ్ చేయాలని టీఎంపీఎస్ డిమాండ్ చేసింది. బీసీ వ్యతిరేకులను అడుగడుగునా అడ్డుకుంటామని, త్వరలోనే బీఆర్ఎస్, బీజేపీలకు బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు నర్సింలు, దత్తు, సత్తి, కరుణాకర్, వంశీ, మహిపాల్, సాయి చరణ్, నరేష్, దేవేందర్, పోషయ్య పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక వికాసం

- **ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా క్రికెట్ పోటీలు**
- **విజేతలుగా బిఏ, బీకాం విద్యార్థులు**
- **ప్రతిభ చాటిన క్రీడాకారులకు బహుమతుల ప్రదానం**



**ఎల్బీనగర్, ఫిబ్రవరి 18 (మనసులో మాట):**

హయత్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల శారీరక విద్యా విభాగం ఆధ్వర్యంలో వార్షిక దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కళాశాల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా జరిగిన క్రికెట్ ఫైనల్ మ్యాచ్ వివరాలను ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ అనిత వెల్లడించారు. బిఏ, బీకాం చివరి సంవత్సరం విద్యార్థులు, బీఎస్సీ చివరి సంవత్సరం విద్యార్థుల మధ్య ఈ తుది పోరు సాగింది. హోరాహోరీగా జరిగిన ఈ మ్యాచ్ లో బిఏ, బీకాం విద్యార్థుల జట్టు మొదటి స్థానంలో నిలిచి విజేతగా నిలిచింది. బీఎస్సీ విద్యార్థుల జట్టు ద్వితీయ స్థానంతో సరిపెట్టుకుంది.

## మానసిక వికాసానికి ఆటలు ముఖ్యం

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ క్రీడల ప్రాముఖ్యతను వివరించారు. చదువుతో పాటు ఆటలు కూడా విద్యార్థుల మానసిక అభివృద్ధికి ఎంతో తోడ్పడతాయని పేర్కొన్నారు. పోటీ తత్వాన్ని అలవరుచుకుని గెలుపు దిశగా సాగడం ఆటల ద్వారానే సాధ్యమవుతుందని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ వేడుకలో వైస్ ప్రిన్సిపాల్ ఇందిర, డాక్టర్ బాల నరసింహ, డాక్టర్ అవేష్, డాక్టర్ శేఖర్ హాజరయ్యారు. రమాదేవి, యాదయ్య, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ దుర్గా ప్రసాద్ తో పాటు ఇతర అధ్యాపక బృందం పాల్గొని గెలుపు సాధించిన విద్యార్థులను అభినందించారు.

# దూబే మెరుపులు




## నెదర్లాండ్స్‌పై టీమిండియా విజయం



**అహ్మదాబాద్:** టీ20 ప్రపంచకప్ 2026లో భారత్ విజయాల పరంపర కొనసాగుతోంది.. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 17 పరుగుల తేడాతో నెదర్లాండ్స్‌పై విజయం సాధించింది. ఈ విజయంతో భారత్ వరుసగా నాలుగో గెలుపును నమోదు చేసి టోర్నీలో తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. టాస్ గెలిచిన భారత కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్.. ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్నారు. నిర్ణీత 20 ఓవర్లలో భారత్ 5 వికెట్ల నష్టానికి 193 పరుగులు చేసింది. మధ్య ఓవర్లలో కాస్త ఒత్తిడి ఎదురైనా, శివం దూబే అద్భుతంగా ఆడి 31 బంతుల్లో 66 పరుగులు చేసి జట్టుకు బలమైన స్కోరు అందించాడు. అతని ఇన్నింగ్స్‌లో 4 ఫోర్లు, 6 భారీ సిక్సర్లు ఉన్నాయి. చివరి ఓవర్లలో హార్దిక్ పాండ్యా (30 పరుగులు, 21 బంతులు) తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. అయితే, ఓపెనర్లు అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ త్వరగా అవుట్ కావడంతో భారత్ 39/2కి చేరింది. ఆ తర్వాత తిలక్ వర్మ (31) మరియు సూర్యకుమార్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టారు.

### నెదర్లాండ్స్ పోరాటం

194 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన నెదర్లాండ్స్ జట్టు ప్రారంభంలోనే ధైర్యంగా ఆడింది. మాక్స్ ఓ'డౌడ్ 35, మైఖేల్ లెవిట్ 51 పరుగులు చేసి జట్టుకు మంచి ఆరంభం అందించారు. అయితే మధ్య ఓవర్లలో భారత బౌలర్లు చెలరేగడంతో బౌలింగ్ చేసి మ్యాచ్‌ను మలుపు తిప్పారు. ముఖ్యంగా వరుణ్ చక్రవర్తి 3 ఓవర్లలో కేవలం 14 పరుగులు ఇచ్చి 3 కీలక వికెట్లు తీశాడు. శివం దూబే 2 వికెట్లు, బుమ్రా ఒక వికెట్ సాధించారు. దీంతో నెదర్లాండ్స్ 176 పరుగులకే పరిమితమైంది. అయితే, ఈ విజయంతో టీమిండియా టోర్నీలో అజేయంగా కొనసాగుతోంది. బ్యాటింగ్‌లో శివం దూబే, బౌలింగ్‌లో వరుణ్ చక్రవర్తి అద్భుత ప్రదర్శనతో మ్యాచ్ హీరోలుగా నిలిచారు. ఇక నెదర్లాండ్స్ ఈ టోర్నీలో తన ప్రయాణాన్ని ముగించింది.

# పాకిస్తాన్ ఘన విజయం

## సూపర్ 8లో స్థానం ఖరారు

**నమీబియాపై 102 పరుగుల భారీ తేడాతో గెలుపు**

**సాహిబ్జాదా ఫర్హాన్ అజేయ శతకం (100)**

**ఉస్మాన్ తారిఖ్, షాదాబ్ ఖాన్ స్పిన్ మాయాజాలం**

**కొలంబో:** టీ-20 ప్రపంచకప్ 2026లో పాకిస్తాన్ జట్టు అద్భుత ప్రదర్శనతో సూపర్ 8 దశకు అర్హత సాధించింది. బుధవారం కొలంబో వేదికగా జరిగిన గ్రూప్-ఏ మ్యాచ్‌లో నమీబియాను 102 పరుగుల భారీ తేడాతో చిత్తు చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసింది. అనంతరం లక్ష్యఛేదనలో నమీబియా 17.3 ఓవర్లలో కేవలం 97 పరుగులకే కుప్పకూలింది.

### ఫర్హాన్ విధ్వంసకర ఇన్నింగ్స్

పాకిస్తాన్ ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్ ఈ మ్యాచ్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. కేవలం 57 బంతుల్లోనే 11 ఫోర్లు, 4 సిక్సర్లతో 100 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఇది అతని మొదటి అంతర్జాతీయ టీ-20 శతకం. మొదట్లో ఆచితూచి ఆడిన ఫర్హాన్.. అర్ధశతకం తర్వాత గేర్ మార్చాడు. చివరి 20 బంతుల్లోనే 50 పరుగులు సాధించి జట్టు స్కోరును 200లకు చేరువ చేశాడు. అతనికి సల్మాన్ అలీ ఆఘా (38), షాదాబ్ ఖాన్ (36) చక్కటి సహకారం అందించారు. నమీబియా బౌలర్లలో జాక్ బ్రాసెల్ రెండు వికెట్లు తీసినప్పటికీ భారీగా పరుగులు సమర్పించుకున్నాడు.

### నమీబియా విలవిల

200 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన నమీబియా ఏ దశలోనూ పోటీ ఇవ్వలేకపోయింది. పాకిస్తాన్ స్పిన్నర్ల ధాటికి ఆ జట్టు బ్యాటర్లు వరుసగా పెవిలియన్ చేరారు. ఓపెనర్లు లౌరెన్ స్టీన్‌క్యాంప్ (23), జాన్ ఫ్రైలింక్ (23) కాసేపు పోరాడినా.. మిగతా వారు విఫలమయ్యారు. కెప్టెన్ గెర్హార్డ్ ఎరాస్మస్ కూడా ప్రభావం చూపలేకపోయాడు.

### స్పిన్నర్లదే హవా

ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ బౌలింగ్ విభాగం, ముఖ్యంగా స్పిన్నర్లు పూర్తి ఆధిపత్యం ప్రదర్శించారు. మిస్టరీ స్పిన్నర్ ఉస్మాన్ తారిఖ్ తన స్పిన్ మాయతో నమీబియా నడ్డి విరిచాడు. 3.3 ఓవర్లలో కేవలం 16 పరుగులు ఇచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టాడు. ఇది అతనికి టీ-20ల్లో అత్యుత్తమ ప్రదర్శన. మరోవైపు సీనియర్ స్పిన్నర్ షాదాబ్ ఖాన్ కూడా 3 వికెట్లు తీసి ప్రత్యర్థిని కోలుకోనివ్వలేదు. భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో ఘోర పరాజయం తర్వాత పాకిస్తాన్ అద్భుతంగా పుంజుకుంది. ఈ విజయంతో నెట్ రన్ రేట్‌ను మెరుగుపరుచుకోవడంతో పాటు సూపర్ 8 బెర్తును ఖాయం చేసుకుంది. సాహిబ్జాదా ఫర్హాన్ రూపంలో పాకిస్తాన్‌కు ఒక బలమైన ఓపెనర్ దొరికాడు. అలాగే స్పిన్ విభాగం బలంగా ఉండటం ఆ జట్టుకు కలిసి వచ్చే అంశం. నమీబియా విషయానికొస్తే.. పెద్ద జట్లపై ఒత్తిడిని జయించడంలో ఆ జట్టు మరోసారి విఫలమైంది.




# దక్షిణాఫ్రికా బౌలర్ల పంజా

# యూఏఈ విలవిల

- 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించిన ప్రొటీస్
- రబాడా, మార్కో యాన్సెన్ పేస్ దాడికి యూఏఈ కుదేలు
- అలవోకగా లక్ష్యాన్ని ఛేదించిన డికాక్, మార్క్రమ్

**ముంబై:** టీ-20 ప్రపంచకప్ గ్రూప్ దశ పోరులో దక్షిణాఫ్రికా జట్టు తన ఆధిపత్యాన్ని చాటుకుంది. బుధవారం జరిగిన మ్యాచ్‌లో యూఏఈ (యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్) పై 8 వికెట్ల తేడాతో భారీ విజయాన్ని నమోదు చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన యూఏఈ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి కేవలం 115 పరుగులు మాత్రమే చేయగలిగింది. అనంతరం స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా 14.2 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది.

### పేస్ దెబ్బకు తడబడ్డ యూఏఈ

టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న యూఏఈకి ఆరంభంలోనే గట్టి షాక్ తగిలింది. దక్షిణాఫ్రికా పేసర్లు కగిసో రబాడా, మార్కో యాన్సెన్ నిప్పులు చెరిగే బంతులతో ప్రత్యర్థి బ్యాటర్లను బెంబేలెత్తించారు. యూఏఈ కెప్టెన్ ముహమ్మద్ వసీం(32) కాసేపు వికెట్ల పతనాన్ని అడ్డుకునే ప్రయత్నం చేసినా.. మిగతా బ్యాటర్ల నుంచి అతనికి సరైన సహకారం లభించలేదు. వృత్య అరవింద్ (21), బాసిల్ హమీద్ (18) మినహా ఎవరూ క్రీజులో నిలదొక్కుకోలేకపోయారు. కట్టుదిట్టమైన బౌలింగ్ కారణంగా యూఏఈ స్కోరు బోర్డు నత్తనడకన సాగింది. సఫారీ బౌలర్లలో రబాడా 3 వికెట్లు తీయగా.. యాన్సెన్, నోర్జే చెరో రెండు వికెట్లు పడగొట్టారు.

### డికాక్ మెరుపు ఆరంభం

116 పరుగుల లక్ష్యఛేదనలో దక్షిణాఫ్రికా ఓపెనర్ క్వింటన్ డికాక్ దూకుడుగా ఇన్నింగ్స్ ప్రారంభించాడు. పవర్ ప్లేలోనే బౌండరీలతో విరుచుకుపడి జట్టుపై ఒత్తిడి లేకుండా చేశాడు. 38 బంతుల్లో 52 పరుగులు చేసి డికాక్ అవుటైనప్పటికీ.. అప్పటికే జట్టు విజయం ఖాయమైంది. రీజా హెండ్రిక్స్ (14) నిరాశపరిచినా.. కెప్టెన్ ఎయిడెన్ మార్క్రమ్ (35 నాటౌట్) బాధ్యతాయుతంగా ఆడి జట్టును విజయ తీరాలకు చేర్చాడు. ట్రిస్టన్ స్టబ్స్ సిక్సర్‌తో మ్యాచ్‌ను ముగించాడు. ఈ విజయంతో దక్షిణాఫ్రికా నెట్ రన్ రేట్ భారీగా పెరిగింది. సూపర్-8 రేసులో ఆ జట్టు మరింత బలపడింది. ముఖ్యంగా వారి బౌలింగ్ విభాగం చాలా పటిష్టంగా కనిపిస్తోంది. పేసర్లు, స్పిన్నర్లు సమష్టిగా రాణిస్తుండటం వారికి కలిసొచ్చే అంశం. మరోవైపు యూఏఈ వంటి జట్లు పెద్ద జట్లతో ఆడేటప్పుడు ఒత్తిడిని జయించలేకపోతున్నాయని ఈ మ్యాచ్ మరోసారి నిరూపించింది. బ్యాటింగ్ వైఫల్యమే ఆ జట్టు కొంపముంచింది. పవర్ ప్లే ఓవర్లను సద్వినియోగం చేసుకోకపోవడం, వికెట్లు కాపాడుకునే ప్రయత్నంలో రన్ రేట్ తగ్గించడం వారి ఓటమికి ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




# ది కేరళ స్టోరీ సీక్వెల్

## సంచలనం సృష్టిస్తున్న ట్రైలర్

2023లో బాక్సాఫీస్ వద్ద వివాదాలు సృష్టించిన 'ది కేరళ స్టోరీ' చిత్రానికి సీక్వెల్‌గా 'ది కేరళ స్టోరీ 2: గోస్ బియాండ్' ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 27న ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో, తాజాగా చిత్ర యూనిట్ ట్రైలర్‌ను విడుదల చేయగా.. ఈ ట్రైలర్ సామాజిక మాధ్యమాల్లో పెను దుమారం రేపుతోంది. మొదటి భాగం కంటే ఈ సీక్వెల్ మరింత వివాదాస్పదంగా, అత్యంత తీవ్రమైన అంశాలతో రూపొందినట్లు ట్రైలర్ చూస్తుంటే స్పష్టమవుతోంది. రాబోయే 25 ఏళ్లలో భారత్ ఇస్లామిక్ రాజ్యంగా మారుతుంది అనే వివాదాస్పద డైలాగ్‌తో ఈ ట్రైలర్ ప్రారంభంకాగా.. ఈసారి దర్శకుడు కామాఖ్య నారాయణ్ సింగ్ కథను కేవలం కేరళకే పరిమితం చేయకుండా.. రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో జరుగుతున్నట్లు చెబుతున్న బలవంతపు మత మార్పిడిలు, లవ్ జిహాద్ వంటి అంశాలను ఇందులో చూపించారు. నిర్మాత విపుల్ అమృత్‌లాల్ షా నిర్మించిన ఈ చిత్రంలో గతంలో నటించిన అదా శర్మ స్థానంలో ఉల్కా గుప్తా, అదితి భాటియా, ఐశ్వర్య ఓజా ప్రధాన పాత్రలు పోషించారు. మత మార్పిడికి నిరాకరించిన యువతులను చిత్రహింసలకు గురిచేయడం, బలవంతంగా గొడ్డు మాంసం తినిపించడం వంటి కఠినమైన దృశ్యాలను మేకర్స్ ఈ ట్రైలర్‌లో పొందుపరిచారు. అయితే ఈ ట్రైలర్‌పై కేరళ నెటిజన్ల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ముఖ్యంగా బలవంతంగా గొడ్డు మాంసం తినిపించే సన్నివేశంపై వారు మండిపడుతున్నారు. కేరళలో బీఫ్‌ను అందరూ ఇష్టంగా తింటారని, ఎవరికీ బలవంతంగా తినిపించాల్సిన అవసరం లేదని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. మరోవైపు, ఈ సినిమా సమాజంలోని చేదు నిజాలను ధైర్యంగా చూపిస్తోందని మరికొందరు సమర్థిస్తున్నారు.

## నాకు శక్తి.. ప్రేరణ

# అన్నీ సురేఖయే

### భార్య పుట్టిన రోజు చిరు ఎమోషనల్ పోస్ట్



మెగాస్టార్ చిరంజీవి తన సతీమణి సురేఖ పుట్టినరోజు మరియు వారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ పోస్ట్‌ను పంచుకున్నారు. తన సినీ ప్రయాణంలోనే కాకుండా, జీవిత ప్రయాణంలోనూ తనకు అండగా నిలిచిన సురేఖపై తనకున్న అపారమైన ప్రేమాభిమానాలను ఆయన ఈ సందర్భంగా చాటుకున్నారు. 1980 ఫిబ్రవరి 20న వివాహం చేసుకున్న ఈ జంట త్వరలోనే 46వ వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకోనుండగా, సురేఖ తన విజయాల వెనుక ఉన్న అసలు శక్తి అని చిరంజీవి కొనియాడారు. తన ప్రతి అడుగులో వెంట నడిచిన సురేఖకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఆమె తమ కుటుంబానికి కేంద్రబిందువని, అందరినీ ప్రేమానురాగాలతో ఒక్కటిగా ఉంచే శక్తి ఆమెకే ఉందని చిరంజీవి పేర్కొన్నారు. తన కుటుంబ సభ్యులను సొంతవారిగా భావించి, తల్లిదండ్రులకు కన్నకూతురిగా మారిపోయిన తీరును ఆయన గుర్తు చేసుకున్నారు. తన సక్సెస్ గురించి ఎవరైనా అడిగితే అది కేవలం తన టాలెంట్ వల్లనో, కష్టం వల్లనో వచ్చినది కాదని, అది పూర్తిగా సురేఖ వల్లే సాధ్యమైందని చిరంజీవి స్పష్టం చేశారు. ఇంటి బాధ్యతలన్నింటినీ ఆమె భుజాన వేసుకోవడం వల్లే తాను ఎటువంటి ఆందోళన లేకుండా వృత్తిపై దృష్టి పెట్టగలిగానని, ఏ సంక్షోభంలోనైనా తమను కలిపి ఉంచే బలం ఆమె అని ఆయన ఎమోషనల్ అయ్యారు. 'నేను ఈ రోజు ఇలా ఉన్నానంటే దానికి కారణం నువ్వే' అంటూ తన మనసులోని మాటను హృద్యంగా పంచుకున్న ఈ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. మెగా అభిమానులు, సినీ ప్రముఖులు సురేఖ కొణిదెల గారికి పెద్ద ఎత్తున పుట్టినరోజు మరియు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.





# చాలాకాలం రుచి, వాసన శక్తిని కోల్పోయా

### తన అనారోగ్యంపై మమ్ముట్టి తొలిసారి వివరణ

మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి తన అనారోగ్యంపై వస్తున్న వార్తలపై తొలిసారి స్పందించాడు. గత ఏడాది జూన్ సమయంలో ఆయన అనారోగ్యానికి గురై దాదాపు నాలుగు నెలల పాటు సినిమాలకు విరామం తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే ఆ సమయంలో తాను ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి తొలిసారిగా మీడియాతో మాట్లాడారు. తాను చాలా కాలం పాటు రుచి, వాసన చూసే శక్తిని కోల్పోయానని, ఇప్పుడి ప్పుడే నెమ్మదిగా ఆ ఇంద్రియ జ్ఞానాన్ని తిరిగి పొందుతున్నానని తెలిపారు. కంటి చూపు, వినికిడితో పాటు శ్వాస తీసుకునేటప్పుడు వాసనను గుర్తించగలగడం కూడా ఒక గొప్ప వరమని, అటువంటి సామర్థ్యాలను కోల్పోయినప్పుడే వాటి విలువ అర్థమవుతుందని ఆయన భావోద్వేగంగా మాట్లాడారు. ముఖ్యంగా వినికిడి శక్తి లేని వారి బాధ వర్ణనాతీతమని, మనం ఇతరుల గొంతును వినగలుగుతున్నాం కాబట్టే వారిని మెల్లగా మాట్లాడమని అడగగలమని, కానీ ఆ సామర్థ్యం లేని వారికి శబ్దాల మధ్య తేడా తెలియదని పేర్కొన్నారు. ప్రస్తుతం మమ్ముట్టి పూర్తి ఆరోగ్యంతో తిరిగి షూటింగ్‌లలో బిజీ అయ్యారు. మహేష్ నారాయణన్ దర్శకత్వంలో రూపొందుతున్న భారీ బ్జడెట్ చిత్రం 'పేట్రియాట్'. ఈ సినిమా కోసం మమ్ముట్టి ఇటీవలే డబ్బింగ్ పనులను కూడా పూర్తి చేశారు. ఈ సినిమా మలయాళ చిత్ర పరిశ్రమలో ఒక ప్రత్యేక మైలురాయిగా నిలవనుంది. ఎందుకంటే సుమారు 18 ఏళ్ల తర్వాత మమ్ముట్టి, మోహన్ లాల్ కలిసి పూర్తిస్థాయి పాత్రల్లో స్క్రీన్‌ను పంచుకుంటున్నారు. వీరిద్దరితో పాటు విలక్షణ నటుడు ఫహాద్ ఫాజిల్ విలన్‌గా నటిస్తుండటం విశేషం. నయనతార, కుంచాకో బోబన్ ఇతర కీలక పాత్రల్లో కనిపిస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 23న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.





# అల్లు, అట్లీల మూవీ రికార్డు

### అనౌన్స్‌మెంట్ సాంగ్‌కు మిలియన్ వ్యూయర్స్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరియు స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌లో వస్తున్న భారీ ప్రాజెక్ట్ ఎఎ23. కేవలం ఒక చిన్న అనౌన్స్‌మెంట్ వీడియోతోనే సరికొత్త చరిత్రను సృష్టించింది ఈ కాంబో. అయితే సినిమా కోసం సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ ఓ పాటను కంపోజ్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ పాట ఇన్‌స్టాగ్రామ్‌లో అరుదైన రికార్డును అందుకుంది. ఈ పాటకి ఇన్‌స్టాలో 1 మిలియన్ కంటే ఎక్కువ రీల్స్ అందుకున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. దీంతో ఒక ఇండియన్ ఫిల్మ్ అనౌన్స్‌మెంట్ థీమ్ ఈ స్థాయిలో వైరల్ అవ్వడం ఇదే తొలిసారి అని ట్రేడ్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ అరుదైన ఘనత సాధించిన సందర్భంగా అల్లు అర్జున్, లోకేష్ కనగరాజ్ కలిసి దిగిన ఫోటో ప్రస్తుతం ఇంటర్నెట్‌లో తెగ చక్కర్లు కొడుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ షూటింగ్ 2026లో ప్రారంభం కానుంది.

# సిద్దార్థ్ మల్హోత్ర తండ్రి కన్నుమూత

బాలీవుడ్ నటుడు సిద్దార్థ్ మల్హోత్ర తండ్రి సునీల్ మల్హోత్ర కన్నుమూశారు. అనారోగ్య కారణాలతో ఆయన తుదిశ్వాస విడిచారు. ఫిబ్రవరి 14న ఆయన మరణించినట్లు మీడియాలో వార్తలు వచ్చాయి. తండ్రిని తలచుకుంటూ సిద్దార్థ్ ఎమోషనల్ పోస్ట్ పెట్టడంతో ఈ విషయం ఖరారైంది. నిజాయతీ, విలువలతో జీవించారు. క్రమశిక్షణకు మారుపేరు. కాలం ఆయనకు ఎన్నో పరీక్షలు పెట్టినప్పటికీ అన్నిటినీ తట్టుకొని నిలబడ్డారు. ధైర్యంగా అనారోగ్యాన్ని ఎదుర్కొన్నారు. స్ట్రోక్ ఆయనను వీల్‌ఛైర్‌కు పరిమితం చేసినప్పటికీ భయపడలేదు. చివరకు నిద్రలోనే తుదిశ్వాస విడిచారు' అని ఆ పోస్ట్‌లో రాసుకొచ్చారు. తాను ఈ స్థానంలో ఉండడానికే కారణం తన తండ్రే అని సిద్దార్థ్ గుర్తుచేసుకున్నారు. ఎప్పటికీ ఆయన జ్ఞాపకాలు పదిలంగా ఉంటాయన్నారు.



CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861